ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విశాఖపట్నం : fb.com/vaartha
Published from Visakhapatnam,Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Kadapa, Nizamabad, Ongole, Warangal, Tirupathi,Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam
12-2-2024 సోమవారం సంపుటి: 30 సంచిక: 12 పేజీలు: 12 వెల: 6.50

**నేడు బీహార్ అసెంబ్లీలో నితీశ్ బలపరీక్ష** 5లో

**16న కార్మిక, కర్షక సంఘాల గ్రామీణ బంద్**




# ఎన్నికల శిక్షణ నెలాఖరులోగా పూర్తి

## ఇవిఎంల భద్రతపై అధికారులకు సిఇఒ ముఖేష్‌కుమార్ మీనా సూచనలు



**విజయవాడ ఫిబ్రవరి 11 ప్రభాతవార్త ప్రతినిధి :** సార్వత్రిక ఎన్నికల షెడ్యూల్ త్వరలో ప్రకటించనున్న నేపథ్యంలో అన్ని రకాల బృందాల శిక్షణా కార్యక్రమాలను ఈ నెలాఖరు కల్లా పూర్తి చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా జిల్లా ఎన్నికల అధికారులను ఆదేశించారు. రాష్ట్ర సచివాలయం నుండి అన్ని జిల్లాల ఎన్నికల అధికారులతో ఆయన మీడియో కాన్ఫరెన్సు నిర్వహించి ఎన్నికల సంసిద్ధతకు ఓటర్ల జాబితా నవీకరణకు తీసుకుంటున్న చర్యలను సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల షెడ్యూలు ప్రకటించిన వెంటనే అమల్లోకి వచ్చే ఎన్నికల నియమావళి ప్రకారం ఫ్లయింగ్ స్క్వాడ్లు స్టాటిక్ సెర్వెలెన్స్ టీములు, వీడియో వ్యూయింగ్ టీములు, ఎలక్షన్ ఎక్స్పెండిచర్ మేనేజ్మెంట్ టీములు మరియు ఇతర బృందాల కార్యకలాపాలు ప్రారంభం అవుతాయన్నారు. ఈ నేపథ్యంలో ఆయా బృందాలు నిర్వహించాల్సిన విధులపై సమగ్ర అవగాహన కలిగి ఉండాల్సిన ఆవసరం ఎంతో వుందన్నారు. ఈ విషయాన్ని దృష్టిలో వుంచుకొని అన్ని రకాల బృందాల శిక్షణా కార్యక్రమాలను ఈ నెలాఖరు లోపు పూర్తి చేయాలని అన్ని జిల్లాల ఎన్నికల అధికారులకు ఆయన సూచించారు. ఎన్నికల నిర్వహణ కౌంటింగ్‌లో పాల్గొనే అధికారులు, సిబ్బందికి అవసరమైన శిక్షణా కార్యక్రమాలను మార్చి మాసంలో నిర్వహించుకోవచ్చన్నారు. పలువురు అధికారులను ఆర్‌ఓలుగా, ఏఆర్‌ఓలుగా ఇఆర్‌ఓలుగా ఏఇఆర్‌ఓలుగా అన్ని జిల్లాల్లో నియమించడం జరిగిందని >>2

# సాగులో కొత్త సంస్కరణలు

## అక్వాహబ్‌లకు రూ.646.90 కోట్ల వ్యయం

### ఎంసియుల కోసం రూ.942.77 కోట్లు

### పిడిఎస్ కోసం 60 గోదాములు, 1483 సేకరణ కేంద్రాలు

### అభివృద్ధి ప్రాజెక్టులపై కేంద్రీకరణ: సిఎం జగన్



**విజయవాడ,ఫిబ్రవరి11,,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రపంచ దృష్టిని ఆకర్షించేదిశలో రాష్ట్రంలో వ్యవసాయరంగాన్ని అభివృద్ధి చేస్తున్నామని ఏపీ సీఎం జగన్ స్పష్టంచేసారు. ఇందులో భాగంగా రైతుల ప్రయోజనాల కోసం వ్యవసాయరంగంలో పలు ప్రాజెక్టులను ఏపీ ప్రభుత్వం అందుబాటులోకి తీసుకుని వస్తోందని వివరించారు. ఇందులో భాగంగా వ్యవసాయ అనుబంధ రంగాల్లోను ప్రభుత్వం పలు నూతన సాంకేతిక విధానాలతో పాటుగా కీలక సంస్కరణలు చేపడుతుంది. వ్యవసాయ, సమాచార, సీఎంవో శాఖల ద్వారా లభించిన వివరాలను అనుసరించి ఆయా ప్రాజెక్టులపై విస్తృత ప్రచారం చేయాలని అధికార యంత్రాంగాన్నిసీఎం జగన్మోహనరెడ్డి ఆదేశించారు. అగ్రి ఇన్‌ఫ్రా ఫండ్ (ఎఐఎఫ్) ప్రాజెక్టులు, వ్యవసాయం, వ్యవసాయ అనుబంధ మార్కెటింగ్, ఆంధ్రప్రదేశ్ పాడి పరిశ్రమాభివృద్ధి సహకార సమాఖ్య (ఎపిడిడిసిఎఫ్), మత్స్యశాఖ, ఫుడ్ ప్రాసెసింగ్ సొసైటీ, పశు సంవర్ధక విభాగాల్లో మౌలిక సదుపాయాల కల్పన, అభివృద్ధి ప్రాజెక్టులపై పూర్తి స్థాయిలో దృష్టిని కేంద్రీకరించాలని సీఎం జగన్మోహనరెడ్డి అధికారులను ఆదేశించారు. ఈ ప్రాజెక్టులన్నీ నిర్ణీత సమయంలో పూర్తి స్థాయిలో అమలులోకి రావాలని అవశ్యతను సీఎం జగన్ అధికారులకు ఆదేశించారు. గ్రామ సచివాలయాలు, ఆర్బీకేల మధ్య అనుసంధానం సమర్ధవంతంగా ఉండాలి. ఉపాధి హామీ పనులను వేగవంతం చేయాలి. అనుకున్న సమయానికి అన్ని ప్రాజెక్టులు ఏర్పాటు కావాలి. పనుల ప్రగతిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలి. ప్రతి 15రోజుల కొకసారి సమీక్ష సమావేశాన్ని ఏర్పాటు చేయాలి. అధికారుల స్థాయిలో ప్రతి ఆదివారం సమీక్ష చేయాలి. కాకినాడ ఫిషింగ్ హార్బర్‌పై దృష్టి ప్రకాశంజిల్లా కొత్తపట్నంలో ఫిష్‌ల్యాండింగ్ సెంటర్ ఏర్పాటుతోపాటు, కాకినాడ ఫిషింగ్ హార్బర్ అభివృద్ధికి సంబంధించి కార్యాచరణ తయారు చేయాలని సిఎం వైఎస్ జగన్ ఆదేశించారు. విశాఖపట్నం ఫిషింగ్ హార్బర్ అభివృద్ధిపైన ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆయన నిర్దేశించారు అగ్రి ఇన్‌ఫ్రా ఫండ్ (ఎఐఎఫ్) ప్రాజెక్టులకు సంబంధించి ఆయా రంగాలు, విభాగాల్లో వివిధ ప్రాజెక్టుల, పనుల పురోగతిని సమావేశంలో అధికారులు వివరించారు. ఆ ప్రాజెక్టుల మొత్తం అంచనా వ్యయం రూ.15,743 కోట్లు. మల్టీపర్పస్ ఫెసిలిటీ కేంద్రాలు (ఎంపిఎఫ్‌సి) రైతులకు అన్ని విధాలుగా అండగా ఉండే విధంగా రైతు భరోసా కేంద్రా (ఆర్బీకే) వద్ద ఎంపిఎఫ్‌సిలు - డ్రై స్టోర్జేఈ - డ్రైయింగ్ ప్లాట్‌ఫామ్‌లు, ప్రజా పంపిణీ వ్యవస్థ (పిడిఎస్) గోదాములు, ఎస్సి యింగ్ ఎక్విప్‌మెంట్, జనతాబజార్లు మొదలు ఫుడ్ ప్రాసెసింగ్ ఇన్‌ఫ్రా, పశు సంవర్ధక మౌలిక సదుపాయాల వరకు దాదాపు 16 రకాల ప్రాజెక్టులు. ఆ మేరకు 4,277 డ్రై స్టోరేజిలు, డ్రైయింగ్ ప్లాట్‌ఫామ్‌లు, పిడిఎస్ కోసం 60 గోదాములు, 1,483 సేకరణ కేంద్రాలు, కోల్డ్ రూమ్స్, టర్మరిక్ బాయిలర్లు, టర్మరిక్ పాలిషర్లు. ఇంకా 7,950 ప్రైమరీ ప్రాసెసింగ్ ఎక్విప్‌మెంట్, 10,678 ఎస్సి యింగ్ ఎక్విప్‌మెంట్, అలాగే 10,678 సేకరణ కేంద్రాల ఎక్విప్‌మెంట్‌ల ఏర్పాటు. రాష్ట్ర వ్యాప్తంగా 9,899 బల్క్ మిల్లింగ్ కూలింగ్ యూనిట్లు (బిఎంసిఉ), 8,051 ఆటోమేటిక్ పాలసేకరణ కేంద్రాల (ఎంఎంసియు) నిర్మాణం. బిఎంసియుల నిర్మాణానికి రూ.1,885.76కోట్లు, ఎఎంసియుల నిర్మాణానికి రూ.942.77కోట్ల వ్యయం అంచనాలు. రాష్ట్రంలో ఇప్పటికే 9,051చోట్ల బిఎంసియుల కోసం భూమి గుర్తించగా, 6,252 యూనిట్ల నిర్మాణం ఇప్పటికే మొదలైంది. ఈ యేడాది సెప్టెంబరు 30నాటికి మొత్తం బిఎంసియుల >>2

# ప్రభుత్వ బడుల్లో 100% జిఇఆర్

## విద్యార్థులు ప్రపంచ పౌరులుగా ఎదిగేందుకు ప్రభుత్వం కృషి

### పాఠశాల విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ప్రవీణ్ ప్రకాష్

**విజయవాడ ఫిబ్రవరి 11 ప్రభాతవార్త ప్రతినిధి :** ప్రపంచపౌరులుగా మన విద్యార్థులను తీర్చిదిద్దుతున్న రాష్ట్ర ప్రభుత్వం మనదని పాఠశాల విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ప్రవీణ్ ప్రకాష్ అన్నారు. భవిష్యత్ నైపుణ్య నిపుణులుగా 4వ సంవత్సరం ఇంజినీరింగ్ చదువుతున్న విద్యార్థులు ప్రభుత్వ బడుల్లో జీఈఆర్ పెరిగేందుకు కృషి చేసిన ఉపాధ్యాయులు, అధికారులు కృషి అద్భుతం అన్నారు .పాఠశాలల్లో డిజిటల్ విద్యను మరింత బలోపేతం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం అవసరమైన అన్ని రకాల చర్యలు తీసుకుంటుందని పాఠశాల విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ప్రవీణ్ ప్రకాష్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రపంచ పౌరులుగా రాష్ట్ర విద్యార్థులను సంసిద్ధం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగంలో సంస్కరణలను రూపొందించిందని పేర్కొన్నారు రాష్ట్రంలో చేపడుతున్న ప్రతిష్టాత్మక విద్యాభివృద్ధి కార్యక్రమాలను విజయవంతం చేసేందుకు, పాఠశాల విద్యార్థులు సాంకేతికతను అందిపుచ్చుకునేలా సుమారు 2000 మంది ఇంజినీరింగ్ కళాశాలల 4వ సంవత్సరం విద్యార్థులకు ఇంటర్న్ షిప్ ప్రవేశపెట్టి ఫ్యూచర్ స్కిల్ ఎక్స్‌పర్ట అంశంలో శిక్షణ అందిస్తున్నామన్నారు. తద్వారా రాష్ట్రంలోని ప్రతి జిల్లాకు 80 మంది చొప్పున 6500 ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులకు స్కిల్స్ నేర్పించేందుకు అనుగుణంగా ఒక్కొక్కరు మూడు పాఠశాలల్లో సేవలు అందిం చనున్నారని పేర్కొన్నారు. ఈ క్రమంలో ఆయా ఇంజినీరింగ్ విద్యార్థులతో జిల్లాల్లో సంయుక్తంగా వర్చువల్ సదస్సు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ఈ రంగంలోకి అడుగుపెట్టిని విద్యార్థుల్లో పటిష్టమైన విశ్వాసాన్ని పెంపొందిం చేందుకు వారి విధి నిర్వహణలో ఎదుర్కొనే సవాళ్లను అధిగమించేందుకు ఈ సదస్సు ఉపయోగపడుతుందని ప్రవీణ్ ప్రకాష్ అన్నారు. ప్రభుత్వం అందించే సౌకర్యాల ద్వారా విద్యార్థులు తమ భవిష్యత్తును అద్భుతంగా తీర్చిదిద్దుకునేలా ప్రోత్సహించాలని ఫ్యూచర్ స్కిల్ నిపుణులను కోరారు. గతంలో ప్రాథమిక విద్య సెకండరీ విద్యలో 76.69 శాతంగా ఉన్న జీఈఆర్ 100 శాతానికి హయ్యర్ సెకండరీ విద్యలో 46.68 శాతంగా ఉన్న జీఈఆర్ 74.87 శాతానికి పెరగడంలో ఉపాధ్యాయులు, అధికారుల కృషి ప్రశంసనీయమన్నారు. 2023-24 విద్యా సంవత్సరానికి సంబంధించి మిషన్ జీఈఆర్ 100 చివరి దశలోకి ప్రవేశించడంతో ఇప్పటిదాకా 85,88, 029 మంది విద్యార్థులు పాఠశాలల్లో చేరారని పేర్కొన్నారు. బడి మానేసే ప్రమాదమున్న 1,47,779 మంది విద్యార్థులు తిరిగి పాఠశాలల్లో చేరినట్లు గణాంకాలు నమోదయ్యాయన్నారు. ప్రత్యేక కార్యక్రమాల ద్వారా ప్రభుత్వ బడుల్లో చేరిన విద్యార్థులతంగా వార్షిక పరీక్షలకు హాజరు అయితేనే తాము అనుకున్న లక్ష్యం సాధించినట్లు అని లేదంటే తమ మిషన్ అసంపూర్తిగా ఉన్నట్లు భావించాలని కలెక్టర్లు డీఈవోలు డీవీఈవోలకు తెలిపారు .ఫైనల్ ఎగ్జామ్ షెడ్యూల్ క్లాస్ 11వ మరియు 12వ రెగ్యులర్ స్ట్రీమ్ : మార్చి 1 నుండి మార్చి 20 వరకు, క్లాస్ 11వ మరియు 12వ ఓపెన్ స్కూల్ స్ట్రీమ్ : మార్చి 18 నుండి ఏప్రిల్ 4 వరకు, క్లాస్ 10వ రెగ్యులర్ స్ట్రీమ్ : మార్చి 18 నుండి మార్చి 30 వరకు క్లాస్ 10వ ఓపెన్ స్కూల్ స్ట్రీమ్ : మార్చి 18 నుండి ఏప్రిల్ 4 వరకు క్లాసుతు 1 నుండి 9 వరకు : ఏప్రిల్ 8 నుండి ఏప్రిల్ 22 వరకు, పాలిటెక్నిక్ : మే 24 ఐఐటీ జూన్ 24, ఐటిఐ : ఆగస్టు 24 ఉంటాయని ఫైనల్ ఎగ్జామ్ షెడ్యూల్‌ను ప్రభుత్వం ప్రకటించిందన్నారు. ఆయా >>2

# 'నగదు విడుదల' వివరాలు ఇవీ..

**విజయవాడ ఫిబ్రవరి 11 ప్రభాతవార్త ప్రతినిధి :** ఏపీలో మహిళలకు జగన్ సర్కార్ శుభవార్త చెప్పింది. ఈ నెల 16న చిత్తూరు జిల్లా కుప్పంలో వైఎస్సార్ చేయూత పథకం కింద అకౌంట్లలో డబ్బుల్ని జమ చేయనున్నారు. ఆ రోజు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి కార్యక్రమంలో పాల్గొని బటన్ నొక్కి డబ్బుల్ని విడుదల చేస్తారు. అనంతరం జరిగే సభలో మాట్లాడుతూ వైఎస్సార్ చేయూత పథకం కింద ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు చెందిన 45 నుంచి 60 ఏళ్లలోపు మహిళలకు ప్రభుత్వం ఏటా రూ.18,750 అందిస్తోంది. అలాగే ఈసారి ప్రభుత్వం పథకాలు, అకౌంట్లలో డబ్బులు జమ చేసే షెడ్యూల్‌ను విడుదల చేశారు. ఫిబ్రవరి 16న కుప్పం నుండి వైయస్సార్ చేయూత విడుదల చేస్తారు. ఫిబ్రవరి 21న అన్నమయ్య జిల్లాలో రైతులకు ఇన్‌ఫుట్ సబ్సిడీ నిధులు విడుదల చేస్తారు. ఫిబ్రవరి 24 కర్నూలు నుంచి వైఎస్సార్ ఈబీసీ నేస్తం మూడో విడత నిధులు విడుదల చేస్తారు. ఫిబ్రవరి 27న గుంటూరులో విద్యా దీవెన 4వ విడత నిధులు విడుదల చేస్తారు. మార్చి 5న సత్యసాయి జిల్లా నుంచి వసతి దీవెన రెండో విడత విడుదల చేస్తారు. వాలంటీర్లకు వందనం >>2



ఆదివారం ఇచ్ఛాపురంలో జరిగిన 'శంఖారావం'లో పాల్గొన్న లోకేష్ తదితర నేతలు

# 'రెడ్ బుక్' అంటేనే వారికి భయం..భయం

## ఉత్తరాంధ్ర టిడిపికి కంచుకోట

### విశాఖలో ఎమ్మార్వోను కిరాతకంగా చంపిన వైఎస్సార్సీ నేతలు

### నిరుద్యోగ యువతను మోసం చేసిన సిఎం జగన్

### ఇచ్ఛాపురం 'శంఖారావమ్'లో లోకేష్

**ఇచ్ఛాపురం (శ్రీకాకుళం జిల్లా) ఫిబ్రవరి 11 ప్రభాతవార్త:** రెడ్‌బుక్ చూస్తుంటే వైసీపీ సైకోలంతా భయపడుతున్నారని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఆక్షేపించారు. ఉత్తరాంధ్ర తనకు అమ్మ లాంటిదని, అమ్మ ప్రేమకు కండిషన్స్ ఎలా ఉండవో ఉండవు. ఉత్తరాంధ్ర ప్రజల ప్రేమకు కూడా నిబంధనలు ఉండవని ఆయన వ్యాఖ్యానించారు. జిల్లాలోని ఇచ్ఛాపురం నుంచి శంఖారావం కార్యక్రమాన్ని లోకేష్ ఆదివారం లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా >>2

## నలుగురు పోలీసులపై

# సస్పెన్షన్ వేటు

### తిరుపతి పార్లమెంటు ఉప ఎన్నికలో దొంగ ఓట్లు వేయించిన కేసు



**తిరుపతి,ఫిబ్రవరి 11ప్రభాతవార్తప్రతినిధి:** 2021లో జరిగిన తిరుపతి పార్లమెంట్ ఉపఎన్నికల్లో ఎఫిక్ కార్డులతో దొంగ ఓట్లు వేయించారని, అక్ర మాలు జరిగాయంటూ ఫిర్యాదులు వచ్చినా చర్యలు తీసుకోలేదనే నెపంతో కొందరు తిరుపతి జిల్లా పోలీసు అధికారులపై ఎన్నికల కమిషన్ వేటువేసింది. తిరుపతినగరంలో ఎఫిక్‌కార్డులు డౌన్‌లోడ్‌చేసి, దొంగ ఓటరుకార్డులతో బయటి ప్రాంతాలకు చెందిన జనాన్ని ఓటర్లుగా తరలించి దొంగ ఓట్లు వేయించారు. అప్పట్లో ఈ ఎన్నికల్లో అక్రమాలపై టిడిపి, బిజెపి, కాంగ్రెస్,జనసేన పార్టీల నేతలు పోలీసు అధికారులకు, ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదులపై ప్రస్తుతం తీసుకుంటున్న చర్యల్లో 2021లో తిరుపతి ఈస్టుపోలీసుస్టేషన్ సిఐగా పనిచేసిన ప్రస్తుతం తిరుపతి జిల్లా ఎస్‌బి సిఐగా ఉన్న శివ ప్రసాద్‌రెడ్డి, అప్పటి నగరవెస్టు సిఐ ప్రస్తుతం సత్యసాయిజిల్లాలో సిఐగా ఉన్న శివప్రసాద్, గతంలో ఈస్టు ఎస్‌ఐ జయస్వాములు ప్రస్తుతం కర్నూలు ఎస్‌బి సిఐగా ఉన్న ఇతనిపై, గతంలో ఈస్టు హెడ్‌కానిస్టేబుల్‌గా ఉన్న ద్వారకనాథరెడ్డిలను సస్పెండ్ చేస్తూ అనంతపురం డిఐజి ఆర్‌ఎన్ అమ్మిరెడ్డి ఆదేశాలిచ్చారు. >>2

## ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీలకుండా

# కాంగ్రెస్, వైఎస్సార్సీ రాజకీయం

### విభజన హామీపై కెవిపి ఇన్నాళ్లు ఎందుకు నోరు మెదపలేదు?

### పొత్తులపై అధిష్టానానిదే నిర్ణయం

### బిజెపి జాతీయ కార్యదర్శి సత్యకుమార్



**అనంతపురం, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త బ్యూరో :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీలకుండా కాంగ్రెస్ పార్టీ, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాజకీయం చేస్తోందని ప్రభుత్వ వ్యతిరేక ఓట్లు ఎట్టి పరిస్థితిలో చీలవని బిజెపి జాతీయ కార్యదర్శి సత్యకుమార్ వెల్లడించారు. ఆదివారం స్థానిక రహదారులు, భవనాల శాఖ అతిథి గృహంలో ఆయన విలేకరులతో సమావేశంలో మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపికి వైసిపి ముడుపులు ఇస్తోందని కాంగ్రెస్ పార్టీ వారు ఆరోపించడం అవాస్తవమని దేశ ప్రధాని నరేంద్ర మోది, కేంద్ర మంత్రులు అమిత్‌షా, జేపి నడ్డా పేరు చెబితేనే ప్రతిపక్ష పార్టీలకు వణుకు పుడుతోందని ఇలాంటి పరిస్థితిలో ముడుపులు ఇచ్చే ధైర్యం ఎవరికి ఉందని ఆయన ప్రశ్నించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తాము బిజెపికి ముడుపులు ఇస్తున్నామని చెప్పమనండి చూద్దాం అంటూ ఆయన ప్రశ్నించారు. బిజెపి ఇతర పార్టీలతో పొత్తుల విషయం కేంద్ర నాయకత్వమే చూసుకుంటుందని అధికారికంగా పార్టీ నాయకత్వం ప్రకటిస్తుందని ఓ ప్రశ్నకు సమాధానంగా సత్యకుమార్ ప్రకటించారు. టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు బిజెపి ముఖ్యలను కలవడం ద్వారా పొత్తులు ఒకే అయినట్లేనా అని విలేకరులు అడగ్గా అది కూడా పార్టీ నాయకత్వమే ప్రకటిస్తుందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దేశ ప్రధాని మోదిని కలవడంపై విలేకరులు అడగ్గా రాష్ట్రంలో అభివృద్ధి కార్యక్రమాల విషయంలోనే కలిశారని కేంద్ర మంత్రి అమిత్‌షా, జేపి నడ్డాను కలవలేదు కదా అని అయన విలేకరులు అడిగిన ప్రశ్నకు సమాధానం ఇచ్చారు. కాంగ్రెస్ సీనియర్ నాయకుడు కేవిపి రామచంద్రారావు ఇన్నాళ్లు తెలంగాణ రాజకీయం చేసి ఇప్పుడు ఆంధ్రాలో రాజకీయం చేస్తున్నాడని, విభజన హామీలపైన ఏనాడైనా పార్లమెంటులో కేవిపి ప్రశ్నించాడా అని సత్యకుమార్ నిలదీశాడు. ఆంధ్రప్రదేశ్ >>2

# విహార యాత్రలో విషాదం ముగ్గురు మృతి

**రంపచోడవరం, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త:** అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం మండలం ఐ.పోలవరం గ్రామ సమీపంలో ఉన్న సీతపల్లి వాగులో విహారయాత్రకు వచ్చిన ఐదుగురిలో ముగ్గురు స్నానానికి దిగి ప్రమాదవశాత్తు మృతి చెందిన సంఘటన ఆదివారం నాడు చోటుచేసుకుంది. గోకవరం మండలం రంప ఎర్రంపాలెం గ్రామంలో ఉన్న జిల్లా పరిషత్ హైస్కూల్లో పదో తరగతి చదువుతున్న ఐదుగురు విద్యార్థులు ఆదివారం విహారయాత్రకు వచ్చి సీతపల్లి వాగులో స్నానానికి దిగారు. లోతైన ప్రదేశం కావడంతో ముగ్గురు మునిగి పోయి మృతి చెందారు. మృతులు కాకర వీర వెంకట అర్జున్ (16), జి.లావేటి రామన్ (16), అండి బోయిన రామన్ (16), సమాచారం అందిన వెంటనే ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు ఫైర్ సిబ్బంది, గజ ఈతగాళ్ల సహాయంతో మృతదేహాలను వెలికి తీసి పోస్టు మార్టం నిమిత్తం రంపచోడవరం, ఏరియా ఆసుపత్రికి తరలించారు.



కేంద్రహోంమంత్రి అమిత్‌షా ఆదివారం మైసూర్‌లోని చాముండేశ్వరి ఆలయాన్ని సందర్శించిన దృశ్యం

# కాంగ్రెస్, వైఎస్సార్సీ రాజకీయం

>> రాష్ట్రాన్ని విభజించి కాంగ్రెస్ పార్టీ ఎన్నో తప్పులు చేసిందని ముక్కుకు నేలకు రాసి కాంగ్రెస్ నేతలు ఆంధ్రప్రదేశ్ ప్రజలు క్షమించాలని కోరాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్ర ప్రజలకు కాంగ్రెస్ ఎంతో అన్యాయం చేసి ఇప్పుడు ఎన్నికల ముందు విభజన హామీలు నెరవేర్చలేదని బిజెపిపై నిందలు వేయడం ఎంత వరకు సబబు. పదేళ్ల పాటు జేడీ శీలం లాంటి ఈ కాంగ్రెస్ ముఖ్యనేతలం దరూ ఎక్కడ ఉన్నారు అని ఆయన ప్రశ్నించారు. విభజన హామీలను 80 శాతం అమలు చేసిన ఘనత బిజెపి కేంద్ర ప్రభుత్వానికే దక్కిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వాలు మేమే ఈ పనులు చేస్తామని చెప్పడం ద్వారా కొన్ని ప్రతిపాదనలు రాష్ట్రం నుంచి కేంద్రానికి పంపకపోవడం వల్ల కొన్ని విభజన హామీలు చేయలేకపోయి ఉండవచ్చునని సత్యకుమార్ వెల్లడించారు. 60 ఏళ్ల పాటు ఏపి పరిపాలించిన కాంగ్రెస్ పార్టీ పోలవరం ప్రాజెక్టును ఎందుకు పూర్తిచేయలేక పోయారని ఆయన ప్రశ్నించారు. బిజెపి పైన ఎన్ని ఆరోపణలు చేసినా కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ 2014, 19 ఎన్నికల్లో రాణించలేక పోయారని 2019 ఎన్నికల్లో అమేఠీలోనే ఓడిపోయారని ఆయన విమర్శించారు. కాంగ్రెస్ నేత కేవీపి రామచంద్రారావు స్నేహ ధర్మం పాటించి వైఎస్ షర్మిలాకు తోడుగా నిలిచారని ఇందులో ఎలాంటి తప్పులేదని, రాష్ట్ర అభివృద్ధి కోసం కేంద్రంలో ఉన్న బిజెపి అభివృద్ధి కోసం ఎంతో కృషి చేసిందని ఈ సమయంలో బిజెపిపై ఆరోపణలు చేయడం రామచంద్రారావుకు తగదన్నారు. ఎన్నికలు మరో ఆరు నెలలు సందర్భంలో తెలంగాణాలోని నాయకులు అక్కడ పార్టీ పెట్టిన వారు ఇక్కడకు వచ్చి రాజకీయం చేయడం ఎంటని ఆయన ప్రశ్నించారు. విలేకరుల సమావేశంలో బిజెపి జిల్లా అధ్యక్షులు సందింటి శ్రీనివాసులు, జిల్లా నేతలు అల్లాడి రామచంద్రయ్య, లలిత్‌కుమార్, అశోక్‌రెడ్డి, సోమయ్య, దేవిరెడ్డి లక్ష్మిదేవి, ఆశోక్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌లోకి హైదరాబాద్ మాజీ మేయర్ 'బొంతు'

### తెలంగాణ సిఎం రేవంత్‌రెడ్డితో భేటీ, ఎంపీ టిక్కెట్ కోసం యత్నాలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,ఫిబ్రవరి11:** మాజీ మేయర్ బొంతు రామ్మోహన్ కాంగ్రెస్‌లో చేరేందుకు సన్నద్ధమయ్యారు. ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని ఆయన నివాసంలో కలిశారు. ఆయన మల్కాజ్‌గిరి లేదా సికింద్రాబాద్ నుంచి ఎంపీగా కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసేందుకు అవకాశం ఇవ్వాలని సిఎం రేవంత్‌ను అడిగినట్లు సమాచారం. ఆయన సిఎం రేవంత్‌ను కలిసిన సందర్భంగా కాంగ్రెస్ నేతలతో పాటు ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్‌రెడ్డి కూడా ఉన్నారు. బిఆర్ఎస్ అధినేత కెసిఆర్‌కు,మాజీ మంత్రి కెటిఆర్‌కు ఎంతో సన్నిహితంగా బొంతు రామ్మోహన్ మెలిగేవారు. బొంతు రామ్మోహన్ కొంతకాలంగా బిఆర్‌స్ పెద్దలకు దూరంగా ఉంటున్నారు. బిఆర్ఎస్ ఎంపీ టిక్కెట్ లభించే అవకాశం లేకపోవడంతోనే ఆయన పార్టీ మారుతున్నారని ప్రచారం. ఇదిలా ఉండగా, బిఆర్ఎస్ కార్పొరేటర్ మాజీ డిప్యూటీ మేయర్ బాబా రెండు,మూడు రోజుల క్రితమే కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌చార్జీ దీపా మున్షీ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిపోయారు. త్వరలో మరో 20 మంది బిఆర్ఎస్ కార్పొరేటర్లు కాంగ్రెస్‌లో చేరనున్నారని సమాచారం. ఇటీవల మాజీమంత్రి పట్నం మహేందర్‌రెడ్డి సిఎం రేవంత్‌రెడ్డిని సతీసమేతంగా కలిశారు. ఆయన ఎంపీ టిక్కెట్ కోరుతున్నట్లు సమాచారం.

# నలుగురు పోలీసులపై సస్పెన్షన్ వేటు

>> అప్పట్లో అలిపిరి సిఐగా ఉన్న దేవేంద్రకుమార్‌ను విఆర్‌కు ఆదేశించింది. 2021 ఉప ఎన్నికల ప్రభావం మూడుసంవత్సరాల తరువాత కేంద్ర,రాష్ట్ర ఎన్నికల సంఘం అధికారులు స్పందించడంతో చర్యలకు ఉపక్రమించారు. ఇప్పటికే ఈ ఉప ఎన్నికల ఆక్రమాల్లో గతంలో తిరుపతి నగర పాలక కమిషనర్‌గా పనిచేసిన పిఎస్ గిరీషా, ఉప కమిషనర్ చంద్రమౌళీశ్వర్‌రెడ్డిలతోటాటు మరో ముగ్గురు రెవెన్యూ అధికారులు సస్పెండ్‌కుగురైన విషయం విదితమే. ఈ బోగస్ ఓటరుకార్డులు తయారు చేయడం, దొంగఓట్లు వేయించుకునేలా అధికారులపై ఒత్తిడి తీసుకువచ్చిన సూత్రధారులు వైసిపి ప్రజాప్రతినిధులపై కూడా కేంద్ర ఎన్నికల సంఘం అధికారులు చర్యలకు ఉపక్రమించే సూచనలు ఉన్నాయనేది గుప్పుమంటోంది. తిరుపతిలో బోగస్ ఓట్ల నమోదులో, ఎపిక్ కార్డులు తయారీ ఘటన లో ఇంకా మరెంతమందిఅధికారులు ఇంటికి వెళతారనేది మాత్రం అధికారవర్గాల్లో విస్తుగొలుపుతోంది.

# సాగులో కొత్త సంస్కరణలు

>> నిర్మాణం పూర్తిచేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు.మత్స్యకారులు, ఆక్వా రైతుల సంక్షేమం, అభివృద్ధి కోసం 10 ప్రాసెసింగ్ యూనిట్లు, 23 ప్రాసెసింగ్ యూనిట్లతో పాటు, 100 ఆక్వా హబ్‌లు ఏర్పాటు చేయనున్నారు. 100 ఆక్వా హబ్‌లలో ఇప్పటికే 25 హబ్‌లు మంజూరు కాగా, ఈ నెలలోనే వాటి పనులు మొదలు పెట్టనున్నారు. మొత్తం 133 ప్రాసెసింగ్, ప్రిప్రాసెసింగ్ యూనిట్లు, ఆక్వా హబ్‌లకు దాదాపు రూ646.90 కోట్లు వ్యయం అవుతుందని అంచనా తొలి దశలో 4 ఫిషింగ్ హార్బర్లు. ఉప్పాడ (తూ.గో), నిజాంపట్నం (గుంటూరు), మచిలీపట్నం (కృష్ణా), జువ్వలదిన్నె (నెల్లూరు)లో వచ్చే ఏడాది (2022) డిసెంబరు నాటికి పూర్తి చేయాలని లక్ష్యం. రెండో దశలో శ్రీకాకుళం జిల్లా బుడగట్లపాలెం. విశాఖ జిల్లా పూడిమడక, పశ్చిమ గోదావరి జిల్లా బియ్యపు తిప్ప, ప్రకాశం జిల్లా ఓడ రేకవలో ఫిషింగ్ హార్బర్ల నిర్మాణం చేపడుతున్నట్లు అధికారులు వెల్లడించారు.

# ఎన్నికల శిక్షణ నెలాఖరులోగా పూర్తి

>> అయితే ఇంకా ఎవరైనా వారి విధులో ఇప్పటి వరకూ చేరకుంటే అటు వంటి వారి వివరాలను తమ వెంటనే తెలియజేస్తే ఆ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఎన్నికల సంఘం మార్గదర్శ కాలకు అనుగుణంగా ఓటర్లకు సౌకర్యాలు కల్పించే కేంద్రాలు, హోమ్ ఓటింగ్ బృందాలకు తగినంత మంది సిబ్బందిని సమకూర్చుకోవాలని సూచించారు. విభిన్న ప్రతిభావంతులు, వయో వృద్దులకు హోమ్ ఓటింగ్‌కు బృందాలను ఏర్పాటు చేయాలన్నారు. పోలింగ్ సిబ్బంది డాటాను సంబందిత పోర్టల్ వెంటనే ఫీడ్ చేయాలన్నారు. ఎలక్షన్ సీజర్ మేనేజ్మెంట్ సిస్టమ్ను పటిష్టంగా అమలు పర్చేందుకై సంబంధిత రెగ్యులేటరీ అథారిటీలతో సమన్వయంతో వ్యవహరిస్తూ ఉండాలని, ప్రతి అథారిటీ నుండి తప్పని సరిగా ఒక నోడల్ అధికారి వుండేలా చూసుకోవాలన్నారు. ఇవిఎం లను తరలించే వాహనాలతో పాటు ఫ్లయింగ్ స్క్వాడ్లు స్టాటిక్ సెర్వెలెన్స్ టీములు వీడియో వ్యూయింగ్ టీములు మరియు ఇతర బృందాల వాహనాలకు తప్పని సరిగా జి పి ఎస్ సౌకర్యం ఉండాలని సూచించారు. కమ్యూనికేషన్ ప్లాన్ అమల్లో భాగంగా జిల్లా కేంద్రం నుండి బ్లాక్ స్థాయి వరకూ ఉండే అందరి అధికారులతో పటిష్ఠమైన కమ్యూనికేషన్ వ్యవస్థను ఏర్పాటు చేసుకోవాలి, సమస్యాత్మమైన పోలింగ్ స్టేషన్లు అన్నింటికి తప్పని సరిగా మైక్రో అబ్జర్వర్లను నియమించాలని, వెబ్ కాస్టింగ్‌తో పాటు మీడియో గ్రఫీ కవరేజ్లో ఆయా పోలింగ్ కేంద్రాల పరిసరాలను కూడా చిత్రీకరించేలా చర్యలు తీసుకోవాలన్నారు. అందుకు అవసరమైన వీడియో గ్రాఫర్లను జిల్లా స్థాయిలోనే సమకూర్చుకోవాలన్నారు. పలు రకాల యాప్ల వినియోగాన్ని విస్తృస్థాయిలో పెంచేందుకు టెక్నాలజీ వినియోగ ప్రణాళికను పటిష్టంగా అమలు పర్చాలన్నారు. ఈ సమావేశంలో అన్ని జిల్లాల ఎన్నికల అధికారులతో పాటు అదనపు సీఈవోలు పి కోటేశ్వరరావు ఎమ్ఎన్ హరెంధిర ప్రసాద్, జాయింట్ సీఈవో ఎ వెంకటేశ్వరరావు డిప్యూటీ సీఈవో కె విశ్వేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రులు, అధికారులకు విద్యుత్ రాయితీలు కట్: అసోం సీఎం

**గువాహతి, ఫిబ్రవరి 11:** రాష్ట్రప్రభుత్వంలోని మంత్రులు, ప్రభుత్వ అధికారులకు విద్యుత్ రాయితీలు ఇచ్చేప్రసక్తిలేదని అస్సోం సీఎం హిమంతబిశ్వశర్మ ప్రకటించారు. ఇకపై మంత్రులు, ప్రభుత్వ అధికారుల క్వార్టర్లకు ప్రీపెయిడ్ మీటర్లు ఏర్పాటుచేసానతమని చెప్పారు. తద్వారా వారి జీతాలనుంచి సంబంధిత విద్యుత్‌ఛార్జీలు వసూలుచేస్తామని వెల్లడించారు. ఇదే అంశాన్ని ఆయన తన సోషల్ మీడియా అకౌంట్‌పై పోస్టుచేసారు. అసాట్సంలో ఇకపై ఏ మంత్రి అధికారి లేదా ప్రభుత్వ ఉద్యోగికి విద్యుత్ రాయితీ ఇవ్వబోమని ప్రకటించారు. మంత్రుల క్వార్టర్లు, కాలనీలు, నివాసాలతోపాటు ప్రభుత్వ క్వార్టర్లలోప్రీపెయిడ్‌మీటర్లు బిగించాలని విద్యుత్‌శాఖను ఆదేశించినట్లు సీఎం హిమంత బిశ్వశర్మ తెలిపారు. ఈనేపథ్యంలో వారందరి నెలవారీ జీతాలనుంచి విద్యుత్ బిల్లు ఛార్జీలను నామమాత్రంగా మినహాయిస్తామని వెల్లడించారు. విద్యుత్ శాఖ అధికారులతో నిర్వహించిన సమీక్ష సందర్భంగా ఈనిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు.

**SINGAM KUIL BLUE SUNDAY**
DrawDate on:11/02/24

DAY - SINGAM SERIES Dr No:225
1st Prize Rs.100000/- 744544
2nd Prize Rs.7000/- 72638
3rd Prize Rs.3500/-
14805 32724 33419 35953 43540
62734 88984 89114 90418 97962
4th Prize Rs.200/-
0255 1647 3388 3868 4613 5737 5940
6599 6643 8110
5th Prize Rs.100/-
0690 1888 2782 2918 3198 3322 3905
5100 5585 6171
6th Prize Rs.50/-
0102 1822 2942 4515 6132 7348 9434
0185 1896 3149 4646 6173 7422 9582
0272 1984 3165 4688 6446 7455 9678
0537 2265 3229 5027 6479 7892 9771
0564 2286 3418 5270 6524 8133 9785
0770 2505 3424 5294 6641 8160 9803
0931 2543 3488 5426 6789 8262 9816
0992 2649 3546 5666 6811 8293 9834
1073 2675 3612 5692 6870 8340 9874
1096 2764 3749 5762 6948 8629 9969
1383 2771 3796 5768 7007 8743
1420 2813 3832 5945 7033 8937
1443 2861 3878 5978 7037 9088
1458 2929 3949 5989 7187 9272
1493 2931 4477 6059 7302 9384

DAY - KUIL SERIES Dr No:225
1st Prize Rs.100000/- 485293
2nd Prize Rs.7000/- 29835
3rd Prize Rs.3500/-
03782 08357 13490 55273 57380
76263 85046 93349 93621 97155
4th Prize Rs.200/-
1064 3426 4453 4475 5291 6312 6764
7073 8005 9589
5th Prize Rs.100/-
0752 2213 3831 7549 7550 7567 8690
9087 9480 9848
6th Prize Rs.50/-
0009 0850 1769 3600 5490 7077 9326
0147 0901 1775 3672 5507 7333 9331
0295 0960 1787 3740 5615 7748 9468
0300 1026 2037 3786 5665 7830 9595
0333 1036 2039 4302 5797 7960 9648
0348 1118 2198 4373 5801 8040 9700
0381 1180 2237 4374 6003 8123 9706
0422 1257 2401 4532 6056 8180 9850
0461 1263 2418 4559 6283 8535 9889
0564 1522 2522 4608 6515 8728 9983
0568 1645 2681 4610 6531 8847
0701 1697 2868 4665 6544 8851
0717 1711 2962 4726 6667 8864
0811 1741 3013 4740 6956 8886
0835 1760 3563 5354 6987 9035

**ROSA DEAR SILVER SUNDAY**
DrawDate on:11/02/24

DAY - ROSA SERIES Dr No:225
1st Prize Rs.100000/- 557359
2nd Prize Rs.7000/- 23313
3rd Prize Rs.3500/-
01237 01831 16427 20586 30994
79532 82518 93623 94857 96827
4th Prize Rs.200/-
0568 4631 4710 5244 5589 7002 7139
8572 9398 9407
5th Prize Rs.100/-
0183 1186 2595 2772 4229 5342 5826
6483 6528 9213
6th Prize Rs.50/-
0005 1650 2926 4069 5759 7446 8924
0050 1780 2946 4106 5779 7503 8943
0199 1830 3050 4276 5782 7524 8960
0250 2022 3362 4444 5882 7625 8982
0427 2044 3470 4517 6258 7658 9007
0722 2062 3510 4581 6261 7919 9051
0893 2121 3525 4696 6317 7978 9093
0975 2136 3639 4835 6384 8355 9140
1114 2416 3686 4847 6548 8385 9267
1185 2495 3692 4917 6577 8413 9644
1235 2546 3743 5133 6821 8464
1349 2644 3767 5286 6834 8655
1446 2821 3836 5332 6981 8656
1564 2901 3972 5493 7042 8745
1608 2924 3996 5654 7317 8815

DAY - DEAR SERIES Dr No:225
1st Prize Rs.100000/- 961485
2nd Prize Rs.7000/- 48917
3rd Prize Rs.3500/-
18209 24565 37078 38488 48146
59478 75474 75704 80082 93561
4th Prize Rs.200/-
1073 1852 3018 3765 4187 4196 6004
6427 8752 9403
5th Prize Rs.100/-
0045 0526 0642 1341 3799 3806 5426
7286 9507 9632
6th Prize Rs.50/-
0019 1306 2983 3945 5638 7033 8775
0055 1548 2991 3979 5668 7055 8843
0083 1727 3069 3992 5851 7279 9134
0222 1742 3126 4087 5897 7287 9157
0242 1761 3163 4149 6040 7333 9226
0317 1848 3178 4156 6145 7688 9540
0418 2040 3312 4499 6214 7696 9551
0450 2051 3504 4597 6334 7720 9566
0659 2055 3568 4682 6362 7909 9947
0951 2343 3634 4758 6399 7915 9957
0968 2433 3822 4812 6456 7975
1010 2734 3849 5203 6552 8150
1096 2788 3872 5226 6569 8325
1276 2858 3897 5271 6837 8533
1287 2873 3907 5576 7019 8738

**THANGAM VAIRAM EFFORT SUNDAY**
DrawDate on:11/02/24

DAY - THANGAM SERIES Dr No:225
1st Prize Rs.100000/- 329266
2nd Prize Rs.7000/- 95361
3rd Prize Rs.3500/-
08463 15613 20053 31547 51150
52842 52945 73818 78848 88551
4th Prize Rs.200/-
0784 1232 2151 2569 3864 5062 5364
6188 7543 9440
5th Prize Rs.100/-
1076 2952 3806 4625 5469 6559 6801
6994 7759 9951
6th Prize Rs.50/-
0054 1390 3588 4629 5932 7498 9407
0058 1573 3611 4698 5962 7707 9460
0482 1619 3642 4700 6071 7746 9474
0545 1647 3713 4714 6158 7841 9536
0562 1656 3745 4964 6167 7867 9577
0563 1662 3784 5025 6217 7880 9733
0614 1702 3790 5106 6306 8126 9767
0656 1728 3814 5146 6311 8269 9854
0772 1979 3838 5152 6520 8717 9876
0972 2030 3889 5310 6530 8748 9906
1016 2319 4188 5437 6690 8961
1156 2330 4263 5569 6793 9051
1223 2413 4303 5624 6876 9192
1244 2948 4519 5675 7088 9299
1383 3037 4536 5687 7483 9365

DAY - VAIRAM SERIES Dr No:84
1st Prize Rs.50000/- 638338
2nd Prize Rs.7000/- 49283
3rd Prize Rs.3500/-
02989 07883 08465 09349 41883
47391 50127 75494 80825 82378
4th Prize Rs.200/-
0100 1339 3646 4437 5320 5414 6420
7110 7894 8902
5th Prize Rs.100/-
0705 1287 1364 1398 1652 2182 3117
5439 8081 8247
6th Prize Rs.50/-
0034 2405 3293 4762 6195 7693 9193
0277 2444 3589 4853 6395 7721 9309
0558 2576 3754 4881 6492 7872 9317
0711 2583 4022 4941 6501 7933 9388
0975 2751 4029 4954 6556 8079 9399
0982 2791 4032 4966 6663 8216 9432
1056 2802 4033 5081 6801 8316 9569
1245 2813 4076 5164 6832 8406 9758
1393 2830 4220 5275 7220 8411 9795
1408 2922 4376 5437 7344 8600 9803
2002 3031 4401 5479 7479 8705
2083 3108 4410 5566 7499 8918
2085 3124 4471 5975 7544 8949
2105 3167 4558 6113 7600 9143
2156 3197 4700 6140 7628 9163

**NALLANERAM MANI EFFORT SUNDAY**
DrawDate on:11/02/24

DAY - NALLANERAM SERIES Dr No:225
1st Prize Rs.50000/- 117100
2nd Prize Rs.7000/- 86672
3rd Prize Rs.3500/-
13499 21483 44736 56459 59991
60653 63287 63489 74549 90172
4th Prize Rs.200/-
0520 0604 2318 2442 3474 4498 4602
5476 6397 9145
5th Prize Rs.100/-
1004 1391 1540 4525 5324 6166 6524
6735 7463 9874
6th Prize Rs.50/-
0002 0975 1993 3221 4974 6621 8514
0059 1045 2002 3250 5072 6691 8689
0205 1065 2046 3272 5103 6755 8714
0239 1132 2101 3276 5436 7109 8893
0270 1205 2120 3605 5491 7244 8914
0341 1216 2288 3677 5637 7278 9036
0349 1361 2290 3731 5886 7426 9240
0363 1456 2394 3795 5940 7431 9408
0507 1512 2435 4030 5959 7579 9411
0519 1665 2595 4199 6352 7958 9931
0746 1676 2645 4535 6354 7977
0916 1699 2667 4560 6434 8273
0936 1791 2721 4762 6471 8337
0944 1861 2731 4883 6570 8448
0953 1966 3130 4931 6618 8452

DAY - MANI SERIES Dr No:84
1st Prize Rs.50000/- 262781
2nd Prize Rs.7000/- 00275
3rd Prize Rs.3500/-
22248 30598 48598 61181 70969
73143 85057 89508 90779 96333
4th Prize Rs.200/-
0347 2003 2633 3218 7164 7676 7733
9147 9557 9881
5th Prize Rs.100/-
0934 1005 2612 2839 2995 5645 7638
8733 8939 9420
6th Prize Rs.50/-
0094 0965 2496 4094 5365 6844 8754
0096 0978 2573 4096 5399 6882 8928
0156 1085 2750 4140 5517 6889 9108
0176 1147 2783 4142 5582 6920 9146
0208 1251 2785 4208 5620 7099 9307
0245 1288 3247 4463 5668 7310 9461
0258 1297 3319 4510 5778 7368 9629
0280 1306 3361 4542 5803 7509 9661
0315 1491 3683 4660 6018 7666 9911
0324 1584 3752 4781 6037 7911 9963
0421 1616 3753 4785 6079 7959
0460 1642 3754 4928 6226 8154
0526 1867 3949 4980 6306 8203
0547 2024 4060 5149 6351 8234
0745 2263 4091 5338 6670 8474

**KUMARAN VISHNU THUNDER SUNDAY**
DrawDate on:11/02/24

DAY - KUMARAN SERIES Dr No:225
1st Prize Rs.50000/- 825666
2nd Prize Rs.7000/- 79338
3rd Prize Rs.3500/-
12163 24513 35972 36598 44018
62673 74967 81828 89965 94802
4th Prize Rs.200/-
0559 1209 2176 6679 7213 7262 7313
7571 7591 9695
5th Prize Rs.100/-
0488 0711 0739 3526 3939 4053 5178
7620 8639 8912
6th Prize Rs.50/-
0086 1638 3248 4965 6838 8056 9192
0430 1660 3498 5188 6966 8124 9205
0538 1682 3631 5233 6981 8135 9206
0570 1765 3778 5270 7151 8326 9366
0664 1788 3800 5417 7216 8381 9502
0726 1829 4034 5440 7363 8435 9563
0732 1876 4044 5568 7521 8482 9618
0779 2090 4280 5980 7638 8559 9685
0948 2191 4339 6026 7701 8820 9715
0988 2415 4422 6286 7705 8859 9816
1006 2565 4451 6407 7807 8880
1068 2701 4493 6469 7839 8927
1236 2894 4593 6479 7929 8950
1473 3105 4676 6585 7960 8976
1492 3186 4935 6709 7988 9065

DAY - VISHNU SERIES Dr No:225
1st Prize Rs.50000/- 548976
2nd Prize Rs.7000/- 75457
3rd Prize Rs.3500/-
14776 21646 28833 37758 38886
45984 52370 65287 87894 97918
4th Prize Rs.200/-
0023 1985 2554 3193 3694 3706 4344
5052 5612 9946
5th Prize Rs.100/-
0474 1975 3905 3939 5538 6265 7711
8437 8473 9147
6th Prize Rs.50/-
0072 1630 2721 4025 6046 6880 9063
0299 1671 2806 4145 6065 7184 9390
0300 1873 2877 4208 6113 7418 9472
0426 1990 2884 4243 6140 7590 9517
0633 2030 3221 4306 6179 7880 9595
0756 2036 3230 4342 6206 7953 9640
0785 2190 3302 4425 6208 8217 9801
0794 2260 3535 4490 6326 8274 9901
0843 2306 3675 4645 6392 8278 9936
0867 2334 3682 4661 6403 8339 9966
0874 2440 3745 4682 6410 8523
0898 2498 3873 4730 6447 8649
1392 2552 3888 4917 6602 8859
1496 2698 3936 4958 6719 8939
1577 2711 3975 5465 6819 9023

**SWARNALAXMI LION RUBY SUNDAY**
DrawDate on:11/02/24

SWARNALAXMI SERIES Dr No:225
1st Prize Rs.50000/- 685232
2nd Prize Rs.7000/- 96384
3rd Prize Rs.3500/-
17331 17799 28224 39510 41791
52386 52841 63750 74477 85841
4th Prize Rs.200/-
1241 2377 2644 3089 3172 5162 6059
8118 9356 9903
5th Prize Rs.100/-
1089 1506 2017 3796 4014 4628 5938
6195 6977 9297
6th Prize Rs.50/-
0308 2051 3817 4610 6050 8052 9407
0332 2055 3833 4675 6323 8233 9413
0500 2144 3895 4766 6383 8300 9454
0579 2147 3937 4888 6471 8419 9508
0685 2178 3967 4919 6731 8655 9563
0848 2502 4051 4924 6801 8676 9629
1045 2617 4105 5165 6958 8762 9692
1340 2907 4119 5340 7278 8961 9737
1378 3047 4257 5507 7359 9106 9835
1390 3074 4272 5571 7442 9275 9858
1446 3329 4323 5802 7515 9292
1680 3378 4409 5846 7678 9325
1683 3399 4484 5940 7833 9328
1789 3511 4552 5979 7987 9388
1953 3632 4560 6036 8023 9394

DAY - LION SERIES Dr No:84
1st Prize Rs.50000/- 262785
2nd Prize Rs.7000/- 95219
3rd Prize Rs.3500/-
16424 27996 38907 49890 51617
62262 73204 84386 84959 95956
4th Prize Rs.200/-
0634 0647 0753 2494 2992 3317 4552
5195 5518 9209
5th Prize Rs.100/-
3308 3490 3642 4320 4401 4820 6593
6631 7179 7393
6th Prize Rs.50/-
0037 1312 2399 3921 5517 7436 9028
0077 1349 2428 4104 6028 7473 9032
0093 1440 2602 4264 6036 7505 9034
0124 1463 2681 4302 6098 7845 9126
0136 1508 3017 4421 6189 7909 9299
0361 1511 3044 4489 6311 7981 9573
0457 1585 3161 4495 6389 8346 9819
0585 1602 3394 4571 6412 8361 9920
0610 1675 3400 4737 6496 8427 9931
0979 1688 3483 4762 6521 8549 9967
0987 1919 3692 4987 6813 8805
1146 2070 3719 5118 6912 8883
1184 2121 3802 5158 7211 8910
1227 2198 3812 5235 7278 8951
1254 2310 3871 5379 7424 9016



ఆదివారం మధ్యప్రదేశ్‌లోని జబువాలో 'జన్‌జాతీయ సమ్మేళన్'కు హాజరైన ప్రధాని మోదీ, తదితరులు

# 'నగదు విడుదల' వివరాలు ఇవీ..

>> కార్యక్రమం షెడ్యూల్‌పై క్లారిటీ రావాల్సి ఉంది. ఈ నెలలో 3వ లేదా 4వ వారంలో ఉండే అవకాశం ఉంది. వైఎస్సార్ చేయూత పథకం ద్వారా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ కులాల మహిళలకు ఆర్థిక ప్రయోజనం లభిస్తుంది. 45 నుంచి 60 ఏళ్లలోపు మహిళలకు నాలుగేళ్ళ వ్యవధిలో రూ.75 వేలు ప్రభుత్వం అందిస్తుంది. ఏడాదికి రూ.18,750ను లబ్ధిదారుడి బ్యాంకు ఖాతాల్లో బదిలీ చేస్తారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గానికి చెందిన 45 నుంచి 60 సంవత్సరాల మధ్య వయస్సు గల మహిళలు అర్హులు మొత్తం కుటుంబ ఆదాయం రూ.10000 గ్రామీణ ప్రాంతాల్లో నెలకు రూ. పట్టణ ప్రాంతాల్లో నెలకు రూ,12000 కుటుంబం మొత్తం భూమి 3 ఎకరాల తడి భూమి లేదా 10 ఎకరాల పొడి భూమి లేదా 10 ఎకరాల తడి, పోడి భూమి కలిపి మించకూడదు. కుటుంబ సభ్యులెవరూ ప్రభుత్వ ఉద్యోగి ప్రభుత్వ పెన్షనర్ కాకూడదు. కుటుంబానికి 4 వీలర్ (టాక్సీ, ఆటో, ట్రాక్టర్లు మినహాయింపు) ఉండకూడదు. కుటుంబ సభ్యులెవరూ ఆదా యపు పన్ను చెల్లించకూడదు. పట్టణ ప్రాంతంలో నిర్మాణపు స్థలము 1000 చదరపు అడుగులు కంటే తక్కువ ఉండాలి. అప్లికేషన్ కోసం అవసరమైన అడ్రస్ ప్రూఫ్, ఆధార్ కార్డు, కుల ధృవీకరణ పత్రం, నివాస దృవీకరణ పత్రం, వయస్సు రుజువు బ్యాంక్ ఖాతా పాస్‌బుక్, ఫోటో మొబైల్ నెంబర్ కావాల్సి ఉంటుంది. రాష్ట్రవ్యాప్తంగా వాలంటీర్స్ డోర్ టు డోర్ సర్వే ద్వారా లబ్దిదారులను గుర్తిస్తారు. ఈ ప్రక్రియ ప్రభుత్వం నోటిపై చేసిన డేట్‌నుంచి మొదలవుతుంది. సాధారణంగా మే జూన్ జూలై నెలల్లో ఈ ప్రక్రియ కొనసాగుతుంది. వాలంటరీ తమ మొబైల్ అప్లికేషన్ ద్వారా లబ్దిదారుల వివరాలను సేకరించి సచివాలయం వెల్ఫేర్ కి సమర్పిస్తారు. తర్వాత వాటిని నవశకం పోర్టల్‌లో అఫ్ లోడ్ చేస్తారు. లబ్దిదారుల వివరాలు సిక్స్ స్టెప్ వాలిడేషన్‌లో పాస్ అయితే వారిని అర్హులుగా గుర్తించి డబ్బులు జమచేస్తారు.

# ప్రభుత్వ బడుల్లో 100% జిఇఆర్

>> తుది మూల్యాంకన పరీక్షలకు విద్యార్థులందరూ హాజరయ్యేలా చూసుకోవాలని కలెక్టర్లు, డీఈవోలు, డీవీఈవోలకు సూచించారు. ప్రతి విద్యార్థిని దగ్గరగా పర్యవేక్షించి, పరిశీలించాలన్నారు. దీనికి పాఠశాల నుండి గ్రామ వార్డ్ కార్యదర్శుల వరకు అందరి నుండి వివరమైన ప్రణాళిక అవసరమని ప్రవీణ్ ప్రకాష్ పేర్కొన్నారు. విద్యార్థులు మరియు ఉపాధ్యాయులను డిజిటల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ను ఉపయోగించడంలో ప్రోత్సహించడం, నిర్వహించడంలో నిపుణులుగా తీర్చిదిద్దేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు ప్రవీణ్ ప్రకాష్ వెల్లడించారు. గత ఏడాది గుంటూరు జిల్లా ఉపాధ్యాయులకు ఇచ్చిన హామీ మేరకు 10వ తరగతి బోర్డు పరీక్షలకు ఉపాధ్యాయులు 10 రోజులు ఉపయోగించే అన్ని సౌకర్యాలతో కూడిన కొత్త మూల్యాంకన కేంద్రాన్ని పరిశీలించి ప్రవీణ్ ప్రకాష్ సంతోషం వ్యక్తం చేశారు. ఈ సంవత్సరం 10వ తరగతి పరీక్షలకు సంబంధించి వేర్వేరు కేంద్రాల్లో మూల్యాంకనం జరుగుతుందని తెలిపారు. రాష్ట్ర విద్యార్థులు ప్రపంచస్థాయిలో పోటీపడేలా నెగ్గేలా తీర్చిదిద్దేందుకు ఇటీవలే ప్రభుత్వం ఎస్ఈఆర్ టీలో అంతర్జాతీయ విద్యాబోర్డు ఐబీ(ఇంటర్నేషనల్ బకలారియేట్) ని భాగస్వామ్యం చేసిందని ఉపాధ్యాయును ఉద్దేశించిన ప్రసంగంలో పేర్కొన్నారు. క్రమ పద్ధతిలో ఐబీ బోధనవైపు ప్రభుత్వం అడుగులేయడం చారిత్రాత్మక నిర్ణయమన్నారు. విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు పెంపొందించడం, పాజిటీవ్ థింకింగ్ ప్రతిభను వెలికితీయడమే ప్రధాన లక్ష్యంగా ఐబీ విధానం కొనసాగునుందన్నారు. ఐబీ విద్యాబోధనలో చదువుకున్న మన విద్యార్థులకు ప్రపంచవ్యాప్తంగా ప్రయోజనం చేకూరేలా ఎస్ఈఆర్టీ ఐబీల జాయింట్ సర్టిఫికేషన్ అందించనున్నామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రాథమిక స్థాయి నుండే ఇంగ్లీష్ మీడియంలో విద్యాబోధన చేయడం, సీబీఎస్ఈ నుండి ఐబీ దాకా అడుగులు వేయడం తదితర అంశాలపై ప్రవీణ్ ప్రకాష్ చేసిన ప్రసంగం మనసుకు హత్తుకుందని ఉపాధ్యాయులు తెలిపారు.

# 'రెడ్ బుక్' అంటేనే వారికి భయం..భయం

>> దుతూ సీఎం జగన్‌పై వైసీపీ ప్రభుత్వంపై ఘాటైన విమర్శలు, ఆరోపణలు చేశారు. ఉత్తరాంధ్ర అంటేనే, శ్రీకాకుళం అంటేనే తెలుగుదేశం పార్టీకి కంచుకోట, పౌరుషాలకు, పోరాటాలకు పురిటిగడ్డ అని అభివర్ణించారు. జగన్‌రెడ్డి ఉత్తరాంధ్రను గంజాయి కేంద్రంగా మార్చారని విమర్శించారు. ఇచ్ఛాపురం నుంచి శంఖారావం చేపట్టడం తనకు గర్వంగా ఉందని అంటూ జగన్ ప్రతి దానికిసిద్ధం, సిద్ధం అంటున్నాడని దేనికి జగన్‌రెడ్డి సిద్ధంగా ఉన్నారని ఎద్దేవా చేశారు. బీసీ బిడ్డ అమర్‌నాథ్ గౌడ్ లాంటి వాళ్లను హతమార్చిన డాక్టర్ సుధాకర్ లాంటి దళిత బిడ్డలను, మైనార్టీలను చంపిన జగన్‌ను ఇంటికి పంపడానికి మీరు సిద్ధమా? అని లోకేష్ ఈ సందర్భంగా ప్రజలనను ఉద్దేశించి ప్రశ్నించారు. భూకబ్జాలకు సహకరించడం లేదని విశాఖలో ఎమ్మార్వో రామయ్యను వైసీపీ నాయకులు అతి కిరాతకంగా చంపేశారని ఆరోపించారు. బాపట్లలో అగ్రికల్చర్ అసిస్టెంట్ పూజిత ఆత్మహత్య చేసుకున్నారని, ఆర్బీకేల్లో ఎరువులు దొంగతనం చేయడాన్ని ప్రశ్నించిన ఆమెను ఆత్మహత్య చేసుకునేలా ప్రేరేపించారని విమర్శించారు. నా ఎస్సీ, నా ఎస్టీ, నా బీసీ, నా మైనార్టీ అంటూ జగన్‌రెడ్డి కొత్త నాటకం మొదలు పెట్టారని అపహాస్యం చేశారు. 23వేల డిఎస్సీ పోస్టులు భర్తీ చేస్తామని హామీ ఇచ్చి జగన్ నిరుద్యోగ యువతను మోసం చేశారని విమర్శించారు. తన యువగళం మొదలు కావడంతో ఏం చేయాలో తెలియక కుప్పిగంతులు వేస్తున్నారని ఆక్షేపించారు. వచ్చే టీడీపీ పాలనలో ప్రతి ఏడాది డిఎస్సీ ప్రకటించి కాళీలు భర్తీ చేస్తామని లోకేష్ ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. సొంత ఛానల్, పేపర్, సిమెంట్ ఫ్యాక్టరీ ఉన్నవాడు పేదవాడు ఎలా అవుతాడని, లక్ష రూపాయల చెప్పులు, వెయ్యి రూపాయల వాటర్ బాటిల్ తాగే జగన్‌రెడ్డికి పేదవారి సమస్యలు అర్థమవుతాయా అని, సొంత చెల్లికే భద్రత లేకపోతే మనకు ఎలా రక్షణ ఉంటుందని కూడా ప్రశ్నించారు. జగన్‌రెడ్డిని చూస్తే కటింగ్,ఫిటింగ్ మాస్టర్ గుర్తొస్తాడని ఎద్దేవా చేశారు. బ్లూ బటన్‌తో పది రూపాయలు ఇచ్చి రెడ్ బటన్‌తో వంద నొక్కేస్తున్నారని, కరెంట్ చార్జీలు, బస్సు చార్జీలు పెంచడంతోపాటు చెత్త పన్నుతో ప్రజలను హింసిస్తున్నారని ఆరోపించారు. ప్రజలకు ఉమశమనం కల్పించడానికి చంద్రబాబు, పవన్ కలిపి సూపర్‌సిక్స్ ప్రకటించారని లోకేష్ ఈ సందర్భంగా పేర్కొన్నారు. టీడీపీ అధికారంలోకి వస్తే యువతకు 20లక్షల ఉద్యోగాలు, నిరుద్యోగ భృతిగా మూడు వేలు ఇస్తామని ఆయన హామీ ఇచ్చారు. స్కూల్‌కు వెళ్లే ప్రతి ఒక్కరికి 15వేలు ఇస్తామని, ప్రతి రైతుకు ఏడాదికి 20వేలు, ప్రతి ఇంటికి మూడు గ్యాస్ సిలెండర్లు ఉచితంగా ఇస్తామని, 18 ఏళ్లు నుంచి 59 ఏళ్ల మహిలకు నెలకు 1500 చొప్పున ఏడాదికి 18 వేలు ఐదేళ్లలో 90వేలు ఇస్తామని లోకేష్ హామీల వర్షం కురిపించారు. మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తామని కూడా ఆయనన్నారు. జగన్‌ని ఉత్తరాంధ్రకి పట్టిన శనిగా అభివర్ణిస్తూ మూడు రాజధానులు అంటున్న జగన్ విశాఖలో ఒక్క ఇటుకైనా వేశాడా అని ప్రశ్నించారు. విశాఖలో ప్రజాధనం లూటీ చేసి ఐదు వందల కోట్లతో ప్యాలెస్ కట్టుకున్నాడు తప్పితే ఏం చేయలేదని ఆరోపించారు. విశాఖ రైల్వేజోన్‌కు కనీసం భూమి కూడా ఇవ్వలేదని విమర్శించారు. విశాఖ ఉక్కు భూములను కాజేసేందుకు కుట్ర పన్నారని, పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేస్తామని చెప్పి రైతులను వంచించారని ఆరోపించారు. వంశధార, నాగావళి అనుంధానికి కృషి చేశామని, ప్రజల తాగునీటి కష్టాలు తీర్చేందుకు ఎన్టీఆర్ సుజల ద్వారా మినరల్ వాటర్ ప్లాంట్లు ఏర్పాటు చేశామని లోకేష్ ఈ సందర్భంగా పేర్కొన్నారు.

అలాగే ఉద్దానంలో డయాలసిస్ సెంటర్లు ఏర్పాటు చేశామని, హూదుద్, తిత్లీ తుపాన్ల సమయంలో చంద్రబాబు వేగంగా స్పందించారని చెప్పారు. ఇచ్ఛాపురం అంటే తెలుగుదేశం పార్టీ అడ్డా అన్నారు. గత ఐదేళ్లలో జగన్‌రెడ్డి ఇచ్ఛాపురం నియోజకవర్గానికి చేసింది ఏమీ లేదని విమర్శించారు. కోకోనట్ పార్క్ ఏర్పాటు చేస్తామని మోసం చేశారని ఆరోపిస్తూ మహేంద్ర తనయ, బహా/దనది ఆధునీకరణ పనులు చేపట్టలేదని విమర్శించారు. టీడీపీ అధికారంలోకి వస్తే పెండింగ్‌లో ఉన్న సాగునీటి ప్రాజెక్టులు పూర్తి చేస్తామని, జీడిపిక్క రైతులకు గిట్టుబాటు ధర కల్పించడంతో పాటు పరిశ్రమలను కూడా ఏర్పాటు చేసి ఆదు కుంటామని హామీ ఇచ్చారు. ఒక్క రెండు నెలలు ఓపికపడితే జగన్‌ఆపేసిన సంక్షేమ కార్యక్రమాలన్నీ పునఃప్రారంభిస్తామని పేర్కొన్నారు. టీడీపీకి కార్యకర్తలే బలం. ఎంతోమంది నాయకులను, మంత్రులు, ఉపముఖ్యమంత్రులను చేసిన పార్టీ మనది. జగన్‌రెడ్డి పాలనలో తనపై 22 కేసులు పెట్టారని, హత్యాయత్నం కేసు కూడా పెట్టారని అయినా తాను తగ్గేదే లేదు అంటున్నారన్నారు. చట్టాన్ని ఉల్లంఘించి ఇబ్బంది పెట్టిన వారిపేర్లు రెడ్ బుక్‌లో రాశామని, అధికారంలోకి వచ్చాక న్యాయ విచారణకు ఆదేశించి నిబంధనలు అతిక్రమించిన వారిని జైలుకు పంపిస్తామని లోకేష్ ఈ సందర్భంగా హెచ్చరించారు. అధికారంలోకి వచ్చాక వైసీపీ సైకోలకు వడ్డీతో సహా చెల్లిస్తామని హెచ్చరించారు. శంఖారావం ద్వారా మళ్లీ మనం ప్రతిగడప తొక్కాలి, బాబు సూపర్‌సిక్స్ కార్యక్రమాలను ప్రతి ఇంటికి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. స్థానిక ఎమ్మెల్యే బెందాళం అశోక్‌తో పాటు అనేక మంది టీడీపీ నాయకులు, కార్యకర్తలు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## వారం - వర్జ్యం

తేది : 12-02-2024, సోమవారం,
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,
మాఘ మాసం, ఉత్తరాయనం
శిశిర ఋతువు, శుక్లపక్షం
తదియ సా.5.45, పూర్వాభాద్ర మ.2.56
వ.రా.11.35-1.02, దు.మ.12.53-1.39
2) మ.3.11-3.57 ధనిష్ట కార్తె
శుభసమయం ఉ.9.10-9.40
రాహుకాలం-ఉ.7.30-9.00 వరకు

## వార్తాఫలం

**మేషం:** సెల్ఫ్‌డ్రైవింగ్ పట్ల జాగ్రత్తలు వహించండి. సంఘ సేవా కార్యక్రమాలలో పాల్గొంటారు.

**వృషభం :** ఎదుటి వారిని నమ్మి మోసపోయే అవకాశాలు ఉన్నాయి. జాగ్రత్త వహించండి.

**మిథునం :** అప్రయత్నంగా అందివచ్చిన అవకాశం నూతన ఉత్సాహం కలిగిస్తుంది.

**కర్కాటకం :** మీడియావల్ల లాభపడే అవకాశాలు ఉన్నాయి. రాజకీయ సభలు, సమావేశాలలో పాల్గొంటారు.

**సింహం :** కారణం లేని నిష్కారణమైన అసంతృప్తి నెలకొని ఉంటుంది. నూతన పరిచయాలు.

**కన్య :** ప్రభుత్వం నుండి రావలసిన మీరు చేసిన పనుల తాలూకు బిల్స్ మీచేతికి అందివస్తాయి.

**తుల :** ఆర్థికపరమైనటు వంటి ఒత్తిడి తాత్కాలికంగా ఏర్పడుతుంది. ఉద్యోగులకు పదోన్నతుల సూచన.

**వృశ్చికం :** వృత్తిపరంగా అభివృద్ధి సాధిస్తారు. తనఖాలు విడిపిస్తారు. ఆరోగ్య నియమాలు పాటించండి.

**ధనుస్సు :** మీ మేధస్సు నలుగురిలో ప్రశంసించబడుతుంది. ఆర్థిక ఒడిదుడుకులు చికాకు కలిగిస్తాయి.

**మకరం :** గృహోపసరాల ఖర్చులు మితిమీరుతాయి. వాయిదా పద్ధతులలో కొన్ని కొనుగోళ్ళు చేస్తారు.

**కుంభం :** వ్యక్తిగత బంధుత్వాలకు అతీతంగా వ్యవహరించండి. నూతన వ్యాపారాలు విస్తరిస్తాయి.

**మీనం :** ఉన్నతాధికారుల వలన కొంత ఇబ్బంది కలుగుతుంది. ఆలోచనలలో స్పష్టత లోపిస్తుంది.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోరి, హైదరాబా

# రాయలసీమ పౌరుషం ఉట్టిపడేలా రాప్తాడులో 'సిద్ధం' సభ



## - పది లక్షల మంది పార్టీ శ్రేణులు హాజరవుతారని అంచనా

## - రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి

**అనంతపురం, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త బ్యూరో :** రాష్ట్రంలో పొత్తులు పెట్టుకునే పార్టీలకు చెంపలు చెల్లుమనిపించేలా ఈ నెల 18వ తేదీన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాప్తాడులో సిద్ధం సభను నిర్వహిస్తున్నాం. రాయలసీమ పౌరుషం ఉట్టిపడేలా రాప్తాడు సభను జరిపితీరుతామని రాయలసీమ జిల్లాల నుంచి 10 లక్షల మంది పార్టీ శ్రేణులు హాజరవుతారని వైసిపి రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి వెల్లడించారు. స్థానిక రహదారులు భవనాల శాఖ అతిథి గృహంలో ఆదివారం ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి విలేకరులతో మాట్లాడుతూ....అనంతపురం జిల్లా కేంద్రానికి సమీపంలో రాప్తాడు ఆటోనగర్ వద్ద 200 ఎకరాల్లో పార్కింగ్ ప్లేస్‌తో సహా సిద్ధం సభను నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు తెలిపారు. రాప్తాడు సభ ద్వారా ఎన్నికల్లో యుద్ధానికి సిద్ధం అన్నట్లు సిఎం జగన్‌మోహన్‌రెడ్డి సమర శంఖారావం పూరిస్తాడని ఆయన తెలిపారు. హత్యాకాండలకు నిలయమైన ప్రాంతంలో వైసిపి ప్రభుత్వం అభివృద్ధి కార్యక్రమాలు చేసి ప్రజల్లో మంచిపేరు తెచ్చుకుందని అలాంటి సభలో సిద్ధం సభను ఏర్పాటు చేయడం విశేషం అన్నారు. సిద్ధం సభను విజయవంతం చేసేందుకు మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి నేతృత్వంలో భారీ సన్నాహాలు జరుగుతున్నాయని ఆయన వెల్లడించారు. రాయలసీమలోని 49 శాసనసభ నియోజకవర్గాలు, ఏడు పార్లమెంట్ నియోజకవర్గాల నుంచి వైసిపి క్రియాశీల నాయకులు, కార్యకర్తలు ఈ సభకు హాజరవుతున్నారన్నారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న వైసిపి ప్రభుత్వం ప్రజలకు చేసిన అభివృద్ధిని వివరించి మళ్లీ ఎన్నికల్లో ముందుకు వెళ్లేందుకు మొదటి సారిగా బీమిలి, దెందళూరులో సిద్ధం సభలను నిర్వహించి ప్రతిపక్షాల గుండెల్లో సిఎం జగన్‌మోహన్‌రెడ్డి రైల్లు పరిగెత్తించారన్నారు. 18న రాప్తాడులో నిర్వహించే సిద్ధం సభ ద్వారా పొత్తుపెట్టుకునే పార్టీలకు బెంబేలు పెట్టించడం ఖాయం అని ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్రంలో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నేతృత్వంలో వైసిపి పాలన చారిత్రాత్మకం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తీసుకువచ్చిన సంస్కరణల వల్ల సామాజిక న్యాయం జరిగి ప్రజల్లో ఎంతో మార్పు వచ్చిందన్నారు. వాలంటీర్లు, సచివాలయ వ్యవస్థల ద్వారా గ్రామ స్వరాజ్యాన్ని వైసిపి ప్రభుత్వం తీసుకువచ్చిందన్నారు. భారతదేశ రాజ్యాంగ నిర్మాత మహనుభావుడు అంబేద్కర్ కళను సిఎం జగన్‌మోహన్‌రెడ్డి నిజం చేసి చూపించాడన్నారు. అందులో భాగంగా వైసిపి ప్రభుత్వం చేసిన మేళ్లను మళ్లీ ప్రజలకు తెలియచెప్పి జనాల్లోకి వెళ్లేందుకు సిద్ధం సభను రాప్తాడులో నిర్వహిస్తున్నామని సభను విజయవంతం చేసేందుకు ఆయా ప్రాంతాల్లోని వైసిపి కార్యకర్తలు, నాయకులు ఎవరికి వారు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి విజయవంతం చేయాలని ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి పిలుపునిచ్చారు. విలేకరుల సమావేశంలో వైసిపి నాయకులు చంద్ర, శ్రీనివాసులు, రాప్తాడు మార్కెట్ యార్డ్ మాజీ అధ్యక్షులు నాగేశ్వర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఆశావర్కర్లతో చర్చలు సఫలం

## - ఆశా వర్కర్స్ యూనియన్

**విజయవాడ ఫిబ్రవరి 11 ప్రభాతవార్త ప్రతినిధి :** ఆశా కార్యకర్తల సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం సానుకూల దృక్పథంతో స్పందించిందని ఏపీ ఆశా వర్కర్స యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె ధనలక్ష్మి తెలిపారు. కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ జె నివాస్ డైరెక్టర్ జె డి గణపతిరావుతో జరిపిన చర్చలు సఫలమైనట్లు చెప్పారు. ఆ వివరాలను యూనియన్ రాష్ట్ర నాయకులు ఎ కమల కె పోశమ్మ సీ హెచ్ పద్మ, కె అన్నామణి డి జ్యోతి లక్ష్మీరేణుకతో కలిసి శనివారం విజయవాడ బాలోత్సవ్ విలేకరులకు వెల్లడించారు. ప్రభుత్వ సెలవులు, మెడికల్ లీవ్స్ వేతనంలో కూడిన ప్రసూతి సెలవులు ఇచ్చేందుకు ప్రభుత్వం అంగీకరించింది. సంబంధం లేని పనులు చేయించడానికి వీల్లేకుండా సర్క్యులర్ జారీ చేయనుంది. పనిచేయని సెల్‌ఫోన్ల స్థానంలో కొత్తవి, రికార్డులు ప్రభుత్వమే ఇస్తుంది. రూ ఆరు లక్షల ప్రమాద బీమా, వయోపరిమితి 60 నుంచి 62 ఏళ్లకు పెంచేందుకు అంగీకరించింది. విధి నిర్వహణలో మరణించిన కార్యకర్తల కుటుంబాల్లో అర్హులను ఆశా వర్కర్‌గా తీసు కోవడానికి. అవకాశం కల్పించనుంది.

# తిరుమల సమాచారం

## నాలాయిర దివ్యప్రబంధగోష్టి గానంతో పురుశైవారితోటోత్సవం



**తిరుమల, ఫిబ్రవరి 11ప్రభాత వార్త ప్రతినిధి:** ఏడుకొండల వేంకటేశ్వరస్వామి సేవలో తరించిన అనంతాళ్వారు 970వ అవతారోత్సవాలు తిరుమలలో ఘనంగా జరిగాయి. అనంతాళ్వారు పురు శైవారితోటోత్సవంలో 300 మందికిపైగా ఆళ్వారులు నాలాయిర దివ్యప్రబంధ గోష్టిగానం నిర్వహించారు. పెద్దజీయర్‌స్వామి, చిన్నజీయర్‌స్వామి, ఆళ్వారులు, వైష్ణవపండితులు కలసి అనంతాళ్వారు జీవిత చరిత్రను, జీవిత వైశిష్ట్యం వివరించారు. అనంతరం అనంతాళ్వారు వంశీకులకు మర్యాద చేశారు. తిరుమలలో వివిధ రకాల సుగంధభరిత పుష్పాల మొక్కలతో పుష్పాల తోటను ఏర్పరచి, తన జీవితాన్ని భగవంతుని పాదాల వద్ద పుష్పంగా సమర్పించుకున్న భక్తాగ్రేసరుడు అనంతాళ్వారు అని పండితులు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిటిడి ఆళ్వార్ దివ్యప్రబంధ ప్రాజెక్టు అధికారి పురుషోత్తం. అనంతాళ్వార్ వంశీకులు రంగాచార్యులు, గోవిందాచార్యులు, భక్తులు పాల్గొన్నారు.

# పలు పార్లమెంట్, నియోజక వర్గాలకు రీజనల్ కోఆర్డినేటర్ల నియామకం

**విజయవాడ,ఫిబ్రవరి11,ప్రభాతవార్తప్రతినిధి:** రాబోయే సాధారణ ఎన్నికలకుగాను పలు పార్లమెంట్ నియోజకవర్గాలకు రీజినల్ కో ఆర్డినేటర్లను వైఎస్సార్‌సీపీ నియమించింది. ఈమేరకు పార్టీ శనివారం ప్రకటన విడుదల చేసింది. గుంటూరు, నరసరావుపేట, బాపట్ల పార్లమెంట్ నియోజకవర్గాల రీజనల్ కో ఆర్డినేటర్‌గా విజయసాయిరెడ్డి, ఒంగోలు పార్లమెంట్, ఉమ్మడి నెల్లూరు రీజనల్ కో ఆర్డినేటర్‌గా చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి నియమితులయ్యారు. కర్నూల్, నంద్యాల, పార్లమెంట్ రీజనల్ కో ఆర్డినేటర్‌గా పి. రామసుబ్బారెడ్డి, కడప, రాజంపేట పార్లమెంట్ రీజనల్ కో ఆర్డినేటర్‌గా కె. సురేష్‌బాబు, ఉమ్మడి విశాఖ జిల్లా డిప్యూటీ రీజనల్ కో ఆర్డినేటర్‌గా గుడివాడ అమర్‌నాథ్, విజయవాడ నగర పార్టీ అధ్యక్షుడుగా మల్లాది విష్ణును నియమిస్తూ పార్టీ ఆదేశాలు జారీ చేసింది.

# శ్రీకాళహస్తిలో రికార్డు స్థాయిలో అభిషేకాలు



**శ్రీకాళహస్తి,ఫిబ్రవరి 11 ప్రభాతవార్త** శ్రీకాళహస్తీశ్వరాలయం ఆదివారం భక్త జనంతో నిండింది. శివనామస్మరణతో దద్దరిల్లింది. ఆలయం శివరాత్రిని మరపించింది. 25 వేల మంది దర్శనం చేసుకున్నట్లు సమాచారం. రికార్డు స్థాయిలో అభిషేకాలు జరిగాయి. అలాగే రికార్డు స్థాయిలో రాహుకేతుదోష నివారణ పూజలు జరిగాయి. పంచభూత లింగాల్లో వాయు లింగేశ్వరుడు స్వయంభువుగా వెలసి భక్తుల కొంగుబంగారంగా వరాలిస్తున్న దివ్యక్షేత్రం శ్రీకాళహస్తీశ్వరాలయానికి భక్తు తాకిడి అధికంగా చోటు చేసుకుంది. సాధారణంగానే శ్రీకాళహస్తీశ్వరాయలంలో ఆదివారం గుక్కతిప్పుకునే వీలు లేని విధంగా ఉంటుంది, ఏ సమస్య అయినా పరిష్కారం అవుతుందనే నమ్మకంతో శ్రీకాళహస్తీశ్వరుని అభిషేకాలు జరిపించుకొనుటకు వస్తుంటారు. అలాగే ఈ ఏడాది కూడా భక్తులు తండోపతండాలుగా కదలి వచ్చారు. దాంతో భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకున్న అధికారులు ముందు చూపుతో తోసులాట తొక్కిసలాటకు అవకాశం లేకుండా చర్యలు తీసుకున్నారు.. భక్తుల రద్దీని దృష్టిలో పెట్టుకున్న చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు, ఆలయ ఎఇఓ ధనపాల్ సమయస్ఫూర్తితో ముందు చూపుతో ఇన్‌అవుట్ అంటూ చర్యలు తీసుకున్నారు. దాంతో భక్తులు ప్రశాంతతో దర్శనాలు చేసుకున్నారు. ఆదివారం శ్రీకాళహస్తి పట్టణం, ఆలయ పరిసరాల్లోని నాలుగు మాడా వీధులు, సన్నిధివీధి, సువర్ణముఖి నది పరిసరాలు ఓంకార నాదం, శివనామస్మరణతో దద్దరిల్లాయి. వేకువ జామునుంచి కర్నాటక, తమిళనాడు నుంచి తరలి వచ్చిన భక్త జనం జీవనది సువర్ణముఖిలో స్నానమాచరించి స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు. నాలుగు గంటలకే అధికారులు ఆలయంలో గోపూజను పర్యవేక్షించారు. సిబ్బందికి బాధ్యతల్ని అప్పగించారు. గోపూజ అనంతరం భక్తుల్ని సర్వదర్శనానికి అనుమతించారు. కాగా ఐదుగంటల నుంచి స్వామిఅమ్మవార్లకు ఆలయం తరఫున అభిషేకాలు ప్రారంభించారు. ఆయన ఆలయంలోని తిష్టవేసి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కల్గకుండా పర్యవేక్షించారు. ఇక ప్రసాదాల తయారి కేంద్రంలో సిబ్బందికి ముచ్చెమటలు పట్టాయి. అంచనాలకు మించి భక్తులు రావటంతో భారీ ఎత్తున ప్రసాదాల అమ్మకాలు జరిగాయి.

**రికార్డు స్థాయిలో దర్శనాలు:** శ్రీకాళహస్తీశ్వరాలయానికి ఆదివారం రికార్డు స్థాయిలో దర్శనాలు జరిగాయి. రూ. 200 దర్శనం టిక్కెట్లు 1472, ప్రత్యేకద ర్శన టిక్కెట్లు కొనుగోలు చేసిన భక్తులు 3595 మంది ఉన్నారు. రాహుకేతుదోష నివారణ పూజలు 5వేలు అభిషేకాలు 83, మహాన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకాలు 40 జరిగినట్లు ప్రకటించారు. వచ్చిన భక్తులు ఇబ్బందులు పడకుండా ఏర్పాట్లు చేసారు.

## 16న రథసప్తమి వేడుకలకు తిరుమల ముస్తాబు




**తిరుమల,ఫిబ్రవరి 11ప్రభాతవార్తప్రతినిధి:** మాఘమాసం సప్తమితిధి ఘడియల్లో ఈనెల 16వతేదీ శుక్రవారం ఒకేరోజు ఏడుకొండల దేవుడు ఏడువాహనాలపై ఊరేగి భక్తులను కటాక్షించనున్నారు. సూర్యజయంతినే రథసప్తమి అని కూడా పిలుస్తారు. తిరుమలలో ఈ వేడుకలను మినీబ్రహ్మోత్సవమ్‌గా నిర్వహిస్తారు. ఆ రోజు ఉదయం5.30గంటల నుండి రాత్రి 9గంటల వరకు కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామి ఉత్సవమూర్తి మలయప్పస్వామి ఉభయదేవేరులతో కలసి సప్తవాహనాలపై ప్రత్యక్షమిస్తారు. రథసప్తమిన తొలివాహనంగా ఉదయం 5.30గంటలకు సూర్యప్రభవాహనంతో మొదలై చివరగా రాత్రి 7గంటలకు చంద్రప్రభవాహనసేవతో వాహనసేవలు ముగుస్తాయి. సాధారణంగా ఏడాదిలో వరుసగా తొమ్మిదిరోజులు పాటు 16వాహనాలపై ఊరేగే శ్రీవేంకటేశ్వరుడు రథసప్తమిన ఒకేరోజు ఏడువాహనాలను అధిరోహించి భక్తులకు దర్శనమిస్తాడు. రథసప్తమి వేడుకలకు భక్తులు అశేషసంఖ్యలో పాల్గొనే అవకాశం ఉండటంతో ఆలయ మాఢవీధుల్లో గ్యాలరీలు, షెడ్లు, తాగునీటి సౌకర్యం, తాత్కాలిక మరుగుదొడ్లు, ఆలయం పరిసరాల్లో రంగవల్లులు తీర్చిదిద్దడం పనులు జోరుగా సాగుతున్నాయి. టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి, టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి, ఆలయ అధికారులు ఏర్పాట్లపై నిమగ్నమయ్యారు.

**- రథసప్తమిన వాహనసేవలు ఇలా!:** సూర్యజయంతి (రథసప్తమిన)రోజున రానున్న శుక్రవారం తిరుమలలో ఏడువాహనసేవలు జరుగుతాయి. ఉదయం 5.30గంటలకు తొలివాహనంగా సూర్యప్రభవాహనం మొదలై ఉదయం 8గంటల వరకు మాఢవీధుల్లో ఊరేగనుంది. ఉదయం 9గంటల నుండి 10గంటల వరకు చిన్నశేషవాహనం, ఉదయం 11గంటల నుండి మధ్యాహ్నం 12గంటల వరకు గరుడవాహనం, మధ్యాహ్నం 1నుండి 2గంటల వరకు హనుమంతవాహనం, మధ్యాహ్నం 2గంటల నుండి 3గంటల వరకు చక్రస్నానమహోత్సవం, సాయంత్రం 4గంటల నుండి 5గంటల వరకు కల్పవృక్షవాహనం, సాయంత్రం 6గంటల నుండి 7గంటల వరకు సర్వభూపాల వాహనం, రాత్రి 8గంటల నుండి 9గంటల వరకు చంద్రప్రభవాహనసేవలు ఆలయ మాఢవీధుల్లో ఊరేగనున్నాయి. ఈ సందర్భంగా ఆలయంలో శుక్రవారం జరిగే ఆర్జితసేవలు కల్యాణోత్సవం, ఊంజల్‌సేవ, ఆర్జితబ్రహ్మోత్సవం, సహస్రదీపాలంకార సేవలు రద్దయ్యాయి. ఆరోజు తెల్లవారుజామున స్వామివారికి జరిగే సుప్రభాతం, తోమాల ఏకాంతంగా నిర్వహిస్తారు.

# దమ్మున్న నేత లోకేష్ - రాబోయే ప్రభుత్వంలో కీలకపాత్ర

## -టెక్కలి 'శంఖారావం'లో అచ్చెన్నాయుడు



**అమరావతి, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త ప్రతినిధి:** తెలుగుదేశం పార్టీకి రాబోయే సంవత్సరాలు నాయకత్వం వహించగల దమ్మున్న నేత నారా లోకేష్ అని రాష్ట్ర టిడిపి అధ్యక్షుడు అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. ఆదివారం రాత్రి టెక్కలిలో నారా లోకేష్ శంఖారావం సభలో అచ్చెన్నాయుడు మాట్లాడారు.. ఒక్కఫోన్ కాల్‌తో వేలమంది కార్యకర్తలు శంఖారావంలో పాల్గొందుకు తరలివచ్చారన్నారు.. నా చివరి శ్వాస వరకు టెక్కలి ప్రజలకు, ప్రజాసేవకే అంకితమవుతానని తెలిపారు.. ఎన్టీఆర్ ప్రాతినిధ్యం వహించిన టెక్కలికి, నేను ఎమ్మెల్యే కావటం, రాష్ట్ర పార్టీ అధ్యక్షుడ్ని కావటం నా అదృష్టమన్నారు.. మీ అందరి సహకారంతో 5 సార్లు ఎమ్మెల్యేగా ఎన్నికయ్యానని, అధికారమంటే ప్రజలకు సేవచేయటం, కష్టాల్లో ఉన్నవారికి అండగా నిలవటం అని భావించానని అన్నారు.. చీమకు కూడ హాని తలపెట్టకుండా సేవలందించానని అన్నారు.. ఎంతో మంది ముఖ్య మంత్రులను, మంత్రులను చూశానని, 2019లో ఎపి ప్రజలు దగా పడ్డారన్నారు. ఒక్క అవకాశం పేరుతో ఒక దుర్మార్గుడిని రాష్ట్ర ప్రజలుసిఎంను చేశారన్నారు. ఇది ముమ్మాటికీ ప్రజలు చేసిన తప్పిదమే అన్నారు.. తండ్రి అధికారాన్ని అడ్డుపెట్టుకుని లక్షలకోట్లు దోచి, 16 నెలలు జైలులో ఉన్న దొంగకు ఓటేయటం ప్రజలు చేసిన తప్పే అని అచ్చెన్నాయుడు వ్యాఖ్యానించారు.. మన పార్టీ లేకుండా చేయాలని తప్పుడు కేసులు పెట్టి అక్రమ అరెస్టులు చేశారని, జైలులో పెడితే పారిపోతామనుకున్నారని అన్నారు. తెలుగుదేశం గాలికి పుట్టలేదని, పేదల ఆకలి కేకలనుంచి పుట్టిన పార్టీ అని అన్నారు. రాష్ట్రంలో 175 స్థానాలను రాబోయే ఎన్నికల్లో టిడిపి గెలుస్తుందన్నారు. పులివెందులలో కూడ టిడిపి జెండా ఎగురవేస్తామన్నారు.. అయిదేళ్ల రాష్ట్రానికి అన్యాయం చేసిన వాడికి ఏ విధంగా ప్రజలు ఓట్లు వేస్తారని, రాష్ట్రాన్ని సర్వనాశనం చేసిన సిఎం జగన్ బటన్ నొక్కి 2.5లక్షల కోట్లు పేదలకు ఇచ్చానంటున్నా రన్నారు.. అప్పుతెచ్చిన 12 లక్షల కోట్లను ఏంచేశారంటూ ప్రశ్నించారు. రాబోయే ఎన్నికల్లో ఓడిపోతానని భావించి, నేను పేదవాడినంటూ కొత్తరాగం అందుకున్నారన్నారు. రాజధాని అంటే ఉత్తరాంధ్ర ప్రజలు మరోమారు మోసపోయి ఓట్లు వేస్తారని జగన్ అనుకుంటున్నారన్నారు.. ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఉత్తరాంధ్ర ప్రజలు జగన్‌కు కర్రుకాల్చి వాతపెట్టారన్నారు.

# నిరుద్యోగులు జగన్ సర్కార్‌ను ఇంటికి సాగనంపుతారు : ఎఐవైఎఫ్

**విజయవాడ ఫిబ్రవరి 11 ప్రభాతవార్త ప్రతినిధి :** మెగా డీఎస్సీ ప్రకటించాలని కోరుతూ ఆల్ ఇండియా యూత్ ఫెడరేషన్ సీఎం ఇంటి ముట్టడికి పిలుపునిచ్చింది.

మెగా డీఎస్సీ ప్రకటించాలని కోరుతూ ఆల్ ఇండియా యూత్ ఫెడరేషన్ సీఎం ఇంటి ముట్టడికి పిలుపునిచ్చింది. దీంతో అప్రమత్తమైన పోలీసులు తాడేపల్లిలోని ముఖ్యమంత్రి నివాసం వద్ద భారీ భద్రత ఏర్పాటు చేశారు. విజయవాడ సీపీ కార్యాలయం నుంచి సీఎం క్యాంపు కార్యాలయానికి బయలుదేరిన నాయకులను పోలీసులు అడ్డుకున్నారు. ఈ సందర్భంగా నేతలు రోడ్డుపై బైఠాయించి ఆందోళనకు దిగారు. పోలీసులు వారిని అదుపులోకి తీసుకుని బలవంతంగా వాహనాల్లోకి ఎక్కించారు. దీంతో అక్కడ పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ నాయకులు మాట్లాడుతూ డీఎస్సీ పోస్టుల సంఖ్య 23 వేలకు పెంచాలని డిమాండ్ చేశారు.

## శ్రీగంధవనంపై ఏనుగులు దాడి

## - ఇనుపకంచెలు, గంధం చెట్లు ధ్వంసం

**తిరుమల,ఫిబ్రవరి 11ప్రభాతవార్తప్రతినిధి** వేసవిప్రారంభానికి ముందే శేషాచలంఅడవిలో తిరుమల పాపవినాశం ప్రాంతంలో ఏనుగులగుంపు శ్రీగంధవనంపై దాడిచేశాయి. ఒక్కసారిగా పదివరకు ఏనుగుల గుంపు అడవిలోంచి దారితప్పి నీటికోసం వెతుక్కుంటూ పార్వేటమండపం సమీపంలోని శ్రీగంధవనంలోకి ప్రవేశించాయి. వనంకు రక్షణగా ఏర్పాటుచేసిన కంచెను, కొన్ని గంధం చెట్లను ఏనుగులు ధ్వంసం చేశాయి. ఆదివారం ఉదయం 5గంటల ప్రాంతంలో ఈ సంఘటన జరిగింది. అప్పటికే శ్రీగంధం వనంకు కాపలాగా ఉన్న భద్రత సిబ్బంది, అటవీసిబ్బంది వెంటనే సమాచారాన్ని పై అధికారులకు అందజేశారు. పెద్దసంఖ్యలో సిబ్బంది చేరుకుని ఏనుగుల గుంపును అడవిలోకి వెళ్ళగొట్టారు. అక్కడ ఉన్న నీటికొలనులో నీటిని తాగాయి. వనంలో ఏనుగుల పాదముద్రలు, అవి వేసిన పేడ ఆధారాలతో పదివరకు ఏనుగుల గుంపు ఇటుగా దారితప్పి వచ్చినట్లు కనుగొన్నారు. తిరుమల శేషాచలం అడవిలో ఏనుగులు సంచారం ఉంది. ప్రతి ఏడాది వేసవిలో నీటికోసం ఏనుగులు దారితప్పి సమీపంలోని శ్రీగంధవనంలోకి, పార్వేటమండపం ప్రాంతంలోకి వచ్చేస్తుంటాయి. శ్రీవారిపాదాల మార్గంలోనూ, ధర్మగిరి వేదపాఠశాల ప్రాంతంలోనూ ఏనుగులు సంచారం ఉంది. గత ఏడాది ఏనుగులు ఏకంగా మొదటిఘాట్‌లో రోడ్డుదాటుతూ భక్తులను భయాందోళనకు గురిచేశాయి. తాజాగా మళ్ళీ వేసవికాలం ఆరంభానికి ముందే తిరుమల అడవిలో ఏనుగుల గుంపు శ్రీగంధవనంలోకి రావడం, కంచెను ధ్వంసం చేయడంతో అటవీశాఖ అధికారులు అప్రమత్తమయ్యారు. ఇకపై ఈ ప్రాంతంలో మరింత రక్షణ చర్యలు ,భద్రత తీసుకుంటామని టిటిడి అటవీఅధికారులుతెలిపారు.



ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితులను పరామర్శిస్తున్న కమిషనర్ అరుణ

# చిత్తూరులో పిచ్చికుక్క స్వైరవిహారం

## - తోటపాళ్యంలో 48 మందిని కరచిన శునకం

**చిత్తూరు, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త:** చిత్తూరు నగరం తోటపాళ్యంలో ఆదివారం ఓ పిచ్చికుక్క స్వైర విహారం చేసింది. ఈ ప్రాంతంలో వీధుల్లో వెళ్తున్న వారిని, స్థానికులను పిచ్చికుక్క భయభ్రాంతులను చేసింది. ఒక్కసారిగా దొరికిన వారిని దొరికినట్లు కరుస్తుండటంతో ఆ ప్రాంత ప్రజలు ఆ పిచ్చికుక్కకు పూర్తిగా భయపడ్డారు. సుమారు 50 మంది వరకు కరవడంతో కుక్క కరచిన బాధితులు చికిత్స కోసం చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రికిలో ఇంజెక్షన్లు వేయించుకోవడం కోసం క్యూ కట్టారు. విషయం తెలిసిన మున్సిపల్ కమీషనర్ డాక్టర్ జె. అరుణ, డిసిహెచ్‌ఎస్ డాక్టర్ రాజశేఖర్‌రెడ్డిలు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితులను పరామర్శించి మెరుగైన వైద్యం అందించేలా చర్యలు తీసుకోవాలని వైద్యాధికారులను ఆదేశించారు. అలాగే తోటపాళ్యంలో ప్రజలపై స్వైర విహారం చేస్తున్న పిచ్చి కుక్కను సత్వరం పట్టుకోవాలని కమీషనర్ డాక్టర్ జె. అరుణ ఆదేశించడంతో రంగంలోకి దిగిన పబ్లిక్ హెల్త్ అధికారులు, సిబ్బంది ఆ పిచ్చికుక్కను పట్టుకొన్నారు. ఈ విషయంపై మున్సిపల్ కమీషనర్ మాట్లాడుతూ నగర పరిధిలో వీధి కుక్కలను సైతం పట్టుకొని దూర ప్రాంతాల్లో వదలిపెట్టాలని హెల్త్ విభాగం అధికారులను ఆదేశించారు.

# అన్ని పార్టీలూ బిజెపికి దాసోహం

# ఆర్ ఎస్ ఎస్ కబంధ హస్తాల్లో బిజెపి

## దేశం ప్రమాదకర స్థితిలో ఉంది

## విశాఖ నుంచి పోటీకి రెడీ

## మీట్ ది ప్రెస్‌లో డాక్టర్ కె ఎ పాల్

**విజయవాడ ఫిబ్రవరి 11 ప్రభాతవార్త ప్రతినిధి :** అన్నా రాజకీయ పార్టీలు కేంద్రాల్లో ఉన్న బిజెపికి దాసోహం అవుతున్నాయని ప్రజాశాంతి పార్టీ అధ్యక్షులు డాక్టర్ కే ఏ పాల్ విమర్శించారు. ఆర్‌ఎస్‌ఎస్ దేశానికి అతిపెద్ద ప్రమాదకరిగా మారిందని, బిజెపి, ఆర్‌ఎస్‌ఎస్ కబంధహస్తాల్లో దేశం ప్రమాదకరమైన స్థితిలో ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. విజయవాడ ఏపీయూడబ్ల్యూజే భవన్‌లో ఆదివారం డాక్టర్ కే ఏ పాల్ తో మీట్ ది ప్రెస్ జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హైజరైన డాక్టర్ కే ఏ పాల్ మాట్లాడుతూ దేశం ప్రమాదకరమైన స్థితిలో ఉందని దాన్ని కాపాడాల్సిన బాధ్యత అందరి మీద ఉందని ఆయన పిలుపునిచ్చారు. అంతర్జాతీయ శాంతి దూతగా ఉన్న నేను దేశాలు వదిలి తెలుగు రాష్ట్రాల్లో ఎందుకు తిరుగుతున్నాను అనేదానిపై రకరకాల ఊహాగానాలు చేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజాశాంతి పార్టీని స్థాపించటం దేశాన్ని ఆంధ్రప్రదేశ్ను శాంతియుతంగా అభివృద్ధి పథంలో పయనింపజేయటానికి తాను శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నానని పేర్కొన్నారు. డాక్టర్లు ఐఎఎస్, ఐపీఎస్ ఎంతోమంది సీనియర్లు ప్రజాశాంతి పార్టీలో చేరుతున్నారని ఆయన పేర్కొన్నారు. 54శాతం ఓటు బ్యాంకు ఉన్న పార్టీగా ప్రజాశాంతి పార్టీ నిలిచిందని తెలిపారు. మోడీ గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయని ఆయన పేర్కొన్నారు. ఎన్టీఆర్ ఏ కులం వారైనా పేద బడుగు వర్గాల ప్రజల కోసం పోరాటం చేసినట్లు ఆయన కొనియాడారు. ఎనీఆర్కు ఎందుకు భారతరత్న ఇవ్వలేదని ప్రశ్నించారు. స్వర్గీయ బాలయోగిని కుట్రజేసి చంపేశారని పివి నరసింహారావు గారి అంత్యక్రియల్లో పాల్గొని ఆయనకు భారతరత్న ఇవ్వాలని ప్రతిపాదించినట్లు ఆయన గుర్తు చేశారు. మోడీని ఢీ కొట్టి నాయకులు ఎవరూ లేదని, ఇతరులను నేను విమర్శించలేదని ఆయన పేర్కొన్నారు. పవన్ కళ్యాణ్ ఎందుకు వీటిపైన మాట్లాడటం లేదని, పవన్ కళ్యాణ్ చిరంజీవి కలిసి పెట్టిన పార్టీ ఏమైంది అని ఆయన ప్రశ్నించారు. ప్రజా రాజ్యం పార్టీని స్థాపించటం దాన్ని కాంగ్రెసుల విలీనం చేయటం వంటివి ఎందుకు చేశారు. ఇప్పటికీ ఎవరికీ తెలియదని ఆయన అన్నారు. 20 సీట్లకు ఎందుకు అమ్ముడుపోయారని ప్రశ్నించారు తాను అధికారంలోకి వస్తే 10 లక్షల కోట్లు ఒక్క సమ్మిట్ ద్వారా తీసుకొచ్చి దేశాన్ని రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో పైన చేస్తానని డాక్టర్ కే ఏ పాల్ వెల్లడించారు.

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన దగ్గరకు వచ్చి ఎకనామిక్ సమ్మిట్ పెట్టమని కోరితే తాను దానికి తగిన ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు.

కేసీఆర్ స్వస్థత పరచాలని ఆయన్ని పరామర్శించి ప్రార్థించినట్లు తెలిపారు. అటు దేశం ఇటు రాష్ట్రాలు అప్పుల కుప్పలో కూరుకు పోతున్నాయని ప్రతి వ్యక్తిపైన కోటి రూపాయల అప్పు ఉందని వీటిని తీర్చే సత్తా తనకే ఉందని పేర్కొన్నారు.

## అయోధ్యకాండ అఖండపారాయణం



**తిరుమల,ఫిబ్రవరి 11ప్రభాతవార్తప్రతినిధి:** లోకకల్యాణం కోసం సాక్షాత్తు కలియుగ ప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామిని ప్రార్థిస్తూ తిరుమల నాదనీరాజనం వేదికపై ఆదివారం ఉదయం జరిగిన 7వ విడత అయోధ్యఅఖండపారాయణం155 శ్లోకాలు నిరంతరాయంగా పండితులు పఠించారు. ఉదయం 7గంటల నుండి 9గంటల వరకు సాగిన ఈ అఖండపారాయణంలో 22వ సర్గనుండి 25వసర్గ వరకు 155 శ్లోకాలు, యోగవాశిష్ఠం, ధన్వంతరి మహామంత్రం 25 శ్లోకాలు ఆద్యంతం భక్తిభావాన్ని చాటింది. వేదపండితులు అఖండపారాయణం చేయగా పలువురు భక్తులు భక్తితో వారిని అనుసరించి శ్లోక పారాయణంతో తిరుమల మరింత ఆధ్యాత్మికత ఉట్టిపడింది. తిరుమలగిరులు ఆదివారం ఉదయం రామనామంతో ప్రతిధ్వనించాయి. ధర్మగిరివేదవిజ్ఞానపీఠం పండితుడు శేషాచార్యులు, అనంత, మారుతి శ్లోక పారాయణం చేశారు.

వార్త

మనిషి ఎలా మరణించాడన్నది కాదు, ఎలా జీవించాడన్నది ముఖ్యం.

-వాల్టర్‌స్కాట్

# రగులుతున్న 'ఐరోపా' ఖండం

ప్రజాస్వామ్య వ్యవస్థ పరిపుష్టంగా ఉన్న దేశాల్లో భావప్రకటనా స్వేచ్ఛకు ఎంతో ప్రాధాన్యం ఉంటుంది. అలాగే అభివృద్ధిచెందిన దేశాల్లో కూడా కొన్నింట మనకు ఈ స్ఫూర్తి దర్శనమిస్తుంది. ఎక్కువ శాతం యూరోపియన్ దేశాలు మాకు సమస్యలే లేవన్నట్లు వ్యవహరిస్తాయి. ప్రపంచంలోని ఇతర దేశాలకు అభివృద్ధిపరంగా దిశానిర్దేశం చేస్తాయి. అలాంటి 27 దేశాల కూటమిలో ఇప్పుడు నిరసనలు, ఆందోళనలు పెరుగుతున్నాయంటే ఆశ్చర్యం కలుగక మానదు. ఉక్రెయిన్, రష్యాదాడి మినహాయిస్తే ఈదేశాల్లో కొంత శాంతి సామరస్య వాతావరణం ఉంటుంది. అలాంటిది ఇప్పుడు రైతాంగం మొత్తం వీధుల్లోకి వచ్చారు. యూరోపియన్ కూటమి అనుసరిస్తున్న పర్యావరణ, ఇతర విధానాలు తమకు ఆర్థికభారం పెంచుతున్నాయంటూ రైతులు ట్రాక్టర్లతో నిరసనప్రదర్శనలు చేపట్టారు. ఈయూ విధానాల వల్ల తాము పండించిన ఉత్పత్తులకు గిట్టుబాటు ధరలు రాకపోగా నిర్వహణ వ్యయం మరింత భారం అవుతున్నదని ఈ రైతు సంఘాలు ఆరోపిస్తున్నాయి. ప్రత్యేకించి స్పెయిన్, పోలాండ్ దేశాల్లో ఎక్కడ చూసినా ఇప్పుడు ట్రాక్టర్లతో నిరసనప్రదర్శనలు పెరిగిపోయాయి. ఉత్పత్తి వ్యయం పెంచే విధానాలు మాకు వద్దని, లాభాలే లేకుండా ప్రస్తుత విధానాలున్నాయని, ఇక ఐరోపాయేతర దేశాలనుంచి అనవసర పోటీని ఎదుర్కొనాల్సి వస్తుందని ఈ దేశాలు వాదిస్తున్నాయి. ఇటీవల కొన్ని వారాలనుంచే ఈయూలోని సభ్యదేశాలు పర్యావరణ పరంగాను, ఇతరత్రా వ్యవసాయరంగంలో పలు ఆంక్షలతో కూడిన విధానాలు అమలుకు తెచ్చారు. వీటివల్ల తమకు ఆర్థికభారం తప్ప ప్రయోజనం లేదని రైతులు, రైతుసంఘాలు ఆరోపిస్తున్నాయి. ప్రస్తుతం ఐరోపా కూటమి అమలు చేసే విధానాల వల్ల ఇతర దేశాల దిగుమతుల కంటే కూడా స్వదేశీ ఉత్పత్తులు భారం అవుతాయని అందువల్ల ఈ విధానాలు ఐరోపాయేతర దేశాలకు మేలుచేస్తున్నట్లుగా ఉందని రైతు కమిటీలు ఆరోపిస్తున్నాయి. యుద్ధంతో రక్తమోడుతున్న ఉక్రెయిన్ నుంచి ఇప్పుడు కారుచౌకగా పాలు, ఇతర ఉత్పత్తులను దిగుమతి చేసుకుని గోదాముల్లో భద్రపరిచారని పోలాండ్ రైతులు ఆరోపిస్తున్నారు. ఉక్రెయిన్ ఆహార ఉత్పత్తులన్నీ స్పెయిన్,పోలాండ్ దేశాల గోదాముల్లో ఉంటే తమ దేశీయ ఉత్పత్తులకు ధరలు ఎలా పెరుగుతాయని అందువల్లనే ధరలు 40శాతానికి పైగా తగ్గిపోయాయని పోలాండ్ రైతులు ఆరోపిస్తున్నారు. పోలాండ్ చక్కెర, పాలు, మాంసం ఇతర ఉత్పత్తులకు ఇప్పుడు బహిరంగ మార్కెట్‌లో అత్యంత తక్కువ ధరలు పలుకుతున్నట్లు వారు వాపోతున్నారు. యూరోపియన్ యూనియన్ దేశాలు ఇటీవలి కాలంలోనే రసాయనాల వినియోగంపై ఆంక్షలు మరింత కఠినంచేసింది. కర్బన ఉద్గారాలను తక్కువ చేయాలని జారీ అయిన ఆదేశాలు ఉత్పత్తి, తద్వారా ఆదాయవనరులను కూడా తగ్గిస్తున్నట్లు రైతులు, రైతు సంఘాలు ఆరోపిస్తున్నాయి. ఈ రెండుదేశాల్లోను గడచిన వారం రోజులుగా రైతులు ఈ విధానాలకు వెంటనే స్వస్తిచెప్పాలని లేనిపక్షంలో నిరవధిక ఆందోళనలు తప్పవని హెచ్చరికలు చేస్తున్నారు. అదే స్పెయిన్‌లో అయితే ఆందోళన నిర్వహిస్తున్న రైతు సంఘాలు ప్రధాని పెడ్రోశాంచెజ్ నివాసాన్ని ముట్టడించాలని పిలుపునిచ్చాయి.మరో పదిరోజులవరకూ ఈ నిరసన ప్రదర్శనలను ఇలాగే కొనసాగిస్తామని అల్టిమేటమ్ ఇచ్చాయి. ఇప్పటికే యూరోపియన్ దేశాల్లో ద్రవ్యోల్బణం పెరుగుతూపోతోంది. రొమేనియా, చెక్‌రిపబ్లిక్, బ్రిటన్ జర్మనీ దేశాల్లో నిత్యావసరాల ధరల పెరుగుదలపట్ల తీవ్ర ఆందోళనలు వ్యక్తం అవుతున్నాయి.యూరోప్‌లోని అన్ని దేశాల్లోను ఇంచుమించుగా ద్రవ్యోల్బణం పెరిగిపోతోందన్న వాదన ఉంది.వీటివల్లనే ఒకప్పుడు బ్రిటన్‌లో ప్రధానిపదవికి లిజ్‌ట్రస్ రాజీనామా కూడాచేయాల్సి వచ్చింది. వీటన్నింటికీ మూలకారణం ఉక్రెయిన్‌పై రష్యా దండయాత్రే నని చెప్పకపత్పదు. ఉక్రెయిన్‌పై రష్యా యుద్ధం వల్లనే తమకు విద్యుత్ బిల్లులు,ఇంధన బిల్లులు,ఆహార ఉత్పత్తుల ధరలు భారీగా పెరిగిపోయాయని కొన్ని దేశాలు ఇప్పటికీ ధ్వజమెత్తుతున్నాయి. ఐరోపా కూటమి ఉక్రెయిన్‌కు మద్దతుగా నిలిచి ఆయుధాలు సరఫరా చేయడంవల్లనే చౌకగా లభించే రష్యా చమురు, గ్యాస్‌లు అందకుండా పోయాయని కొన్నిదేశాల్లో పాలకులే నిరసన తెలుపుతున్నారు. 19 దేశాల్లో ద్రవ్యోల్బణం 9.9శాతానికి చేరింది. అగ్రరాజ్యం ఫ్రాన్స్‌లో అయితే6.2శాతంగాఉంది. రొమేనియాలో కూడా ఇంధనం, విద్యుత్, ఆహార ఉత్పత్తుల ధరలు పెరిగిపోవడంపై ఇప్పటికే నిరసనలు మొదలు పెట్టారు. దీనివల్ల లక్షలాది ప్రజలు మళ్లీ పేదరికంలోకే వెళ్లిపోతారన్నది వారి వాదనగా ఉంది. ప్రజలు తాము ఇష్టపడిన ఉత్పత్తులు కొనుగోలు చేసుకునే పరిస్థితులు ఐరోపా కూటమిలో ఎక్కడా లేవు. ప్రస్తుతం కూటమి అమలుచేసే పర్యావరణ కఠిన విధానాలు రైతాంగానికి ఎంతమాత్రం అమలుసాధ్యం కాదని అందువల్లనే వీటిని తక్షణమే ఉపసంహరించి వాటిస్థానంలో రైతుకు గిట్టుబాటుధరలు, ఆహార ఉత్పత్తులకు అనువైన మార్కెట్లను కల్పించాలన్న డిమాండ్లు తెరపైకి వచ్చాయి. ఆచరణ సాధ్యంకాని విధానాలతో వ్యవసాయాన్ని కుంటుపరుస్తున్నారన్న వాదనలు తీవ్రస్థాయిలో ఉన్నాయి. కార్పొరేట్లు, పారిశ్రామిక రంగానికే ఎక్కువ ప్రాధాన్యతనిచ్చే యూరోపియన్ అగ్రరాజ్యాలు వ్యవసాయ రంగాన్ని నిర్లక్ష్యంచేస్తే ఇలాంటి పరిస్థితులే ఎదురవుతాయని ఇప్పటికీ తెలుసుకోలేకపోతున్నాయి. నిత్యావసర వస్తువులను సైతం దిగుమతి చేసుకునేందుకే ఆసక్తి చూపిస్తే ఇక భవిష్యత్తులో ఆదేశాల్లో ఆహార ఉత్పత్తులపైనా మరో ఉద్యమం నడిచినా ఆశ్చర్యపోనవసరంలేదు.

ఒక పని అంటే గాని, లేదా దానివల్ల కలిగే ఫలితాలంటే గానీ భయపడి, ఆ పని చేయడాన్ని మానుకోవడం చాలా చిన్నతనం.



మహాత్మాగాంధీ

గత చరిత్రను స్మరించడం అంటే ప్రస్తుతపు చరిత్రను మరవకుండా ఉండటానికే.



అంబేద్కర్

# కులగణనతోనే ఆర్థిక, సామాజిక న్యాయం

**దేశంలోని రెండు ప్రధాన జాతీయ పార్టీలలో ఒకటైన కాంగ్రెస్‌పార్టీ కులగణనపై స్పష్టమైన వైఖరిని వెల్లడి చేస్తూ మేము కేంద్రంలో అధికారంలోకివస్తే కులగణన చేప డతామనే హామీ ఇస్తున్న సందర్భంలో అధికార భారతీయ జనతాపార్టీ కూడా కులగణన పట్ల 2024 లోక్‌సభ ఎన్ని కలకు ముందే తనవైఖరి స్పష్టంచేయాల్సిన అవసరంఉంది. మెజారిటీ ప్రజల ప్రయోజనాలు కాపాడకుండా వారి ఆర్థిక సామాజిక సమానత్వం కోసం కృషి చేయకుండా ప్రభుత్వ లక్ష్యమైన వికసిత్ భారత్ లక్ష్యాన్ని 2047నాటికి ప్రభుత్వం ఎలా చేరుకుంటుంది. కులగణన మెజార్టీ ప్రజల ఆత్మగౌరవ ఆకాంక్ష.ఆ ఆకాంక్షను నెరవేర్చాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే. మెజార్టీప్రజల ప్రయోజనాలు నెరవేర్చకుండా ఆకాంక్షలను గుర్తించకుండా ప్రపంచంలో మూడవఅతిపెద్ద ఆర్థికవ్యవస్థగా ఎదిగినా ఉపయోగంఉండదు.భారత్ సంపన్న భారత్‌గానే కాకుండా సంక్షేమ భారత్‌గా ఎదగాలనేదే ప్రజల ఆకాంక్ష.**



డాక్టర్ తిరునహరి శేషు

భారతదేశం లాంటి అతిపెద్ద జనాభా గల ప్రజాస్వామిక దేశంలో ఆర్థిక సామాజిక న్యాయం కోసం జనగణలో భాగంగా కులగణన కూడా చేపట్టాలని దశాబ్దాలుగా వెనుకబడిన వర్గాలు డిమాండ్ చేస్తూనే ఉన్నాయి. కానీ కేంద్రంలో ఏ పార్టీ అధికారంలో ఉన్నా కుల ఆధారిత జనగణన చేయడానికి ముందుకు రాకపోవడం వలన వెనుకబడిన తరగతులకు అన్యాయం జరిగిందనే భావన వ్యక్తం అవుతుంది. బ్రిటిష్ పాలనా కాలంలో 1881 నుంచి 1931 వరకు ఆరు పర్యాయాలు జరిగిన జనాభా లెక్కల సేకరణలో కుల ఆధారిత జనగణన జరిగింది. కానీ స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత 1951 నుండి 2011 వరకు 7 పర్యాయాలు జరిగిన జనాభా లెక్కలసేకరణలో మాత్రం కేంద్రంలోని ఏప్రభుత్వం కుల ఆధారిత జనగణన చేయడానికి ముందుకు రాలేదు.కుల ఆధారిత జనగణన ద్వారానే తమ దశాబ్దాల వెనుకబాటుతనం నుండి బయటపడతామని భావిస్తున్న వెనుకబడిన తరగతులు దేశవ్యాప్తంగా జనగణనలో భాగంగా కులఆధారిత జనగణన జరగాలనే డిమాండ్‌ని ముందుకు తెస్తున్నాయి. 1948 భారత జనాభా గణాంకాల చట్టం ప్రకారంగా జనగణన చేసే బాధ్యత కేంద్ర ప్రభుత్వానిదే. 1953లో ఏర్పాటైన మొదటి జాతీయ వెనుకబడిన తరగతుల కమిషన్ చైర్మన్ కాకా కలేల్కర్ 1961కి ముందే కుల ఆధారిత జనగణన చేయాలని తన నివేదికలో సూచించారు. 1978లో ఏర్పాటు అయిన మండల కమిషన్ రిపోర్టు కూడా వెనుకబడిన తరగతుల అభివృద్ధి సంక్షేమం కోసం కులగణన చేయాలనే సూచన చేసింది. కానీ కేంద్రంలో ఏ పార్టీ ప్రభుత్వం ఉన్నా జనగణనలో కుల ఆధారిత జనగణన జరగలేదనేది వాస్తవం. గత కొంతకాలంగా దేశంలో కులగణన జరగాలనే డిమాండ్ వెనుకబడిన తరగతుల నుండి వస్తున్న నేపథ్యంలో దేశంలో సోషలిస్ట్ భావజాలానికి సోషల్ జస్టిస్‌కి కేంద్రస్థానమైన బీహార్‌లో రాష్ట్ర ప్రభుత్వం బిహారి జాతి ఆధారిత జనగణన పేరుతో కుల గణన చేయడం వలన దేశంలో బీహార్ ఒక రోల్‌మోడల్‌గా నిలబడింది. బీహార్‌లో జరిగిన కులగణన స్ఫూర్తితో ఒడిశా, మహారాష్ట్ర,రాజస్థాన్, ఛత్తీస్‌గడ్, హర్యానా, మధ్యప్రదేశ్, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాలు కూడా కుల గణన చేయాలనే నిర్ణయం తీసుకున్నాయి. బీహార్‌లో జరిగిన కులగణన అనేక ప్రశ్నలకు సమాధానం చెబుతుంది. అనేక సమస్యలకు పరిష్కారం చూపుతుందనడంలో సందేహంలేదు. బీహార్‌లో కులగణన జరగకుండా అనేక రూపాల్లో అడ్డుపడినా అన్ని అవాంతరాలను అడ్డంకులను అధిగమించి కులగణన చేయడం కులగణనికి వ్యతిరేకంగా ఉన్న వారికి చెంపపెట్టుగానే భావించాలి. భారతదేశ జనణనలో కొన్ని కులాల గణనచేసి మెజార్టీ కులాలైన వెనుకబడిన తరగతుల కులగణన చేయకపోవడం అన్యాయం అనే విషయాన్ని మరుగునపెట్టి కులగణన చేయడం వలన సమాజాన్ని దేశాన్ని కులాలవారీగా విడగొడతారా అనేవాదన తెరపైకి తెస్తూ కులగణనకి అడ్డుపడటం వాంఛనీయంకాదు. కులగణన ఆధారంగా వెనుకబాటుతనాన్ని గుర్తించవచ్చుఅని సుప్రీం కోర్టు ధర్మాసనం తీర్పుచెప్పిన నేపథ్యంలో కులగణన చేయకుండా వెనుకబాటుతనాన్ని ప్రభుత్వాలు ఎలా నిర్ధారించ



గలుగుతాయి. సామాజిక ఆర్థిక అసమానతలు విస్తృతంగా ఉన్న మనలాంటి దేశంలో సామాజిక ఆర్థిక న్యాయం కుల గణన ద్వారానే సాధ్యమవుతుందనే విషయాన్ని విస్మరించకూడదు. భారతదేశం లాంటి దేశాలలో కులాన్ని వేరు చేసి చూడటం సాధ్యంకానీ పరిస్థితుల్లో కులం ఆధారంగా వెనుకబాటుతనాన్ని గుర్తించటాన్ని అభ్యంతర పెట్టలేం. ఒకవేళ అలాంటి అభ్యంతరాలను పరిగణలోకి తీసుకుంటే మెజార్టీ కులాలకు అన్యాయం జరగక మానదు. 77సంవత్సరాల స్వతంత్ర భారతదేశ చరిత్రలో ఇదే జరిగిందనే విషయాన్ని మర్చిపోకూడదు. మెరుగైన ప్రభుత్వ విధానాల రూపకల్పనకి రిజర్వేషన్లను మరింత హేతుబద్ధంగా అమలు చేయడానికి సంక్షేమ పథకాల రూపకల్పనకి నిజమైన లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు చేరటానికి పేదలను గుర్తించడానికి అసమానతల స్థాయిని తెలుసుకోవడానికి బడ్జెట్‌లో నిధులను కేటాయించడానికి వనరుల పంపిణీకి, వివిధవర్గాల సామాజిక ఆర్థిక స్థితిగతులను తెలుసుకోవడానికి, కులగణన ఒక ఆధారంగా పనిచేస్తుందనటంలో సందేహంలేదు. స్వాతంత్ర్యం వచ్చిన ఈ 77సంవత్సర కాలంలో లక్షలకోట్ల రూపాయల బడ్జెట్ సంక్షేమ పథకాలు నిజమైన పేదలకు, లబ్ధిదారులకు చేరకపోవడానికి ప్రభుత్వవిధానాలు లక్ష్యాలను చేరుకోకపోవడానికి కారణం ప్రభుత్వాలు కులగణనచేపట్టక పోవడమే అని గుర్తించాలి. బీహార్‌లో కులగణన తరువాత ప్రస్తుతం అమలులో ఉన్న 50 శాతం రిజర్వేషన్లను 65 శాతానికి ఒబిసిల రిజర్వేషన్లు 33శాతం నుండి 43 శాతానికి పెంచాలని తీసుకున్న నిర్ణయానికి కులగణనే ఆధారం. అలాగే బీహార్‌లో 34 శాతం జనాభా నెలసరి సంపాదన ఆరువేల రూపాయల కంటే తక్కువ. రోజుకి రెండువేలకంటే తక్కువ కాబట్టి ఈ కులగణన ఆధారంగా ప్రభుత్వం తన విధానాలను రూపొందించుకోవడానికి పేదల పక్షాన నిర్ణయాలు తీసుకోవడానికి ఏకులం ఆర్థికస్థాయి ఎంత అసమానతల తీవ్రత ఏస్థాయిలో ఉందో గుర్తించడానికి నిర్ణయాలు తీసుకోవడానికి బీహార్‌లో కులగణన సహాయపడుతుందిఅని నిరూపితమైంది. కేంద్ర ప్రభుత్వం 2017లో నియమించిన జస్టిస్ రోహిణి కమిషన్ రిపోర్టు ప్రకారంగా దేశంలో2633 ఒబిసి కులాలు ఉంటే 37శాతం కులాలకు ఏ విధమైన ప్రయోజనాలు దక్కలేదని 97శాతం ఉద్యోగాలు కేవలం 25 శాతం కులాలకు దక్కాయని చెప్పటం అసమానతల స్థాయిని తెలియచేస్తుంది. మండల్ కమిషన్ సిఫారసుల మేరకు కేంద్ర ప్రభుత్వ విద్యా, ఉద్యోగాలలో ఒబిసిలకి అమలులోకి వచ్చిన27శాతం రిజర్వేషన్లు కూడా పూర్తిగా అమలు చేయకపోవడం వలన చట్టసభలలో రిజర్వేషన్లు లేకపోవడం వలన దేశంలోని మెజార్టీప్రజలైన వెనుకబడిన తరగతులకు అన్యాయం జరుగుతుంది. కాకా కలేల్కర్ కమిషన్ మండల్ కమిషన్ జస్టిస్ రోహిణి కమిషన్ సిఫారసులు అమలులోకి వచ్చినప్పుడు కులగణన జరిగినప్పుడు వెనుకబడినవర్గాలుఆర్థిక, సామాజిక న్యాయంవైపు అడుగులు వేసే అవకాశం ఉంది. విద్య,ఉద్యోగ అవకాశాలలో సంపదలో వెనుకబడిన వర్గాలు ఏస్థాయిలో ఉన్నారో తెలుసుకునే హక్కువారికి ఉంది.కాబట్టి కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా కులగణన చేపట్టాల్సిన అవసరం ఉంది. దేశంలోని రెండు ప్రధాన జాతీయ పార్టీలలో ఒకటైన కాంగ్రెస్‌పార్టీ కులగణనపై స్పష్టమైన వైఖరిని వెల్లడి చేస్తూ మేము కేంద్రంలో అధికారంలోకివస్తే కులగణన చేపడతామనే హామీ ఇస్తున్న సందర్భంలో అధికార భారతీయ జనతాపార్టీ కూడా కులగణన పట్ల 2024 లోక్‌సభ ఎన్నికలకు ముందే తనవైఖరి స్పష్టంచేయాల్సిన అవసరంఉంది. మెజారిటీ ప్రజల ప్రయోజనాలు కాపాడకుండా వారి ఆర్థిక సామాజిక సమానత్వం కోసం కృషి చేయకుండా ప్రభుత్వ లక్ష్యమైన వికసిత్ భారత్ లక్ష్యాన్ని 2047నాటికి ప్రభుత్వం ఎలా చేరుకుంటుంది. కులగణన మెజార్టీ ప్రజల ఆత్మగౌరవ ఆకాంక్ష.ఆ ఆకాంక్షను నెరవేర్చాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే. మెజార్టీప్రజల ప్రయోజనాలు నెరవేర్చకుండా ఆకాంక్షలను గుర్తించకుండా ప్రపంచంలో మూడవఅతిపెద్ద ఆర్థికవ్యవస్థగా ఎదిగినా ఉపయోగంఉండదు.భారత్ సంపన్న భారత్‌గానే కాకుండా సంక్షేమ భారత్‌గా ఎదగాలనేదే ప్రజల ఆకాంక్ష. ●

# పద్మాలు, రత్నాల వెనుక సరికొత్త పద్మవ్యూహం?

ఐ.ప్రసాద రావు

భారతదేశంలో అత్యున్నత పురస్కారం భారతరత్న అని మన అందరికీ తెలిసిందే. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ఒకే సంవత్సరంలో ఈ 2024లో అత్యధికంగా,కొన్ని రోజుల గడువులోనే వివిధ వ్యక్తులకు ఐదు భారత రత్న అవార్డులు ప్రకటించడం వెనుక రాజకీయ అంశాలు ఉన్నట్లు కనిపిస్తుంది. ప్రస్తుతం 2014 నుంచి కేంద్రంలో అధికారంలో ఉన్న ప్రభుత్వం,బీహార్ మాజీ ముఖ్యమంత్రి కర్పూరీఠాకూర్, బిజెపి అగ్రనేత అద్వానీ, మాజీ ప్రధానులు పివి నరసింహారావు, చరణ్‌సింగ్, ప్రముఖ శాస్త్రవేత్త యమ్.ఎస్. స్వామినాథన్‌కు యుద్ధ ప్రాతిపదికన ఈ అవార్డును ప్రకటించడం చూస్తుంటే, రాబోయే ఎన్నికల్లో రాజకీయ లబ్ధికోసమే అన్నట్టు కనపడుతుంది. ఇప్పటికే మోడీ రాబోయే ఎన్నికల్లో యన్.డి.ఏ కూటమికి 400 స్థానాలు, ఒక్క బిజెపికే 340 సీటు గెలుస్తాం అని ప్రకటించారు. దీనికి అనుగుణంగా బిజెపి వెనుకబడిన వివిధ రాష్ట్రాల్లో బిజెపి ఓట్లు సంపాదించే ఉద్దేశ్యంతో హడావుడిగా ఈ అవార్డులు ప్రకటించడం కనపడుతుంది అని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. ఇన్నాళ్లు లేని ప్రేమ, అనగా ఈ తొమ్మిది సంవత్సరాలుగా పాలిస్తున్న పాలకులకు ఒక్కసారిగా ఇటువంటి ప్రముఖ వ్యక్తులకు భారత రత్న ప్రకటించిన వైనం చూస్తుంటే రాజకీయ లబ్ధిగా కనపడుతుంది తప్ప వాస్తవం వారి సేవలు, ప్రతిభ గుర్తించి ఇచ్చినట్లు కనుపడట లేదు. అలాగే పద్మ అవార్డులను ప్రకటించడంలో కూడా ఈ ద్వంద్వవైఖరి కనపడుతుంది. ముఖ్యంగా సెలబ్రిటీలను ఆకర్షించడానికి, వారు వేరే పార్టీలవైపు పయనించకుండా ఉండటానికి ఈ అవార్డులతో ముకుతాడు వేసినట్లు అయింది. ప్రస్తుత కేంద్ర పాలకులు చాలా చాకచక్యంగా వ్యవహరిస్తున్నారు. ఇప్పటికే అయోధ్యలో రామాలయ నిర్మాణంతో ఉత్తర భారతదేశంలో తమవైపు ఓట్లు సీట్లు ఒడిసి



పట్టుకునే ప్రయత్నాల్లో సఫలీకృతం అయినట్లు కనిపిస్తోంది. వాస్తవానికి ఇటీవల భారతరత్న ప్రకటించిన వారు అందరూ వారి వారి రంగాల్లో విశేష ప్రతిభ కనపరిచేవారే. మామూలు సమయాల్లో వీరు చేసిన సేవలు అభినందిస్తూ సామర్థ్యాన్ని గుర్తిస్తూ భారతరత్న అవార్డును ప్రకటిస్తే మరెంతో ఉన్నతంగా ఉండేది. కానీ ఎన్నికలకు కేవలం కొన్ని రోజుల గడువు ముందు ప్రకటించడం ఎన్నికల ఎత్తుగడగా కనపడుతుంది. ముఖ్యంగా బిజెపి వెనుకబడిన రాష్ట్రాల్లో వారికే ఈ అత్యున్నత పురస్కారం ప్రకటించడం వెనుక పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. కేంద్రంలోని ప్రస్తుత ప్రభుత్వ మూడోసారి అధికారంలోకి రావాలనే ఉద్దేశ్యంతోనే దేశంలో పలువురి ప్రముఖులకు భారతరత్న, పద్మ, పురస్కారాలు ప్రకటించడం జరుగుతుందని విశ్లేషకులు భావిస్తున్నారు. ఇలా అన్ని వర్గాల వారిని, పలు రాష్ట్రాలను ఆకర్షించే విధంగా ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఇప్పటివరకూ భారతరత్న, పద్మ, పురస్కారాలు అందుకున్న, పొందిన వారు వారి సేవలకు, ప్రతిభకు ఈ అవార్డులు ద్వారా పట్టం కట్టడం సమంజసమే.కానీ భవిష్యత్తులో అధికారం కోసం అందరి మన్ననలు పొందాలని ఉద్దేశ్యంతో ఇప్పుడే ఈ పురస్కారాలు ప్రకటించడంపైనే చర్చ జరుగుతోంది. ఏదిఏమైనా ఓటరు మహాశయులు అందరూ మన రాజ్యాంగ నిర్మాతలు,స్వాతంత్ర్యసమర యోధులు ఆశించిన ప్రజాస్వామ్య లౌకికసామ్యవాద ఫెడరల్ ఆశయాలు సాధనకై పాటుపడుతున్న పార్టీలకు,నాయకులకు వత్తాసు పలకాలి. తాత్కాలిక ప్రయోజనాలు, స్వార్థం కోసం పనిచేసే పార్టీలను దూరంగా ఉంచాలి. కుల, మత, వర్గ, లింగ, ప్రాంత, భాషా విభజనలు పెంచి పోషించే పార్టీలను, నాయకులను రాబోయే ఎన్నికల్లో దూరంగా ఉంచాలి. హేతువాద దృక్పథంతో ముందుకు సాగాలి.ఓటుహక్కు సద్వినియోగం చేసుకోవాలి. భవిష్యత్తు భారత్‌ను ఆశాజనకంగా నిర్మించుకోవాలి.రాజ్యాంగ స్ఫూర్తికి ప్రతిరూపంగా ప్రజలు తీర్పుఉండాలని అందరంఆశిద్దాం. ●

# పేదరిక నిర్మూలనలో పాలకుల వైఫల్యం!

రామకిష్టయ్య సంగన భట్ల

హింసకు అత్యంత హీనరూపం పేదరికం అనేదిమహాత్మా గాంధీ మాట. పేదరికం ఒక సామాజిక, ఆర్థిక సమస్య. ఇది దీర్ఘకాలిక సామాజిక సమస్యగా ఉంది. సమాజంలో ఒక వర్గం కనీస అవసరాలైన ఆహారం, గృహవసతి, దుస్తులు పొందలేని పరిస్థితిని పేదరికం అంటారు. పేదరికంతో బాధపడుతున్న వారిని పేదలు అంటారు. పేదలకు ప్రధాన ఆదాయ వనరు ఉపాధి. కాబట్టి ప్రజలకు ఉపాధి అవకాశాలు కల్పించాలి. సరైన ఉపాధి అవకాశాలు లేని ప్రాంతాల్లో పేదరిక నిర్మూలన కష్టమైనపని. పేదరిక నిర్మూలన, సామాజిక పురోగతికోసం చేపడుతున్న కార్యక్రమాలకు, పెరుగుతున్న ఆర్థిక అసమానతలు అతిపెద్ద సవాలుగా మారుతున్నాయి. ప్రజల చేతుల్లో డబ్బు ఉన్నంత మాత్రాన ఆర్థిక వ్యవస్థ వృద్ధి చెందినట్లు కాదు. వారికి విద్య,వైద్యం రుణ సదుపాయం, మెరుగైన మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉండాలి. అవన్నీ లేవంటే సమగ్ర అభివృద్ధి జరగడం లేదని భావించాలి. ఐక్యరాజ్యసమితి సుస్థిరాభివృద్ధి లక్ష్యాలలో 2030 నాటికి పేదరికాన్ని నిర్మూలన ఒకటి. కానీ ఆ గడువు పూర్తయే నాటికి కూడా ప్రపంచ జనాభాలో ఆరు శాతం మంది అంతర్జాతీయ దారిద్ర్యరేఖకు దిగువనే ఉంటారని 2019 జులైలో ఆ సంస్థ విడుదల చేసిన నివేదిక పేర్కొంది. ప్రస్తుత అభివృద్ధి కార్యక్రమాల ప్రయోజనాలు 'పేదలకు బాగానే అందుతున్నాయి. కానీ నిరుపేదలకు అందడం లేదు' కొందరి గుప్పిట్లోనే సంపద. దారిద్ర్యానికి అంతం పలికి సంపదను సమానంగా పంపిణీ చేద్దాం' పేరిట ప్రపంచ బ్యాంకు ఇటీవల విడుదల చేసిన నివేదిక ఆసక్తికర అంశాలను వెల్లడించింది. 101 దేశాల్లో 23.1 శాతం మంది పేదరికంలో ఉన్నట్లు తేలింది. ఇందులో సగం 18 ఏళ్లలోపు వారే. అధ్యయనం జరిపిన దేశాల్లో 17.5 శాతం వయోజనులు పేదరికంలో మగ్గుతుండగా, 33.8శాతం చిన్నారులు ఆ దురవస్థలో కూరుకుపోయి ఉన్నారు. 1990 నుంచి 2015 వరకు ప్రపంచంలో అంతర్జాతీయ ప్రమాణాల ప్రకారం దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న (రోజుకు 1.90 డాలర్లు) లేదా అంతకంటే తక్కువ ఆదాయం) వారిసంఖ్య 190కోట్ల నుంచి 73.5కోట్లకు తగ్గింది. 1990లో మొత్తం జనాభాలో 36శాతం మంది పేదరికంలో ఉంటే 2015 నాటికిఅది 10 శాతానికితగ్గింది. వయసు, లింగం వైకల్యం, జాతి, పుట్టుక, మతం, ఆర్థిక వంటి వైరుధ్యాలతో నిమిత్తం లేకుండా 2030నాటికి ప్రపంచంలోని ప్రతిఒక్కరికీ ఆదాయం కనీస అవసరానికి అనుగుణంగా ఉండాలనేది భావన.ఈ గణాంకాలు ఎలా ఉన్నా, దుర్భర దారిద్ర్యం ప్రపంచ మానవాళిని దారుణంగా



వేధిస్తోంది. క్రెడిట్ న్యూస్ నివేదిక ప్రకారం కేవలం ఒక శాతం సంపన్నుల చేతిలో ప్రపంచంలోని సగానికిపైగా సంపద కేంద్రీకృతమై ఉంది. శాస్త్ర,సాంకేతిక విజ్ఞాన రంగాల్లో మానవ మేధ గగన సీమలను చుంబిస్తున్నా సర్వకాల సర్వావస్థల్లో విస్తరిస్తున్న పేదరికానికి అడ్డుకట్ట వేయడంలో దారుణవైఫల్యం వెక్కిరిస్తోంది. నేటికీ లక్షలమంది చిన్నారుల బాల్యం దోపిడీకి గురవుతోంది. పేదరికంలో మగ్గుతున్న చిన్నారులు తమ హక్కుల్ని, ఆరోగ్యాన్ని, పోషకాల్ని, విద్యావకాశాలను కోల్పోతున్నారు. ప్రపంచం నుంచి పేదరికాన్ని తరిమికొట్టడం సహస్రాబ్ది, సుస్థిరాభివృద్ధి లక్ష్యాల్లో కీలకంగా చెప్పుకొన్నారు. కానీ ఆ లక్ష్యాలు సాకారమయ్యే అవకాశం కనుచూపు మేరలో కనిపించకపోవడమే బాధాకరం. అవమానాల నుంచి, వెలివేతల నుంచి విముక్తి కలిగించి, అందరి భాగస్వామ్యంతో పేదరికాన్ని పునాదుల నుంచి పరిమార్చడమే పేదరిక నిర్మూలన దినోత్సవం నినాదం. సర్వత్రా పెనువేగంతో విస్తరిస్తున్న అసమానతలు ఇప్పుడు ప్రపంచానికి అతిపెద్ద సవాలుగా నిలుస్తున్నాయి. దేశాల మధ్య యుద్ధం కాదు, పేదరికంపై సమరం చేయాలని ఆ మధ్య భారత ప్రధాన మంత్రి నరేంద్రమోడీ ఇచ్చిన పిలుపును ఈ నేపథ్యంలో అర్థం చేసుకోవాల్సి ఉంది. అందరికీ ఉపాధి కల్పించినట్లయితే పేదరికం, ఆదాయ అసమానతలను తగ్గించవచ్చు. ప్రభుత్వం,నీతి ఆయోగ్ ప్రధానమంత్రి ఆర్థిక సలహా మండలి ఈ అంశంపై దృష్టి సారించాలి. భారత దేశంలో వ్యవసాయం 50 శాతం శ్రామికులకు జీవనాధారం కల్పిస్తోంది. ఈ రంగం అనుబంధ వృత్తి, వ్యాపారాలు, ఉద్యోగాలను పెద్ద సంఖ్యలో అందించగలదు. అన్నదాతల ఆదాయాలు పెరగనంత వరకు పేదరికాన్ని నిర్మూలించలేం. ఇక భారతీయ శ్రామికుల్లో 92శాతం అసంఘటిత రంగాల్లోనే పనిచేస్తున్నారు. వారికి వేతనాలు బహు తక్కువ. పింఛన్ల వంటి సామాజిక భద్రత భృతులేవీ లభించవు.పైగా పని పరిస్థితులు దుర్భరం. సాంకేతిక పరిజ్ఞానం వేగంగా మారిపోతున్న దృష్ట్యా సంఘటిత రంగ కార్మికులు సరికొత్త ఉద్యోగాల్లో మహిళల వాటా సైతం పెరగాలి. ఇతర దేశాల్లో 50శాతం మంది మహిళలు ఉద్యోగాలు చేస్తుంటే, భారత దేశంలో వారి సంఖ్య కేవలం 24 శాతం. స్థూలంగా చూస్తే భారత్, చైనాలు రెండింటిలో అసమానత ఒకేరకంగా ఉన్నట్లు కనిపించినా భారతీయ పేదలు కనీస అవసరాలు కూడా తీరని దుస్థితిలో ఉన్నారు. విద్య, వైద్యం, ఇతర సేవలూ సరిగ్గా అందడం లేదు. స్వాతంత్ర్యం వచ్చి ఏడు దశాబ్దాలు దాటినా, రైతులకు ఇప్పటికీ గిట్టుబాటు ధరలను అందించలేకపోవడం విచారకరం. అనావృష్టి పీడిత ప్రతి పౌరుడికి కొంత ఆదాయం అందించడానికి సార్వజన కనీస ఆదాయ పథకం పెట్టాలని ప్రపంచ మంతటా ప్రతిపాదనలు వస్తున్నాయి. ఈ పథకాన్ని మొదట వృద్ధుల సంక్షేమం కోసం అమలు చేయవచ్చు. దేశజనాభాలో ఎనిమిది శాతంగా ఉన్న వృద్ధులకు దీనివల్ల ఎంతో ఊరట కలుగుతుంది. తరువాత మిగతా లబ్ధిదారులకు క్రమంగా ఈ పథకాన్ని వర్తింప చేయవచ్చు. అనారోగ్యం ఉపాధి కోల్పోవడం,పంట నష్టం వంటి అనూహ్య విపత్తులతో అతలాకుతలమయ్యే పేదలకు కనీస ఆదాయ పథకం ఎంతోకొంత ఆసరాఇస్తుంది.ఇదే సమయంలో పేదలకు సరైన ఉపాధికల్పించడం ఎంతో ముఖ్యం. ●

# ప్రజావాక్కు



### భగవద్గీతపైనే ప్రమాణం చేయాలి

హిందువుల పవిత్ర గ్రంథం 'భగవద్గీత'పై ప్రమాణం కేవలం కోర్టులలోనే ఉపయోగిస్తున్నారు.'భగవద్గీత'పై ప్రమాణం చేసి అంతా నిజమే చెబుతా, అబద్ధం చెప్పను అని ప్రమాణం చేస్తారు.ప్రమాణం అయితేచేయిస్తారుకాని నేరస్తులు చెప్పే దానికి పొంతన ఉండదు. ఏదో ఉబుసుకోక చేయిస్తున్నారు అనే తలంపు ఉంది. అంటే భగవద్గీతపై ప్రమాణం ఒక ప్రామాణికమైంది. ఎంత కరుడు గట్టిన నేరస్తుడు అయినా భగవద్గీతను చూసి నిజమే చెబుతాడు అని తలంచి ప్రమాణం చేయిస్తుంటారు. నిజం నిక్కచ్చిగా చెప్పినప్పుడే భగవద్గీతకు విలువ. అవినీతి జాడ్యం పోవాలంటే నాయకులు, ప్రభుత్వ ఉద్యోగస్తులు, హిందువుల ప్రామాణిక గ్రంథం అత్యంత విలువైన భగవద్గీతపై ప్రమాణం చేయించాలి.

-కనుమ ఎల్లారెడ్డి, అమెరికా

### మేడారంలో సౌకర్యాలు కల్పించాలి

ఆసియాలోనే పేరుపొందిన అతిపెద్ద గిరిజన సారలమ్మ జాతరకు దేశ నలుమూలల నుంచిభక్తులు దర్శించుకోవడానికి వస్తారు. వారికి తగిన ఏర్పాట్లు రాష్ట్ర ప్రభుత్వం చూసుకోవాల్సి ఉంటుంది. అక్కడ నిత్యవసరమైన మంచినీరు, భక్తులువంటచేసుకొని తినడానికిగుడారాలు,పార్కింగ్, ప్రాథమిక వైద్యశిబిరాలు,వచ్చివెళ్లే వారికి అర్థమయ్యే విధంగా సూచిక బోర్డులువంటి ఏర్పాట్లుచేసి ఎప్పటికప్పుడు మున్సిపల్ సిబ్బందితో పరిసరాల ప్రాంతాలు పరిశుభ్రంగా ఉండేలా చూస్తూ ప్రశాంతమైన వాతావరణంలో మేడారం పండుగ జరిగేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలి.

- మిద్దె సురేష్, నాగర్ కర్నూల్

### బోగస్ ఓట్లు తొలగించాలి

రాష్ట్రంలో బోగస్‌ఓట్లు ఎక్కువగా ఉంటున్నాయి. దీనివల్ల మంచి నాయకున్ని ఎన్నుకునే అవకాశంలేకుండా పోతుంది. మరణించినవారి ఓట్లను తొలగించాలి. ఒకే వ్యక్తికి రెండు చోట్ల అంటే స్వగ్రామంలో, వలస వెళ్లి పనిచేసే చోట ఓటు హక్కు కలిగి ఉంటున్నారు. అలాగే మహిళలు పెళ్లి అయిన తరువాత ఇటు అత్తవారి ఊరిలో, అటు కన్నవారి ఊరిలో ఓటుహక్కు కలిగి ఉంటున్నారు. వీటిని తొలగించాలి. ప్రలోభాలకు ఆశపడి రెండు చోట్ల ఓటు హక్కు కలిగి ఉన్నవారిపై కఠిన చర్యలు తీసుకోవాలి.

-టి.రమణారావు, విజయనగరం జిల్లా

### తొలి వెలుగు భారత రత్నం పివి

దేశ అత్యున్నత పౌరపురస్కారమైన భారతరత్న 1954 నుంచి అందచేస్తున్నారు. ఈ యేడాది ఐదుగురికి కేంద్రం భారత రత్న ప్రకటించింది.తాజాగా మాజీ ప్రధానులు పివి నరసింహారావు, చౌదరి చరణ్‌సింగ్, భారత హరిత పితామహుడు ఎమ్మెస్ స్వామినాథన్‌లకు ఈ పురస్కారాలు ప్రకటించారు. వీరితో కలిసి మొత్తం 53మందిని భారతరత్న పురస్కారాలకు ఎంపిక చేశారు.దేశంలో ఆర్థికసంస్కరణల రూపశిల్పి, మన తెలుగు తేజం పివి భారతరత్నకు ఎంపికైన తొలి వెలుగు వారు కావడం విశేషం. క్లిష్టపరిస్థితుల్లో ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన పివి ఆర్థికరంగంలో విప్లవాత్మకమైన సంస్కరణలు తీసుకువచ్చారు.బహుముఖ ప్రజ్ఞాశాలిపివి నరసింహారావుకు భారతరత్న పురస్కారం ప్రకటించడం ప్రతి తెలుగు వారికి గర్వకారణం.

-చల్లా చంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

### వ్యవసాయ ప్రణాళిక అవసరం

దేశానికి వ్యవసాయ ప్రణాళిక అవసరం అనిపిస్తుంది. పంటల మార్పిడి కూడా అవసరం. ఎందుకంటే దక్షిణాది రాష్ట్రాలు ముఖ్యంగా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ లాంటి రాష్ట్రాలు వరిని ఎక్కువగా పండిస్తున్నారు. ఉత్తరాది రాష్ట్రాల్లో గోధుమ జొన్న లాంటి పంటలే ఎక్కువగా పండిస్తున్న ఈ తరుణంలో వ్యవసాయం నిపుణులతోను రైతు సంఘాల సభ్యులతో వ్యవసాయ ఆర్థికవేత్తలతో ఒక కమిటీ వేసి ఆ పంటల ప్రణాళిక అమలు చేయాలి. వందనశివ, దేవేందర్‌శర్మ లాంటి ప్రముఖులతో ఒక సలహా సంఘం ఏర్పాటు చేయాలి. జిల్లా మండల గ్రామాల స్థాయిలో వ్యవసాయ ప్రణాళిక వికేంద్రీకరణ చేపట్టి ఏ ప్రాంతంలో ఏపంటలు పండుతాయి.ఏపంటలు రైతులకు ఆర్థికంగా బలో పేతం చేయడంలో ఉన్నాయో తెలుసుకొని రైతులను కూడా భాగస్వామ్యం చేయాలి.

–భారత అవినాష్, జనగామ

### ఆహారోత్పత్తులను పెంచాలి

రెండేళ్ల క్రితం వచ్చిన కొవిడ్ మహమ్మారి ప్రపంచాన్ని గడగడలాడించింది. అయితే ఇటువంటివి వందేళ్లకోసారి అవకాశం ఉంటుంది. దీనికంటే భయంకరమైన ఆకలి దారిద్ర్యం పెరుగుతున్న జనాభా, తగ్గుతున్న వ్యవసాయం తదితర కారణాల్లో రోజురోజుకూ ఆహారపు కొరత పెరుగుతుంది.ఈ పరిస్థితుల్లో ఆహార ఉత్పత్తి తక్కువ ఉన్న ప్రాంతంలో ఎక్కువ ఆహారాన్ని ఉత్పిత్తి చేసి కొంత ఆహార సంక్షోభాన్ని నివారించవచ్చు.

-యం.శంకర్, తిరువూరు

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు e-mail: editpage@vaartha.com

# పాక్‌లో మళ్లీ సంకీర్ణమే

## జైలులో ఉన్నా ఇమ్రాన్ పార్టీదే ఎన్నికల్లో హవా



**ఇస్లామాబాద్, ఫిబ్రవరి 11:** పాకిస్థాన్‌లో ఎట్టకేలకు ఓట్ల లెక్కింపుప్రక్రియ పూర్తయింది. సార్వత్రిక ఎన్నికల తుది ఫలితాలను ఎన్నికల సంఘం ప్రకటించింది. జైలులో ఉన్న మాజీ ప్రధాని ఇమ్రాన్‌ఖాన్‌పార్టీ పిటిఐ బలపరిచిన అభ్యర్థులు అత్యధికంగా 101 స్థానాల్లో గెలిచారు. మాజీ ప్రధాని నవాజ్‌షరీఫ్‌కు చెందినపిఎంఎల్‌ఎన్‌పార్టీ 75 స్థానాలు సాధించింది. బిలావల్ జర్దారీ భుట్టోకు చెందిన పాకిస్తాన్‌పీపుల్స్ పార్టీకి 54 సీట్లు లభించగా ఎంక్యూఎంపి పార్టీకి 17 సీట్లు వచ్చాయి. మిగిలిన స్థానాలను ఇతర పార్టీలు గెలిచాయి. ఇక్కడి జాతీయ అసెంబ్లీలో మొత్తం 336 స్థానాలున్నాయి. ఇందులో 266 స్థానాలకు నేరుగా ఎన్నికలు జరుగుతాయి. మిగిలిన 70 స్థానాలను మైనార్టీలు, మహిళలకు కేటాయిస్తారు. ఓ స్థానంలో అభ్యర్థి చనిపోవడంతో 265 సీట్లకే ఎన్నికలునిర్వహించారు. సుదీర్ఘంగా సాగినోట్లలెక్కింపు అనంతరం 264 స్థానాల ఫలితాలను ఎన్నికల సంఘం విడుదలచేసింది. అవకతవకల ఫిర్యాదులనేపథ్యంలో పంజాబ్ ప్రావిన్స్‌లోని ఎన్‌ఎ-88 సీటు ఫలితాలను నిలిపివేసింది. పంజాబ్, సింధ్, ఖైఊబర్ ఫక్తుంఖ్వా ప్రావిన్సుల అసెంబ్లీల ఫలితాలు వెల్లడయ్యాయి. బెలూచిస్తాన్‌లోని మూడు నియోజకవర్గాల ఫలితాలు కూడా పెండింగ్‌లో ఉంచారు. ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలంటే 265 స్థానాల్లో 133 స్థానాలు రావాలి. ఈక్రమంలోనే పిపిపితోకలిసి సంకీర్ణప్రభుత్వం ఏర్పాటు చేసేందుకు పిఎంఎల్‌ఎన్ ప్రయత్నాలు ముమ్మరం చేసింది. ఇందుకు కలిసిరావాలని పిటిఐమినహా ఇతర పక్షాలకు పిఎంఎల్‌ఎన్ అధినేత నవాజ్ షరీఫ్ పిలుపునిచ్చారు. వాటితో చర్చించే బాధ్యతను సోదరుడు షెహబాజ్ షరీఫ్‌కు అప్పగించారు. నవాజ్‌కు అనుకూలంగా ఏకంగా సైన్యాధ్యక్షుడు ఆసీమ్‌మునీర్‌కూడా రంగంలోకి దిగారు. దేశంలోప్రజాస్వామ్య శక్తులన్నీ కలిసి ప్రభుత్వం ఏర్పాటుచేయాలని, నియంతృత్వ పాలనకు మొగ్గుచూపించకూడదని ఆయన పిలుపునిచ్చారు. ఇదిలా ఉంటే పాకిస్థాన్‌లో దేశవ్యాప్తంగా 40 పోలింగ్‌కేంద్రాల్లో మళ్లీ రీపోలింగ్ నిర్వహించాలని నిర్ణయించింది. 15వ తేదీ ఈ కేంద్రాల్లోరీపోలింగ్ నిర్వహించనున్నట్లు ప్రకటించింది. దీనితో పార్టీల సంఖ్యాబలం కూడా మారే అవకాశాలున్నాయి. కాగా పాకిస్థాన్ ఎన్నికల్లో భారీ ఎత్తున రిగ్గింగ్ జరిగిందంటూ ఆందోళనలు మిన్నంటాయి. ప్రత్యేకించి ఇమ్రాన్‌ఖాన్‌పార్టీ పిటిఐ మద్దతుదారులు ఈ ఆరోపణలను ముమ్మరం చేసారు. 24.1 కోట్ల జనాభా ఉన్న పాక్ ప్రస్తుతం ఆర్థిక సంక్షోభం, తీవ్రవాదం, ఉగ్రవాదంతో పోరాటాలు చేస్తోంది. స్థిరమైన ప్రభుత్వాలు లేని పాకిస్థాన్‌లో జరిగిన ఎన్నికల్లో మళ్లీ సంకీర్ణ ప్రభుత్వమే అధికారంలోకి రానున్నది. మరోవైపుబ్రిటన్, ఫ్రాన్స్, యూరోపియన్ యూనియన్, అమెరికా దేశాలు పాక్‌లో జరిగిన ఎన్నికలను గుర్తించడంలేదని, ఎన్నికల్లో వచ్చిన ఆరోపణలపై స్వతంత్ర విచారణజరిపించాలి పట్టుబట్టాయి. ఐక్యరాజ్యసమితి జోక్యం చేసుకోవాలని ఒత్తిడిని పెంచాయి.

## 13,14 తేదీల్లో ప్రధాని ఎమిరేట్స్ పర్యటన



**న్యూఢిల్లీ,ఫిబ్రవరి 11:** ప్రధాని నరేంద్రమోడీ ఈనెల 13,14 తేదీల్లోయునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ పర్యటనకు వెళుతున్నారు. తొలిరోజున యుఎఇ అధ్యక్షుడు షేక్ మహ్మద్‌బిన్‌జాయేద్ అల్ నహ్యాన్‌తో సమావేశం అయి విస్తృత చర్చలు జరుపుతారు. అలాగే రాజధాని నగరమైన అబుదాబిలో నిర్మించిన తొలి హిందూ ఆలయాన్ని మోడీ ప్రారంభిస్తారు. ఈ సందర్భంగా అక్కడ ఉంటున్న ప్రవాస భారతీయులను ఉద్దేశించి మాట్లాడతారు. 2015నుంచి యుఎఇకి ప్రధాని ఏడోసారి పర్యటనకు వెళుతున్నారు. మోడీ అల్‌నహ్యాన్ భేటీలో ఇరు దేశాల వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని విస్తరించడం బలోపేతం చేయడంపై నేతలిద్దరూ చర్చిస్తారు. ఉభయులకూ ప్రయోజనకరమైన ప్రాంతీయ అంతర్జాతీయ అంశాలపై కూడా వీరు మాట్లాడుకోనున్నారు. దుబాయ్‌కేంద్రంగాజ రిగే ప్రపంచ గవర్నమెంట్స్ సమ్మిట్ 2024కు గౌరవఅతిథిగా కూడా ప్రధాని హాజరయి సదస్సులో ప్రసంగిస్తారు. ప్రపంచంలోనే మూడో అతిపెద్ద హిందూ దేవాలయాన్ని ఎమిరేట్స్‌లో నిర్మించిన సంగతి తెలిసిందే. సుమారు 700 కోట్ల వ్యయంతో స్వామినారా యణ్ ట్రస్టు ఈ దేవాలయాన్ని నిర్మించారు. ఈ మందిరంలో ఏడుప్రధానమందిరాలను ఏర్పాటు చేయడం ద్వారా హిందువులకు అత్యంత ప్రీతి పాత్రమైన దేవాలయంగా ఈ మందిరాన్ని తీర్చిదిద్దారు.

## హెలికాప్టర్‌ప్రమాదంలో బ్యాంక్ సిఇఒ దుర్మరణం



**కాలిఫోర్నియా, ఫిబ్రవరి 11:** అమెరికాలోని కాలిఫోర్నియా నెవాడా సరిహద్దుల్లో హెలికాప్టర్ కుప్పకూలింది. ఈ ఘటనలో నైజీరియాకు చెందిన అతిపెద్ద బ్యాంకు సిఇఒ సహా ఆరుగురుప్రాణాలు కోల్పోయారు. యాక్సెస్ బ్యాంకు సిఇఓ హెర్బర్ట్‌విగ్వే తన భార్య, కుమారుడు మరికొందరితో కలిసి యూరోకాప్టర్ ఈసీ 130లో మోజువా ఎడారిపై ప్రయాణిస్తుండగా శాన్‌బ్రెనార్డినో కౌంటీవదనద శుక్రవారం రాత్రి ఈప్రమాదంజరిగింది. మూడువేల అడుగు లెత్తునుంచి అది కుప్పకూలడంతో అందులో ఉన్నవారు ఎవరూ ప్రాణాలతో బయటపడలేదు. సమీపంలోని ఐ-15 జాతీయ రహదారిపై ప్రయాణిస్తున్న వ్యక్తులు ఈప్రమాదాన్ని గమనించి 911కు కాల్ చేసారు. ప్రమాదంపై ఎఫ్ఎఎ దర్యాప్తు చేపట్టింది. మృతుల్లో నైజీరియాకు చెందిన ఎన్జీఎక్స్‌గ్రూప్ మాజీ ఛైర్మన్ అబింబోలా. ఇదనదరు పైలట్లుకూడా ఉన్నారు. ఆఫ్రికా బ్యాంకింగ్ రంగానికి ఇదొక పెద్దషాక్ అని వరల్డ్‌ట్రేడ్ ఆర్గనైజేషన్ డైరెక్టర్‌జనరల్ ఎవాలా ఎక్స్‌లో పోస్టు చేసారు. హెర్బర్ట్ విగ్వే గతంలో ఆ్యరెంటీ ట్రస్ట్‌బ్యాంక్‌లో ఎగ్జిక్యూటివ్‌డైరెక్టర్‌గా పనిచేసారు. నైజీరియా యాక్సెస్‌బ్యాంకు ఆఫ్రికాలోని పలుదేశాల్లో సేవలందిస్తోంది. ఇటీవలే అమెరికాలోని శాన్‌డియాగో వద్ద ఓ సైనిక హెలికాప్టర్‌కూలి ఐదుగురు మెరైన్‌కోర్ సిబ్బంది చనిపోయారు. ఆ తర్వాత కొన్ని రోజులకే ఈ ఘటన చోటుచేసుకుంది.

## ఇజ్రాయెల్ వైమానిక దాడుల్లో హమాస్ అగ్రనేత కుమారుడి మృతి?



**గాజా, ఫిబ్రవరి 11:** ఇజ్రాయెల్ తాజా వైమానిక దాడుల్లో హమాస్ అగ్రనేత ఇస్మాయిల్ హనియే కుమారుడు హాజెం హనియే (22) మృతి చెందినట్లు సమాచారం. వైమానిక దాడుల్లో అతడు చనిపోయాడని స్థానిక మీడియాతో పాటు ఇజ్రాయెల్ సామాజిక మాధ్యమాల్లో కథనాలు వస్తున్నాయి. ప్రస్తుతం అతడు కాలేజీ విద్యనభ్యసిస్తున్నాడు. దక్షిణ గాజాలోని రఫా నగరంపై ఇజ్రాయెల్ వైమానిక దళం దాడులు తీవ్రం చేసిన తరుణంలో ఈ పరిణామం చోటుచేసుకుంది. రఫాలో ఇజ్రాయెల్ వైమానిక దాడులతో విరుచుకుపడింది. ఇందులో కనీసం 44 మంది పాలస్తీనావాసులు చనిపోయారు. ఈ నగరంలో 14 లక్షల మంది జీవిస్తున్నారని అంచనా. ఈ ప్రాంతాన్ని ఖాళీ చేయాలని ఇజ్రాయెల్ అధ్యక్షుడు నెతన్యాహు ఆదేశించిన కాసేపటికే దాడులు ప్రారంభమయ్యాయి. త్వరలో భూతల దాడులకు సన్నద్ధమవుతున్నారని సమాచారం. గాజాలో దాడులు ప్రారంభమైన తర్వాత లక్షలాది మంది రఫాకు నిరాశ్రయులుగా వెళ్లి తలదాచుకుంటున్నారు. తాజాగా అక్కడ కూడా దాడులు ప్రారంభం కావడంతో సామాన్య పౌరులు కలవరపాటుకు గురవుతున్నారు. రఫాపై దాడులను పలు దేశాలు తప్పుబట్టాయి. పౌరుల విషయంలో ఒక నిర్ణయానికి రాకుండా రఫాను ఆక్రమించుకోవాలను కోవడం సరికాదని అమెరికా వాదిస్తోంది. గాజా జనాభాలో సగం మంది అక్కడే తలదాచుకుంటున్నారని యుకె విదేశాంగ మంత్రి డేవిడ్ కామెరూన్ అన్నారు. వేలాది మంది సామాన్య పౌరులు మరణించే ప్రమాదం ఉందని నెదర్లాండ్స్ ఆందోళన వ్యక్తం చేసింది. ఇజ్రాయెల్ ఈ విషయంలో వెనక్కి తగ్గకపోతే తీవ్ర పరిణామాలుంటాయని సౌదీ అరేబియా హెచ్చరించింది.

## రైతుల ఢిల్లీ ఛలో మార్చ్‌పై పోలీసుల ఉక్కుపాదం

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 11:** కేంద్ర ప్రభుత్వం తమ డిమాండ్లను నెరవేర్చాలని కోరుతూ రైతులు చేపట్టిన నిరసనలు ఉధృతంగా మారాయి. 200 రైతు సంఘాలు ఈనెల 13న ఢిల్లీ ఛలో మార్చ్ నిర్వహించనున్నట్లు ప్రకటించారు. అప్రమత్తం అయిన హర్యానా పోలీసులు అత్యవసరమైతే తప్ప రహదారులపైకి ప్రజలు రాకూడదని హెచ్చరికలు చేసారు. శాంతిభద్రతలను



కాపాడటానికి పంచకులలో 144 సెక్షన్‌ను అమలుచేసారు. రైతుల పాదయాత్ర నేపథ్యంలో ఢిల్లీ పోలీసులు కూడా అప్రమత్తం అయ్యారు. అన్ని సరిహద్దుల్లో భద్రతను కట్టుదిట్టంచేసారు. హరియాణా, పంజాబ్‌రైతులు ఢిల్లీ సరిహద్దుల్లోకి రాకుండా ఆయా ప్రాంతాల్లో క్రేన్లు, కంటైనర్లను మొహరించారు. పంటలకు కనీస మద్దతుధర కల్పించేచట్టం తీసుకురావడంతో పాటు రైతాంగాన్ని వేధిస్తున్న పలు సమస్యలను పరిష్కరించాలని కర్షకులు డిమాండ్‌చేస్తున్నారు. రైతులునుంచి వివిధ అభివృద్ధిపనులకోసం తీసుకున్న భూములను అభివృద్ధిచేయాలని కోరుతున్నారు. లోక్‌సభ ఎన్నికలలోపు కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడితెచ్చి హామీల అమలు జరిగేలా ప్రయత్నించాలని చూస్తున్నారు. ఇందులోభాగంగా సంయుక్త కిసాన్‌మోర్చా, కిసాన్ మజ్దూర్ మోర్చాతో సహా రైతు సంఘాలు మార్చ్‌కు పిలుపునిచానచయి. ఇదిలా ఉండగా ఓవైపు కేంద్ర ప్రభుత్వం తమను చర్చలకు ఆహ్వానిస్తుండగా మరోవైపు హర్యానాప్రభుత్వం రైతులను భయభ్రాంతులకు గురిచేస్తోందని రైతు నాయకుడు జగ్జిత్‌సింగ్ ధల్లేవాల్ ఆరోపించారు. కాగా ఢిల్లీసరిహద్దుల్లో 50 కంపెనీల సాయుధ కేంద్ర బలగాలను సిద్ధం చేసారు.

## రాజ్యసభ రేసులో సాగరిక ఘోష్ ..

### నలుగురి పేర్లు ఖరారు చేసిన టిఎంసి



**కోల్‌కతా, ఫిబ్రవరి 11:** రాజ్యసభ ఎన్నికలు సమీపిస్తున్న వేళ తృణమూల్ కాంగ్రెస్ తమ పార్టీ తరఫున అభ్యర్థులను ఖరారు చేసింది. జర్నలిస్టు సాగరిక ఘోష్, తృణమూల్ కాంగ్రెస్‌నేత సుస్మితాదేవ్, మరో ఇద్దరి పేర్లను ఎంపిక చేసింది. ఈ విషయాన్ని ఆ పార్టీ అధికారిక ఎక్స్ ఖాతాలో పోస్ట్ చేసింది. రాజ్యసభ ఎన్నికల్లో అభ్యర్థులుగా సాగరిక ఘోష్, సుస్మితాదేవ్, మహ్మద్ నదిముల్ హక్, మమతా ఠాకూరులను ప్రకటిస్తున్నందుకు సంతోషిస్తున్నాం. వారందరికీ శుభాకాంక్షలు. తృణమూల్ కాంగ్రెస్ తరఫున ఎన్నికైన వీరంతా భారతీయుల హక్కుల కోసం వాదించే మా పార్టీ వారసత్వాన్ని నిలబెట్టేందుకు కృషి చేస్తారని ఆశిస్తున్నాం అని పేర్కొంది. ఈ ట్వీట్‌ను సాగరిక ఘోష్ రిట్వీట్ చేశారు. సాగరిక ప్రముఖ పాత్రికేడు రాజ్‌దీప్ సర్దేశాయ్ సతీమణి కావడం గమనార్హం. ప్రఖ్యాత మీడియా సంస్థల్లో పని చేసిన ఆమె జర్నలిజంలో అనేక అవార్డులు సాధించారు. పలు పుస్తకాలు కూడా రాసారు. దేశవ్యాప్తంగా ఏప్రిల్‌లో ఖాళీ అయ్యే 56 స్థానాలకు కేంద్రఎన్నికల సంఘం జనవరిలో నోటిఫికేషన్ విడుదల చేసిన విషయం తెలిసిందే. బెంగాల్‌లో మొత్తం 5స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి. ఫిబ్రవరి 8నుంచి రాజ్యసభ ఎన్నికలకు దరఖాస్తులు స్వీకరణ మొదలవగా ఆఖరు తేదీ ఫిబ్రవరి 15, ఫిబ్రవరి 27న పోలింగ్ నిర్వహించి అదేరోజు సాయంత్రం 5 గంటలకు ఓట్ల లెక్కింపు చేపట్టి ఫలితాలను ప్రకటిస్తారు.

## నాటో సభ్యదేశాలు రక్షణ బడ్జెట్ పెంచకపోతే..

### నేనే రష్యాను ఉసిగొల్పుతా: ట్రంప్

**వాషింగ్టన్, ఫిబ్రవరి 11:** నాటో సభ్యదేశాలు నిబంధన ప్రకారం రక్షణ బడ్జెట్లను పెంచుకోకపోతే తానే వాటిపైకి రష్యాను ఉసిగొల్పుతానని రిపబ్లికన్ అధ్యక్ష అభ్యర్థిత్వ బరిలో ఉన్న ట్రంప్ అన్నారు. ఆయన దక్షిణ కరోలినా ఎన్నికల ర్యాలీలో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. తన హయాంలో జరిగిన నాటో సమావేశం



సందర్భంగా తాను సభ్య దేశాధినేతలకు ఈ విషయాన్ని తేల్చి చెప్పినట్లు వెల్లడించారు. గతంలో జరిగిన నాటో సమావేశంలో పెద్ద దేశాధినేత అప్పట్లో మాట్లాడుతూ కూటమి నిబంధనల మేరకు మేం రక్షణపై ఖర్చు చేయలేదనుకోండి. మాపై రష్యా దాడి చేస్తే అమెరికా కాపాడదా? అని ప్రశ్నించారు. అమెరికా వారిని రక్షించదని నేను నిర్మొహమాటంగా చెప్పాను. మాస్కో ఏం కావానుకుంటే అది చేయాలని ప్రోత్సహిస్తా అని వెల్లడించినట్లు ట్రంప్ ఈ సందర్భంగా చెప్పారు. ట్రంప్ వ్యాఖ్యలపై శ్వేతసౌధం ప్రతినిధి ఆండ్రూబెట్స్ స్పందిస్తూ హంతక పాలకులను మా మిత్రదేశాలపై ఉసిగొల్పుతాననడం భయంకరమైన విషయం. ఇలాంటివి అమెరికా, ప్రపంచశాంతి భద్రతలను ప్రమాదంలో పడేస్తాయి అన్నారు. ట్రంప్ వ్యాఖ్యలు అమెరికాలోని రాజకీయ వర్గాల్లో కలకలం సృష్టించాయి. 2014లో క్రిమియాను రష్యా ఆక్రమించిన తర్వాత నాటో సభ్య దేశాలు అప్రమత్తమయ్యాయి. కోల్డ్‌వార తర్వాత భారీగా తగ్గించిన రక్షణ ఖర్చును మళ్లీ పెంచాలని నిర్ణయించాయి. 2024 నాటికి ఆయా దేశాల జిడిపిలో ఇది కనీసం 2 శాతం ఉండేలా చూసుకోవాలనుకున్నాయి. ప్రస్తుతం నాటోలో ఉన్న 31 దేశాల్లో కేవలం ఏడు మాత్రమే ఈ నిబంధనను పూర్తి చేశాయి. మరో వైపు ఉక్రెయిన్‌పై రష్యా దాడి ప్రారంభించటంతో కొన్ని నాటో దేశాల మీద ఆర్థిక ఒత్తిడి పెరిగిపోయింది.

## యుపిలో రాహుల్ న్యాయ్‌జోడో యాత్రలో మార్పులు



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 11:** ఎఐసిసి నాయకుడు రాహుల్ గాంధీ నిర్వహిస్తున్న భారత్‌జోడో న్యాయ్‌యాత్ర ఉత్తరప్రదేశ్ షెడ్యూలులో మార్పులు చేసారు.చ యూపి బోర్డ్‌పరీక్షలు కారణంగా ఈ మార్పులుచేసారు. భారత్‌ఝోడో న్యాయ్‌యాత్రను ఈనెల 14వ తేదీకి బదులుగా ఇపుడు 16వ తేదీ ఉత్తరప్రదేశ్‌లోకి ప్రవేశిస్తుంది. 27, 28 తేదీల్లో యూపీని విడిచిపెట్టాల్సి ఉండగా ముందుగానే 22,23 తేదీల్లో యుపి నుంచి బుందేల్‌ఖండ్‌కు వెళుతుంది. యూపీలో రాహుల్ యాత్ర చాందౌలినుంచి ప్రారంభం అయి వారణాసి వెళుతుంది. భదోహి, ప్రయాగ్ రాజ్‌ప్రతా పర్యటించి అమేథి చేరుకుంటుంది. ఆ తర్వాత రాయబరేలి, లక్నోలో పర్యటిస్తుంది. ఫిబ్రవరి 19న అమేథి, రాయబరేలిలో పర్యటన ఉంటుంది. లక్నోనుంచి సీతాపూర్‌కు వెళ్లేబదులు ఇపుడు కాన్పూర్, ఝాన్సీ వెళ్లి అక్కడినుంచి మధ్యప్రదేశ్‌లోకి ప్రవేశిస్తుంది. ప్రైవేటు పాఠశాలలు, కాలేజీల్లో కార్యకర్తలు బస చేయాల్సి ఉందని, అయితే బోర్డు పరీక్షలు కారణంగా న్యాయ్‌యాత్ర షెడ్యూలులో మార్పులు చోటు చేసుకున్నాయని రాయ్ తెలిపారు. కాగా ఇండియా కూటమికి ఆర్‌ఎల్‌డి గుడ్‌బై చెప్పడం కూడా పశ్చిమ యూపిలో రాహుల్ పర్యటనకు గండిపడిందని, దీనితో యాత్రలో రీషెడ్యూలు చోటు చేసుకుందని కూడా చెపుతున్నారు.

## నేడే బీహార్ అసెంబ్లీలో నితీశ్ సర్కారుకు బలపరీక్ష

### మహాబోధి రిసార్ట్ నుంచి పాట్నాకు బిజెపి ఎమ్మెల్యేలు

**పాట్నా, ఫిబ్రవరి 11:** బీహార్ అసెంబ్లీలో సోమవారం జెడియు చీఫ్ నితీశ్‌కుమార్ నేతృత్వంలోని ఎన్డీఎ సర్కారు బలపరీక్ష ఎదుర్కోనుంది. గత కొన్ని రోజులుగా గయాలోని మహాబోధి రిసార్ట్‌లో ఉన్న బిజెపి ఎమ్మెల్యేలు ఇవాళ బయటికి వచ్చారు. ప్రత్యేక బస్సులో పాట్నాకు బయలుదేరారు. అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపితో కలిసి పోటీ చేసిన జెడియు కేవలం 43 స్థానాలనే గెలుచుకుంది. బిజెపి దాని ఇతర మిత్రపక్షాలు 82 స్థానాల్లో విజయం సాధించాయి. మ్యాజిక్ ఫిగర్ దాటడంతో నితీశ్‌కుమార్ సిఎంగా ఎన్డీఎ సర్కారును ఏర్పాటు చేసింది. అయితే ఆ తర్వాత నితీశ్ బిజెపితో విభేదించి ఆర్జేడితో కలిసి మరోసారి సిఎంగా మహాకూటమి సర్కార్‌ను ఏర్పాటు చేశారు. తాజాగా ఆర్జేడీతో తెగదెంపులు చేసుకుని మళ్లీ బిజెపి పంచన చేరారు. మళ్లీ ఎన్డీఎ కూటమి సిఎంగా ప్రమాణస్వీకారం చేసిన



నితీశ్ సోమవారం బలపరీక్ష ఎదుర్కోబోతున్నారు. మొత్తం 243 స్థానాలున్న బీహార్ అసెంబ్లీలో ప్రస్తుతం ఆర్జేడీ 75, కాంగ్రెస్ 19, సిపిఐ 12తో కలిపి మహాకూటమి బలం 110గా ఉన్నది. ప్రభుత్వ ఏర్పాటుకు 122 మంది సభ్యుల బలం అవసరం. ఎన్డీఎ కూటమికి బిజెపి 74, జెడియు 43తో కలిపి 125 మంది ఎమ్మెల్యేల మద్దతు ఉంది. కాబట్టి ఏదైనా తేడా జరిగితే తప్ప నితీష్ సర్కార్ బలపరీక్ష నెగ్గినట్లే.

## క్షమాభిక్ష పెట్టినందుకు హంగెరీ అధ్యక్షురాలు రాజీనామా



**బుడాపెస్ట్,ఫిబ్రవరి 11:** చిన్నారిపై లైంగిక దాడికి పాల్పడిన కేసులో నిందితుడికి హంగేరీ ప్రభుత్వం క్షమాభిక్ష ప్రసాదించడంపై దుమారం చెలరేగడంతో ఆదేశ అధ్యక్షురాలు కటాలిన్ నోవాక్ పదవినుంచి దిగిపోయారు. రాజీనామాచేసిన ఆమె ప్రజలను నొప్పించాలన్నది తన ఉద్దేశ్యం కాదనిప్రకటించారు. హంగేరీలో అధికారంప్రజలతో ఎన్నుకున్న ప్రధానిచేతుల్లో ఉంటుంది. అధ్యక్షులకు నామమాత్రపు అధికారాలు మాత్రమే ఉంటాయి. కాగా రెండేళ్లకిందట మార్చి 2022లో కటాలిన్ అధ్యక్ష బాధ్యతలు చేపట్టారు. హంగేరీచరిత్రలో ఓ మహిళ అధ్యక్షురాలు కావడం ఇదే తొలిసారి. ప్రధాని విక్టర్ ఒర్బర్ ఆస్బార్న్‌కు కీలక మద్దతుదారుగా ఉన్న కటాలిన్ రాజీనామాచేయడం పరిస్థితులను మరింత తీవ్రంగా మారినచంది. కొద్ది రోజుల కిందట ఒక చిల్డ్రన్ హోమ్ డిప్యూటీ డైరెక్టర్ ఒక్కడి చిన్నారిపై లైంగిక దాడికి పాల్పడినట్లు ఆరోపణలు వెల్లువెత్తాయి. ఈ దారుణాన్ని బయటకు పొక్కకుండా ఆ అధికారికి సహకరించిన మరో ఉద్యోగికి అధ్యక్షురాలు ప్రభుత్వ సూచన మేరకు క్షమాబిక్ష పెట్టింది. ఇటీవలే ఈ విషయాన్ని స్థానిక ఒకవెబ్‌పోర్టల్ బయటకు తెచ్చింది. ప్రధాని రాజీనామాకు ప్రతి పక్షాలు పట్టు బట్టాయి. ఆందోళనకారులు అధ్యక్షుడి నివాసం ముందుధర్నాకు దిగారు. ప్రధానితో పాటు అధికారపక్షం మొత్తం ఈ ఘటనకు బాధ్యత వహించాలని డిమాండ్ చేసారు. ఖతార్‌లో జరుగుతున్న వరల్డ్‌పోలో ఛాంపియనషిప్స్‌లో హంగేరి జట్టు మ్యాచ్‌ను చూసేందుకు అక్కడకువెళ్లిన అధ్యక్షురాలు నిరసనల విషయం తెలియగానే స్వదేశానికి చేరుకున్నారు. విమానం దిగనవెంటనే తాను రాజీనామా చేస్తున్నట్లు కటాలిన్ నోవాక్ ప్రకటించారు. ఎవరినీ నొప్పించాలనే ఉద్దేశ్యం తనకులేదని పిల్లలు కుటుం బాల రక్షణకే తాను అనుకూలమని స్పష్టం చేసారు.

## వ్యవసాయ చట్టాల రద్దు మోడీ ఎత్తుగడ మాత్రమే

### పంజాబ్‌లో ఎఐసిసి అధ్యక్షుడు ఖర్గే


**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 11:** మూడు వ్యవసాయ చట్టాల నిలిపివేత మోడీ ఎత్తుగడ మాత్రమేనని, ఈ నల్లచట్టాల రద్దుకు సంబంధించి ఇప్పటివరకూ నోటిఫికేషన్‌కూడా వెలువడలేదని ఎఐసిసి అధ్యక్షుడు మల్లిఖార్జున్‌ఖర్గే ధ్వజమెత్తారు. 2024లో కేంద్రంలో కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి వస్తే ఈచట్టాలనురద్దుచేస్తుందని



హామీ ఇచ్చారు. కనీస మద్దతుధరపై చట్టం సహా పలు డిమాండ్లసాధనకోసమే 13న రైతులు ఛలో ఢిల్లీకి పిలుపునిచ్చిన క్రమంలో ఖర్గే విమర్శలు ప్రాధాన్యతను సంతరించుకున్నాయి. గత పదేండ్లుగా మోడీ సర్కారు రైతులు, కార్మికులను దగాచేసిందని, పంజాబ్‌లోజరిగిన కాంగ్రెస్ కార్యకర్తల సదస్సులో ఖర్గే ఆరోపించారు. ఇది మోడీ ఎత్తుగడ మాత్రమేనని,కేంద్ర ప్రభుత్వం దేశానికి వెన్నెముకవంటిరైతాంగం యువత వెన్నువిరిచిందని, కాషాయ పాలకులపై విరుచుకుపడ్డారు. తమ హక్కుల సాధనకోసం మళ్లీ దేశ రాజధాని బాటపట్టిన పంజాబ్ రైతాంగాన్ని తాను అభినందిస్తున్నానని ఖర్గే అన్నారు. రైతుల భూములను బడా కార్పొరేట్లకు దోచిపెట్టే చట్టాలను బీజెపి తీసుకొచ్చిందని, ఈ నల్ల చట్టాలకు వ్యతిరేకంగా తాము పోరాటం చేసామని, భవిష్యత్‌లోనూ తమ పోరాటం కొనసాగుతుందని ఆయన స్పష్టంచేసారు.

## ముంబై విమానాశ్రయంలో భారీగా బంగారం పట్టివేత

**ముంబై, ఫిబ్రవరి 11:** ముంబై విమానాశ్రయంలో కమిషనరేట్ ఆఫ్ కస్టమ్స్ భారీగా బంగారాన్ని స్వాధీనం చేసుకున్నది. పలువురు వ్యక్తుల నుంచి 1.76 కిలోల బంగారాన్ని స్వాధీనం చేసుకున్నట్లు అధికారులు పేర్కొన్నారు. ఈ బంగారం విలువ రూ. 97 లక్షలు ఉంటుందని అధికారులు తెలిపారు. చెక్‌ఇన్ సమయంలో లగేజీ లోపలి లైనింగ్‌లో బంగారం దాచి తరలించేందుకు ప్రయత్నించారు. పలువురు దుస్తులు, చెప్పుల్లో పెట్టి తరలిస్తుండగా పట్టుకున్నట్లు చెప్పారు. ఈ మేరకు ముంబయి కస్టమ్స్ అధికారులు సోషల్ మీడియాలో బ్యాగ్‌ను తనిఖీ చేస్తున్న విడియోను పోస్టు చేశారు. ఇదిలా ఉండగా.. ముంబయి కస్టమ్స్ జోన్ 2 ఇటీవల రూ. 4.29 కోట్ల విలువైన 7.88 కిలోల బంగారాన్ని స్వాధీనం చేసుకున్నది. అలాగే, 16 ఐఫోన్లను సైతం స్వాధీనం చేసుకున్నది. ఫిబ్రవరి 6-7 తేదీల మధ్య కమిషనరేట్ ఐదు వేర్వేరు కేసుల్లో భారతీయుల నుంచి రూ. 3.49 కోట్ల విలువైన 6.33 కిలోల బంగారాన్ని



పట్టుకున్నది.ధరించిన బట్టలు, మొబైల్ ఛార్జర్, పర్సు, హెయిర్‌డ్రైయ్యర్, బ్యాగులు, పైపుల్లో బం గారాన్ని తరలిస్తున్న వారిని పట్టుకున్నట్లు కస్టమ్స్ అధికారులు వివరించారు.

## 16న కార్మిక, కర్షక సంఘాల గ్రామీణ్‌బంద్!



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 11:** కేంద్రప్రభుత్వందేశవ్యతిరేక విధానాలను అవలంభిస్తోందని, రైతు, కార్మిక, వ్యతిరేక విధానాలు అమలుకు తెస్తోందని నిరసన తెలుపుతూ ఈనెల 16వ తేదీ దేశవ్యాప్తంగా గ్రామీణ్ బంద్‌కు ట్రేడ్‌యూనియన్లు, రైతు సంఘాలు పిలుపు నిచ్చాయి. ఇప్పటికే సంయుక్త కిసాన్‌మోర్చా ఆధ్వర్యంలో 16వ తేదీ ఢిల్లీలతోని ప్రధాని నివాసం ముట్టడికి పిలుపునిచ్చినసంగతి తెలిసిందే. 16వ తేదీనాటి బంద్‌కు ట్రేడ్‌యూనియన్ల సంయుక్త వేదికతోపాటు రైతు సంఘాల సంయుక్తవేదిక కూడా ఉమ్మడిపిలుపునిచ్చింది. పంటలకు కనీస గిటుబాటుధరలు కల్పించాలని, నెలకు 26వేల రూపాయలు చొప్పున కనీస వేతనం చెల్లించాలని, కార్మిక వ్యతిరేక చట్టాలను రద్దుచేయాలని, ఐపిసి, సిఆర్‌పిసిచట్టాలకు తెచ్చిన సవరణలనున రద్దుచేయాలని, ఉపాధి హామీని ప్రాథమిక హక్కుగా చట్టం అమలుచేయాలనికోరుతూ ఈసంఘాలు దేశవ్యాప్త గ్రామీణ బంద్‌కు పిలుపునిచ్చాయి. అన్నిపంటలకు గిట్టుబాటు ధరలు కల్పించాలని, అజయ్‌మిశ్రాతేనిని డిస్మిస్ చేయాలని, సమగ్ర రుణమాఫీ చట్టం సన్న చిన్న కారురైతులకు అమలుచేయాలని డిమాండ్ చేస్తున్నారు. నాలుగు కార్మిక నియమావళిలను రద్దుచేయాలనికూడా కోరారు. రైల్వే, రక్షణ రంగం, విద్యుత్, బొగ్గు, ఆయిల్, ఉక్కు, టెలికామ్, పోస్ట్స్, ట్రాన్స్‌పోర్ట్, ఎయిర్‌పోర్టులు, పోర్ట్ అండ్ డాక్ బ్యాంక్స్, బీమా శాఖల ప్రైవేటీకరణ నిలిపివేయాలని కోరారు. ఎంఎన్‌రేగా కింద 200 రోజులు పనిదినాలు కల్పించి 600 రూపాయలు దినసరి వేతనంగా చెల్లించాలని, పాత పింఛన్ పద్ధతిని పునరుద్ధరించాలని, సంఘటిత, అసంఘటిత రంగాల్లోని వారందరికీ సామాజికభద్రత కల్పించాలని కోరారు.

## అయోధ్యలో చెలరేగుతున్న గొలుసు దొంగలు

### 60 మంది మహిళల సూత్రాల గొలుసులు చోరీ



**అయోధ్య, ఫిబ్రవరి 11:** రామమందిరం ప్రారంభం జరిగినప్పటినుంచి అయోధ్య సందర్శనకు వస్తున్న పర్యాటకుల తాకిడి విపరీతంగా పెరిగింది. రోజురోజుకూ లక్షల్లోనే ఈ దివ్య రాముని దర్శనానికి తరలివస్తున్నారు. గతనెల 22వ తేదీనుంచి ఇప్పటివరకూ చూస్తే కనీసం రెండుకోట్లమంది అయినా భక్తులు వచ్చినట్లు ఆలయ ట్రస్టుకమిటీప్రతినిధులు చెపుతున్నారు. అంతర్జాతీయ స్థాయిలో రూపొందించిన ఈ బాలక్‌రామ్ సందర్శనకోసం దేశవిదేశీ యాత్రీకులు, భక్తులు తండోపతండాలుగా తరలివస్తున్నారు. పనిలో పనిగా పర్యాటకుల రద్దీని సాకుగా తీసుకుంటూ దొంగలు సైతం రెచ్చిపోతున్నారు. భక్తుల నగదు, బంగారం, ఇతర విలువైన వస్తువులు దోచుకుపోతున్నారు. రామ్‌లల్లాను దర్శించుకునేందుకు ఇటీవల వెళ్లిన వారిలన ఒక మహిళ బంగారం చోరీచేసారు. పోలీసులకు ఫిర్యాదుచేస్తే తమకు ఇప్పటివరకూ 60 మంది మహిళల మంగళసూత్రాలు చోరీకి గురయినట్లు ఫిర్యాదులు వచ్చాయని అక్కడి పోలీసులుచెపుతుండటంతో భక్తులు విస్తుపోతున్నారు. రామమందిరం ప్రారంభోత్సవం తర్వాత భద్రతా ఏర్పాట్లనును కొంత సడలించడంతో దొంగలు తమ చేతివాటం చూపిస్తున్నారు. ప్రతిరోజూ యాత్రీకులనుంచి వస్తున్న ఫిర్యాదుల్లో అత్యధికశాతం నగదు, బంగారం ఫిర్యాదులేనని తేలింది. అయోధ్య ట్రస్టు అధికారులు వీటిపై దృష్టిసారించాలని, లేనిపక్షంలో వేలకోట్లతో నిర్మించిన అయోధ్య రామమందిరంతో పాటు అయోధ్య నగరానికి అప్రతిష్ట చేకూరే ప్రమాదం ఉందని వివిధ రామభక్త సంఘాలు ట్రస్టు దృష్టికి తీసుకెళ్లాయి.

12- 2pg6exHMNWJQE.qxd:12- 2pg6exHMNWJQE.qxd 1/1/02 7:52 AM Page 1



# టెక్కలిలో మరో జెండా ఎగిరే అవకాశమే లేదు



## - శ్రీకాకుళం తలరాత మార్చే శక్తి చంద్రబాబుకే ఉంది
## - లోకేష్ 'శంఖారావం' సభలో ఎంపి రామ్మోహన్‌నాయుడు

**అమరావతి, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రజల ఊపు చూస్తుంటే రాబోయే ఎన్నికల్లో టెక్కలి నియోజకవర్గంలో మరో జెండా ఎగిరే అవకాశమే లేదని అన్పిస్తోందని ఎంపి కింజారపు రామ్మోహన్‌నాయుడు అన్నారు. ఆదివారం టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ 'శంఖారావం' సభలో ఆయన మాట్లాడారు. అతిచిన్న వయసులోనే లోకేష్ 3,132 కీమీ పాదయాత్ర చేశారన్నారు. రాష్ట్ర రాజకీయాల్లో బాహుబలి ఎవరైనా ఉన్నారంటే టెక్కలి ఎమ్మెల్యే అచ్చెన్నాయుడే అని అన్నారు..ప్రజానీకం స్పందన చూస్తుంటే టెక్కలి, శ్రీకాకుళంలో టిడిపి విజయం ఖాయం అంటూ ధీమా వ్యక్తంచేశారు.. కింజారాపు కుటుంబాన్ని శ్రీకాకుళం జిల్లా ప్రజలు కంటికి రెప్పలా కాపాడుకుంటున్నారని అన్నారు. కోట్లు ఖర్చుపెట్టినా రాని అభిమానం కింజారాపు కుటుంబంపై ప్రజలు చూపిస్తున్నారని తెలిపారు. 1982లో ఎర్రన్నాయుడు టిడిపి కండువా కప్పుకుని ప్రజల్లో చైతన్యం తీసుకొచ్చారన్నారు.. ఎర్రన్నాయుడు ఆఖరి శ్వాస వరకు ఇది ఉందన్నారు. ఎర్రన్నాయుడు అంటే ఏంటో దేశానికి తెలియజేశారన్నారు. దీనికి కారణం ఎన్టీఆర్ పెట్టిన తెలుగుదేశం పార్టీనే అని అన్నారు. ఆయన మనల్ని విడిచి వెళ్లిన తర్వాత డబు ్బలు, కుర్చీలతో సంబంధం లేదన్నారు. ఎర్రన్నాయుడుపై చూపిన ప్రేమాభిమానాలు మాపై చూపితే చాలన్నారు.. టెక్కలి నియోజకవర్గానికి స్వర్ణయుగం తీసుకువచ్చే వ్యక్తి అచ్చెన్నాయుడు అని అన్నారు. ఆయన నేతృత్వంలో టెక్కలిలో అనేక అభివృద్ధి, సంక్షేమ పథకాలు చేపట్టారని తెలిపారు. కుప్పంతో పోటీపడి టెక్కలి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేశారని అన్నారు. ఐదేళ్లఓల రూ.2వేల కోట్లు టెక్కలి నియోజకవర్గ అభివృద్ధికి ఖర్చుపెట్టారని అన్నారు. ఈ సారి టిడిపి-జనసేన ప్రభుత్వంలో మళ్లీ మంత్రి అయితే టెక్కలికి ఇక తిరుగుండదని అన్నారు. అచ్చెన్నాయుడును రాష్ట్ర పార్టీ అధ్యక్షుడిని చేస్తే అహర్నిశలు చంద్రబాబు గెలుపుకోసం కృషిచేశారన్నారు. అలాంటి వ్యక్తి రేపు అధికారంలోకి వస్తే అందరికీ మంచి జరుగుతుందన్నారు. అబ్బాయిగా నేను చెప్పటం కాదు, కార్యకర్తగా చెబుతున్నా.. అచ్చెన్నాయుడుకు హోంమంత్రి పదవి ఇవ్వాలన్నారు. శ్రీకాకుళం తలరాత మార్చే శక్తి చంద్రబాబుకు ఉందన్నారు. శ్రీకాకుళం వలస జిల్లా కాదు ఇక్కడకే అందరూ వలస వచ్చేలా చేయాలన్నారు. తెలుగుదేశం పార్టీ ఉన్నంత కాలం కింజారాపు కుటుంబం ఉంటుందన్నారు. మాది ఎపుడూ పసుపు జెండానే అని అన్నారు. కింజారాపు కుటుంబం తరపున చంద్రబాబుకు, లోకేష్‌కు కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. వచ్చేది టిడిపి-జనసేన ప్రభుత్వమే అని, మనం ఢిల్లీలోచక్రం తిప్పుతామన్నారు.. ఎక్కడ పడ్డామో అక్కడే లేచి నిలబడ్డ వ్యక్తి నారా లోకేష్ అని అన్నారు. మంగళగిరిలో విజయకేతనం ఎగురవేస్తారన్నారు. పార్టీని భుజస్కంధాలపై వేసుకుని నడిపించారని, ఆయన కష్టం, నిబద్ధత వల్లే ఇది సాధ్యమైందన్నారు. మన ప్రాంతం తరపున లోకేష్‌కు సంపూర్ణ మద్ధతు ఉంటుందన్నారు.

# బిసి నాయకత్వాన్ని పెంపొందించే కర్మాగారం టిడిపినే



సమావేశంలో మాట్లాడుతున్న నేతలు

**కోవూరు,(నెల్లూరు) ఫిబ్రవరి 11 ప్రభాతవార్త :** రాష్ట్రంలో బీసీ నాయకత్వాన్ని పెంపొందించే కర్మాగారం, విశ్వ విద్యాలయం తెలుగుదేశం పార్టీనే అని పార్టీ సీనియర్ నేతలు పేర్కొన్నారు. కోవూరులోని నెల్లూరు గ్రాండ్ సమీపంలో ఆదివారం కోవూరు నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి పోలంరెడ్డి దినేష్‌రెడ్డి ఆధ్వర్యంలో జయహో బీసీ సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మాజీ మంత్రు కొల్లు రవీంద్ర మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు ఉంటే అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం దానిని 24 శాతానికి తగ్గించి వేసిందన్నారు. ఈ కారణంగా ఈ ఐదేళ్లలో అనేకమంది బీసీలు ఉద్యోగాలు కూడా కోల్పోవల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం ప్రతి సంవత్సరం బీసీల సంక్షేమానికి 75 వేల కోట్లు ఖర్చు పెడతామని గొప్పలు చెప్పుకున్నా చివరకు వారి సంక్షేమానికి ఏం చేసిందో ప్రభుత్వమే చెప్పాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు. బీసీలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో వైసీపీ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. ఇప్పటివరకు బీసీలు తెలుగుదేశం పార్టీకి వెన్నుదన్నుగా నిలిచారన్నారు. గతంలో తెలుగుదేశం పార్టీ ప్రారంభించిన సందర్భంగా మహనీయుడు ఎన్టీఆర్ బీసీల సంక్షేమానికి విప్లవాత్మకమైన మార్పులకు అప్పట్లోనే శ్రీకారం చుట్టారన్నారు. ప్రస్తుతం రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం , జనసేన ప్రభుత్వం రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. పార్టీకి వెన్నుదన్నుగా ఉన్న బీసీల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని పార్టీ అమలు చేయనున్న సూపర్-6లో బీసీల సంక్షేమానికి ప్రత్యేక రక్షణ చట్టాన్ని తీసుకురావడం జరిగిందన్నారు.రాష్ట్రంలో 54 బిసిఇ కార్పోరేషన్‌లు ఏర్పాటు చేసిన వారికి నేటికి కార్యాలయం కాని,అటెండర్ కాని ఏర్పాటు చేసినదాఖలా ఈ ప్రభుత్వంలో లేదన్నారు. కేవలం బిసిలకు పదవులు ఇచ్చామనే గొప్పలు చెప్పుకోవడం తప్ప ఈ 54 మంది కార్పొరేషన్ ఛైర్మన్‌లకు నేటికి తాడేపల్లిలో ముఖ్యమంత్రి అపాయింట్‌మెంట్ కూడా దొరకని పరిస్థితి వుందన్నారు. బిసి కార్పొరేషన్ ఛైర్మన్‌లు ఉత్సవ విగ్రహాలే తప్ప వారు సాధించినది ఏమి లేదన్నారు. కోవూరు ఎమ్మెల్యేగా రానున్న ఎన్నికలలో పోటీ చేస్తున్న దినేష్ రెడ్డి విజయం సాధించం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. కోవూరు నియోజకవర్గాన్ని వందల కోట్ల రూపాయిలతో నిజాయితీగా అభివృద్ధి చేసిన ఘనత మాజీ ఎమ్మెల్యే పోలంరెడ్డి శ్రీనివాసుల రెడ్డికే దక్కిందన్నారు. టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర బీసీలంటే బలహీనులు కాదని, బలవంతులనేది తెలుగుదేశం పార్టీ నినాదం అన్నారు. గత తెలుగుదేశం ప్రభుత్వంలో బీసీల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని వారి స్వయం ఉపాధి అభివృద్ధి కొరకు ఆదరణ పథకాన్ని ప్రవేశపెడితే .. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఆ పథకాన్ని పూర్తిగా రద్దు చేసిందన్నారు. అప్పటి తెలుగుదేశం పరిపాలనలో ఈ పథకం ద్వారా ఎంతో మంది వెనుకబడిన తరగతుల వారు బ్యాంకుల ద్వారా రుణాలు పొంది స్వయం ఉపాధి రంగాల్లో అభివృద్ధి పథంలో పయనించారన్నారు. ఈ ప్రభుత్వంలో బీసీలకు చేపట్టింది ఏమీ లేదని, దోచుకోవడం.. దాచుకోవడం తప్ప ఈ ప్రభుత్వంలో ఒరిగిందేమీ లేదన్నారు. త్వరలో రానున్న ఎన్నికల్లో టీడీపీ , జనసేన విజయం సాధించడం ఖాయమని , అధికారంలోకి రాగానే బీసీ సంక్షేమంపై దృష్టి సారించడం జరుగుతుందన్నారుజిల్లాలో బిసి వర్గానికి చెందిన మాజీ మంత్రి అనీల్‌కుమార్‌యాదవ్, రాజ్యసభ సభ్యులు బీదామస్తాన్‌రావు ఉన్నా ఈ 4 సంవత్సరాల పరిపాలనలో జిల్లాలో వున్న బిసి భవనం పూర్తి చేయలేక పోయారని అన్నారు. వారు సుద్ద దద్దమ్మలు అని ఒక్క బిసికి కూడా సహాయం చేసిన పాపాన పోలేదని అన్నారు.ఇటువంటి వ్యక్తులను దూరంగా తరిమికొట్టాల్సన సమయం ఆసన్న మమైందని అన్నారు.బిసిల సంక్షేమానికి పాటుపడిన ఏకైక పార్టీ తెలుగుదేశం పార్టీ అని ఈ సందర్భంగా పేర్కున్నారు.

# రాష్ట్రానికి ప్రత్యేక హోదా కోసమే కాంగ్రెస్‌తో 'చేయి' కలిపా

## పిసిసి చీఫ్ షర్మిల



నగరిలో పర్యటిస్తున్న షర్మిల

**నగరి, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త:** ఓటుకు డబ్బులిస్తే తీసుకోండి...ఇంకా ఎక్కువ కావాలి అడిగి తీసుకోండంటూ పీసీ అధ్యక్షురాలు షర్మిల అన్నారు. ఆదివారం రచ్చబండ కార్యక్రమంలో భాగంగా ఆమె నగరికి విచ్చేశారు. ఓంశక్తి ఆలయం వద్ద నుంచి టవర్‌క్లాక్ సెంటర్ వరకు రోడ్‌షో నిర్వహించి బస్టాండ్ ప్రాంగణంలో బహిరంగ సభలో మాట్లాడారు. ఆమె మాట్లాడుతూ ప్రత్యేక హోదా కోసమే కాంగ్రెస్ పార్టీలో జత కట్టానన్నారు. బీజేపీ ఏ హామీని ఇప్పటి వరకు ఏ హామీని నెరవేర్చలేదన్నారు. పాలక, ప్రతిక్షాలు బీజేపీ ప్రభుత్వాన్ని నిలదీయడం లేదన్నారు. ప్రతిపక్ష నాయకుడు చంద్రబాబు స్వప్రయోజనాల కోసం సాష్టాంగ నమస్కారం చేస్తుంటే జగనన్న ప్రధాన మంత్రిని కలసి పేపర్ ముక్క ఇచ్చేసి వచ్చేస్తున్నారన్నారు. రాష్ట్ర రాజధాని అంశం అయోమయంగా ఉందన్నారు. చంద్రబాబు రాజధానిని త్రీడీలో చూపి సింగపూర్‌ని చేస్తానన్నాడని అక్కడ ఏమీ జరగలేదన్నారు. నేడు మూడు రాజధానులంటున్నారన్నారు. రాష్ట్రాభివృద్ధిలో వైసీపీదే ప్రధాన పాత్రన్నారు. 54 ప్రాజెక్టులు ఆయనే ప్రారంభించారన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రత్యేక హోదా అంశంపై నిలబడింది కనుకే అపారమైన నమ్మకంతో ఆ పార్టీలో చేరానన్నారు. తెలంగాణలో నియంతా ఉన్న ప్రభుత్వాన్ని పాదయాత్ర చేసి తఆనే దించేశానన్నారు. స్థానిక సమస్యలంటూ పార్టీ నాయకులు ఇచ్చిన స్క్రిప్ట్‌ని ఒప్పించేశారు. చంద్రబాబు లాగే షర్మిల కూడా మద్యపాన నిషేధం ఎందుకు అమలు చేయలేదంటూనే పొరుగు రాష్ట్రం కన్నా మన రాష్ట్రంలో మద్యం ధరలు ఎక్కువైందని, మంచి మద్యం అమ్మడం లేదని, నగదుకు మాత్రమే మద్యం అమ్ముతున్నారని బాధపడడం చూసి మహిళలు విస్తుపోయారు. ఇదేం విడ్డూరం ప్రతిపక్షంలో ఉన్న నాయకులంతా మందుబాబుల పక్షమేనా అంటూ గుసు గుసలాడుకున్నారు. ఓటుకు డబ్బులిస్తే మరింత కావాలని అడిగి తీసుకోండి అంటూ తన ప్రసంగంలో షర్మిల చెప్పడంచూసి జనం అవాక్కయ్యారు. ప్రభుత్వం, ఎన్నికల కమిషన్ ఓటుకు డబ్బులివ్వడం నేరం. డబ్బులు తీసుకుని ఓటు వేయడం నేరమని చెబుతుంటూ ఇమేంటి ఇంకా ఎక్కువ అడిగి తీసుకోండంటోందని విస్మయంలో పడ్డారు. వైఎస్ఆర్ పెట్టిన రచ్చబండ ప్రజల వద్దకు వచ్చి వారికి ఏ సమస్యలున్నాయని తెలుసుకుని వాటిపై చర్చించేది కాదా. ఇమేంటి ఇంటి రచ్చను వీధిలో పెట్టడం కోసం రచ్చబండ పెట్టినట్లుంది. ఆద్యంతం అన్ననే తిట్టిపోసుకుంటోందని మహిళలు చర్చించుకున్నారు. సమావేశానికి హాజరైన వారిలో టీడీపీ నేతలే ఎక్కువగా కనిపించారు. షర్మిల ముఖ్యమంత్రిని, మంత్రి రోజమ్మను తిడుతుంది ప్రతిపక్ష పార్టీగా మనం విని ఆనందపడి వద్దాం అన్న ఆలోచనతోనే ఉత్సాహంగా వారు హాజరయ్యారు.

# దార్మనికత, నిబద్ధత ఉన్న నేతలు మాత్రమే ఆటుపోటులెదురైనా ముందుకు వెళతారు

## చంద్రబాబు జీవన నేపథ్యంగా పూల విక్రమ్ రచించిన 'మహా స్వాప్నికుడు' ఆవిష్కరణ సభలో వక్తలు



**విజయవాడ,ఫిబ్రవరి11,ప్రభాతవార్తప్రతినిధి:** దార్మికత,నిబద్ధత ఉన్న నేతలు మాత్రమే ఎటువంటి అటుపోటులైన ఎదుర్కొని ముందుకు అడుగులు వేస్తారని పలువురు వక్తలు అన్నారు.విపక్షనేత,ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పూర్వపు ముఖ్యమంత్రి చంద్రబాబు అదే కోవకు చెందిన ఆదర్శనీయ రాజకీయ, సామాజిక, ఆర్థికవేత్తన్నారు. సీనియర్ పాత్రికేయుడు, సంపాదకుడు పూల విక్రమ్ రచించిన " మహా స్వాప్నికుడు" పుస్తకాన్ని ఆదివారం విజయవాడలోని ఒక సమావేశ ప్రాంగణంలో విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ గోపాలగౌడ ఆవిష్కరించారు.కువైట్‌లో స్థిరపడిన ప్రవాసాంధ్రుడు వెంకట్ కోడూరి ఈ పుస్తకాన్ని ప్రచురించారు. ఈ పుస్తకంలో ఒక సామాన్య రైతు కుటుంబంలో పుట్టి,కృషి, పట్టుదల, నిరంతర శ్రమే ఆయుధాలుగా అంచెలంచెలుగా ఎదిగి,తన దార్మికతతో రాష్ట్రానికి దశ,దిశ నిర్దేశించిన చంద్రబాబు గురించి పుస్తకంలో వివరించారు .చంద్రబాబు, బాల్యం,విద్యాభ్యాసంతో ప్రారంభించి,,ఇటీవలి రాజకీయ పరిణాలు,జగన్ ప్రభుత్వం చంద్రబాబు పూప ఆపాదించిన కేసులు, జ్యుడిషియల్ రిమాండ్,న్యాయపోరాటం చేసి బయటకకు రావడం వంటి అంశాలు ఇందులో ఉన్నాయి.53రోజుల పాటు అక్రమంగా జైల్లో పెట్టినా మొక్కవోని దీక్షతో ఆయన సాగిస్తున్న అలుపెరగని పోరాటం వరకు,అన్ని అంశాల్ని పుస్తకంలో పొందు పరిచారు. చంద్రబాబును రాజకీయంగా ఎదుర్కోలేక,ఆయన వ్యక్తిత్వాన్ని దెబ్బతీసేందుకు రాజకీయ ప్రత్యర్థులు చేసిన దుష్ప్రచారాన్ని వాస్తవాలపై ఒక అధ్యాయమే ఉందని ఈ పుస్తవావిష్కరణ సందర్భంగా వక్తలు అన్నారు.ఆయన కుటుంబానికి రెండు ఎకరాల ఆస్తి మాత్రమే ఉండేదని,అధికారాన్ని అడ్డుపెట్టుకుని ఆయన ఆస్తులు సంపాదించారన్నది ఎటువంటి దుష్ప్రచారామో వివరించారు.చంద్రబాబు రాష్ట్రాభివృద్ధి కోసమే పాటుపడ్డారన్నారు.ఆయన ఏమీ చేసినా అది ప్రజామనన్న పొందిందన్నారు.ఆయన తెరిచిన పుస్తకమన్నారు.నేటి రాజకీయాల్లో విలువలు కలిగిన నాయకుడు చంద్రబాబు అన్నారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు మాజీ మంత్రినెట్టెం రఘురామ్,ఆప్కాబ్ మాజీ ఛైర్మన్ తొండెపు దశరథ జనార్ధన్, నన్నపనేని రాజకుమారి తదితరలు పాల్గొన్నారు.

# రాష్ట్ర వ్యాప్తంగా రూ.1400 కోట్లతో ఆలయాల అభివృద్ధి

## రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ



కుంభాభిషేక వేడుకలో పాల్గొన్న మంత్రులు

**నగరి, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త:** ప్రస్తుత ప్రభుత్వంలో ఆలయాలకు మహర్దశ కలిగిందని రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ స్వామి అన్నారు. ఆదివారం నగరి పట్టణంలో వైభవంగా నిర్వహించిన నేత్ర ప్రధాయణి దేశమ్మ ఆలయ కుంభాభిషేక వేడుకల్లో రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి సత్యనారాయణస్వామి, డిప్యూటీ సీఎం నారాయణస్వామిలు పాల్గొన్నారు. అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ దేశమ్మ దేవాలయ మహా కుంభా .షేకంలో పాల్గొనే అవకాశం దక్కిందన్నారు. సీజీఎఫ్ నిధులతో మంత్రిరోజా ఆలయాన్ని నిర్మించారన్నారు. ప్రస్తుత ప్రభుత్వంలో శరవేగంగా ఆలయాల నిర్మాణాలు జరుగుతున్నా యన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 1400 కోట్లతో ఆలయాల అభివృద్ధి చేస్తున్నామన్నారు. రూ. 600 కోట్లతో ప్రధాన దేవాలయాలు అభివృద్ధి చేస్తున్నామన్నారు. విజయవాడ శ్రీ దుర్గామల్లేశ్వరి స్వామి ఆలయాన్ని రూ.225 కోట్ల నిధులతోను, శ్రీశైలం మల్లికార్జున స్వామి ఆలయాన్ని రూ.215 కోట్ల నిధులతోను, శ్రీకాళహస్తీశ్వర ఆలయాన్ని రూ.85 కోట్ల నిధులతోను, కాణిపాకం వరసిద్ధి వినాయక ఆలయాన్ని రూ.45 నిధులతోను, ద్వారక తిరుమల ఆలయాన్ని రూ.60 కోట్ల నిధుల తోను అభివృద్ధి చేస్తున్నామన్నారు. భగవంతునిపై అంచెలంచెలమైన భక్తితో రాష్ట్రంలో అద్భుతమైన పాలన సాగుతోందన్నారు. సాధ్యం కాని పరిస్థితిలోను నవరత్నాలను పేద వర్గాలు ప్రజలకు అద్భుతంగా అందిస్తుండడం జగన్మోహన్‌రెడ్డికే చెల్లు తుందన్నారు. అమ్మవారి అనుగ్రహంతోనే ఆలయ నిర్మాణం జరిగిందని మంత్రి రోజా అన్నారు. నేత్ర ప్రధాయణికి నూతన ఆలయాన్ని నిర్మించాలన్నది తన కళ అన్నారు. ఆ మహత్కార్యాన్ని అమ్మవారు నాతో చేయించు కుంటుందంటే అది నాకు దక్కిన భాగ్యమన్నారు. రెండు సార్లు అమ్మవారి దీవెనలతోనే ఎమ్మెల్యేగా గెలు పొందానని నేడు మంత్రిగా నియోజకవర్గంలో ఎన్నో అభివృద్ధి పనులు చేస్తున్నానన్నారు. ఆలయ ఛైర్మన్ వేణుబాబు,

కాణిపాకం ఆలయ ఛైర్మన్ మోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సూర్యభగవానునికి మాఘమాస పూజలు

**ఇంద్రకీలాద్రి, ఫిబ్రవరి 11, ప్రభాత'వార్త' :** దుర్గమ్మ ఆలయంలో మాఘవాసం సందర్భంగా ప్రత్యేక సూర్యారాధానను అర్చకస్వాములు నిర్వహించారు. ఆదిత్యహృదయం, అరుణపారాయణ, సూర్యనమస్కారాలు చేస్తూ ఆదిత్యునికి పూజలు నిర్వహించారు. పూజాదికాలు పూర్తయిన పిదప ధూప, దీప నైవేద్యాలు సమర్పించి మంగళహారతులు పట్టారు. భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

**- దుర్గమ్మ సేవలో వైవి సుబ్బారెడ్డి:** ఆదివారం దుర్గమ్మను టిటిడి మాజీ ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి దర్శించుకున్నారు. ఆయనకు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికిన తదుపరి దుర్గమ్మ దర్శన ఏర్పాట్లు చేశారు. ఛైర్మన్ కర్నాటి రాంబాబు ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలు అందించారు. వేదపండితులు ఆశీర్వచనాలు అందించారు.



వైవి సుబ్బారెడ్డికి దుర్గమ్మ చిత్రపటం అందజేస్తున్న దృశ్యం

**- నిత్యాన్నదానానికి విరాళాలు:** దుర్గమ్మ ఆలయంలో నిర్వహించే నిత్యాన్నదాన పథకానికి ఆదివారం దాతలు విరాళాలు అందజేశారు. విశాకపట్నానికి చెందిన సంపంగి శ్రీనివాసరావు ఆయన కుటుంబ సభ్యులు రు.1లక్ష 116లను విరాళంగా అందించారు. అలాగే శ్రీ పంచమి పర్వదినాన నిర్వహించే పూజల అనంతరం విద్యార్థులకు పంపిణీ చేయడానికి గాను 6వేల పెన్నులను గుంటూరుకు చెందిన పద్మనాభిని జయరాం ఆయన కుటుంబ సభ్యులు విరాళంగా అందించారు. దాతలకు ఆలయ అధికారులు దుర్గమ్మ దర్శనం ఏర్పాట్లు చేశారు. తదుపరి ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలు అందించారు. వేదపండితులు ఆశీర్వచనాలు అందించారు. దుర్గమ్మను దర్శించుకోటానికి పెద్దఎత్తున భక్తులు వచ్చారు.

# ముస్లిం మైనార్టీల ద్రోహి జగన్మోహనరెడ్డి

## -జగ్గయ్యపేట పురవీధుల్లో కదం తొక్కిన టిడిపి, జనసేన నాయకులు, కార్యకర్తలు



**జగ్గయ్యపేట, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్‌లో సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి పరిపాలనలో ముస్లిం మైనార్టీలకు తీరని అన్యాయం జరిగిందని, చంద్రబాబునాయుడు అధికారంలోకి రావటం ద్వారానే ముస్లిం మైనార్టీలతోపాటు సమాజంలోని అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందని తెలుగుదేశం పార్టీ నేతలు ఉద్ఘాటించారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలో ఆదివారం ముస్లిం మైనార్టీ నాయకులు, కార్యకర్తలతో తెలుగుదేశం, జనసేన నాయకులు చిల్లకల్లు మార్గంలోని శుభమస్తు వేడుకల మందిరంలో ఆత్మీయ సదస్సు నిర్వహించారు. తొలుత పార్టీ జెండాలు, జేజే ధ్వానాలతో పట్టణ ప్రధాన వీధుల్లో భారీ ఎత్తున ర్యాలీ నిర్వహించారు. పాత మున్సిపల్ కార్యాలయ కూడలిలోని ఎన్‌టిఆర్ విగ్రహానికి పూలమాలలు అలంకరించి ఘనంగా నివాళులర్పించారు. ఎన్‌టిఆర్ జిల్లా టిడిపి అధ్యక్షులు, మాజీమంత్రి నెట్టెం రఘురామ్ నేతృత్వంలో టిడిపి జాతీయ కోశాధికారి, మాజీఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) ఆధ్వర్యంలో జరిగిన ఈకార్యక్రమంలో మాజీ స్పీకర్ మొహ్మద్ షరీఫ్, టిడిపి నాయకులు కేశినేని శివనాథ్ (చిన్ని), రాష్ట్ర అధికార ప్రతినిధి నాగుల్‌మీరా ఆత్మీయ అతిధులుగా పాల్గొన్నారు. సమావేశంలో నేతలు ప్రసంగిస్తూ అమరావతి నేడు ఇంకా అలా ఉన్నదంటే అందుకు కారణం షరీఫ్ ధైర్యం వల్లనే అన్నారు. వైఎస్ఆర్‌సిపి ప్రభుత్వం ఎన్ని ప్రలోభాలు పెట్టినా, వారి కుటుంబ సభ్యులను భయభ్రాంతులకు గురిచేసినా రాజధానికి కోసం ధైర్యంగా నిలబడిన ధీశాలి షరీఫ్ అంటూ నేతలు కొనియాడారు. రంజాన్ తోఫా, ఇమామ్ మౌజాలకు గౌరవ వేతనం ఇచ్చింది తెలుగుదేశం ప్రభుత్వమేనన్నారు. అలాగే మసీదులు, షాదీఖానాల ఆధునీకరణకు నిధులు వెచ్చించింది కూడా టిడిపి ప్రభుత్వమేనని గుర్తుచేశారు. జగన్మోహనరెడ్డి పరిపాలనలో ముస్లిం మైనార్టీల నిధులన్నీ పక్కదోవ మళ్ళించి సోదరులకు తీవ్ర అన్యాయం చేశారని నిందించారు. అంతే కాకుండా ముస్లిం మైనార్టీ నాయకులపై దాడులకు తెగబడ్డారని, మైనార్టీలకు అండగా నిలిచేది కేవలం తెలుగుదేశం పార్టీ మా త్రమేనన్నారు. కాగా కార్యక్రమాల్లో మైనార్టీ నాయకులు మహ్మద్ పతావుల్లా, ఎంఎస్ బేగ్, శ్రీరాం చినబాబు, షేక్ సత్తార్ తదితర స్థానిక నాయకులు పాల్గొన్నారు. కేశినేని చిన్న, శ్రీరాం తాతయ్య సమక్షంలో జగ్గయ్యపేట మండలంలోని వైఎస్ఆర్‌సిపి మైనార్టీ నాయకులు షేక్ సైదాతోపాటు 30 మైనార్టీ తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు.

# రాష్ట్రంలో నిరుపేద కుటుంబాల సొంతింటి కలకు సాకారం

## ఎమ్మెల్యే సామినేని ఉదయభాను, విజయవాడ ఎంపి కేశినేని శ్రీనివాస్

**జగ్గయ్యపేట, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త :** ఆంధ్రరాష్ట్రంలో నిరుపేద కుటుంబాల సొంతింటి కల సాకారం అవుతుందని, దేశంలో తొలిసారిగా 31 లక్షలకు పైగా పేద కుటుంబాలకు ఇండ్ల స్థలాలు అందజేసి గృహ నిర్మాణాలను ప్రభుత్వం చేపట్టిందని ప్రభుత్వవిప్, ఎంఎల్ఏ, టిటిడి పాలక మండలి సభ్యులు సామినేని ఉదయభాను, విజయవాడ ఎంపి కేశినేని శ్రీనివాస్ (నాని) అన్నారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట మండలంలో పలుగ్రామాల్లో ఆదివారం ఏర్పాటుచేసిన అభివృద్ధి కార్యక్రమాల్లో ఉదయభాను, కేశినేని నాని పాల్గొన్నారు. గండ్రాయి గ్రామంలో పలు జగనన్న కాలనీ ఇండ్ల లబి ్ధదారుల గృహప్రవేశ కార్యక్రమంలో నేతలు పాల్గొన్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ సచివాలయ వ్యవస్థ ద్వారా ప్రజలకు జగన్మోహనరెడ్డి అద్భుతమైన పరిపాలన అందిస్తున్నారన్నారుఏ. మహాత్మాగాంధీ కలలుకన్న గ్రామ స్వరాజ్యం దిశగా రాష్ట్రంలో అడుగులు పడుతున్నాయన్నారు. పేద వర్గాలకు ఏమైనా మంచి జరిగింది అంటే అది జగన్మోహనరెడ్డి ప్రభుత్వంలోనే జరిగిందన్నారు. కాగా గండ్రాయి గ్రామంలో కోటి రూపాయలతో నిర్మించిన రెండు గ్రామ సచివాలయాలను వారు ప్రారంభించారు. ఎస్‌సి కాలనీలో రూ.40 లక్షలతో కమ్యూనిటీ భవనం ఏర్పాటుచేస్తామని హామీ ఇచ్చారు.

ముదిరాజుల కోరిక మేరకు టిటిడి నిధులు రూ.10 లక్షలతో ఏర్పాటుచేసి పెద్దమ్మతల్లి గుడి నిర్మాణ పనులకు నేతలు శంకుస్థాపన చేశారు. గ్రామ సచివాలయ పరిధిలో ఇటీవల జరిగిన ఆడుదాం ఆంధ్ర నియోజకవర్గస్థాయి పోటీల్లో విజేతలుగా నిలిచిన యువతను అభినందించారు.

# మంచి కవితలు సమాజాన్ని ప్రభావితం చేస్తాయి : లక్ష్మీపార్వతి



లక్ష్మీపార్వతిని సత్కరిస్తున్న నిర్వాహకులు

**విజయవాడ(గన్నవరం), ఫిబ్రవరి 11, ప్రభాతవార్త :** మంచి కవితలు సమాజాన్ని ప్రభావితం చేస్తాయని తెలుగు, సంస్కృత అకాడమి అధ్యక్షులు డాక్టర్ నందమూరి లక్ష్మీపార్వతి పేర్కొన్నారు. పుణ్యభూమి నాదేశం నమోనమామి పేరిట భారతీయ జీవిత భీమాసంస్థ, నవభారత నిర్మాణసంఘం, మల్లెతీగ సాహిత్య సేవాసంస్థ, గాంధీదేశం సోషల్‌వెల్‌ఫేర్‌ట్రస్ట్, రాష్ట్ర ఫోటోజర్నలిస్ట్ అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో విజయవాడలోని ఠాగూర్ గ్రంధాలయంలో ఆదివారం శతాధిక కవిసమ్మేళనం నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిధిగా హాజరైన లక్ష్మీపార్వతి ప్రసంగిస్తూ కవితలు సమాజానికి మేలు చేసేలా ఉండాలన్నారు. ప్రస్తుతకాలంలోసమాజాన్ని ప్రభావితం చేసే రచనలు అవసరం అన్నారు. కవులు, కళాకారులు తమ వృత్తిద్వారా ప్రజల్లో అలోచనలు రేకెత్తిస్తారని చెప్పారు. తాను ఎన్‌టిఆర్‌పై రాసిన కవితను, ఎన్‌టిఆర్ తనపై రాసిన కవితలను లక్ష్మీపార్వతి గుర్తు చేసుకున్నారు. సాహిత్యసేవను నిరంతరాయంగా కొనసాగిస్తున్న మల్లెతీగ సేవాసంస్థ నిర్వాహకులు కమిలిశ్రీని అభినందించారు. నిర్వాహకులు లక్ష్మీపార్వతిని శాలువాతో సత్కరించి మోమెంటో బహుకరించారు. కప్పగంతు రామకృష్ణ అధ్యక్షతన జరిగిన ఈకార్యక్రమంలో గాంధీదేశం వెల్ఫేర్‌ట్రస్ట్ గాంధీ నాగరాజు, ఎల్ఐసి సీనియర్ డివిజనల్ మేనేజర్ జి.సుధాకర్‌బాబు, ఓఎస్‌డిటు గవర్నమెంట్ ఛీఫ్‌విప్ ఆంధ్రప్రదేశ్ శాసనసభ డాక్టర్ యం.ప్రభాకరరావు, ఎస్.రవికుమార్, తమ్మిన శ్రీనివాసరావు, సాగర్‌శ్రీరామ కవచం, ఆర్.శ్రీనివాసరావు, ఫోటోజర్నలిస్ట్ అసోసియేషన్ ఆనంద్, సత్యవీణ పాల్గొన్నారు.




తెలుగు తమిళ్ పలు భాషలలో సినిమా గాయకుడు కార్తీక్ లైవ్ ప్రోగ్రాం విశాఖపోర్టు స్టేడియంలో చిన్న పెద్ద తేడా లేకుండా భారీ జనసంద్రంలో కార్తీక్ పాటలు పాడటం జరిగింది. ముఖ్య అతిధిగా ఆంధ్రప్రదేశ్ మారిటైమ్ బోర్డు చైర్మన్ కాయల వెంకటరెడ్డి కెవిఆర్ ఏస్టేట్స్ మేనేజింగ్ పార్టనర్ కాయల సూరారెడ్డి పాల్గొనడం జరిగింది కెవిఆర్ ఏస్టేట్స్ ముఖ్య స్పాన్సర్ గా నిర్వహణలో జరిగింది. - విశాఖపట్నం, ప్రభాతవార్త

## ఘనంగా జరిగిన గృహలింగేశ్వరస్వామి ముఖద్వారం ప్రారంభోత్సవం

### నూతన ముఖ ద్వారం ప్రారంభించిన వేచలపు దొరబాబు



8లో

## మాకవరంపాలెంలో చింతకాయల విజయ్‌కు ఘనస్వాగతం



8లో

### ఊరికో ప్యాలస్ కట్టుకున్న జగన్...

# ఉత్తరాంధ్రకు ఏం చేశారు



8లో



## జతకట్టిన సంక్షేమం, అభివృద్ధికి దేవరాపల్లె చిరునామా

### ప్రతిష్టాత్మకంగా రూపుదిద్దుకున్న మండల పరిషత్ కార్యాలయం ప్రారంభం



8లో

## అచ్చుతాపురం-అనకాపల్లి రోడ్డు నిర్మాణానికి ఎమ్మెల్యే చర్యలు

### 6.5కోట్లతో పున: నిర్మాణానికి చర్యలు -వీఎమ్మార్‌డీఏ ద్వారా నిధులు రాబట్టిన కన్నబాబురాజు -వారం రోజుల్లో పనులు ప్రారంభానికి చర్యలు



8లో

## అనకాపల్లిలో నాగబాబుకు ఘన స్వాగతం



8లో



ఇంద్రకీలాద్రిపై నున్న శ్రీకనకదుర్గమ్మ అమ్మవారిని దర్శించుకున్న ఉత్తరాంధ్ర వైఎస్సీర్సీపీ రీజనల్ కో-ఆర్డినేటర్ రాజ్యసభ అభ్యర్థి డాక్టర్ వై.వి.సుబ్బారెడ్డి దంపతులు విశాఖపట్నం, ప్రభాతవార్త



## ఏపీ సీఎం జగన్మోహన్‌రెడ్డి స్ఫూర్తితోనే అభివృద్ధి..

### కొండ ప్రాంతాల్లో కూడా గడపగడపకు ఆప్యాయంగా పలకరింపు : ఎంపీ, తూర్పు నియోజకవర్గం సమన్వయకర్త ఎంవివి

విశాఖపట్నం, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త

విశాఖ తూర్పు నియోజక వర్గంలో పాదయాత్రకు ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తుందని విశాఖ పార్లమెంట్ సభ్యులు వైసీపీ తూర్పు నియోజకవర్గం సమన్వయకర్త ఎంవీవీ సత్యనారయణ అన్నారు. ఈమేరకు 37వ రోజు ఆదివారం కొత్త వెంకోజీ పాలెం, ప్రాంతాలలో వార్డు కార్పొరేటర్ అప్పారి శ్రీవిద్య గిరిబాబు తో కలిసి పాదయాత్ర నిర్వహించామని కొండ ప్రాంతాలకు సైతం ప్రతి గడపగడపకు వెళ్లి మిగతా 8లో



# సింహాచలం బిఆర్‌టీఎస్ రోడ్డు విస్తరణ పనులు



8లో

ముఖ్యఅతిధులుగా భీమిలి ఎమ్మెల్యే ముత్తంశెట్టి, నగర కమిషనర్ సీఎం సాయికాంత్ వర్మ



## 120వ ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించిన బ్రాండిక్స్ ఇండియా అపెరల్ సిటీ

### 340మందికి పైగా కంటి పరీక్షలు



8లో

## బుగ్గన బడ్జెట్‌తో ప్రజలకు ప్రయోజనం శూన్యం

### మాజీ మంత్రి జనసేన నాయకులు కొణతాల రామకృష్ణ




8లో

## 37వ వార్డులో జనసేన పార్టీ కార్యాలయం ప్రారంభించిన వంశీకృష్ణ యాదవ్



8లో

## యాంటీ డ్రగ్స్ వాక్ థాన్ కార్యక్రమంలో పాల్గొన్న కె కె రాజు




8లో

## ఏపీ సీఎం జగన్మోహన్‌రెడ్డి స్ఫూర్తితోనే అభివృద్ధి..

7వ పేజీ తరువాయి..

స్థానిక సమస్యలను అడిగి తెలుసుకున్నామన్నారు. ఏపీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి తన సుదీర్ఘ పాదయాత్రలో ఇచ్చిన హామీలను వంద శాతం నెరవేర్చిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. ఆదివారం ప్రతి గడపగడపకు వెళ్లి పాదయాత్రగా వెళ్లి వారిసమస్యలను అడగగా మాకు ఏ విధమైన సమస్యలు లేవని మరల ఏపీ ముఖ్యమంత్రిగా సీఎం జగన్మోహన్‌రెడ్డిని ఆశీర్వదించే దిశగా సమిష్టిగా ఆయకకే మద్దతు పలుకుతామని ప్రజలు అంటున్నారన్నారు. ఈకార్యక్రమంలో తూర్పు నియోజకవర్గం ఎన్నికల పరిశీలకులు మొల్లి అప్పారావు, గవర కార్పొరేషన్ డైరెక్టర్ పీలా జోషిలా, పీలా వెంకట్, వెంకటలక్ష్మి రత్నం, అచ్యుత, సత్తిబాబు, అధిక సంఖ్యలో మహిళలు పార్టీ శ్రేణులు, పలు కార్పొరేషన్ డైరెక్టర్లు వివిధ అనుబంధ సంఘాలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అనకాపల్లిలో నాగబాబుకు ఘన స్వాగతం

విశాఖపట్నం, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త



అనకాపల్లి నియోజకవర్గం జనసైనికుల ఆత్మీయ సమావేశం ఆదివారం భారీగా ఘనంగా జరిగింది. ముఖ్య అతిథిగా కొణిదెల నాగబాబుని నియోజకవర్గం ఇంచార్జి పరుచూరి భాస్కరరావు ఆధ్వర్యంలో అనకాపల్లి నియోజకవర్గం పరిధి ప్రారంభమయ్యే మారేడుపూడి జాతీయ రహదారి జంక్షన్ వద్ద వేలాది మంది జనసైనికులు ఘనస్వాగతం పలికి సభా వేదిక అయిన నియోజకవర్గం జనసేన పార్టీ కార్యాలయం వరకు భారీ బైక్ ర్యాలీతో తీసుకెళ్లారు. తొలిసారి నియోజకవర్గం జనసేన పార్టీ కార్యాలయానికి వచ్చేసిన నాగబాబుకి భాస్కరరావు పుష్పగుచ్ఛం ఇచ్చి స్వాగతం పలికారు. ఈసందర్భంగా వీర మహిళలు పూలవర్షంతో స్వాగతం పలికారు. అనంతరం జరిగిన ఆత్మీయ సభను ఉద్దేశిస్తూ అతిథుల ప్రసంగం అనంతరం నాగబాబు మాట్లాడుతూ అనకాపల్లిలో దోమల బెడద తోపాటు వైసీపీ నాయకులు బెడద కూడా అధికంగా ఉంది అని అన్నారు. దీని నుంచి ప్రజలను కాపాడాలంటే రాష్ట్రంలో, అనకాపల్లి నియోజకవర్గంలో జనసేన టీడీపీ కూటమి ఘన విజయం సాధించాలని అన్నారు. ప్రజల కోసం తన సొంత డబ్బు కోట్లాది రూపాయలను వినియోగిస్తున్న ఏకైక నాయకుడు పవన్‌కళ్యాణ్ అని, పేర్కొన్నారు. సభ ముగింపు లో నియోజకవర్గం ఇంచార్జి పరుచూరి భాస్కరరావు ,నాగబాబుని గజమాలతో సత్కరించి అనకాపల్లి ప్రసిద్ధి గాంచిన బెల్లం దిమ్మను బహుకరించారు. అనంతరం పార్టీలో చేరిన పలువురికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈసందర్భంగా నియోజకవర్గం పార్టీ స్థితిగతులను నాగబాబు భాస్కరరావుని కూలంకశంగా అడిగి తెలుసుకున్నారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొలిశెట్టి సత్యనారాయణ రూరల్ జిల్లా అధ్యక్షులు వంశీకృష్ణ శ్రీనివాస్‌యాదవ, ఉత్తరాంధ్ర రాజకీయ వ్యవహారాల ప్రతినిధి సుందరపు సతీష్ జనసేన నాయకులు జనసైనికులు పాల్గొన్నారు.

## సింహాచలం బిఆర్‌టీఎస్ రోడ్డు విస్తరణ పనులు

సింహాచలం, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త

సింహాచలం బిఆర్‌టీఎస్ రోడ్డు విస్తరణలో భాగంగా గతీ 15సంవత్సరాలుగా ఎన్నో ప్రభుత్వాలు పాత గోసాల నుంచి పాత అడవివరం వరకు రోడ్డు అభివృద్ధి చేయలేకపోయారు. ఈసందర్భంగా 98వ వార్డు ఇన్చార్జి ఎర్ర వరంబాబు మాట్లాడుతూ వైయస్సార్ ప్రభుత్వం నేడు చిన్నచిన్న అవంతరాలు వచ్చిన మాజీ మంత్రి భీమిలి నియోజకవర్గం ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు హయాంలో 267మంది ఇల్ల యాజమాన్లకు నష్టపరిహారం విషయంలో సంతృప్తిపరిచి బిఆర్‌టీఎస్ రోడ్డు వేసి ఇటు గ్రామస్తులకు భక్తులకి లక్షమంది ప్రయాణీకులకు ఊరట కలిగే విధంగా రోడ్డు విస్తరణ పనులు 32 కోట్ల తో మొదలుపెట్టారు. గతంలో నష్టపరిహారం ఎక్కడా లేని విధంగా దేవస్థానం భూ సమస్య ఉన్నప్పటికీ 1.4,,టిడిఆర్ ఇప్పించారు. ప్రసుత్తం మార్కెట్ ప్రకారం స్ట్రాక్చర్ నష్టపరిహారం ఇప్పించారు. గతంలో ఎక్కడ లేని విధంగా 75శాతం ఇల్లు కోల్పోయిన వారికి ఇండ్ల స్థలం 50గజాలు ఇప్పించారు. మిగిలిన స్థలంలో ఇల్లు తిరిగి పునర్మానం చేసుకొనుటకు అధికారిక అనుమతి ఇప్పించారు. బాధితులు ఆనందంతో నష్టపరిహారం తీసుకున్నారు. మార్కెట్ విలువ అందరికీ సమానంగా ఇచ్చేవిధంగా సీఎం దృష్టికి తీసుకుని వెళ్లి చేయిస్తానని హామీ ఇచ్చారు. పై అన్ని కేవలం ముత్తంశెట్టి శ్రీనివాసరావు చొరవ వల్లే జరిగాయిని బాధితులు ప్రత్యేకంగా కలిసి ముత్తంశెట్టి శ్రీనివాస్, నగర కమిషనర్‌కి ధన్యవాదాలు తెలిపారు.



## విహారయాత్రలో విషాదం... ముగ్గురు మృతి

రంపచోడవరం, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం మండలం ఐ.పోలవరం గ్రామ సమీపంలో ఉన్న సీతపల్లి వాగులో విహారయాత్రకు వచ్చిన ఐదుగురిలో ముగ్గురు స్నానానికి దిగి ప్రమాదవశాత్తు మృతి చెందిన సంఘటన ఆదివారం నాడు చోటుచేసుకుంది. గోకవరం మండలం రంప ఎర్రంపాలెం గ్రామంలో ఉన్న జిల్లా పరిషత్ హైస్కూల్లో పదో తరగతి చదువుతున్న ఐదుగురు విద్యార్థులు ఆదివారం విహారయాత్రకు వచ్చి సీతపల్లి వాగులో స్నానానికి దిగారు. లోతైన ప్రదేశం కావడంతో ముగ్గురు మునిగిపోయి మృతి చెందారు. మృతులు కాకర వీర వెంకట అర్జున్ (16), జి.లావేటి రామన్ (16), అండి బోయిన రామన్ (16), సమాచారం అందిన వెంటనే ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు ఫైర్ సిబ్బంది, గజ ఈతగాళ్ల సహాయంతో మృతదేహాలను వెలికి తీసి పోస్టు మార్టం నిమిత్తం రంపచోడవరం, ఏరియా ఆసుపత్రికి తరలించారు.


## బుగ్గన బడ్జెట్‌తో ప్రజలకు ప్రయోజనం శూన్యం

విశాఖపట్నం, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త

రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రప్రసాద్ ప్రవేశపెట్టిన బడ్జెట్ వల్ల రాష్ట్ర ప్రజలకు ఎటువంటి ఉపయోగం లేదని మాజీ మంత్రి జనసేన నాయకులు కొణతాల రామకృష్ణ ఆరోపించారు. ఆదివారం పట్టణంలోని గవరపాలెం సత్యనారాయణ థియేటర్ పక్కన కొణతాల క్యాంపు కార్యాలయంలో విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ సీఎం జగన్మోహన్‌రెడ్డి అధికారం చేపట్టిన ఐదేళ్లలో రాష్ట్రం ఇరిగేషన్ ప్రాజెక్టులకు ఒక్క రూపాయి కూడా ఖర్చు చేయలేదని మండిపడ్డారు. ఉత్తరాంధ్ర సుజల స్రవంతి పథకాన్ని స్వర్గీయ వైఎస్ జగన్మోహన్‌రెడ్డి శంకుస్థాపన చేసిన నిధులు కేటాయిస్తే తదనంతరం సీఎం జగన్ ఆ పథకానికి ఒక్క రూపాయి కూడా నిధులు కేటాయించకపోవడం వల్ల ఉత్తరాంధ్ర ప్రాంతం రైతాంగం తీవ్ర నష్టాలకు గురైందన్నారు. ఐదేళ్ల లో ప్రవేశపెట్టిన వ్యవసాయ ఇరిగేషన్ ప్రాజెక్టులకు కనీసం ప్రాధాన్యత ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు. హౌసింగ్ 25లక్షల ఇళ్లు నిర్మించామని చెబుతున్న సీఎం జగన్మోహన్‌రెడ్డి రాష్ట్రం నుంచి ఖర్చు పెట్టింది. 40శాతం మాత్రమేనని మిగిలినది కేం ద్ర ప్రభుత్వం ఇచ్చిన నిధులేనని చెప్పారు. ఇరిగేషన్ ప్రాజెక్టులను అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రాధాన్యతగాంలో అభివృద్ధి చేస్తానని చెప్పి ఐదేళ్ల కాలంలో ఒక్క రూపాయి గా నా కూడా ఖర్చు చేయలేదని ధ్వజమెత్తారు. బడ్జెట్లో వ్యవసాయ రంగానికి కనీసం కేటాయింపులు చేయకపోవడం అన్యాయమన్నారు. ఇరిగేషన్ పై వైసీపీ ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి కారణంగా డ్రిప్ రైతులు తీవ్రంగా నష్టపోయారన్నారు. టీడీపీ జనసేన ప్రభుత్వం మరో రెండు నెలల్లో అధికారంలోకి చేపట్టడం ఖాయమన్నారు. ఏటాజాబ్ క్యాలెండర్ ను రిలీజ్ చేస్తానని చెప్పిన సీఎం జగన్ ఐదేళ్లలో ఒక్క జాబ్ క్యాలెండర్ అయినా రిలీజ్ చేశారా అని ప్రశ్నించారు. మీటింగ్ వాలా లోపాలు ఉన్నాయి చాలా ప్రమాదకరమైన మీటిలో వాలా లోపాలు ఉన్నాయని చట్టం ఉందటం తప్పుకున్నారని ఆ చట్టాన్ని ప్రతిష్టంగా అమలు చేసే విధంగా ఉండాలన్నారు. ఇప్పటికే రెవెన్యూ వ్యవస్థ నిర్లక్ష్యం వల్ల ప్రజలు రైతులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని రైతులు వారి భూములను ఇతరులకు ఆన్‌లైన్ చేసుకున్నారని ఇప్పటికే రైతుల తరఫున పోరాడుతున్నామని పనులు జరగడం లేదని అన్నారు. ఈసమావేశంలో ఆడెపు నర్సింహమూర్తి, కర్రి సత్యనారాయణ, కంచిపాటి విశ్వనాధనాయుడు పీలా నాగకృష్ణ, కొణతాల మాధవ్, భీశెట్టి రాము పాల్గొన్నారు.

## మాకవరపాలెంలో టిడిపి కాలంలో అభివృద్ధి -వైసిపి పాలనలో భూకబ్జాలు

మాకవరపాలెం ఫిబ్రవరి 11 ప్రభాతవార్త



మాకవరపాలెం గ్రామానికి టిడిపి హాయాంలో అయ్యన్న పాత్రుడు రూ,6కోట్లతో అభి వృద్ధిచేస్తే ఇక్కడ వైసిపి నాయ కులు ఇసుక దోపిడి, భూ కబ్జాలకు చేస్తున్నారని టిడిపి రాష్ట్రప్రధాన కార్యదర్శి చింతకా యల విజయ్ విమర్శించారు. ఈమేరకు అదివారం మండల కేంద్రం మాకవరపాలెంలో ఉపసర్పంచ్ లాలంరాము రుత్తల శేషుకుమార్ అధ్వర్యంలో బాబుష్యూరిటీ భవిషత్ గ్యారంటీ కార్యక్రమం జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన విజయ్ ఈసందర్భంగా జరిగిన సభలో మాట్లాడుతూ స్థానిక వైసిపి నాయకులపై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. మాకవరపాలెం అంటే గతంలో అభివృద్ధికి నిలయంగా ఉండేదని ఇప్పుడు అర్థిక నేరాలకు అడ్డాగా మారిందన్నారు.మాకవరపాలెంలో బిసి కాలనీలో వద్ద ఉన్న 4ఎకరాల సీలింగ్ భూమిని కాజేయాలని తీవ్రప్రయత్నాలు చేసు_న్నారని తెలిపారు. మరో రెండు నెలల్లో టిడిపి-జనసేన ప్రభుత్వం రావడం ఖాయమని ఇటువంటి కబ్జా నాయకుల భరతం పడతామని ఈసందర్భంగా హెచ్చరించారు. నర్సీ పట్నం నియోజవర్గంలో 40ఏళ్లుగా రాజకీయ చేస్తూ వివిద హోదాల్లో పనిచేసిన అయ్యన్నపాత్రుడుపై ఒక్క అవినీతి అరోపణలేదన్నారు. అటువంటి నాయకుడుకి కొడుకుగా పుట్టడం నాపూర్వజన్మ సుకృతం అన్నారు. ముఖ్య మంత్రి జగన్‌రెడ్డి అవినీతిపై మాట్లాడినందుకు అయ్యన్నపై కేసులు పెట్టారు తప్ప అవినీతిపై అరోపణ లేదన్నారు. మాఇంటి గోడను కూల్చాలని కుట్రపన్నితే అర్ధరా త్రి మాకుటుంబనికి అడ్డగా నిలిచిన నాయకులు కార్యకర్తలను అన్ని విధాలుగా కాపాడుకుంటామన్నారు. అంతక ముందు స్థానిక వైసిపి నాయకులు భూకబ్జా లు చేస్తూ ఇసుక అక్రమణ రవాణాపై మాకవరపాలె ఉపసర్పంచ్ లాలంరాము టిడిపి సీనియర్ నాయకులు రుత్తల శేషుకుమార్ సభలో ఎండగట్టారు.కార్యక్రమంలో మాకవరపాలెం సర్పంచ్ అల్లంపల్లి శిరీషా స్థానిక వైసిపి నాయకులు ప్రభుత్వం అసమర్థ పాలనపై అంశాలువారిగా సభలో దుయ్యపట్టారు. మండల టిడిపి అధ్యక్షులు అర్.వై.పాత్రుడు టిడిపిసీనియర్ నాయకులు అల్లు రామునాయుడు వబ్బలిరెడ్డి గోవింద మాకవర పాలెం మండలపార్టీ అధ్యక్షులు చింతాశర్మ మండల జనసేనపార్టీ అధ్యక్షులు సేనాపతి శేషు టిడిపి నాయకులు దుబాసి వెంకటగిరి కోసూరుశ్రీను జయబాబు మహిళలు టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

## మాకవరంపాలెంలో చింతకాయల విజయ్‌కు ఘనస్వాగతం







విశాఖపట్నం, ప్రభాతవార్త

మాకవరంపాలెం గ్రామంలో తెలుగుదేశం పార్టీ, జనసేన నాయకులతో ఏర్పాటు చేసిన సమావేశంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్ పాల్గొన్నారు. ఈకార్యక్రమానికి అధిక సంఖ్యలో గ్రామ ప్రజలు, భారీ ఎత్తున మహిళలు పాల్గొని ఘన స్వాగతం పలికారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయేది తెలుగుదేశం పార్టీ, జనసేన ప్రభుత్వమన్నారు.

## 37వ వార్డులో జనసేన పార్టీ కార్యాలయం ప్రారంభించిన వంశీకృష్ణ యాదవ్

విశాఖపట్నం, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త

37వ వార్డులో అధ్యక్షులు గరికిన రవి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వార్డు కార్యాలయం ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జనసేన నగర అధ్యక్షులు వంశీకృష్ణ యాదవ్ పాల్గొని, నూతన వార్డు పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు జ్యోతి రావు పూలే, దాదా సాహెబ్ అంబేద్కర్ యొక్క విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు అనంతరం జరిగిన సమావేశంలో వంశీకృష్ణ యాదవ్ మాట్లాడుతూ జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ సూచనలు మేరకు విశాఖలో జనసేన పార ఈట మరింత బలోపేతానికి ప్రతి వార్డు లో జనసేన సిద్ధాంతాలు ప్రజలకు తెలియజేసే విధంగా రూపకల్పన చేస్తామని అన్నారు. ప్రస్తుత ప్రభుత్వం గద్దె దిగిపోయే రోజులు కొన్ని రోజులు మాత్రమే ఉన్నాయని హితవు పలికారు. కార్యక్రమంలో సౌత్ పాయింట్ ఆఫ్ కాంటాక్ట్ శివప్రసాద్‌రెడ్డి జివిఎంసీ ఫ్లోర్ లీడర్ వసంత లక్ష్మి 32వ వార్డు కార్పొరేటర్ నాగరాజు, వరహి యాత్ర, కోఆర్డినేటర్ శ్రీనివాస్‌పట్నాయక్, వివిధ వార్డు అధ్యక్షులు నాయకులు, శ్రావణ్ నీలం రాజు, ఆంథోనీ యజ్ఞశ్రీ, సతీస్, జనసేన వీర మహిళలు అధిక సంఖ్యలో జనసైనికులు పాల్గొన్నారు.

## యాంటీ డ్రగ్స్ వాక్ దాన్ కార్యక్రమంలో పాల్గొన్న కె కె రాజు

విశాఖపట్నం, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త

జెసిఐ ఇండియా జోన్ 4 జెసిఐ విశాఖ నైట్స్ ఆధ్వర్యంలో విశాఖ బీచ్ రోడ్డులో యాంటీ డ్రగ్స్ వాక్ దాన్ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విశాఖ ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె కె రాజు ఆంధ్రయూనివర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ జేమ్స్ స్టీఫెన్ పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో 14వ వార్డు కార్పొరేటర్ అనిల్‌కుమార్‌రాజు, 55వ వార్డు కార్పొరేటర్ కె వి ఎన్ శశికళ, జోన్ 4 జెడ్ పి సురేష్ జెడ్ వి పి ప్రభాకర్ జెసిఐ విశాఖ నైట్స్ ఐపిపి కళికా ప్రెసిడెంట్ కిరణ్, వైస్‌ప్రెసిడెంట్ జేసి డి సూర్రెడ్డి ప్రోగ్రామ్ డైరెక్టర్ పట్టా అప్పారావు, 55వ వార్డు అధ్యక్షులు రత్నాకర్ వైసీపీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అచ్చుతాపురం-అనకాపల్లి రోడ్డు నిర్మాణానికి ఎమ్మెల్యే చర్యలు

విశాఖసిటీ, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త

అచ్యుతాపురం అనకాపల్లి రోడ్డు పున: నిర్మించడానికి ఎలమంచిలి ఎమ్మెల్యే వి.రమణమూర్తి రాజు(కన్నబాబు) చర్యలు తీసుకున్నారు. అద్వానంగా ఉన్న రోడ్డును యుద్ధ ప్రాతిపదికన నిర్మించాలని అధికారుల ఆదేశించారు. విఎంఆర్‌డీఏ అధికారులను ఒప్పించి 6.5 కోట్లు నిధులను రోడ్డు నిర్మాణానికి మంజూరు చేయించారు. ఈ నిధులతో అనకాపల్లి బైపాస్ నుండి అచ్చుతాపురం కూడలి వరకు 14 కిలోమీటర్లు రోడ్డు నిర్మాణానికి విఎంఆర్‌డీఏ అధికారులు ఇప్పటికే టెండర్ పిలిచారు. టెండర్లు ఓపెన్ చేయనున్నారు, బుధవారం నాడు రివర్స్ టెండర్స్ పూర్తిచేసి తక్షణమే పనులు ప్రారంభించనున్నారని ఎమ్మెల్యే కన్నబాబురాజు ఆదివారం వెల్లడించారు. ఎలమంచిలి నియోజవర్గంలో అత్యంత ప్రాధాన్యత సంతరించుకున్న ఈ రోడ్డు నిర్మాణం ఎన్నికల ముందు ఎట్టి పరిస్థితుల్లో పూర్తి చేయాలని ఎమ్మెల్యే పట్టుదల ప్రదర్శించారు. రోడ్డు విస్తరణ ఉండటంవల్ల నాలుగేళ్లుగా ఈ రోడ్డుపై ఎటువంటి అభివృద్ధి పనులు జరగలేదు పనులు ప్రారంభించడానికి ఎమ్మెల్యే అధికారులను ఒప్పించారు. రోడ్డు అద్వానంగా మారడానికి భారీగా బరువున్న లారీలు ఈ రోడ్లో రాకపోకలు చేయడమే కారణమని గ్రహించిన ఎమ్మెల్యే భారీ వాహనాలకు అనుమతులు నిలుపుదల చేస్తూ ఇప్పటికే ఆదేశాలు జారీ చేయించారు. అనకాపల్లి బైపాస్ రోడ్‌లో బస్సులు మాత్రం వచ్చేలాగా ఇనుప గడ్డలను అడ్డంగా బిగించే ఏర్పాటు చేస్తున్నారు. రోడ్డు పుననిర్మాణానికి చేస్తే తప్ప ఇబ్బందులు తప్పవని కన్నబాబు ప్రత్యేక చర్యలు తీసుకొని రోడ్ నిర్మాణం నిధులు మంజూరు చేయించారు. మరో వారం రోజుల్లో నిర్మాణ పనులు ప్రారంభించి తీరుతామని ఆయన ప్రకటించారు.



## 120వ ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించిన బ్రాండిక్స్ ఇండియా అపెరల్ సిటీ

విశాఖపట్నం, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త

బ్రాండిక్స్ ఇండియా అపెరల్ సిటీ (బీఏసీ) తన ముఖ్యమైన సామాజిక ఆరోగ్య సంరక్షణ కార్యక్రమం ద్వారా నేడిక్కడ నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరానికి 450మంది హాజరుకాగా 340మందికి కంటిచూపు పరీక్షలు నిర్వహించడం జరిగింది. ఉచిత కంటి వైద్య శిబిరంలో 242కి ఉచిత ఆద్దాలను అందించి మిగతా 116మందికి మందులు ఇవ్వడం జరిగింది. ఈసందర్భంగా 30మందికి కేటారాక్ట్ సర్జరీ చేయించు కోవాల్సిందిగా వైద్యులు సూచించారు ఈకార్యక్రమంలో వచ్చివారికి మజ్జిగ పలహారాలు భోజనం సదుపాయం కల్పించడం జరిగింది. ఈసందర్భంగా బ్రాండిక్స్ ఇండియాఅపెరల్ సిటీ ఇండియా పార్టనర్ దొరస్వామి ఈకార్యక్రమం గురించి మాట్లాడుతూ బ్రాండిక్స ఇండియా ముఖ్యమైన సామాజిక ఆరోగ్య సంరక్షణ కార్యక్రమం బ్రాండ్క్స్ ఉచిత కంటి వైద్య సరంక్షణకు అండగా నిలవాలన్నదే ఈకార్యక్రమం లక్ష్యం అని తెలిపారు.

## ఘనంగా జరిగిన గృహలింగేశ్వరస్వామి ముఖద్వారం ప్రారంభోత్సవం

విశాఖపట్నం, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త

అనకాపల్లి జిల్లా కె కోటపాడు మండలం లంకవానిపాలెం గ్రామ గృహలింగేశ్వరస్వామి ఆలయానికి వెయ్యేళ్ళ నాటి చరిత్ర వుంది. గృహలింగేశ్వర స్వామి ఆలయానికి ప్రతి ఏటా కార్తీకమాస ంలో శివరాత్రి రోజు భక్తుల తాకిడి అదికంగా వుంటుంది. రేగ, కల్లేపల్లి లంకవానిపాలెం లక్ష్మింపేట గ్రామాలకు స్వామి వారి ఆలయం ప్రముఖ శైవ క్షేత్రంగా పేరు గాంచింది. గ్రామాలలో ఎటువంటి శుభకార్యాలు జరిగినా ముందుగా స్వామివారిని దర్శించుకోవడం ఈ గ్రామాల ఆనవాయితీ ప్రతి ఏటా జరిగేగృహలింగేశ్వర స్వామి తీర్థమహోత్సవం మార్గంలో ఇప్పుఉ ఈ ఆలయానికి నూతనంగా ఎంతో మంది దాతల సహకారంతో ముఖద్వారం నిర్మాణం పూర్తి అయి ప్రారంభోత్సవం జరిగింది. ఈ ప్రారంభోత్సవంలో వేచలపు దొరబాబు పార్వతిదేవి దంపతులు ఆయల ధర్మకర్తలు పాల్గొన్నాఉ. ముఖ ద్వారం నిర్మాణం కోసం కృషి చేసిన వారికి సన్మానం చేసి వస్త్రా బహుమానం అందించారు. ముఖ ద్వారం నిర్మాణం ప్రారంభోత్సవ పనులు మొదటి నుంచి పర్యవేక్షిస్తున్న కంద రామ్మోహన్‌పంతులు దంపతులుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. దొరబాబు మాట్లాడుతూ ఇంతగా కష్టపడి కృషి చేసిన రామ్మో హన్ పంతులుకి లంకవానిపాలెం గ్రామ ప్రజలు తరపున పాదాభివందనం తెలియజేస్తున్నారు అని అన్నారు ఈకార్యక్రమంలో ఎంపీటీసీ గోపి ఆలయ ధర్మకర్తలు, వేదపండితులు, రేగ సర్పంచ్, ఎంపీటీసీ, గాయిత్రి మాత యూత్ సభ్యులు ప్రముఖులు పాల్గొన్నారు.

## జతకట్టిన సంక్షేమం అభివృద్ధికి దేవరాపల్లె చిరునామా

విశాఖపట్నం, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త




రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి బూడి ముత్యా లనా యడు సొంత మండలంలో అత్యంత ప్రతిష్టాత్మకం గా ఆధునిక హంగులతో 2.67కోట్ల రూపాయల నిధులతో రూపుదిద్దుకున్న మండల పరిషత్ కార్యాలయం అంగరంగ వైభవంగా ప్రారంభమైది దేవరాపల్లి పంచాయితీలో 92కోట్ల 9లోల 64వేల 783 రూపాయాల అభివృద్ధి సంక్షేమం పథకాలను సూచించే పైలాన్ మంత్రి ఆవిష్కరించారు. ఈకార్యక్రమంలో జిల్లా వైసీపీ ఉపాధ్యక్షులు కిలపార్తి భాస్కరరావు, జెడ్పీటీసీ కర్రి సత్యం, ఎంపిపి రెడ్డి జగన్ మోహన్, మాడుగుల ఎంపిపి వెంకట రాజారాం, మాడుగుల మాజీ ఎంపిపి రామధర్మాజ, దేవరాపల్లి మండలపార్టీ అధ్యక్షులు బూరె బాబురావు, చిడికాడ మండల జెడ్పీటీసీ లాలం శారదజానికిరామ్, ఎంపిపి కురచ నారాయణమూర్తి, నాలుగు మండలాల వైసీపీ పార్టీ అధ్యక్షులు జెడ్పీటీసీలు ఎంపిపిలు, ముఖ్య నాయుకలు తదితరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ దళిత్ మీడియా డే కార్యక్రమానికి ఆహ్వానం

జగదాంబ, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త

డాక్టర్ అంబేద్కర్ స్థాపించిన మూక్‌నాయక్ పత్రిక 104 ఏళ్ళుపూర్తయిన సందర్భంగా ఆ దినాన్ని ఐడిజెన్ ఇంటర్నేషనల్ 'దళిత మీడియా డే' గా ప్రకటించిందని రాష్ట్ర అధ్యక్షుడు టి.నానాజి (నాని), రాష్ట్ర సహాయ కార్యదర్శి పి.సత్యనారాయణ తెలిపారు. నగరంలో ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నగర పోలీస్‌కమిషనర్ డా.వి.రవిశంకర్ అయ్యన్నార్, ఐడిజెయన్ జాతీయ అధ్యక్షుడు మల్లెపల్లి లక్ష్మయ్య, ప్రొఫెసర్ కెఎస్.చలం, ప్రొఫెసర్ సి.ప్రభుతోపాటు ప్రముఖులు హాజరౌతారన్నారు. వందలాదిగా దళిత జర్నలిస్టులు హాజరై మన ఐక్యతను,శక్తిని, ఆత్మగౌరవ చైతన్యాన్ని ప్ర దళిత జర్నలిస్టుల ప్రదర్శించాలని కోరారు. దళితుల జర్నలిస్టుల అభివృద్ధికి తీసుకోబోవు నిర్ణయాలలో భాగస్వాములు కావాలని మనవి చేసారు. డాబాగార్డెన్స్ అల్లూరి విజ్ఞాన కేంద్రంలో ఉదయం 10గంలు మూక్‌నాయక్ పత్రికా దినోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర అధ్యక్షుడు నానాజీ (నాని), రాష్ట్ర సహాయకుడు పి.సత్యనారాయణ తెలిపారు.



తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్ సమక్షంలో వైసీపీ కి చెందిన ఇనపసప్పల మాణిక్యం మాజీ సర్పంచ్ టీడీపీలో చేరారు. వారికి పసుపుకండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. విశాఖపట్నం, ప్రభాతవార్త

## ఊరికో ప్యాలస్ కట్టుకున్న జగన్...ఉత్తరాంధ్రకు ఏం చేశారు

### టీడీపీ...జనసేన ప్రభుత్వం వచ్చాక వలసలు లేని ఉత్తరాంధ్ర-శ్రీకాకుళం జిల్లాకు నువ్వు ఇచ్చిన 60 హామీలు సంగతేంటి జగన్-ఉత్తరాంధ్రకు పట్టిన శని జగన్..జగన్ విముక్త ఏపీనే అందరిలక్ష్యం-విశాఖ ఉక్కును ప్రైవేట్ పరం కానివ్వం... అవసరమైతే రాష్ట్ర ప్రభుత్వమే నిర్వహణ-టెక్కలి శంఖారావం సభలో టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్

విశాఖసిటీ, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త

ఊరికో ప్యాలెస్ కట్టుకున్న సీఎం జగన్‌ఉత్తరాంధ్రకు ఏం చేశారని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారాలోకేష్ ప్రశ్నించారు. మలివిడత నారాలోకేష్ ప్రచారంలో భాగంగా పలాస నుండి శంఖారావం పేరుతో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీడీపీ – జనసేన ప్రభుత్వం వచ్చాక వలసలు లేని ఉత్తరాంధ్రగా తీర్చిదిద్దుతామని హామీ ఇచ్చారు. ఉత్తరాంధ్రలో సెజ్ ఏర్పాటు చేస్తామని దాని ద్వారా ఉద్యోగాలు ఇచ్చిన తర్వాతే ఓట్లు అడుగుతామని స్పష్టం చేశారు. ఉత్తారంధ్రకు పట్టిన శని జగన్ అని జగన్ విముక్త ఏపీనే అందరి లక్ష్యం కావాలని పిలుపునిచ్చారు. ఉత్తరాంధ్ర అమ్మలాంటిది అని అమ్మ ప్రేమ కు కండీషన్స్ ఉండవని ఉత్తరాంధ్రుల ప్రేమాభిమానాలకు కూడా కండీషన్స్ లేవని పోరాటాలకు మారుపేరు శ్రీకాకుళం జిల్లా గరిమెళ్ల సత్యనారాయణ సర్ధార్‌గౌతు లచ్చన్న, ఎర్రన్నాయుడు, పుట్టిన నేల ఇదిఅని చెప్పారు. సిద్ధం అని చెప్పుతారని దేనికి సిద్ధం అని ఆయన ప్రశ్నించారు. జైలు కు వెళ్లడానికి సిద్ధమా అని.. జగన్ జైలుకు పంపడానికి ప్రతీ ఒక్కరూ ముందుకు రావాలని ఆయన సూచించారు. ఒక్క హామీనైనా అమలు చేశారా అని ప్రశ్నించారు. సాగునీటి కోసం ఒక్క ప్రాజెక్టునైనా పూర్తి చేశారా అని వంశధార , తోటపల్లి కడి ఎడమ కాల్వలు పూర్తి చేస్తామని చెప్పి మోసం చేశారని ఆయన తెలిపారు. చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్నాప్పుడు విశాఖను జాబ్ కేపిటల్‌గా తీర్చిదిద్దతే జగన్ గంజాయి కేపిటల్‌గా మార్చారని ఆయన చెప్పారు. విశాఖ రైల్వే జోన్ కు స్థలం కేటాయించలేదని మూతపడిన షుగర్‌ఫ్యాక్టరీలు తెరిపిస్తామని మాటిచ్చారు. ఒక్కటైనా తెరిపించారా అని ప్రశ్నించారు. విశాఖ పట్నం అభివృద్ధి చెందడానికి కారణం ఉక్కుఫ్యాక్టరీ తీసుకొచ్చారని జగన్ అధికారంలోకి వచ్చాక ప్రైవేట్ సంస్థలతో లాలూచీ పడి దాన్ని ప్రైవేట్ పరం చేయాలని చూస్తూన్నారని ఉక్కు ఫ్యాక్టరీనీ ప్రైవేట్ పరం కానివ్వం అవసరమైతే రాష్ట్ర ప్రభుత్వమే నిర్వహించేలా చేస్తాం బాపట్లతో బీసీ బిడ్డ అమర్‌నాథ్ గౌడ్ నోట్లో ఫేపర్లు కుక్కి పెట్రోల్ పోసి నిప్పు అంటించి చంపారని బీసీ బిడ్డలను చంపడానికి మీరు సిద్ధమా అని ఆయన జగన్‌కు సవాల్ విశిరారు. బీసీ, ఎస్సీ లను చంపారని దళిత డాక్టర్ సుధాకర్‌మాస్ అడిగినందుకు, పలమనేరులో మైనారిటీ బాలిక మిస్బా బాగా చదువుతుందని వైసీపీ నేత కుమార్తె మొదటి స్థానంలో రావాలని మిస్బాకు టీసీ ఇవ్వడంతో వేదనతో ఆమె బలవన్‌మరణం చెందిందని,భూకుంభకోణాలను అడ్డుకున్నాందుకు రమణయ్యను కొట్టి చంపారని ఆయన తెలిపారు. కొత్తగా జగన్ డీఎస్సీ నాటకానికి శ్రీకారం చుట్టారని ప్రతి పక్షంలో ఉన్నప్పుడు 23 వేల టీచర్ పోస్టులు భర్తీ చేస్తామని హామీఇచ్చారని కానీ ఎన్నికలు వస్తున్నాయని 6,100 పోస్టులు మాత్రమే భర్తీ చేస్తామని చెప్పున్నారని ఎన్టీఆర్ , చంద్రబాబు కలిసి 1.70 లక్షల టీచర్ పోస్టులు భర్తీ చేశారని గుర్తుచేశారు. తానే పేదవాడినని జగన్ పదేపదే పేదవాడుఅంటున్నారని వినడాకి ఎంతో వితంగా ఉందని జగన్‌కు మైతోమేనియా సింద్రోమ్ అనే జబ్బు ఉందని ఆయన తెలిపారు. సాక్షి ,సిమెంట్ కంపెనీ, పవర్‌కంపెనీలు, లక్ష రూపాయల చెప్పున వేసుకుని తిరిగే వీళ్లు పేదలు అవుతారా అని ఆయన ఎద్దేవా చేసారు. వివేకా కుమార్తె సునీతారెడ్డి భయపడుతోందని వీరికి ఇలా ఉంటే మహిళలకు రాష్ట్రంలో ఏ విధంగా రక్షణ ఉంటుందని ఆయన ఆవేదన వ్యక్తంచేశారు. నవరత్నాలు అని చెప్పి ఒక్క ఇప్పుడు ఆ రత్నాలు ఏమైపోయాయని ఆయన తెలిపారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన తరువాత జగన్‌రద్దు చేసిన సంక్షేమ పథకాలు అన్నీ మళ్లీ తీసుకో అని 3,132 కిలోమీటర్లు పాదయాత్రను చేశానని పవన్, చంద్రబాబుతో మాట్లాడక సూపర్ సిక్స్ ప్రకటిస్తామని ఆయన తెలిపారు. నిరుద్యోగులకు 5 ఏళ్ళలో 20 లక్షల ఉద్యోగాలు ఇస్తాం అని ఉద్యోగం వచ్చేదాకా నెలకు 3 వేలు భృతి ఇస్తామని ఆయన తెలిపారు. టీడీపీనే ఉద్దానం కిడ్నీ బాధితులకు డయాలసిస్ కేంద్రంతోపాటు పెన్షన్ కూడా మంజూరు చేసింది అని అన్నారు. ఎంపీ కింజరాపు రామ్మోహన్‌నాయుడు మాట్లాడుతూ అతి చిన్న వయసులో లోకేష్ 3,132 కిలోమీటర్లు పాదయాత్ర చేశారని రాష్ట్ర రాజకీయాల్లో బాహుబలి ఎవరైనా ఉన్నారంటే టెక్కలి ఎమ్మెల్యే అచ్చెన్నాయుడని చెప్పారు. మీ ఉపు చూస్తూంటే రాబోయే ఎన్నికలల్లో టెక్కటి నియోజకవర్గంలోమరో జెండా ఎగిరే అవకాశం లేదని ఆయన ఆశాభావాన్ని వ్యక్తంచేసారు. టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎమ్మెల్యే కింజరాపు అచ్చెన్నాయుడు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీకి రాబోయే ఏళ్లనాయకత్వం వహించగల దమ్మున్న నేత నారాలోకేష్ అని ఒక్క ఫోన్ కాల్ తో వేలమంది కార్యకర్తలు శంఖారవంలో పాల్గొనేందుకు తరలివచ్చారని ఆయన తెలిపారు. తన చివరి శ్వాస వరకు టెక్కలి ప్రజలకు ప్రజాసేవకే అంకిత మవుతానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి గౌతు శిరిష తోపాటు టీడీపీ ముఖ్యనాయకులు, కార్యాకర్తలు, నాయకులు భారీ సంఖ్యలో టీడీపీ అభిమానులు, ప్రజలు పాల్గొన్నారు.

## అత్యంత వైభవంగా వెంకటేశ్వర కళ్యాణం

జగదాంబ, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త



శృతిలయ ఆధ్యాత్మిక భక్తి సంకీర్తన సేవా సంస్థ వ్యవస్థాపకుడు వి.ప్రభాకర్ ఆధ్వర్యంలో సీతమ్మధార టిపిటి కాలనీలో గల ద్రావిడ సంఘం కళ్యాణమండపంలో గత రెండు రోజులుగా నిర్వహిస్తున్న శ్రీవెంకటేశ్వం కళ్యాణం ఆదివారం అత్యంత వైభవంగా జరిగింది. వి.ప్రభాకర్ ఆధ్వర్యంలో శ్రీశ్రీనివాస కళ్యాణోత్సవం శ్రీవైఖానస ఆగమసాంప్రదాయంలో రంగనాథ ఆచార్యులు వారి బృందంచే భక్తజనుల గోవింద నామస్మరణల మధ్య ఘనంగా జరిగింది. శృతిలయ బృందం గాయనీ గాయకులు కళ్యాణోత్సవంలో గల మధురఘట్టాల సన్నివేశాలకు అనుగుణంగా అన్నమాచార్య సంకీర్తనలను మధురంగా ఆలపించారు. ఈ కార్యక్రమంలో గురువు కెఎ రాజు, ఆచార్య జిఎస్ఎన్ రాజు,ఎస్‌కెఎంఎల్ మాజీ చైర్మన్ వంకాయల సన్యాసిరాజు, ఎపిఎస్‌మూర్తి నగరానికి చెందిన పలువురు ప్రముఖులు పాల్గొన్నారు. ఆదివారం ఉదయం తిరువీధి మహోత్సవం సాంప్రదాయరీతిలో జరిగింది.తిరుమలదేవస్థానానికి చెందిన ప్రముఖ ఆధ్యాత్మిక వ్యాఖ్యాత శ్రీమాన్ ఆకెళ్ళ విభీషణశర్మ తిరువీధి మహోత్సవాన్ని స్వామి అమ్మవార్లకు దివ్యమంగళహారతి ఇచ్చి కొబ్బరికాయకొట్టి ప్రారంభించారు.త్రిమూర్తిక వెంకటేశ్వరస్వామి ఆలయం ఉండి మంగళధ్వని, వేదమంత్రాలతో కోలాటం, సంకీర్తనలు, శ్రీవెంకటేశ్వరస్వామి, శ్రీదేవిభూదేవి, శ్రీరామచంద్రమూర్తి నారధునిపౌరాణిక పాత్రలతో శ్రీవిష్ణుసహస్రనామం, గోవిందనామ సంకీర్తనలతో టిపిటి కాలనీలో గల ద్రావిడ సంక్షేమ సంఘం కళ్యాణమండపం వద్ద ముగిసింది.విశాఖ నగరానికి చెందిన వివిధ ఆధ్యాత్మిక సంస్థల ప్రతినిధులు, అర్చకులు, అధిక సంఖ్యలోభక్తులు, కళ్యాణోత్సవ కమిటి సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా వాసవిమాత ఆత్మార్పణదినోత్సవం

జగదాంబ, ఫిబ్రవరి 11,ప్రభాతవార్త

నగరంలోని వన్‌టౌన్‌ప్రాంతంలో ఉన్న శ్రీకన్యకాపరమేశ్వరి ఆలయంలో ఆదివారం అమ్మవారి ఆతా మ్మర్పణ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. కన్యకాపరమేశ్వరి దేవాలయం,ఆర్యవైశ్యయువజన సంఘం, వాసవి కళ్యాణ మండపం, వాసవి విజ్ఞానమండలి, వాసవిసమాజం (అల్లిపురం,ఆర్యవైశ్య వెల్ఫేర్ అసోసియేషన్ (పోర్ట్‌ఏరియా) వైశ్యస్టూడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ (హాస్ట్, నగరంలో గల వివిధ వాసవిక్లబ్‌ల సంయుక్త సహకారంతో ఈ కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు.విశ్వగురువుగా విలసిల్లిన మన భారత భూమిపై జన్మించిన ఎందరో ఆదర్శమూర్తుల్లో ఒకరైన శ్రీవాసవి కన్యకాపరమేశ్వరి దేవి కాముకుడైన విష్ణువర్తనుని కామతృష్ణను జయించడం కోసంరక్తపాతాన్ని నివారించడానికి ధర్మాన్ని, అహింసను ఆయుధాలుగా చేసుకుని ధర్మరక్షణకోసం 1014 సంవత్సరాల క్రితం వైశ్యజాతిని జాగృతపరచి తనతోపాటు 102 ఆర్యవైశ్య దంపతులనుఅగ్నిగుండంలోకి నడిపించి శివైక్యం పొందిన రోజును మాఘ మాసం విధియ రోజు ఆత్మార్పణ దినంఆ వైశ్యులు జరపడం జరుగుతుందని దేవాలయ కమిటి అధ్యక్ష, కార్య దర్శులు ఆరిశెట్టి దినకర్, గ్రంధి రామకృష్ణారావు , కోశాధికారి సుగ్గశివకుమార్ తెలిపారు.

CLASSIFIEDS

VAARTHA CLASSIFIEDS

CHANGE OF NAME

★ I, Mahammad Irfan S/O Mohmmad Rafi R/O 31-47-91, Fakeer Takiya, Gajuwaka, Vizag changing my name from Mahammad Irfan to Mohmmad Irfan S/O Mohmmad Rafi henceforth being called as Mohmmad Irfan (New Name) for all purposes.

(Ro.No.49192)

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

# వచ్చే ఎన్నికలలో తిరిగి వైఎస్ జగన్మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిగా చూడాలి

**అత్యధిక మోజార్టీతో గెలిపించాలి -బీసీ సంఘాల పిలుపు ఆల్ ఇండియా జ్యోతిభాపూలే బీసీ అసోసియేషన్ అధ్యక్షుడు పి ప్రసాద్‌నాయుడు**



విశాఖపట్నం, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త

వచ్చే ఎన్నికల్లో మళ్ళీ ఆంధ్రరాష్ట్ర ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్మోహన్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిచేందుకు అన్ని బీసీ సం ఘాలు ఐక్యంగా పనిచేయాలని ఆల్ ఇండియా జ్యోతిభాపూలే బీసీ అసోసియేషన్ అధ్యక్షుడు పి ప్రసాద్ నాయుడు అన్నారు.ఆదివారం నగరంలోని బీసీ సంఘాల కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశంలోనే ఎన్నికల ముందు బీహార్ తర్వాత ఆంధ్రప్రదేశ్ కులగణన నిర్వహిస్తుందన్నారు. ప్రస్తుతం ఆంధ్ర రాష్ట్రంలో అమలవుతున్న విద్యావిధానాలు నాడు నేడు సైతం ఆదర్శంగా తీసుకుంటున్నాయన్నారు. కోవిడ్ సమయంలో ప్రజలకు ఎక్కడా ఎటువంటి ఇబ్బంది లేకుండా అన్ని రకాల సంక్షేమ పథకాలు అందించడంతో పాటు అభివృద్ధికి పెద్దపీట వేశారన్నారు.వీటిన్నింటిపై గ్రామ స్థాయి నుంచి ప్రజలకు వివరించి వచ్చే ఎన్నికల్లో సిఎం జగన్ అత్యధిక సీటు సాధించే విధంగా బీసీ సంఘాలు పనిచేయాలని కోరారు. త్వరలోనే రాష్ట్రంలోని 175నియోజకవర్గాల్లో పర్యటించి సిఎం జగన్ చేస్తున్న పథకాలు, అభివృద్ధిపై కచైతన్యవంతులను చేసి ఆ తర్వాతా విశాఖ వేదికగా బీసీ సంఘాల ఆధ్వర్యంలో భారీ సదుస్సు నిర్వహించనున్నట్లు తెలిపారు.ఈ సమావేశంలో అసోసియేషన్ సభ్యులు సురాడ దాసు, ఆది వెంకట సత్యనారాయణ, వెంకట,బాబ్జీ,ఎర్రయ్య పాల్గొన్నారు.

# ఉచితంగా కళ్లద్దాలు పంపిణీ



ఆరిలోవ, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త

స్థానిక 12వ వార్డు పరిధిలోగల పెదగదిలి జంక్షన్ వద్ద గత నెల్లో ఎన్టీఆర్ సేవా సమితి మరియు ఎంవివిఎస్ మూర్తి ట్రస్ట్ సంయుక్తంగా నిర్వహించిన ఉచిత వైద్య శిబిరంలో కంటి పరీక్షలు చేయించుకున్న 91 మందికి ఆదివారం ఉచితంగా కళ్లద్దాలు పంపిణీ చేసే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా తూర్పు శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణబాబు హాజరయ్యారు. అనంతరం ఆయన చేతులు మీదుగా కళ్లద్దాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో 9వ వార్డు ఇంచార్జు బుడుమూరి గోవింద్,12వ వార్డు ఇంచార్జు ఒమ్మి అప్పలరాజు,గాడి సత్యం,ఒమ్మి పోలరావు,బాదరు బాలరాజు,దామోదర్,ఇల్లా లక్ష్మి తదితర ముఖ్యనాయకులు పాల్గొన్నారు.

# పురవీథుల్లో బాబా రథోత్సవం



ఆరిలోవ, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త

చినగదిలి నార్త్ షిర్డీ సాయినాథ్ టెంపుల్ వార్షికోత్సవ వేడుకలు మొదటిరోజు ఆదివారం ఘనంగా జరిగాయి. ఆదివారం వేకువ జామున ప్రభాత సేవ,కాకడ హారతి,బాబాకు వస్త్ర అలంకరణ,ఆభరణ అలంకరణ,సుగంధ ద్రవ్యా లతో అభిషేక కార్యక్రమాలు ఆలయ పురోహితులు నగేష్ శర్మ,ప్రభాస్ నిర్వహించారు. మధ్యాహ్న హారతి అనంతరం అన్నదాన కార్యక్రమం జరిగింది. సాయంత్రం చినగదిలి పరిసర ప్రాంతాల్లో పురవీథుల్లో బాబా రథోత్సవ కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది. ఆలయ కమిటీ చైర్మన్ వానపల్లి అప్పారావు,కమిటి సభ్యులు ఆధ్వర్యంలో ఈ వేడుకలు జరిగాయి.

# బీజేపీ కార్యాలయంలో దీన్ దయాళ్ ఉపాధ్యాయ వర్ధంతి కార్యక్రమాలు



విశాఖపట్నం , ఫిబ్రవరి 11, ప్రభాతవార్త

విశాఖ భారతీయ జనతా పార్టీ నగర కార్యాలయంలో పార్టీ సిద్ధాంత కర్త దీన్ దయాళ్ ఉపాధ్యాయ వర్ధంతి (బలిదాన్ దివస) సందర్భంగా నేతలు ఘన నివాళులు అదించారు.ఈ సందర్భంగా రక్తదాన శిబిరం నిర్వహించారు. దీనిలో 30మంది దాతలు రక్తం దానం చేసారు.ఈకార్యక్రమానికి నగర అధ్యక్షులు మేడపాటి రవీంద్ర అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ సిద్ధాంత కర్త దీన్ దయాళ్ ఉపాధ్యా రూపొందించిన ఏకాత్మత మానవతా సిద్ధాంతాన్నే ఆ తరువాత దేశంలో మన పాలకులు పాటించారు అని అన్నారు.ఆయన జాతీయ పార్టీ అధ్యక్షులుగా ఉంటుండగా మొగాల్ షరై రైల్వే స్టేషన్లో పట్టాల మీద అనుమానస్పదంగా విగత జీవిగా కనపడడం చాలా దురదృష్టకరం ఆయన మృతిమీద ఏం విధమైన దరా ్యప్తు జరిపించకపోవడం అప్పటి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం కుటిల రాజకీయ నీతిని తెలియజేసిందని అన్నారు.ఈకార్యక్రమంలో సురేంద్ర మోహన్ రాష్ట్ర కార్యదర్శి నాగేంద్ర బీజేపీ రాష్ట్ర కోశాధికారి,యు.సుజాత,మహిళా మోర్చా నగర అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# పంపిణీకి సిద్ధంగా ఉన్న దివ్యాంగుల ఉపకరణాలు

**15న డిఎల్‌బి గ్రౌండ్స్‌లో ఎంపీ జీవీఎల్ నరసింహారావు చేతుల మీదుగా**

**రెండు లక్షల యాభై లక్షల రూపాయల విలువగల ఉపకరణాలు**



విశాఖపట్నం, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త

రాజ్యసభ సభ్యులు జీవీఎల్ నరసింహారావు నవంబర్ నెల డిసెంబర్ 2023లో దివ్యాంగుల ఉపకరణాలు పంపిణీ కోసం జిల్లా అధికార యంత్రాంగం,కేంద్ర ప్రభుత్వం రంగ సంస్థ అలిమ్ కో సహకారంతో నిర్వహించిన గుర్తింపు శిబిరాలలో లబ్ధిదారులకు ఉపకరణాలు పంపిణీ కి సిద్ధంగా ఉన్నాయి. ఈనెల 15వ తేదీ ఉదయం డిఎల్‌బి గ్రౌండ్స్ లో కేంద్రమంత్రి,రాజ్యసభ సభ్యులు జీవీఎల్ నరసింహారావు పార్లమెంట్ సభ్యులు,శాసనసభ్యులు ఈకార్యక్రమంలో పాల్గొంటారు అని,రెండు కోట్ల 50లక్షల రూపాయలఉపకరణాలు ముఖ్యంగా 282బ్యాటరీ మూడు చక్రాల బండ్లు 169 చె సైకిల్స్ ని,213 వీల్ చైర్స్,ఖస్ సి-445,చెవి వినికిడి యంత్రములు 869 చేతి కర్రలు మొదలగునవి బ్లైండ్ స్టిక్స్ 1600మంది లబ్ధిదారులు,2982 వివిధ రకాల ఉపకరణములు మొదలగునవి పంపిణీ చేసేవిధంగా కార్యక్రమం కోఆర్డినేటర్ రవికుమార్ తెలిపారు.

# విజయం చిన్నదైనా స్ఫూర్తి ఉజ్వలంగా ఉంటుంది

**శ్రీ ప్రకాష్ అభినందన సభలో శ్రీ ప్రకాష్ సంస్థల సంయుక్త కార్యదర్శి ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతుల ప్రదానం**



విశాఖపట్నం, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త

శ్రీ ప్రకాష్ విద్యాసంస్థల నందు ఆదివారం ఉదయం అభినందన కార్యక్రమం కన్నుల పండుగగా జరిగింది.విద్యాసాంస్కృతిక క్రీడ ఆటపాటలు,పోటీ పరీక్షలు వంటి అనేక అంశాలు నందు జాతీయ స్థాయి రాష్ట్ర స్థాయిలో జిల్లా ,పట్టణ స్థాయిల్లో ప్రతిభ కనబరిచిన నూటికి నూరు శాతం హాజరు కనబరిచిన శ్రీ ప్రకాష్ విద్యార్థులకు వారి తల్లిదండ్రులతోపాటు గా విద్యా సంస్థల సంయుక్త కార్యదర్శి సి హెచ్ విజయప్రకాష్ చేతుల మీదుగా బహుమతి ప్రదానం చేయబడింది.ఈకార్యక్రమంలో సుమారు 900మంది జాతీయ స్థాయి,రాష్ట్ర స్థాయి జిల్లా,పట్టణ స్థాయి పోటీల నందు ప్రతిభ కనబరిచిన విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు. ఈసందర్భంగా జరిగిన కార్యక్రమంలో విద్యాసంస్థల సంయుక్త కార్యదర్శి సిహెచ్ విజయప్రకాష్ మాట్లాడుతూ విద్యార్థులకు స్కూల్ స్థాయి నుంచి కూడా విజయకాంక్ష ఉంటుందని కేవలం చదువులోనే కాకుండా వారికి ఇతర రంగాలలో కూడా అవకాశం కల్పించాలని శ్రీప్రకాష్ అన్ని రంగాలలోనూ ప్రాధాన్యత ఇచ్చి విద్యార్థులను వారి అభిరుచిని తగిన రంగంలో శిక్షణ ఇవ్వడం ద్వారా స్కూల్ పట్టణ మరియు జిల్లా స్థాయిలో కాకుండా రాష్ట్ర జాతీయ స్థాయి పోటీల నందు శ్రీ ప్రకాష్ విద్యార్థులు విజయం సాధిస్తున్నారని అన్నారు విజేతలకు స్ఫూర్తి పెంపొందించడం వారికి జ్ఞాపికలు కాకుండా బహుమతులు ఇస్తున్నామని ఆయన తెలిపారు. ఈకార్యక్రమంలో శ్రీప్రకాష్ సంస్థలలో వివిధ విభాగాలకు చెందిన ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు,విద్యార్థులు వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# మల్లుదొర మనవడిని పరామర్శించిన ఎస్టీకమిటి చైర్పర్సన్

జగదాంబ, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త



స్వాతంత్ర్య ఉద్యమకారులైన దివంగత మల్లుదొర మనవడు బోడిదొర అస్వస్థతకు గురికావడంతో కెజిహెచ్ లో చికిత్స పొందుతున్నారని తెలుసుకున్న ఎస్టీకమిటీ చైర్పర్సన్ డిజె శంకర్రావు బోడి దొరను పరామర్శించారు. కెజిహెచ్ వైద్యసదుపాయాలు ఏవిధంగా బోడిదొరకు అందుతున్నాయని విషయమై కెజిహెచ్ సూపరింటెండెంట్, అక్కడ వైద్యబృందాన్ని ఎస్టీకమిటీ చైర్పర్సన్ అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆంధ్ర కార్యక్రమంలో అస్వస్థతకు గురైన శ్రీకాకుళాన్ని పరామర్శించారు. వైద్యం అందరికీ సకాలంలో అందుతున్నందుకు సంతోషం వ్యక్తంచేసారు. ఈ కార్యక్రమంలో సహాయ గిరిజన సంక్షేమ శాఖ అధికారి సుబ్రహ్మణ్యం ,కెజిహెచ్ ట్రైబల్‌సెల్ డాక్టర్ పాల్గొన్నారు.

# ఘనంగా 'బ్రేవ్ హార్ట్స్'-2024' బాల్య క్యాన్సర్ దినోత్సవం

జగదాంబ, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త



బాల్య కాన్సర్ గణనీయంగా ప్రపంచవ్యాప్తంగా పెరిగి ఆరోగ్యభారంగా ఉందని, ప్రతి ఏటా వేలాది మంది పిల్లలు నిర్థారణ అవుతున్నారన్నారు. ప్రతి సంవత్సరం 0 నుండి 19 సంవత్సరాల వయస్సు గల కనీసం 400,000 మంది పిల్లలు క్యాన్సర్‌తో భాధపడుతున్నారన్నారు. రక్తం యొక్క క్యాన్సర్లు (లుకేమియా లింఫోమా) మెదడు కణితులు ఎముక కణితులు,మూత్రపిండాల క్యాన్సర్లు (లిల్మ్స్ ట్యూమర్) వంటి ఘన కణితులు.ఈనెల 15 ప్రపంచ అంతర్జాతీయ బాల్యక్యాన్సర్ దినోత్సవాన్ని (ఐసిసిడి) పాటిస్తుందని, ఇది ప్రపంచవ్యాప్తంగా బాల్య క్యాన్సర్ గురించి అవగాహన పెంచడానికి యువక్యాన్సర్ రోగులకు మెరుగైన చికిత్స,సంరక్షణకోసం వాదించడానికి అంకితం చేయబడిన రోజున జరుపుకుంటారు. క్యాన్సర్‌తో భాధపడుతున్న పిల్లలు,కౌమారదశలో ఉన్నవారు ఎదుర్కొంటున్న సవాళ్ళను హైలైట్ చేయడం, అలాగే ముందస్తుగా గుర్తించి వారి కుటుంబాలకు సహాయాన్ని అందించడం యొక్క ప్రాముఖ్యతను హైలైట్ చేయడం లక్ష్యంగా నిర్ణయించింది.ఎంవిపి కాలనీలో గల మహాత్మాగాంధీ క్యాన్సర్ హాస్పిటల్ అండ్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ శ్రేయ క్యాన్సర్ ఫౌండేషన్‌తో కలిసి ఆదివారం 'బ్రేవ్ హార్ట్స్-2024' పేరిట అంతర్జాతీయ బాల్యక్యాన్సర్ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈప్రాణాంతకమైన ఈ చిన్న సైనికుల స్ఫూర్తికి వందనం వ్యాధి. ఈ సంవత్సరం వేడుకల థీమ్: సంరక్షణకు సమాన ప్రాప్యత,సవాళ్ళను ఆవిష్కరించడం, ప్రపంచ వ్యాప్తంగా చిన్ననాటి క్యాన్సర్ రోగులు,సంరక్షకులు,ప్రాణాలతో బయటపడినావారు, ఆరోగ్యసంరక్షణ నిపుణులు ఎదుర్కొంటున్న సవాళ్ళను పరిష్కరించడం ప్రచార దృష్టి.మహాత్మా గాంధీ ఆసుపత్రిలో 8 సంవత్సరాల్లో 380 మంది పీడియాట్రిక్ రోగులకు చికిత్స చేసామని, వీరిలో 70 శాతం మంది క్యాన్సర్ నుంచి బతికి ఉన్నవారున్నారన్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా విచ్చేసిన డా.బిఎస్.చక్రవర్తి, ఎండి, హెచ్ఒడి పీడియాట్రిక్స్ కెజిహెచ్, మహాత్మాగాంధీ క్యాన్సర్ ఆసుపత్రి ఈ ప్రాంతంలో,చుట్టుపక్కల ప్రాంతాల్లో అంతర్జాతీయ ప్రమాణాలతో బాల్యక్యాన్సర్ రోగులకు చికిత్స చేయడానికి గొప్ప కృషిచేసిందన్నారు. బాల్యకాన్సర్ యొక ్క ప్రాముఖ్యత, పరిరక్షణ, అవగాహన పెంచడం, నివారణ గురించి ఆయన సంక్షిప్తంగా వివరించారు.ఈ సందర్భంగా ఆసుపత్రిలోపలు సాంస్కృతిక కార్యక్రమాలు,చిన్నారులకు మ్యాజిక్‌షో నిర్వహించి బహుమతులు అందచేసారు. డాక్టర్లు బాలస్టాలిన్‌చౌదరి, ప్రవీణ వూన, రజనీప్రియి,కిషోర్, క్యాన్సర్‌యోధుల తల్లిదండ్రులు, శ్రేయక్యాన్సర్ ఫౌండేషన్,ఎఆర్ఒహెచ్ వంటి వివిధ స్వచ్ఛంద సంస్థలు, కెట్లో, చైల్డ్ సపోర్ట్ ఫౌండేషన్, చైల్డ్ వికాస్ ఫౌండేషన్ వంటి నిధుల సేకరణ సంస్థలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో విశాఖపట్నంలోని ఎంవిపికాలనీలో గల మహాత్మాగాంధీ క్యాన్సర్ హిస్పిటల్ అండ్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ మేనేజింగ్‌డైరెక్టర్ డాక్టర్ మురలీకృష్ణ వూనా బాల్య క్యాన్సర్ యొక్క ప్రాధాన్యతను, ప్రాముఖ్యతను,నివారణను,అవగాహనపై పలు విషయాలను వివరంగా పేర్కొన్నారు.

# ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేయాలి

**జిల్లా కలెక్టర్‌తో కలిసి ఏర్పాట్లపై సమీక్షించిన ప్రిన్సిపల్ సెక్రటరీ ప్రద్యుమ్న**

**హెలిప్యాడ్ వద్ద ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్, పోలీసు అధికారులు**

విశాఖపట్నం, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త



రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పర్యటనను అధికారులందరూ సమన్వయ కృషి చేసి విజయవంతం చేయాలని ప్రిన్సిపల్ సెక్రటరీ పీఎస్ ప్రద్యుమ్న జిల్లా అధికారులను ఆదేశించారు. ఈనెల 13వ తేదీన విశాఖ వేదికగా జరిగే ఆడుదాం ఆంధ్ర ముగింపు వేడుకలను ముఖ్యమంత్రి విచ్చేస్తున్న నేపథ్యంలో సంబంధిత ఏర్పాట్లపై జిల్లాకలెక్టర్ డా ఎ మల్లికార్జున తో కలిసి ఏసీఏ క్రికెట్ స్టేడియంలో ఆధివారం ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. అంతకు ముందు అధికారులంతాఇ స్టేడియం లో పలు చోట్ల సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం జరిగిన సమావేశంలో ప్రద్యుమ్న మాట్లాడుతూ సమన్వయ లోప తలెత్తకుండా పటిష్ట ఏర్పాటు చేయాలని సూచించారు. పూర్తి స్థాయిలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి రాష్ట్రంలో నిర్వహిస్తున్న మొదటి కార్యక్రమం ఇదేనని విజయవంతం చేయడానికి అందరూ కృషి చేయాల్సి ఉందని పేర్కొన్నారు. 13వ తేదీన సాయంత్రం జరిగే కార్యక్రమం షెడ్యూల్ ను అధికారులకు వివరించారు. అన్ని విభాగాల అధికారులు చేపట్టాల్సిన చర్యలపై మార్గనిర్ధేశకాలు జారీ చేశారు. పక్కా ఏర్పాట్లు చేస్తున్నామని జిల్లా కలెక్టర్ అనంతరం జిల్లా కలెక్టర్ డా ఎ మల్లికార్జున మాట్లాడుతూ జిల్లా అధికార యంత్రాంగం పోలీసు యంత్రాంగం సమన్వయ ఏర్పాట్లు చేస్తోందని కార్యక్రమాన్ని విజయవంతంచేసేందుకు అన్ని రకాల చర్యలూ తీసుకుంటున్నామని పేర్కొన్నారు. క్రీడాకారులతో పాటు సాధారణ ప్రజలకు ఆహారం తాగునీటి సదుపాయం కల్పిస్తున్నామని తెలిపారు. వీక్షకులు వచ్చి కూర్చునేందుకు అనువుగా అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని వెల్లడించారు. స్టేడియం లోప ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా,వీక్షకులు వచ్చి కూర్చునేందుకు అనువుగా అన్నిఏర్పాట్లు చేస్తున్నామని వివరించారు. స్టేడియం వద్ద సమావేశం అనంతరం జిల్లా అధికారులంతా మధురవాడ ఐటీ హిల్స్ అధికారులంతా మధురవాడ ఐటీ హిల్స్ వద్ద ఏర్పాట్లు చేస్తున్న హెలిఫ్యాడ్ ను పరిశీలించార. ఈకార్యక్రమంలో శాప్ ఎండీ ధ్యాన్‌చంద్ర, పోలీసు జాయింట్ కమిషనర్ ఫక్కీరప్ప, జీవీఎంసీ కమిషనర్ సీఎం సాయికాంత్ వర్మ జివిఎంసీ ఏడీసీ కె ఎస్ విశ్వనాథన్, డీసీపీ మణికంఠ, ఈవెంట్ మేనేజ్మెంట్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# సిజిహెచ్ఎస్ కేంద్రాలకోసం తిరుపతి ఎంపి కృషి ప్రధాన కార్యదర్శి రామమ్


జగదాంబ, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త



సిజిహెచ్ఎస్ సమస్యల పరిష్కారం కోసం తిరుపతి ఎంపి మద్దెల గురుమూర్తితో జరిగన సమావేవం పూర్తిగా విజయవం తమయ్యిందని ఎపి సిజిహెచ్ఎస్ లబ్ధిదారులసంక్షేమసంఘం ప్రధానకార్యదర్శి ఎఎస్.రామం తెలిపారు. గతంలో 45 నిమిషాలు ఈ విషయంపై ఎంపితో చర్చించిన విషయంలో ఎంపి తనసహాయ సహకారాలు అందిస్తానని హామి ఇచ్చారన్నారు. సిజిహెచ్ సాధన విషయంలో తన అండదండలుంటాయని మనకు మాట ఇచ్చారని తెలిపారు.ఢిల్లీకి వెళ్ళిన వెంటనే కేంద్ర ఆరోగ్యశాఖ మంత్రి మాండ్యని కలవడం జరిగిందని, దాని మీద కేంద్ర ఆరోగ్యశాఖ మంత్రి తిరుపతి ఎంపికి ఒక లేక రాసారన్నారు.తనకు పంపిన ఉత్తరం ఆదివారం మీడియాకు ఆయన విడుదలచేసారు. వారు చేస్తున్న కృషికి ధన్యవాదాలు తెలిపారు. విశాఖపట్నంచినవాల్తేరులో ఉన్న ఒక కేంద్రం ఉందని ఆయన గుర్తుచేసారు. రెండవ వెల్నెస్ సెంటర్ను సాధించడంకోసం తమ సంఘం తరుపున తాను అనేక మంది పార్లమెంట్‌సభ్యులను ప్రముఖులను కలుస్తున్నానని, ప్రస్తుతం కేంద్ర ఆరోగ్యశాఖ మంత్రిఆఫీసులో కేంద్ర ఆరోగ్య శాఖ డైరెక్టర్ నుంచి వెలువడుతున్న ఉత్తర్వులు పై వారందరి కృషివలన మాత్రమే జరుగుతుందన్నారు. తాను మరొకసారి ఎంపి గురుమూర్తిని కలిసే ప్రయత్నంచేసి మరిన్ని విషయాలను చర్చిస్తానన్నారు.ఈ విషయంలో అందరూ ఇస్తున్న సహాయ సహకారాలకు సంఘం తరుపున ఎఎస్ రామం ధన్యవాదాలు తెలిపారు.

# అమరగాయకుడు ఘంటసాలకు 'భారతరత్న' ఇవ్వాలి

**ఘంటసాల పేరిట కళావేదిక ఏర్పాటు చేయాలి**



జగదాంబ, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త

అమరగాయకుడు ఘంటసాల వెంకటేశ్వరరావుకు ప్రభుత్వం 'భారతరత్న' అవార్డును ప్రకటించాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు డాక్టర్ సుహాసిని ఆనంద్ అన్నారు. ఘంటసాల 50వ వర్ధంతి సందర్భంగా ఆదివారం బీచ్‌రోడ్డులో ఉన్నఘంటసాల విగ్రహం వద్దజరిగిన కార్యక్రమంలో ఆమె ముఖ్యఅతిధిగా పాల్గొని ఘంటసాల విగ్రహానికి పూలమాలలు వేసి ఘననివాళులర్పించారు. గాయకుడిగా,స్వరకర్తగా, దేశ భక్తుడిగా సేవలందించిన ఘంటసాల గానం చేసిన చిత్రగీతాతో పాటు పుష్పవిలాపం, కుంతీవిలాపం,భగవద్గీత చిరస్మరణీయంగా నిలుస్తుందన్నారు. మాజీ డిప్యూటీ మేయర్ దాడి సత్యనారాయణ మాట్లాడుతూ దేశ గర్వించదగ్గ మహోన్నత వ్యక్తి ఘంటసాల పేరిట కళావేదికను ప్రభుత్వం నిర్మించికళాకారులకు అంకితమివ్వాలని కోరారు.ఆత్రేయస్మారక కళాపీఠం వ్యవస్థాపకుడు గంటి మురళీ మాట్లాడుతూ సంగీత నిలయమైన విజయనగరంలో యావత్‌దేశం మెచ్చే సా గిన ఘంటసాల అని కొనియాడారు. ఘంటసాల స్పోర్ట్స్ అండ్ కల్చరల్ అసోసియేషన్ వ్యవస్థాపక కార్యదర్శి చెన్నాతిరుమలరావు సారథ్యం వహించిన ఈకార్యక్రమంలో కళావేదిక ట్రస్ట్‌అధ్యక్షులు నందూరి రామకృష్ణ,ఉపాధ్యక్షులు బొమ్మిడి సత్యనారాయణ, మాజీ ఎడిసిపి మహమ్మద్‌ఖాన్, నిర్మాత పిఎన్ తిలక్, శ్యామ్‌సుందర్, కామేష్, దేవీశ్రీ, రుద్రప్రసాద్ తదితరులు పాల్గొని ఘంటసాల విగ్రహానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు.

# తుది ఓటరు జాబితా విడుదల

**జాబితాలో పేరులేనివారు ఫోరం -6 అందుబాటులో**

విశాఖపట్నం, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త

భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ప్రత్యేక సంక్షిప్త సవరణ 2024 షెడ్యూల్ ప్రకారం తుది ఓటరు జాబితా ను జనవరి 22 న ప్రచురించినట్లు జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ ఏ.మల్లిఖార్జున తెలిపారు. దీనిని అనుసరించి ఎవరి పేరు అయినను ప్రచురించబడిన ఓటరు జాబితాలో వుండి ప్రస్తుతం ప్రచురించకపోతే హెల్ప్ లైన్ నందు వారి యొక్క ఓటరు గుర్తింపు కార్డు నెంబరుతో ఫారం-6 తో కొత్త ఓటరుగా నమోదు చేసుకోవచ్చని తెలిపారు. ఓటరు యొక్క పేరు వారి నివాస ప్రదేశంలో కాక వేరోక ప్రదేశంలో నమోదు కాబడినట్లు పై తనిఖీలో తెలిసిన యెడల ఓటువారు ప్రస్తుతం నివాసం ఉన్న ప్రదేశంలో నమోదు చేసుకొవడానికి ఫోరం-6 ఉపయోగించుటకు బదులుగా ఫారం-8 నందు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. నామినేషన్లు దాఖలు చేసే చివరి తేదీకి 10 రోజుల నాటి వరకు వచ్చిన అన్ని జాబితాలో నమోదు చేసి రాబోవు సాధారణ ఎన్నికలలో ఓటు హక్కు వినియోగించుకొనుటకు అవకాశం కల్పించబడిందని అన్నారు

# దేవతామూర్తుల అలయ నిర్మాణాలు -ఆధ్యాత్మిక, ఐఖ్యతా సాకారం

మాకవరపాలెం ఫిబ్రవరి 11 ప్రభాతవార్త



గ్రామాల్లో వివిద దేవతా మూర్తులు అలయాలు నిర్మాణం చేయడం వలనప్రజల్లో అధ్యాత్మకతోపాటు ఐక్యతాభావం పెంపొందుతుందని నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్లఉమాశంకర్‌గణేష్ అన్నారు.ఈమేరకు అదివ ారం మండలంలోని బుచ్చిసీతయ్యా ేఎట(బి.ఎస్,పేట) లో నూతననిర్మించిన వాయ ుపుత్ర అంజేయనేయ స్వామి అలయాన్ని ఎమ్మెల్యే చేతుల మీదగా ప్రారంభించారు. ముందుగా వేధ పండితుల మత్రోచ్చారణ నడుమ అంజనేయుని గుడిలో ప్రత్యేక పూజలు సంప్రోచ్చన కార్యక్రమాలు అర్చకస్వాములు నిర్వహించారు.బి.ఎస్.పేట వైసిపి నాయకులు పిఎసిఎస్ అధ్యక్షులు పాసెపు నాగేశ్వరరావు అధ్వర్యంలో నిర్మించిన అయలంలో ఎమ్మెల్యే గణేష్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవాదాయ-ధరా ్మదాయశాఖ నిధులతోపాటు గ్రామస్తులు పూర్తి సహకారంలో అనంజేయస్వామి నూతనఅలయం నిర్మించినట్లు వ్యవస్థాపకులు పాసెపు నాగేశ్వరారావు తెలిపారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాటా ్లడుతూ పి.ఎస్.పేటలో నూతన అలయ నిర్మాణంతోపాట సరా ్వగ సుందరంగా తీర్చిదిద్దిన తీరును నాగేశ్వరావు సర్పంచ్ అడ్డూరి శివరామకృష్ణలను ఎమ్మెల్యేఅభినందించారు. కార్యక్రమంలో భాగంగా అలయం వద్ద భారీ అన్నసమర్పణ కార్యక్రమం జరిగింది.కార్యక్రమంలో మండల వైసిపి అధ్యక్షులు రుత్తలశ్రీనివాసు వైసిపి నాయకులు వైసిపి నాయకులు పెట్ల బద్రాచలం బొడ్డేటి వెంకటరమణ కన్నూరినాయుడు(బంకునాయుడు)మూకలబాలకృష్ణ చిటికిలరమణ పోతలవెంకునాయుడు అధిక సంఖ్యలో మహిళలు ప్రజలు పాల్గొన్నారు.

# మాదిగలు అనాలోచిత వైఖరి మానుకోవాలి!

**దండకారణ్య విద్యార్థి సమితి రాష్ట్ర అధ్యక్షులు నన్ని జాన్‌బాబు**



కొయ్యూరు, ఫిబ్రవరి11, ప్రభాతవార్త

మాదిగలు మదిగలేనని, వాల్మీకిలు వాల్మీకులే, ఎస్సీలు ఎస్సీలే,ఎస్టీలు ఎస్టీలే ఇది గుర్తించి మాదిగలు అనాలోచిత వైఖరి మానుకోవాలని దండకారణ్య విద్యార్థిసమితి రాష్ట్రఅధ్యక్షులు నన్నిజాన్‌బాబు హితవు పలికారు.ఆదివారం స్థానిక విలేకరులకు పంపించిన ఒకప్రకటనలో ఇలా దుయ్యబట్టారు.బ్రిటీష్ వలసపాలకుల తరహా పొట్టకూటికోసం వ్యాపారంపేరుతో ఆదివాసీ ప్రాంతంలో వలసవచ్చిన మాదిగల్లారా. మిమ్మల్ని వాల్మీకిల్లో చేర్చాలా?అంటూ ఆయన ప్రశ్నించారు.300సంవత్సరాల నుండి ఆదివాసీ ప్రాంతంలో ఉంటున్నారా?అని అడగారు. అలా అయితే నాడు ఆదివాసీతెగలను గుర్తించేటప్పుడు మాదిగలు ఎక్కడున్నట్టన్నారు. మాదిగలేమైనా కొత్తచరిత్ర రాస్తున్నారా? లేదా వారిచేత ఎవరైనా రాయిస్తున్నారా?అని నిలదీసారు. ఇప్పటివరకు ఆదివాసీ సమాజాన్ని ధ్వంసంచేసే కుట్రలో గిరిజనేతర కొన్నికులాలు, ఎస్సీ,ఒబిసి అగ్రకులాలవారు ఎస్టీజాబితాల్లో చేర్చాలన్న డిమాండ్ చేస్తుంటే, మరోవైపు గిరిజనేతర ప్రభుత్వాలు చేరుస్తామని ప్రకటిస్తూ సర్వత్రా ఆదివాసీసమాజం విస్మయం చెందేలా వ్యవహరిస్తున్నారు. ఇదిలా ఉండగా విచిత్రాతివిచిత్రంగా 15శాతం రిజర్వేషన్ పొందుతున్న ఎస్సీ సామాజికవర్గ మాదిగ కులస్థులు ఆరుశాతంగల ఎస్టీసామాజికవర్గంలోగల వాల్మీకి తెగలో కలపాలని డిమాండ్ చేయడం వెనక ఇదేదో పెద్దకుట్ర దాగిఉన్నటుందని ఆయన అనుమానం వ్యక్తంచేసారు.ఇది ఆదివాసీసమాజాన్ని విచ్ఛిన్నంచేసే మరోకుట్రలో భాగమేనన్నారు. వీళ్లకుట్రలను త్వరలోనే ఛేధిస్తామని ఆయన హెచ్చరించారు.ఎస్సీ,ఎస్టీ,బిసిలమని మనమంతా ఒకటేనని, బిఎఎంసిఇఎఫ్ ఉమ్మడిపోరాటంలో భాగస్వాములైన ఆదివాసియువత ముఖ్యంగా ఉద్యోగులు, మేధావులు స్పందించాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. వ్యాపారనిమిత్తం తలదాచుకోవడానికి వచ్చిన ఈ ఎస్సీ,బిసి,అగ్రవర్ణాలు నేడు ఆశ్చర్యంగా ఐదోషెడ్యూలు ప్రాంతంలో హక్కులు కావాలని డిమాండ్ చేయడం విడ్డూరమన్నారు.బిఎఎంసిఇఎఫ్ తరహా సంస్థలు ఉమ్మడిపోరాటాల పేరుతో ఆదివాసీయువతీయువకులకు ఆయా సంస్థల్లో చేర్పించి ఆదివాసీతెగలమధ్య గొడవలు సృష్టించి తగాదాలకు కారణమవుతున్నారన్నారు. ఆదివాసేతర సంస్థల అంతర్గత లక్ష్యాన్ని గ్రహించలేని వివిధస్థాయి ఆదివాసీసమాజం వారి ఆలోచనలకు వత్తాసు పలుకుతూ తామెక్కిఉన్న కొమ్మను తాము నరుక్కుంటున్నారన్నారు. ఇది ఆదివాసీసమాజానికి తీవ్రప్రమాదమన్నారు. ఇక రాజ్యాంగం ప్రకారం ఐదోషెడ్యూలు ప్రాంతంలో గిరిజనేతరులకు ఏ విధమైన స్థిరాస్తులు పొందే ఆవకాశంలేదని స్పష్టంగా ఉన్నప్పటికీ ఈ ప్రాంతంలో వలసవచ్చిన గిరిజనేతరులుముఖ్యంగాఎస్సీ,బిసిలు ఆదివాసీరాజ్యాంగహక్కులను తుంగలోతొక్కే ప్రయత్నం చేస్తున్నారంటే డా.బిఆర్‌అంబేద్కర్‌ను అవమానపర్చడమేనని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో డిఎల్ఓ జిల్లాఉపాధ్యక్షులు కొర్రాప్రసన్నకుమార్ పాల్గొన్నారు.

# మెరుగైన వైద్యానికై ఎన్టీఆర్ ట్రస్టుతో మాట్లాడతా!

**క్యాన్సర్ రోగికి జిసిసి మాజీ చైర్మన్ ఎంవివి ప్రసాద్ భరోసా**

కొయ్యూరు, ఫిబ్రవరి11, ప్రభాతవార్త



ఎన్టీఆర్‌ట్రస్టుతో మాట్లాడి మెరుగైన వైద్యంఅందేలా తనవంతుకృషి చేస్తానని క్యాన్సర్‌తో బాధపడుతున్న మండలంలోని రావణాపల్లి పంచాయితీ మాజీఉపసర్పంచ్ కూడావెంకటేశ్వర్రావుకు జిసిసిమాజీచైర్మన్ టిడిపిరాష్ట్రకార్యదర్శిఎంవివిప్రసాద్ భరోసానిచ్చారు.గతకొన్నిరోజులుగా క్యాన్స ర్‌వ్యాధితో నర్సీపట్నంలోని ఓప్రైవేటు ఆసుపత్రిలో చికిత్సపొందుతున్న కూడా వెంకటేశ్వర్రావును ఆదివారం ఎంవివిప్రసాద్ పరామర్శించారు. ఈ సంధర్భంగా ఎంవివిప్రసాద్ మాట్లాడుతూ-ట్రస్టుతో మాట్లాడి బసవతారకం క్యాన్సర్ ఆసుపత్రికి తరలించే ప్రయత్నంచేస్తానని హామీఇచ్చారు. అలాగే బాధితకుటుంబానికి కొంత ఆర్థికసాయమందించారు.కార్యక్రమంలో రావణాపల్లి టిడిపినేత కాకూరుచంద్రరావు,బంగారంపేట మాజీసూపర్‌సర్పంచ్ పాంగిరాజుబాబు,తెలుగుయువత కార్యదర్శి కురుజుశ్రీనుబాబు తదితరులు పాల్గొన్నారు.

# 'దిగులు'పడ్డారా?..'ధీమా'గా ఉన్నారా..?

**ఏ'నోట'విన్నా.. ఎంపి గొడ్డేటి మాధవి 'రాజకీయ మాట'**



కొయ్యూరు, ఫిబ్రవరి11, ప్రభాతవార్త

సిఎంజగన్‌కు విధేయురాలుగా గుర్తింపుపొందిన ప్రస్తుత అరకుపార్లమెంటుసభ్యురాలు గొడ్డేటిమాధవి ప్రస్తుతరాజకీయ పరిస్థితిపై సర్వత్రా ఆసక్తికరచర్చ సాగుతోంది.మండలంలోని వెలగలపాలెం గ్రావ ానికిచెందిన దివంగతమాజీ ఎమ్మెల్యే,సిపిఐనేత గొడ్డేటిదేముడు కుమార్తెగా 2019సార్వత్రిక ఎన్నికల్లో సునాయాసంగా అరకుపార్లమెంటు టిక్కెట్టుసాధించిన గొడ్డేటిమాధవిఅంతేసునాయాసంగా గెలుపొంది అనూహ్యంగాఎంపి అయ్యారు.ఎంపిస్థాయిలో ఉన్నప్పటికీ ప్రజల్లో సౌమ్యురాలుగా గుర్తింపుపొందిన మాధవి,తనభర్త శివప్రసాద్‌తో కలిసి అనేకసేవాకార్యక్రమాలు నిర్వహించారు. కోవిడ్‌సమయంలో ఈ దంపతులు ప్రజలకు మరింత దగ్గరయ్యారు. అయితే వీరి కార్యక్రమాలు ఎక్కువగా పాడేరు అసెంబ్లీనియోజకవర్గాన్ని లక్ష్యంగా చేసుకుని సాగాయి. ఒకదశలో పాడేరు టికెట్ మాధవికే రానుందని ప్రచారం గట్టిగా సాగింది. అయితే ప్రస్తుతం 2024సార్వత్రిక ఎన్నికలకు సంభంధించి అనూహ్యంగా పాడేరువైసిపి సమన్వయకర్తగా విశ్వేశ్వరరాజును నియమించిన వైసిపిఅధిష్టానం,అరకుపార్లమెంటు సమన్వయకర్తగా ప్రస్తుత పాడేరుఎమ్మెల్యే కొట్టగుళ్లిభాగ్యలక్ష్మిని నియమించి,అనూహ్యంగా అరకుఅసెంబ్లీ సమన్వయకర్తగా తొలుత మాధవిని నియమించారు.అయితే మాధవికి వ్యతిరేకంగా అరకువైసిపిలో నిరశనలు వెల్లువెత్తిన నేపథ్యంలో మాధవిని సమన్వయకర్తగా తొలగించి రేగంమత్యలింగంను నియమించిన విషయం విధితమే.ఈ క్రమంలో ఎంపిగొడ్డేటిమాధవికి ఎక్కడా బెర్త్ లేకుండా పోయింది. అయితే అధినేత సిఎంజగన్‌కు విధేయురాలుగా గుర్తింపుపొందిన మాధవికి మరి భవిష్యత్‌లో ఏ రూపంలో గౌరవం దక్కనుందో?నన్న చర్చసాగుతోంది. అయితే ఈ పరిణామాల నేపథ్యంలో ఎంపిమాధవి ప్రస్తుతం టికెట్‌లేదన్న దిగులుగా ఉన్నారా.తగిన గౌరవం దక్కుతుందన్నధీమాగా ఉన్నారా?అంటూ ఎక్కడచూసినా ఇదే రాజకీయచర్చ సాగుతోంది.

# రాజవొమ్మంగిలో మీడియా పాయింట్ భవనానికి భూమిపూజ

రాజవొమ్మంగి, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త



అల్లూరిజిల్లా రాజవొమ్మంగి మండలపరిషత్, వెలుగు కార్యాలయాల సమీపంలో మీడియా పాయింట్ భవనంఏర్పాటు చేసుకొనుటకు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ఎమ్మెల్సీ అనంత సత్య ఉదయ్‌బాస్కర్,రంపచోడవరం ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి వారి సూచనలు మేరకు యంపిపి గోము వెంకటలక్ష్మి స్థలాన్ని ఇవ్వడం జరిగింది. ఆదివారం ఉదయం ఎనిమిది గంటలకు విశిష్ట అతిధిగా యంపిపి వెంకటలక్ష్మి పాల్గొని భవన నిర్మాణానికి భూమి పూజను చేసారు. రాజవొమ్మంగి సర్పంచ్ గొల్లపూడి రమణి, గిరిజన సంఘ నాయకులు,కొండపల్లి సర్పంచ్ కుంజం హాజరై కొబ్బరి కాయలను కొట్టి భూమి పూజలను చేసారు. ఈభవన నిర్మాణంలో తమ వంతు సహాయ సహకారాలను అందిస్తామని ప్రజాప్రతినిధులు, వైసిపి జిల్లా కార్యదర్శి దాట్ల వెంకటేష్‌రాజు అన్నారు. వైసిపి జిల్లా కార్యదర్శి దాట్ల వెంకటేష్‌రాజు,అద్యక్షులు గొల్లపల్లి బాలరాజు,ఉపాధ్యక్షులు కూర్మా సులశివప్రసాద్, కార్యదర్శి పుట్టా రామరాజు,గౌరవ అద్యక్షులు తూపాటి వీర్రాజు,పెదిరెడ్డి వెంకటేశ్వరరావు, ట్రెజరర్లు లక్ష్మణ్, పోలిన సత్తిబాబు, సభ్యులు అరిపాక సూరిబాబు,ఈకా శ్రీను, కృష్ణ,మహ్మద్‌అలీ, సాయివినీత్,గౌరీశంకర్,కరాసు శ్రీనివాస్,బొడారపు శ్రీనివాస్ మల్లివలస వేణుగోపాల్ పాల్గొన్నారు.

## ఉత్తమ అధికారికి ఎప్పుడూ మంచి గుర్తింపు

### ఉమ్మడి విశాఖ జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ తోట నగేష్



పాయకరావుపేట ఫిబ్రవరి 11,ప్రభాతవార్త

తాను పనిచేస్తున్న సంస్థలో బాధ్యతలు గుర్తెరిగి సేవా భావంతో పనిచేసే అధికారికి సమాజంలో ఎల్లప్పుడూ మంచి గుర్తింపు ఉంటుందని ఉమ్మడి విశాఖ జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్, సీనియర్ నాయకులు తోట నగేష్ అన్నారు. ఉమ్మడి విశాఖ జిల్లా గ్రంథాలయ సంస్థ ఆధ్వర్యంలో పాయకరావుపేట శాఖా గ్రంథాలయ అధికారి వామాల లక్ష్మణరావుకు (శ్రీనివాసరావు) 75వ రిపబ్లిక్ డే సందర్భంగా విశాఖపట్నం జిల్లా కలక్టర్ చేతుల మీదుగా ఉత్తమ ఉద్యోగి అవార్డు అందుకున్న విషయం తెలిసిందే. ఈ సందర్భంగా పట్టణంలో గల శాఖ గ్రంథాలయంలో ఉద్యోగ విరమణ చెందిన గ్రంథాల అధికారి ఎవివియస్ఎస్ ఎన్.మూర్తి అధ్యక్షతన ఆదివారం జరిగిన గ్రంధాల అధికారి వామా లక్ష్మణరావు అభినందన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా తోట నగేష్ సహా పట్టణ ప్రముఖులు పలువురు వామాల లక్ష్మణరావు పుణ్య దంపతులను శాలువాతో ఘనంగా సన్మానించారు. తోట నగేష్ మాట్లాడుతూ ఉత్తమ గ్రంథాలయ అధికారి పురస్కారంతో లక్ష్మణరావుకు పట్టణ శాఖ గ్రంథాలయంలో బాధ్యతలు మరింత పెరిగాయన్నారు. ఈ కార్యక్రమంలో అతిథులుగా తేజోమూర్తుల వెంకటేశ్వరరావు, యజ్ఞవల్క శర్మ, అనకాపల్లి జిల్లా వైసిపి ప్రచార విభాగం అధ్యక్షులు, పట్టణ శాఖ అధ్యక్షులు, మండల వైసిపి నాయకులు, ఉప సర్పంచ్ జగతా శ్రీనివాసరావు, ప్రముఖ వక్తలు మామిడి వెంకటేశ్వరరావు, రిటైర్డ్ అధ్యాపకులు సీతారామమూర్తి, జోగారావు, గుడివాడ రమణ సహా గ్రంథాలయ సిబ్బంది ప్రభృతులు పలువురు ఉత్తమ అధికారి పురస్కార గ్రహీత గ్రంథాల అధికారి వామాల లక్ష్మణరావు పుణ్య దంపతులకు పుష్పగుచ్ఛాలు అందజేసి శాలువాతో ఘనంగా సత్కరించారు. గ్రంథాలయ ఉద్యోగులు ఆనంద్, గోవింద్, జనార్దన్, రమణమ్మ, రాజేశ్వరి, శకుంతల సహా వక్తలు పలువురు పాల్గొన్నారు.

## సర్వోదయ సిద్ధాంత కర్త పండిత్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ ఆదర్శనీయులు

### బీజేపి కన్వీనర్ కరణంరెడ్డి నరసింగరావు



గాజువాక, ఫిబ్రవరి 11,ప్రభాతవార్త

రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ మాజీ అధ్యక్షుడు, భారతీయ జనసంఘ్ మానవతా సిద్ధాంతకర్త పండిట్ దీన్ దయాల్ వర్ధంతి (బలిదాన్ దివాస్) కార్యక్రమం గాజువాక బీజేపీ కన్వీనర్ కర్ణం రెడ్డి నర్సింగరావు ఆధ్వర్యంలో పాత కర్ణవానిపాలెం పార్టీ కార్యాలయంలో ఆదివారం జరిగింది. ముందుగా ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం మిఠాయిలు పంచిపెట్టారు. ఈ సందర్భంగా కర్ణం రెడ్డి నర్సింగరావు మాట్లాడుతూ దీన్ దయాల్ ఉపాధ్యాయ యువకుడిగా ఉన్నప్పుడే వ్యక్తి, సమాజం, స్వదేశీ, స్వధర్మం, సంస్కృతి, ఇలాంటి విషయాలపై ఆకర్షితులయ్యారన్నారు. సమగ్ర మానవతా భావజాలం ప్రతిపాదకులని, సర్వోదయ అందరి ప్రగతి అనే నినాదంతో బిజెపి పార్టీ సిద్ధాంతాలను రూపకల్పన చేసిన గొప్ప నేత పండిట్ దీన్ దయాల్ అన్నారు. కొందరు మరణించే వరకు జీవిస్తారని మరికొందరు మరణించిన తర్వాత కూడా జీవిస్తారని అందులో రెండో కోవకు చెందిన వ్యక్తి పండిట్ దీన్ దయాల్ అన్నారు. ఆయన ఆశయాలకు అనుగుణంగా ప్రతి ఒక్క బీజేపీ కార్యకర్త పని చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రోహిణి, కట్టా పద్మ, సోంబాబు, జీలకర్ర భువనేశ్వరి, ప్రసాద్ శర్మ, ములకలపల్లి ప్రకాష్, గీత సింగ్, రంజిత్, రాజశేఖర్, నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

## బుక్ రీడింగ్‌ని సద్వినియోగం చేసుకోవాలి



గాజువాక, ఫిబ్రవరి 11,ప్రభాతవార్త

విద్యార్థులు ప్రతి ఆదివారం గ్రంథాలయానికి వచ్చి బుక్ రీడింగ్ కార్య క్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని మల్కాపురం శాఖ గ్రంథాలయ అధికారి అజయ్ కుమార్ సూచించారు. ఆదివారం గ్రంథాలయంలో చదవడం మాకిష్టం నిర్వహించారు. విద్యార్థులతో అందుబాటులో ఉన్న పుస్తకాలను చదివించారు. పుస్తకాలు చదవడం వల్ల కలిగే ప్రయోజనాలను తెలియజేశారు. విద్యార్థులకు అవసరమైన పుస్తకాలను జిల్లా గ్రంథాలయ సంస్థ సరఫరా చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

### సీతంలో ఇంక్యుబేషన్ సెంటర్ ఏర్పాటు చెయ్యడానికి


## బి.ఎస్.ఎన్.ఎల్‌తో అవగాహన ఒప్పందం



మధురవాడ, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త

సత్య ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ మేనేజ్‌మెంట్ లో ఇంక్యుబేషన్ సెంటర్ ఏర్పాటు చెయ్యడానికి బి.ఎస్.ఎన్.ఎల్‌తో అవగాహన ఒప్పందం (ఎం.ఓ.యు) కుదిరింది. సీతం ప్రిన్సిపల్ డా.డి.వి.రామ మూర్తి, బి.ఎస్.ఎన్.ఎల్ డి.జి.ఎం, విశాఖపట్నం, డా.మల్ల సత్యప్రసాద్ ఒప్పంద పత్రాలపై సంతకం చేశారు. ఈ ఒప్పందం ద్వారా ఈ.సి.ఈ, సి.ఎస్.ఈ, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, ఈ.ఈ.ఈ విద్యార్థులు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, మెషిన్ లెర్నింగ్, ఐ.ఒ.టి సాంకేతికతలపై పరిశోధనలు చేసుకునే సౌలభ్యం విద్యార్థులకు లభిస్తుందని కళాశాల డైరెక్టర్ డాక్టర్ మజ్జి శశి భూషణ రావు తెలిపారు. బి.ఎస్.ఎన్.ఎల్ ట్రైనింగ్ పాయింట్ ద్వారా ఎల్.టి.ఇ, 4జి, 5జి సాంకేతికతలపై విద్యార్థులకు శిక్షణ ఇవ్వనున్నని కళాశాల ప్రధానోపాధ్యాయులు డా.డి.వి.రామమూర్తి తెలిపారు. ప్రస్తుత డా.మల్ల సత్యప్రసాద్ డిపార్ట్మెంట్ ఆఫ్ ఎలెక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్స్ విభాగంలో ప్రస్తుతం అభివృద్ధి చెందుతున్న టెలికాం సాంకేతికతపైఉపన్యాసాన్ని నిర్వహించారు. దీనిలో భాగంగా ప్రస్తుతం టెలికాం రంగం బాగా అభివృద్ధి చెందిందని, రోజు రోజుకూ సాంకేతికతలలో కొత్త కొత్త మార్పులు, ఆవిష్కరణలు వస్తున్నాయని పేర్కొన్నారు. ముఖ్యం గా సాంకేతికతకు సంబంధించిన బేసిక్ టెలిఫోన్ సిస్టమ్ నుంచి ఇప్పుడు వాడుతున్న మొబైల్ ఫోన్ (వైర్లెస్),జి.ఎస్.ఎం, జి.పి.ఎస్, బ్రాడ్ కాస్టింగ్, వై.పై, శాటిలైట్ సిస్టమ్స్, స్టాండర్డ్స్, ఎడ్జ్ అండ్ నెక్స్ టెక్నాలజీ, ఐ.ఒ.టి కమ్యూనికేషన్స్ గురించి చక్కగా వివరించడం జరిగింది. విద్యార్థులకు ఉద్దేశిస్తూ సాంకేతికతను ఉపయోగించటం కాకుండా ఆయా సబ్జెక్ట్స్‌పై అవగాహన పెంపొందించుకోవాలని, అలాగే ఉద్యోగ అవకాశాలు కూడా ఎక్కువగా ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. కోర్ ఇండస్ట్రీలో ఉద్యోగం చేస్తే సంతృప్తి పొందుతారని అలాగే రానున్న రోజుల్లో ఇంకా అభివృద్ధి, మార్పులు, ఉద్యోగ అవకాశాలు మెరుగు పడతాయని పేర్కొనటం జరిగింది. ఈ సందర్భంగా ఉపన్యాసానికి హాజరైన విద్యార్థులు మాట్లాడుతూ ప్రస్తుత కమ్యూనికేషన్స్‌కి సంబంధించిన బేసిక్ టెక్నాలజీ అవగాహన వచ్చిందని, అందుకుగాను సత్యప్రసాద్‌ని సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీతం ఇ.సి.ఇ విభాగాధిపతి డా.టి. డి.వి. ఎ. నాయుడు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.


## నక్కపల్లిలో పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక



నక్కపల్లి, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త

నక్కపల్లి మండల కేంద్రం జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో 1993-94 సంవత్సరంలో పదవ తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు సందడి చేశారు. పాఠశాలలో చదువుకొని 30సం.ం పూర్తి చేసుకున్న సందర్భంగా ఆదివారం అం దరూ ఒకచోట కలిశారు. వీరంతా చదువుకున్న పాఠశాలలో ఇన్ని సంవత్సరాల తర్వాత ఒకచోట కలవడం మరువలేని అనుభూతి అని అన్నారు. ప్రతి మనిషికీ స్నేహితులు అవసరం ఉందని ఎలాంటి ఉన్నతమైన స్థానంలో వున్న ఒరేయ్ అని పిలిచే చక్కటి ఒక్క స్నేహానికే ఉందని అన్నారు. ముందుగా ఒకరికొకరు పరిచయం చేసుకొని చిన్ననాటి జ్ఞాపకాలు గుర్తు చేసుకొని మురిసిపోయారు. కాసేపు చిన్నపిల్లలా మారిపోయారు. కోట్లు ఇచ్చిన ఇలాంటి సంతోషం రాదని అభిప్రాయపడ్డారు. ఒకరికొకరు యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఇటీవల మరణించిన స్నేహితులను స్మరించుకుంటూ వారి కుటుంబాలకు ఆర్థిక సాయం చేయటకు నిర్ణయించారు. అలాగే భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేయుటకు నిర్ణయించుకున్నారు.

## శీరంను పరామర్శించిన డా.బంగారయ్య



నక్కపల్లి, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త

రోడ్డు ప్రమాదానికి గురై ఆసుపత్రి నుంచి తిరిగి వచ్చి ఇంటికి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న నక్కపల్లి మండల పార్టీ వైకాపా అధ్యక్షుడు శీరం నరసింహమూర్తిని ఆదివారం ప్రజా వైద్యులు, వైకాపా రాష్ట్ర నాయకులు బంగారయ్య పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. పూర్తి ఆరోగ్యవంతంగా కోలుకునేటట్టు దేవుడు ఆశీర్వదించాలని ఆకాంక్షించారు. నరసింహమూర్తికి ధైర్యం చెప్పారు.

## పేకాట శిబిరంపై పోలీసులు దాడి...

యలమంచిలి, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త

యలమంచిలి పట్టణం శివారులోవున్న చెరువు సమీపంలో పేకాటశిబిరావుపై పోలీసులు ఆదివారం దాడులు నిర్వహించారు. ఎలమంచిలి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ గఫూర్ ఆదేశాల మేరకు టౌన్ ఎస్‌ఐ పాపి నాయుడు ట్రాఫిక్ ఎస్‌ఐ రామకృష్ణ ఆధ్వర్యంలో సిబ్బంది పేకాట శిబిరంపై దాడులు నిర్వహించి పేకాట ఆడుతున్న ఐదుగురిని వ్యక్తులను అరెస్టు చేసి రూ.40 వేలు స్వాధీనం చేసుకున్నారు. తొమ్మిది వాహనాలను సెల్ ఫోన్స్ కూడా సీజ్ చేసినట్లు టౌన్ ఎస్‌ఐ పాపి నాయుడు తెలియజేశారు.

## ప్రభుత్వం దృష్టికి ప్రైవేటు ఎలక్ట్రిషియన్స్ సమస్యలు



అరకులోయ, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త

రాష్ట్రంలో ప్రైవేటు ఎలక్ట్రీషియన్స్ ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రైవేటు ఎలక్ట్రిషియన్స్ వర్కర్స్ అసోసి యేషన్ రాష్ట్ర అధ్యక్షులు ధనుకుల వెంకట సత్యనారాయణ, ఉపాధ్యక్షులు కె పాల్ రాజ్, ప్రధాన కార్యదర్శి కె.హరిరావు, కార్య దర్శి బి.మాదన్న, కోశాధికారి ఎం.శ్రీధర్ రవిబాబు, రాష్ట్ర సమాచార ప్రచార కమిటీ కన్వీనర్ జి.వెంకట రమణ, జిల్లా వ్యవస్థాపక అధ్యక్షులు కొట్టగుల్లి రామారావు, అల్లూరి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎండి హనీఫ్, ఎస్.దామోదర్‌లు తెలిపారు. ఆదివారం స్థానిక ఐటీడీఏ కాటేజీల ప్రాంగణంలో అల్లూరి జిల్లా ప్రైవేటు ఎలక్ట్రీషియన్స్ అండ్ ప్లంబర్స్ అసోసియేషన్ సహకారంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రైవేటు ఎలక్ట్రికల్ వర్కర్స్ అసోసియేషన్ 15వ రాష్ట్రస్థాయి కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న వారు మాట్లాడుతూ ప్రైవేటు ఎలక్ట్రిషన్స్ ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లడం జరిగిందిఅని అన్నారు. గత నవంబర్ 5న భారీ సమావేశం ఏర్పాటు చేసి పలు డిమాండ్లను నెరవేర్చాలని ప్రభుత్వాన్ని కోరినట్లు వారు తెలిపారు. రానున్న ఎన్నికల్లో ఏ ప్రభుత్వం వచ్చినా ఆ ప్రభుత్వానికి మనమంతా అనుకూలంగా ఉండాలని, తద్వారా సమస్యలు పరిష్కారానికి అవకాశం ఉంటుందని చెప్పారు. ప్రైవేటు ఎలక్ట్రిషన్‌కి ఉపాధి కల్పించాలి. విధి నిర్వహణలో మృతి చెందిన ఎలక్ట్రిషన్‌కి నష్టపరిహారం చెల్లించేలా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని కోరినట్లు తెలిపారు. అలాగే ప్రైవేటు ఎలక్ట్రీషియన్‌కి ప్రభుత్వం నుండి సరైన గుర్తింపు ఇవ్వాలని కోరినట్లు తెలిపారు. ఈసందర్భంగా అసోసియేషన్ సభ్యుల సభ్యత్వముల, సభ్యత్వం రెన్యువల్ గురించి, అసోసియేషన్ ద్వారా ఎలక్ట్రికల్ వృత్తిపరమైన రేట్లు నిర్ణయించుట గురించి, సమగ్ర సర్వే యాత్ర 2 జమ ఖర్చుల గురించి, సమ్మేళన సమావేశాలపై సమీక్ష, జమ ఖర్చుల గురించి, సౌత్ ఇండియా ఎలక్ట్రికల్ ఫెడరేషన్ గురించి, అసోసియేషన్ ఆర్థిక కమిటీ ఏర్పాటు చేయుట గురించి, జిల్లాలోని మండల అసోసియేషన్ లతో సమావేశం ఏర్పాటు చేయుట గురించి, రాష్ట్ర కార్యవర్గంలో మార్పులు, చేర్పులు గురించి ముఖ్య ఎజెండాగా ఉందని తెలిపారు. ఈ సమావేశంలో అల్లూరి సీతారామరాజు జిల్లా ఉపాధ్యక్షులు వి.గోవింద్, కోశాధికారి ఎం స్వామి నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## వైసిపి పాలనకు చరమగీతం పాడాలి.. మళ్లీ చంద్రబాబు రావాలి..

### మాజీ మంత్రి మణికుమారి, ఉమ్మడి విశాఖ జిల్లా టిడిపి అధికార ప్రతినిధి కొట్టగుల్లి సుబ్బారావు



పాడేరు, ఫిబ్రవరి11,ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న నిరంకుశ పరిపాలన వలన అన్ని వర్గాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని రాబోయే ఎన్నికల్లో వైసీపీ ప్రభుత్వాన్ని ఎప్పుడు గద్దె దించడానికి ప్రజలు సంసిద్ధంగా ఉన్నారని ఉమ్మడి విశాఖ జిల్లా టీడీపీ అధికార ప్రతినిధి కొట్టగుల్లి సుబ్బారావు అన్నారు. మాజీ మంత్రిమణి కుమారి, ఉమ్మడి జిల్లా టిడిపి అధికార ప్రతినిధి కొట్టగుల్లి సుబ్బారావు ఆధ్వర్యంలో సీనియర్ నేతలతో అల్లూరి జిల్లా జి.మాడుగుల మండలం లోని వంజరి పంచాయితీ కృష్ణాపురం, గెమ్మెలి పంచాయితీ కేంద్రంలో బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మణికుమారి, ఉమ్మడి విశాఖ జిల్లా టిడిపి అధికార ప్రతినిధి కొట్టగుల్లి సుబ్బారావు మాట్లాడుతూ రాబోయేది మన ప్రభుత్వమే మీ కష్టాలు తీరుతాయని జగనాసుర పాలనను సాగనంపేందుకు అందరూ సంసిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. మన ప్రభుత్వంలో మారుమూల గ్రామాలకు సిసి ర్యాంపులు మంచినీటి సౌకర్యం నిరుద్యోగ భృతి చంద్రన్న పెళ్లికానుక, సంక్రాంతి కానుక, రంజాన్ తోఫా, క్రిస్మస్ కానుక, లాంటి ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు ఉండేవని ఈ ప్రభుత్వం వచ్చాక ఆ పథకాలకు పంగనామం పెట్టి బటన్ నొక్కుతూ గ్రామాలను, రాష్ట్రాన్ని సర్వనాశనం చేస్తున్నారని దుయ్యబట్టారు. గిరిజన ప్రాంతంలో గిరిజన చట్టాలపై ఏ ప్రజా ప్రతినిధి కూడా నోరు మెదపకుండా రాష్ట్ర ప్రభుత్వానికి తొత్తులుగా మారారని విమర్శించారు. చంద్రబాబు ముఖ్యమంత్రి ఆరు గ్యారెంటీ పథకాలకు షూరిటీ ఇస్తున్నారని తెలిపారు. ఈ ప్రభుత్వంలో చదువుకున్న యువతీ యువకులకు ఎలాంటి ఉద్యోగాలు తీయకపోవడంతో వేరే రాష్ట్రాలకు పోయి కూలి పనులు చేసుకుంటున్నారని, కొంతమంది తల్లిదండ్రులుకి భారంగా ఉండి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రాష్ట్ర ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేసిన 6,100 ఉపాధ్యాయుల పోస్టులకు రాష్ట్ర మొత్తం మీద ఐదు లక్షల మంది ఎదురుచూస్తూ మోసపోయారని రాష్ట్రంలో మెగా డీఎస్సీ కోసం ఎదురుచూస్తున్న అభ్యర్థులందరూ దగా డీఎస్సీ అని రోడ్లపైకి వచ్చి ధర్నాలు చేస్తున్నారని ,ఇది దుర్మార్గమని అన్నారు. గిరిజన ప్రాంతంలో జీఓ నెంబర్3 ని రద్దు చేయడం వల్ల ఎంతోమంది గిరిజనులకు తీవ్ర అన్యాయం జరిగిందని. దీనిపై మన గిరిజన ఎమ్మెల్యేలు, రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యులు ఏమి చేస్తున్నారని ప్రశ్నించారు. ఇందులో భాగంగా కృష్ణా పురం వైసీపీ వార్డు మెంబర్ తమర్భ రమేష్ తో పాటు మరికొందరు టిడిపిలో చేరారు. వీరికి పార్టీ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఉమ్మడి విశాఖ జిల్లా జడ్పి చైర్మన్ వంజంగి కాంతమ్మ, పాడేరు మాజీ ఎంపిపి బొర్రా విజయ రాణి, పాడేరు మాజీ సర్పంచ్ వర్తన పిన్నయ్య దొర, టీడీపీ సాంస్కృతిక విభాగం జిల్లా అధ్యక్షులు, జి.మాడుగుల మండలం మాజీ అధ్యక్షులు మత్స్యరాస మత్యరాజు, జి మాడుగుల మండల టిడిపి అధికార ప్రతినిధి దళాయి ఈశ్వరరావు, వంజరి మాజీ సర్పంచ్ టి.కనకాలమ్మ, సీనియర్ నాయకులు గంతన్న దొర, వంజరి రామ్మూర్తి నాయుడు, మాజీ వైస్ సర్పంచ్ రామ చంద్ర నాయుడు, మాజీ వైస్ ఎంపీపీ ఊర్మిల భర్త కొర్ర రాజబాబు, గెమ్మెలి మాజీ సర్పంచ్ గెమ్మెలి అప్పల నాయుడు, యూత్ లీడర్ లువ్వాబు బాబు రావు, ఉల్లి నాగేశ్వరరావు, గెమ్మెలి కృష్ణమూర్తి నాయుడు, సేవా మిత్ర జె.మోహన్ రావు, గొంది సత్య నారాయణ, మాజీ ఎంపీటీసీ సరస్వతి, వార్డు మెంబర్ మత్స్యమ్మ, జనసేన నాయకులు కిముడు కృష్ణ మూర్తి, గెమ్మెలి గోపాల్ నాయుడు, పంచాయితీల తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రైతు భరోసా కేంద్రంను ప్రారంభించిన ఎమ్మెల్యే



నర్సీపట్నం, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త

నర్సీపట్నం మండలం అమలాపురం గ్రామంలో ఆదివారం రైతు భరోసా కేంద్రాన్ని ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు సంబంధించిన అన్ని సేవలు ఈ కేంద్రాల్లో అందుబాటులో ఉంటాయన్నారు. రైతుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి సుర్ల రాజేశ్వరి, మండల పార్టీ అధ్యక్షులు సుర్ల సత్యనారాయణ, సర్పంచ్లు, నాయకులు పాల్గొన్నారు.

## గ్రంథాలయంలో చదవడం మాకిష్టం కార్యక్రమం



నర్సీపట్నం, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త

నర్సీపట్నం శాఖ గ్రంథాలయంలో చిల్డ్రన్స్ క్లబ్ కార్యక్రమంలో భాగంగా చదవడం మాకిష్టం అనే కార్యక్రమాన్ని ఆదివారం గ్రంథాలయాధికారి దమయంతి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పిల్లల చేత నీతి కథలు చదివించి వాటిలో నీతిని బోధించారు. అనంతరం ఇంగ్లీష్ గ్రామర్ను సచివాలయ ఉద్యోగి భవాని వివరించారు.

## దళిత హక్కుల పోరాట సమితి డైరీ ఆవిష్కరణ



నర్సీపట్నం, ఫిబ్రవరి 11,ప్రభాతవార్త

నర్సీపట్నంలో నవనిర్మాణ సమితి కార్యాలయంలో ఆదివారం దళిత హక్కుల పోరాట సమితి డైరీ ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో నర్సీపట్నం ఆర్టీసీ డిపో మేనేజర్ ధీరజ్, దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు జెవి.ప్రభాకర్ అనకాపల్లి జిల్లా డిహెచ్ పిఎస్ నాయకులు కలిసి ఈ డైరీని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి డిపో మేనేజర్ ధీరజ్ మాట్లాడుతూ అంబేద్కర్ గొప్ప ప్రపంచనాధావి అని కొనియాడారు. అంబేద్కర్ రాజ్యాంగం రాయకుండా ఉండుంటే ఈ దేశం మరోలా ఉండేదన్నారు. అంబేద్కర్ ఆశయ సాధనకు మీరంతా నడుం బిగించాలన్నారు. అంబేద్కర్ రచించిన అనేక పరిశోధన గ్రంథాలు ఈ ప్రపంచానికి ఈ ప్రపంచానికి ఎంతో ఉపయోగపడుతున్నా యన్నారు. అంబేద్కర్ భావజాలన్నీ ప్రచారం చేయడం ద్వారా చైతన్యం నింపాలని కోరారు. డిహెచ్ పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు జెవి.ప్రభాకర్ మాట్లాడుతూ మూడోసారి బిజెపి కేంద్రంలో అధికారంలోకి వస్తే రాజ్యాంగాన్ని పూర్తిగా తొలగిస్తుందన్నారు. అత్యాచార నిరోధక చట్టాన్ని నీరు కార్చే విధంగా చేశారని వాపోయారు. నరేంద్ర మోడీ రాజ్యాంగ స్ఫూర్తిని విధ్వంసం చేస్తూ అనగారిని కులాల పైన దాడులకు పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి జిల్లా గౌరవ అధ్యక్షులు డాక్టర్ డిసి హెచ్.రాజబాబు, జిల్లా కార్యదర్శి లోవ, ఉపాధ్యక్షులు కొండ్ర అప్పారావు, పాపారావు, బిఎస్పీ నాయకులు నాగరాజు, టిడిపి నాయకులు నేతలు నాగేశ్వరరావు, డిహెచ్ పిఎస్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బందుల సుబ్బలక్ష్మి, పెద్దాడ కృష్ణ పాల్గొన్నారు.

### 14వ అంతర్ జిల్లాల జూనియర్ వుమెన్ హాకీ పోటీలలో

## అనకాపల్లి జిల్లా జూనియర్ వుమెన్ హాకీ జట్టు విజయం



యలమంచిలి, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త

శ్రీకాకుళంలో జరుగుతున్న 14వ అంతర్ జిల్లాల జూనియర్ వుమెన్ హాకీ పోటీలలో అనకాపల్లి జిల్లా జూనియర్ వుమెన్ హాకీ జట్టు ఫైనల్స్‌లో సత్య సాయి జిల్లా జట్టుపై 2-0 గోల్స్ తేడాతో అఖండ విజయం సాధించింది. ఝాన్సి 1 కుసుమ 1 గోల్స్‌తో జిల్లా జట్టుకు అఖండ విజయం అందించారు. అసోసియేషన్ జిల్లా ఛైర్మన్ నాయుడు, వైస్ ఛైర్మన్ నరేశ్, రాజు, నవీ రాంబాబు, టీమ్ సెలక్టర్ రమేశ్ జిల్లా హాకీ అభిమానులు అభినందనలు తెలిపారు.

## రాజకీయ లబ్ధి కోసమే తప్పుడు వ్యాఖ్యలు

### షర్మిల వ్యాఖ్యలను ఖండించిన పాడేరు ఎమ్మెల్యే కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి



పాడేరు, ఫిబ్రవరి11, ప్రభాతవార్త

రాజకీయ లబ్ధి కోసమే షర్మిల చింతపల్లిలో ప్రభుత్వంపై తప్పుడు వ్యాఖ్యలు చేశారని పాడేరు శాసనసభ్యులు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి అన్నారు. చింతపల్లిలోని శనివారం అక్కడ జరిగిన రచ్చబండ కార్యక్రమంలో షర్మిల ప్రభుత్వంపై చేసిన వ్యాఖ్యలను భాగ్యలక్ష్మి ఖండించారు. పాడేరులోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆదివారం ఆమె విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో భాగ్యలక్ష్మి మాట్లాడుతూ రచ్చబండ కార్యక్రమంలో షర్మిల ఆడిన ప్రతి మాటా కాంగ్రెస్ ఇచ్చిన స్క్రిప్ట్ తప్ప ఇక్కడ పరిస్థితులపై అవగాహన లేదన్న విషయం స్పష్టంగా కనిపిస్తుందని భాగ్యలక్ష్మి ఎరోపించారు. బాక్సైట్ తవ్వకాల కోసమే భారీ ఎత్తున జాతీయ రహదారి నిర్మిస్తున్నారని షర్మిల చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా తప్పుబట్టారు. అభివృద్ధి చేయకుంటే అభివృద్ధిని పట్టించుకోలేదని అభివృద్ధి చేస్తే ఇలా తప్పుడు ఆరోపణలు చేసి ప్రజలను తప్పుదారి పట్టిస్తున్నారని ఆమె అన్నారు. వాస్తవానికి బాక్సైట్ తవ్వకాలకు సంబంధించిన జీవో 97ను జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన వెంటనే రద్దు చేశారని ఆ విషయం షర్మిలకి తెలియకపోవడం దురదృష్టకరమన్నారు. ఆదివాసీ దినోత్సవం రోజునే 2014లో ముఖ్యమంత్రి అయిన చంద్రబాబు నాయుడు చింతపల్లిలోని బాక్సైట్ తవ్వకాలకు జీఓను తీసుకువచ్చారని దానిని గిరిజన ప్రజలంతా వ్యతిరేకించడంతో జగన్మోహన్ రెడ్డి చింతపల్లి వచ్చినప్పుడు గిరిజనుల మనోభావాలకు అనుగుణంగా అధికారంలోకి వచ్చిన వెంటనే రద్దుచేసి ఆదివాసీల అండగా నిలిచిన దమ్మున్న నాయకుడు జగన్మోహన్ రెడ్డి అన్నారు. ఈ నాలుగేళ్ల 9 నెలల కాలంలో ఎన్నడూ చూడని విధంగా గిరిజన ప్రాంతంలో అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలు చేసిన విషయం షర్మిలకి తెలియకే రాజకీయ లబ్ధికోసం అవగాహన లేని వ్యాఖ్యలు చేశారని అన్నారు.

### కాంగ్రెస్ ఏనాడైనా ప్రజల కోసం పోరాటం చేసిందా?

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌ను కాంగ్రెస్ అన్యాయంగా విభజన చేసి ప్రత్యేక హెూదా, విశాఖ రైల్వే జోన్, ఉత్తరాంధ్రకు ప్రత్యేక ప్యాకేజీ త్వరతగతిన పోలవరం నిర్మాణం వంటి హామీలు ఇచ్చి అవి నెరవేర్చకుండా రాష్ట్రాన్ని అధోగతి పాలు చేసిన కాంగ్రెస్ వాటి సాధన కోసం ఏనాడైనా ఉద్యమం చేసిందా? అని భాగ్యలక్ష్మి ప్రశ్నించారు. ప్రత్యేక హెూదా గురించి రాహుల్ గాంధీ ఏనాడైనా కనీసం ప్రకటనైనా చేశారా? అని ఆమె నిలదీశారు. ప్రజల గురించి పట్టించుకోని కాంగ్రెస్ ఈ రోజు రాజకీయ లబ్ధి కోసం ఏదో చేయాలనే ఆలోచనతో అవగాహన లేని వ్యాఖ్యలు చేస్తే ప్రజలు క్షమించబోరన్నారు. అరకు పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని అల్లూరి జిల్లా, మన్యం పార్వతిపురం జిల్లాలో ఇదివరకు ఎన్నడూ లేని అభివృద్ధి ఈరోజు కనిపిస్తుందో లేదో చూడాలన్నారు. గతంలో పంచాయతీ కార్యాలయం కూడా లేని గ్రామాలకు ఈరోజు గ్రామ సచివాలయం, వైఎస్సార్ రైతు భరోసా కేంద్రాలు, వెల్ నెస్ సెంటర్లు, అవసరమున్నచోట పీహెచ్సీలు ఏర్పాటు చేసిన ఘనత జగన్మోహన్ రెడ్డి అన్నారు. షర్మిల రచ్చబండ నిర్వహించిన ఆ చింతపల్లిలో వంద పడకల ఆసుపత్రి ఇచ్చినటువంటి ఘనత జగన్ ది అన్నారు. వంద పడక హాస్పిటల్‌కి రూ.35 కోట్లతో ప్రస్తుతం నిర్మాణ పనులు జరుగుతున్నాయని ఇవన్నీ అభివృద్ధి కాదా? అని ఆమె అన్నారు. ఆదివాసీయులు ఎదుర్కొంటున్న ప్రధాన వైద్య సమస్య డోలీ మోతలు మళ్లీ కనిపించకూడదన్న ఉద్దేశంతో శాశ్వత ప్రాతిపదికన రూ.500 కోట్లతో పాడేరులో మెడికల్ కళాశాల నిర్మాణం అత్యంత వేగవంతంగా జరుగుతుందని ఇది చరిత్రలో ఎప్పుడూ చూడనటువంటిదని ఆమె అన్నారు.

### కనీస అవగాహన లేదు....

నాయకుల ఎవరైనా ఒక ప్రాంతాన్ని పర్యటిస్తున్నప్పుడు ఆ ప్రాంతంలో సమస్యలు ఆ ప్రాంత పరిస్థితులపై అవగాహన చేసుకుని తాము అధికారంలోకి వస్తే ఆ ప్రాంత ప్రజలకు ఏ తరహా పాలన అందించబోతున్నాం ఏ హామీలు నెరవేర్చబోతున్నాం అనే విషయాలను తెలియజేసే వారికి ధైర్యం చెప్పాల్సింది పోయి షర్మిలకి కనీసం అవగాహన లేకుండా మాట్లాడారన్నారు. జీవో నెంబర్.3 రద్దు అయింది కాబట్టే దాని పునరుద్ధరణ కోసం వైఎస్ఆర్ కాంగ్రెస్ ప్రభుత్వం పోరాటం చేస్తుందన్నారు. ఆ విషయం అవగాహన లేకుండా షర్మిల మాట్లాడారన్నారు. దాన్ని రద్దు చేసింది సుప్రీం కోర్టు అని దానిపై ఫైట్ చేస్తూ రివ్యూ పిటిషన్ వేసిన ప్రభుత్వం తమదన్నారు. గిరిజన ప్రాంత ఉద్యోగాలు గిరిజనులకే దక్కాలని తాము ఎప్పటి నుంచో పోరాటం చేస్తున్నామన్నారు. జీవో నెంబరు.3 విషయంలో రివ్యూ పిటిషన్ వేసి గిరిజనులకు అండగా నిలబడ్డ నాయకుడు జగన్మోహన్ రెడ్డి అని అన్నారు. లబ్ధిదారుడికి నేరుగా రూపాయి అవినీతి లేకుండా సంక్షేమ పథకాల రూపంలో ఆర్థిక సహకారం అందుతున్న విషయాన్ని ఎందుకు గుర్తించలేక పోతున్నారన్నారు. పార్లమెంట్ తలుపులు మూసి రాష్ట్రాన్ని విభజించి ఆంధ్రప్రదేశ్ కు అన్యాయం చేసిన కాంగ్రెస్ ఈరోజు ప్రభుత్వంపై తప్పుడు వ్యాఖ్యలు చేస్తుదా? అంటూ ఆమె మండిపడ్డారు. రాబోయే 2024 సార్వత్రిక ఎన్నికల్లో రాష్ట్రం అంతా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అత్యధిక మెజార్టీతో విజయం సాధిస్తుందని అన్ని స్థానాలను కైవసం చేసుకోబోతుందని ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి ధీమా వ్యక్తం చేశారు.

## పేట పట్టణంలో డ్రైనేజీ వ్యవస్థ ప్రక్షాళనకు పెద్దపీట

### ఎంపీపీ ఇసరపు పార్వతి తాతారావు -రూ.26 లక్షలతో డ్రైనేజీ నిర్మాణం పనులకు శ్రీకారం



పాయకరావుపేట, ఫిబ్రవరి 11,ప్రభాతవార్త

మండల కేంద్రం పాయకరావుపేట పట్టణంలో డ్రైనేజీ వ్యవస్థ ప్రక్షాళనకు పెద్దపీట వేస్తున్నట్లు ఎంపీపీ ఇసరపు పార్వతి తాతారావు తెలిపారు. పట్టణంలోని జగతా శేషయ్య నగర్ రోడ్డులో సుమారు రూ.26 లక్షల మండల పరిషత్ నిధులతో కిలోమీటర్ పొడవు గల డ్రైనేజ్ నిర్మాణ పనులకు ఆదివారం ఆయన శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిలుగా ఎంపీపీ ఇసరపు పార్వతి తాతారావు, సర్పంచ్ గారా ఉషశ్రీ ప్రసాద్, వైసిపి జిల్లా ప్రచార కమిటీ విభాగం అధ్యక్షులు దగ్గుపల్లి సాయిబాబా, ఉపసర్పంచ్ జగతా భవాని శ్రీనివాస్, ఎంపీటీసీ గుల్లా దివ్య నాగరాజు, వార్డు సభ్యులు పిరాది రాజు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

## నేటి యువతకు మార్గ నిర్ధేశం రఘువీర రెడ్డి : నక్క వెంకన్న



ఎటపాక, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త

నేటి యువతకు మార్గ నిర్దేశం రఘువీర రెడ్డి అని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నక్క వెంకన్న అన్నారు. కాంగ్రెస్ మాజీ మంత్రి డాక్టర్ రఘువీరా రెడ్డికి జన్మ దినోత్సవ శుభోదయం తెలియపరుస్తూ ముందుగా ఎటపాకలో పలు సామాజిక కార్యక్రమాలు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ రఘువీరా రెడ్డికి నవోదయం వెలుగు అంటే చీకటిని పారద్రోలే సూర్యుడు గుర్తుకొస్తాడు. చదువు అంటే అజ్ఞాన అంధకారాన్ని పారద్రోలే గురువు మన మదిలో మెదులుతు ఉంటారని అన్నారు. రాజకీయమంటే రఘువీరా రెడ్డి కనిపిస్తారని వారి జన్మదినం కుటుంబ సభ్యుల పర్వదినం అని కష్టేఫలి అన్న సూక్తిని అక్షరాల నిజం చేసి ఉన్నత శిఖరాలు అందుకొని అందరికీ మార్గదర్శిగా నిలిచిన మీ అడుగుజాడే నేటి యువతకు మార్గ నిర్దేశం అని అన్నారు. కాంగ్రెస్ కార్యకర్తల గర్వదినం తారలే మీకు అక్షింతలై తల్లి దీవెనలే మీకు హారతులై నిండూ నూరేళ్లు ఇటువంటి పుట్టిన రోజులు జరుపుకోవాలి కోరారు.

## ఘనంగా దుర్గమ్మ ఆలయ వార్షికోత్సవం : ఎమ్మెల్యే జోగులను సత్కరించిన వైకాపా కార్యకర్తలు





నక్కపల్లి, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త

మండలంలోని చందనాడ దుర్గమ్మ వారి ఆలయ వార్షికోత్సవం ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఉదయం నుంచి భక్తులు పెద్ద ఎత్తున అమ్మవారిని దర్శించుకుని మొక్కుబడులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా అమ్మవారిని రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ వీసం రామకృష్ణ ఆధ్వర్యంలో రాజం శాసనసభ్యులు ప్రస్తుత పాయకరావుపేట నియోజకవర్గపు వైకాపా సమన్వయకర్త కంబాల జోగులు దర్శించుకున్నారు. ఎంపీటీసీ సభ్యులు గంటా తిరుపతిరావు, సర్పంచ్ తల్లా భార్గవ్, రోహిణి, వైకాపా నాయకులు తల్లా అప్పలస్వామిల ఆధ్వర్యంలో స్వాగతం పలికారు. ప్రత్యేక పూజలు అనంతరం జోగులను రామకృష్ణ, జడ్పిటిసి గోసల కాసులమ్మ, మండల పరిషత్ కో -ఆప్షన్ లోడగల చంద్రావుల చేతుల మీదుగా సత్కరించారు.

## రావణాపల్లిలో రామాలయ వార్షికోత్సవం



గొలుగొండ, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త

గొలుగొండ మండలం గ్రామంలో రామాలయం మూడవ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. గ్రామంలో మూడేళ్ల క్రితం ప్రధాన రహదారికి ఆనుకొని నూతన రామాలయం ప్రారంభించారు. ప్రతి ఏడాది నవమికి రాముల వారి కళ్యాణంతో పాటు ఆలయ ప్రారంభ రోజున కూడా వార్షికోత్సంగా నిర్వహిస్తూ వస్తున్నారు. ఈ క్రమంలోనే ఆదివారం రామాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. సర్పంచ్ కొల్లు రమణమ్మ,మాజీ సర్పంచ్ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ కొల్లు సత్యనారాయణ ఆధ్వర్యంలో ఆలయ వార్షికోత్సవం వార్షికోత్సవం నిర్వహణ కు ఘనంగా ఏర్పాటు చేశారు. అలాగే ప్రతి ఇంటి నుంచి దంపతులుగా హాజరై వార్షికోత్సవంలో దంపతులుగా రాములవారికి పూజలు అందించారు. ప్రతి ఒక్కరు రాములవారికి సీతమ్మవారికి కానుకలు సమర్పించి ప్రతి ఏడాది ఇదే విధంగా వార్షికోత్సవం నిర్వహించేలా ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు మహిళలు, యువతీ యువకులు పాల్గొన్నారు.

## అనితమ్మకు ఆ పల్లె స్వాగతం పలికింది..

### అడుగడుగునా నీరాజనాలు.. మీ బిడ్డను వచ్చాను అంటూ..
### అవ్వ, తాతలను పలకరిస్తూ ముందుకు సాగారు...





నక్కపల్లి, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త

పల్లె పలకరింపు కార్యక్రమంలో భాగంగా టిడిపి రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు, పాయకరావుపేట నియోజకవర్గం టిడిపి సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే, పొలిట్ బ్యూరో సభ్యురాలు వంగలపూడి అనిత ఎస్.రాయవరం మండలం ఎస్.రాయవరం గ్రామంలో మీ బిడ్డ అనిత వచ్చింది. అంటూ అవ్వ తాతలను పలకరిస్తూ ముందుకు సాగింది. పెద్ద ఎత్తున మహిళలు అనిత వెంట నడిచి బాబు ష్యూరిటీ- భవిష్యత్ గ్యారెంటీ అనే కార్యక్రమంలో భాగంగా టిడిపి భవిష్యత్తులో ఏ విధమైన కార్యక్రమాలు చేయబోతుందంటూ వృద్ధులు మొదలుకొని యువకుల వరకు ప్రతి ఇంటి తలుపు తట్టి అనితమ్మ వివరిస్తూ ముందుకు సాగారు. 2024 సంవత్సరంలో అందరి ఆశీర్వాదంతో తన ఎమ్మెల్యేగా మీకు సేవ చేసుకునేందుకు మరోసారి అవకాశం కల్పించాలని రాష్ట్రంలో ముఖ్యమంత్రిగా చంద్రబాబును చూసేటట్లు ఆశీర్వదించాలని ప్రతి ఒక్కరికి వివరించారు. మాజీ మండల పరిషత్ అధ్యక్షులు కంచుల వెంకటేశ్వరరావు, మండల పార్టీ అధ్యక్షులు అమల కంటి అఖండం నాయకత్వంలో పార్టీ నాయకులు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనితమ్మ మా తల్లి అంటూ నీకు మా ఆశీస్సులు ఉంటాయని నువ్వు ముందుకు నడవాలమ్మా.. నువ్వు ఎప్పుడు వస్తావు అని ఎదురు చూస్తున్నాం అని మహిళలు, వృద్ధులు అనితమ్మను పలకరించిన తీరు ఎంతో సంతోషం నింపిందంటూ అనిత అన్నారు. మండల మహిళా అధ్యక్షురాలు లక్ష్మి, రాష్ట్ర నాయకులు గుర్రంరామకృష్ణ, టిడిపి నాయకులు ఉన్నారు.

## మత్స్యకారులకు రాజకీయ గుర్తింపు కల్పించండి

### లేకపోతే ఓటమి తప్పదు : రాష్ట్ర అధ్యక్షులు కంబాల



నక్కపల్లి, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త

రానున్న ఎన్నికల్లో మత్స్యకారులకు అసెంబ్లీ పార్లమెంట్ ఎన్నికల్లో రాజకీయంగా గుర్తింపు కేటాయించక పోతే ఓడించడానికి సిద్ధంగా ఉన్నామని ఆంధ్ర జేపీసీ రాష్ట్ర అధ్యక్షులు కంబాల అమ్మోరయ్య హెచ్చరించారు. ఆదివారం స్థానిక నూకాలమ్మ గుడి వద్ద విలేకరులతో మాట్లాడుతూ 2024 పార్లమెంటు అసెంబ్లీ ఎన్నికల్లో మత్స్యకారులకు రాజకీయ గుర్తింపు ఇవ్వలేని ఆ పార్టీలను ఆయా నియోజకవర్గాలలో ఓడిస్తామని, అందుకు సిద్ధంగా ఉన్నామని అన్నారు. ఆంధ్రప్రదేశ్ ఉన్న 30 లక్షల మంది మత్స్యకారులు అందరి తరఫున ఈ హెచ్చరిక చేస్తున్నామన్నారు. గుర్తించని ఎడల ఆయా రాజకీయ పార్టీలు 2024 ఎన్నికలలో తగిన మూల్యం తప్పదన్నారు.

**మత్స్యకారులలో జనాభా ప్రాతిపదికన....**

ఆయా పార్టీలు వాడబలజ, మత్స్యకారులకు 12 అసెంబ్లీ స్థానాలు, రెండుపార్లమెంటు స్థానాలు, నాలుగు ఎమ్మెల్సీ స్థానాలు, ఒకటిరాజ్యసభ కేటాయించాలని, ఆ విధంగా ఎవరైతే కేటాయిస్తారో వారికి ఆంధ్ర జేపీసీ తరఫున పనిచేస్తామని అన్నారు. వీటితోపాటు అధికారంకు వచ్చే రాజకీయ పార్టీలు జిల్లా పరిషత్ చైర్మన్, తిరుమల తిరుపతి దేవస్థానం చైర్మన్ పదవులు కూడా అధిక ప్రాధాన్యత కల్పించాలని డిమాండ్ చేశారు. ఇది ఇలా ఉండగా టెలికాం, సాంస్కృతిక, దేవాదాయ, బ్యాంకింగ్, గృహ నిర్మాణం, మెడలను శాఖలో నామినేటెడ్ పోస్టులు అన్ని రాజకీయ పార్టీలు కేటాయించాలన్నారు. ప్రధానంగా మత్స్యకారుల చిరకాల కోరిక ఎస్టీ జాబితాలో చేర్చుతామని అనేది స్పష్టత ఇవ్వాలని కోరారు. మత్స్యకార జీవితాలు నాశనం చేసే జీవో నెం.217 రద్దు చేయాలి డిమాండ్ చేశారు. కోస్తా తీర ప్రాంతంలో ఉన్న మత్స్యకార గ్రామాలను కలుపు కోరలు నుండి రక్షించాలి కోరారు. ఈ సమావేశంలో జే.ఏ.సి., ఉత్తరాంధ్ర ఇన్‌చార్జ్ ఉమ్మడి సంజీవరావు మాట్లాడుతూ అలాంటి రాజకీయ పార్టీలను గ్రామాలకు రానివ్వం తిరగనివ్వం ఓట్లు వెయ్యము అని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి జిల్లా అర్జల్లి అప్పలరాజు మాట్లాడుతూ మత్స్యకారులకు రాజకీయ గుర్తింపు ఇవ్వాలని. అధిక సీట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. చోడిపల్లి వెంకటేష్ మాట్లాడుతూ మత్స్యకారులకు న్యాయం చేయాలని ఎస్టీ జాబితాలో చేర్చాలని, కోస్తా తీర ప్రాంతంలో కాలుష్య ఫ్యాక్టరీలను నిషేధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, కార్యదర్శులు, జిల్లా అధ్యక్షులు, మండలాల అధ్యక్షులు, కార్యదర్శులు, జే.ఏ.సి. సభ్యులు పాల్గొన్నారు.

## చిరును కలిసిన మీగడ



నక్కపల్లి, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త

మెగాస్టార్, మాజీ కేంద్రమంత్రి కొణిదల చిరంజీవిని హైదరాబాద్లో జరిగిన ఒక అభినందన కార్యక్రమంలో ఉత్తరాంధ్ర మెగా ఫ్యామిలీ సభ్యులు, పాయకరావుపేట నియోజకవర్గం చిరంజీవి ఫ్యాన్స్ నాయకులు మీగడ సత్యనారాయణమూర్తి కలిశారు. చిరంజీవికి పద్మభూషణ్ వచ్చిన సందర్భంగా చిరంజీవి అభిమానులు శుభాకాంక్షలు తెలిపే కార్యక్రమంలో భాగంగా సత్యనారాయణమూర్తి కలసి శుభాకాంక్షలు తెలిపారు.


## భూసేకరణ చట్టం అమలు చేయాలి -లేకపోతే అడ్డుకుంటాం : మత్స్యకారులు డిమాండ్



నక్కపల్లి, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త

వైజాగ్ చెన్నై ఇండస్ట్రియల్ కారిడార్ విషయంలో 2013 భూ సేకర చట్టం ప్రకారం అమలు చేయకపోతే మండలం లోని రాజయ్యపేట గ్రామంతో పాటు చుట్టుపక్కల గ్రామాల ప్రజల మద్దతుతో భారీ ఎత్తులో ఉద్యమం చేపడతామని హెచ్చరించారు ఆదివారం రాజయ్యపేటలో గ్రామంలో మత్స్యకారులు సమావేశం భవిష్యత్తు కార్యాచరణపై చర్చించారు. పరిశ్రమలు నెలకొల్పితే ప్రతి ఇంటికి హెల్త్ ఇన్సూరెన్స్ కార్డు మంజూరు, ఆధార్ కార్డులో 18సం.లు నిండిన ప్రతి మనిషికి 15 లక్షలు ప్యాకేజి ఇవ్వాలి, ఇంటికొక ఉద్యోగం ఇవ్వాలని వేటలు చేసే చేసుకోవడానికి ఒక జెట్టి ఏర్పాటు, ఉప్పుటేరుకు ప్యాకేజీ ఇవ్వాలని సర్వేనెంబర్ 289 నుండి 311 సర్వే నెంబర్ వరకు సుమారు 250 ఎకరాలు ఇనుకభద్రులుగా ప్రభుత్వం గుర్తించింది. మా గ్రామస్తులు గత 30సంవత్సరాల నుండి సాగులో ఉన్నాము. కావున 250 ఎకరాలకు డబ్బులు వెంటనే వేయాలి. మా గ్రామం నాకు సంబంధించిన భూమి దేవుడు మాన్యం 19 ఎకరాలు, నూకాలమ్మ భూముల 17 ఎకరాలకు కూడా డబ్బులు వెంటనే వేయాలి, మేము చెప్పిన హామీలే ఏమి చేయకపోయినా భారీ ఎత్తులో మేము చేసే పెదకాపు ఉద్యమం ఆపేది లేదు ఈ ఉద్యమం తీవ్రంగా చేస్తారు. ఈ సమావేశంలో నిర్ణయించుకోవడం మత్స్యకారులు తెలిపారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి సభ్యులు ఎం.అప్పలరాజు ఎం.రాజేష్, రాజయ్యపేట గ్రామ పూజారులు. పిక్కి నాగరాజు, పిక్కి దేవుడు. పిక్కి తాతలు, జాతీయ మత్స్యకార సంఘం నక్కపల్లి మండల అధ్యక్షులు వాసుపల్లి శీను, ఉప్పుటేరు వైస్ ప్రెసిడెంట్ కొండలరావు, మాజీ వైస్ ప్రెసిడెంట్ సిరిపల్లి అప్పలరాజు తేప్పల సంఘం ప్రెసిడెంట్ గోశాల స్వామి, మైలపల్లి మహేష్, చేపల సోమేష్, మైలపల్లి నల్ల, కారే బూలకు, కారే తాతాజీ, జాతీయ మత్స్యకార సంఘం రాజయ్యపేట గ్రామ శాఖ అధ్యక్షుడు మైలపల్లి ప్రసాద్, దైలపల్లి సూరిబాబు, దైలపల్లి ముత్యాలు, పిక్కి కన్నలు తదితరులు పాల్గొన్నారు.


## ఉచిత విద్యుత్ సర్వీసులను పరిశీలించిన విద్యుత్ శాఖ సూపరిండెంట్ ఇంజనీర్



చింతపల్లి /గూడెంకొత్తవీధి, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త

మండలంలో కొమ్మంగి పంచాయితీ మూలగరువు గ్రామంలో పివిటిజిలకు అందిస్తున్న విద్యుత్ సర్వీసులను విశాఖపట్నం ఏపి ఈపీడీసీఎల్ సూపరింటెండెంట్ ఇంజనీర్ ఎల్.మహేంద్ర నాధ్ పరిశీలించారు. పివిటిజీలు విద్యుత్‌శాఖ కల్పిస్తున్న ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆయనన్నారు. విద్యుత్ వినియోగదారులు సకాలంలో బిల్లులు చెల్లించి శాఖ అభివృద్ధికి సహకరించాలని కోరారు. చింతపల్లి ఏఈ ప్రభాకరరావు, లైన్ ఇన్స్‌పెక్టర్ గంగరాజు పాల్గొన్నారు.

## సిహెచ్ నాగాపురం రామాలయ పునర్నిర్మాణ పనులు



గొలుగొండ, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త

మండలంలోని సిహెచ్ నాగాపురంలో ఉన్న రామాలయం పునర్నిర్మాణ పనులు ఆదివారం ప్రారంభమయ్యాయి. సర్పంచ్ యలమంచిలి రఘురామ చంద్రరావు ఆధ్వర్యంలో పాత ఆలయం తొలగింపు పనులు ప్రారంభించారు. పాత ఆలయం ఉన్నచోటే రూ.20 లక్షలు పైబడి అంచనా ఖర్చుతో నూతన హంగులతో కొత్త దేవాలయం పునర్నిర్మాణానికి గ్రామస్తులంతా పూనుకున్నారు. ఈ ఇందులో భాగంగా ఆదివారం ఉదయం 8.42 గం.కు పనులకు శ్రీకారం చుట్టారు. సర్పంచ్ యలమంచిలి రఘురామ చంద్రరావు మాట్లాడుతూ పాత ఆలయం శిథిలావస్థకు చేరుకోవడంతో తిరుమల తిరుపతి దేవస్థానం వారికి దరఖాస్తు చేసుకున్నామన్నారు. నూతన ఆలయ నిర్మాణానికి రూ.10 లక్షలు మంజూరు చేసినట్టు తెలిపారు. దాతల నుంచి కూడా విరాళాలు సేకరిస్తున్నామని, ఎవరికి తోచిన సాయం వారు ముందుకు వచ్చారని అన్నారు. 9492339941 నెంబర్లో సంప్రదించాలని కోరారు. అప్పన రమణ, అప్పన దివాణం, లంక అప్పారావు, గంట్ల బుచ్చిబాబు, లంక లోవనారాయణ, వాసం లోవ, గొంతిన సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

## ఘంటసాల వెంకటేశ్వరరావు గానామృతం ప్రజల్లో బ్రతికే ఉంది..



యలమంచిలి, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త

అమర గాయకుడు ఘంటసాల వెంకటేశ్వర రావు మృతి చెంది సంవత్సరాలు గడుస్తున్నా తన గానామృతం ప్రజల్లో బ్రతికే ఉందని తనను అనుసరిస్తూ ఎంతోమంది గాయకులకు స్థిరపడ్డారని మాజీ ఎంపీ సీనియర్ తెలుగుదేశం నాయకులు పప్పల చలపతి రావు ఎంపీపీ బోదు గోవింద్, మున్సిపల్ చైర్‌పర్సన్ పిల్లా రామకుమారి అన్నారు. ఆదివారం యలమంచిలి పట్టణంలో ఘంటసాల కళామందిర్ వద్ద ఏర్పాటుచేసిన ఘంటసాల వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్న రమాకుమారి మాట్లాడుతూ దేశంలోనే అమర గాయకుడిగా వెలుగొంది ఘనత ఘంటసాలకు దక్కిందని ఆయనకు స్ఫూర్తిగా యలమంచిలి పట్టణంలో ఘంటసాల అసోసియేషన్ వారు జన్మదినాన్ని వర్ధంతిని జరుపుతూ సమాజంలో ఉన్న గాయనీ గాయకులకు పోటీలు నిర్వహించి వారి ప్రతిభను బయటకు తీస్తు ప్రోత్సాహ కాలు అందిస్తున్నందుకు అసోసియేషన్ వాళ్ళని అభినందించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు ఆడారి పూరి జగన్నాథం, నిర్వాహకులు మత్తుర్తి రామారావు, వనం నాగు, ఎలిసెట్టి రామారావు, ప్రోత్సాహకులు చార్టెడ్ అకౌంటెంట్ బండారు బంగారు శెట్టి, కో-ఆపరేటివ్ బ్యాంక్ అధ్యక్షులు మల్ల కొండ బాబు, పాల్గొని గాయకులకు బహుమతి ప్రధానం చేశారు.

## జీకేవీధి పలు గ్రామాలలో పర్యటించిన టిడిపి నాయకులు

### తెదేపా ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా సాగుదాం : విశాఖ ఉమ్మడి జిల్లా అధికార ప్రతినిధి కొట్టగుళ్లి సుబ్బారావు



గూడెంకొత్తవీధి ఫిబ్రవరి 11, ప్రభాతవార్త

ఆంధ్ర రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ గెలుపే లక్ష్యంగా చంద్రబాబు నాయుడు ఆశయ సాధనకు అందరూ కలిసికట్టుగా ముందుకు సాగాలని విశాఖ ఉమ్మడి జిల్లా అధికార ప్రతినిధి కొట్టగుళ్లి సుబ్బారావు అన్నారు. ఆదివారం జీకేవీధి మండలంలో సంకాడ, లక్కవరపుపేట పంచాయితీలలో ఆయన విస్తృతం గా పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ గత నియోజకవర్గమైన చింతపల్లి పరిధిలో గతంలో తెలుగుదేశం పార్టీకి విధేయులుగా ఉండి పార్టీ బలోపేతానికి కృషిచేసిన సీని యర్ నాయకులను పట్టించుకునే నాధులే కరువయ్యారని అందరిని సమన్వయం చేసుకొని ముందుకు సాగాల్సిన అవసరం ఉందని అన్నారు. కొంత మంది సీనియర్ నాయకులను కలిసి పార్టీ ఎప్పుడూ తమకు అండగా ఉంటుందని భరోసానిచ్చారు. చంద్రబాబు నాయుడు ఆశయాలను కొనసాగించి గెలుపే లక్ష్యంగా పనిచేయాలని పార్టీ శ్రేణులకు సూచించారు. ఇటీవల అకాల మరణం చెందిన టిడిపి సీనియర్ నాయకులకు సంతాపం తెలియజేస్తూ కుటుంబానికి ఆర్థిక సాహాయం అందజేశారు. అధికారంలోకి వచ్చిన వెంటనే తమకు చంద్రన్న బీమా రూపంలో ఆర్థిక భరోసాను కల్పిస్తామని ధైర్యాన్నిచారు. ఎటువంటి భేదాభిప్రాయాలు లేకుండా కలిసికట్టుగా పార్టీ బలోపేతానికి కృషి చేయాలని కోరారు. మాజీ జిల్లా కార్యదర్శి ముక్కలి మహేష్, సంకాడ మాజీ ఎంపిటిసి మొట్టడం లక్ష్మణరావు, మామిడి బాలయ్య, కొర్ర రాంబాబు, మొట్టడం రామకృష్ణ, దేవరపల్లి సర్పంచ్ బుజ్జిబాబు, కంకిపాటి వీరన్నపడాల్, పోతు రాజు రాంబాబు, మామిడి అప్పారావు, గడుతూరి నాగరాజు, టిఎన్ఎస్ఎఫ్ నాయకులు పాల్గొన్నారు.

## నారా లోకేష్ యువగళం విజయోత్సవ కప్‌ను ఆవిష్కరించిన ప్రగడ



మునగపాక, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త

మండలంలో నాగులాపల్లి గ్రామంలో మాజీ ఎంపీ పెతకంశెట్టి అప్పలనరసింహం 88వ జయంతి సందర్భంగా మునగపాక మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు దొడ్డి శ్రీనివాస రావు అధ్యక్షతన నిర్వహిస్తున్న నారా లోకేష్ యువగళం విజయోత్సవ కప్‌ను యలమంచిలి నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జ్ ప్రగడ నాగేశ్వరరావు చేతులు మీదగా నాయకులు, అభిమానులు, క్రీడాకారుల సమక్షంలో ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రగడ నాగేశ్వరరావు మాట్లాడుతూ నాగులపల్లి ప్రాంత వాస్తవ్యుడైన మాజీ పార్లమెంటు సభ్యులైన పెతకం శెట్టి అప్పల నరసింహం జయంతి తన పుట్టిన స్వగ్రామంలో నిర్వహించటం ఎంతో సంతోషదాయకమైన విషయమని, ఈ కార్యక్రమాన్ని మండల పార్టీ అధ్యక్షులు దొడ్డి శ్రీనివాసరావు పార్టీ పరంగా నిర్వహించడం ఆయన జయంతికి నిజమైన ఘన నివాళులని అలాంటి క్రీడా కార్యక్రమంలో నేను సైతం పాల్గొని అప్పల నరసింహం జయంతికి ఘనమైన తోడ్పాటు ఇస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా తెలుగు యువత అధికార ప్రతినిధి మళ్ల రాజేష్, మండల ఐటీడీపి ఇంచార్జ్ శరగడం యోగి నాగేశ్వరరావు, తోటాడ గ్రామ శాఖ సెక్రెటరీ పోలమరశెట్టి మురళి, నాగులపల్లి పంచాయితీ ఉప సర్పంచ్ గోసాల గోవింద్, గ్రామ శాఖ అధ్యక్ష కార్యదర్శులు పోలమరశెట్టి నాగు, మళ్ల అప్పలనాయుడు సీనియర్ టిడిపి నాయకులు పెతకంశెట్టి రాజు నాయుడు, భీమిశెట్టి సత్యనారాయణ, పంచాయితీ వార్డు నెంబర్లు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## సార్వత్రిక ఎన్నికలలో కళింగ వాడి వేడి వినిపించాలి

### జిల్లాలో ఓట్లు ఉన్నా లేకపోయినా ప్రతి ఒక్కరు భాగస్వాములు అవ్వాలి -దేశంలోని జాతి విలువలను గుర్తింపు తీసుకొచ్చి స్వర్గీయ బొడ్డేపల్లి వారసులం -రాజ్యాధికారంతోనే జాతిని కాపాడుకుందాం -పార్టీలకతీతంగా వ్యక్తిని కాదు కళింగ జాతిని చూసి ఓటు వేయండి -స్వర్గీయ బొడ్డేపల్లి ఆశీస్సులతోని మళ్లీ పార్లమెంట్‌కి పోటీ చేస్తున్నాం -జిల్లాలో జాతి ఉనికిని కాపాడుకోవాల్సిన అవసరం ఆసన్నమైంది -విశాఖ కళింగ సంఘం ఆత్మీయ సమావేశంలో కళింగ కార్పొరేషన్ చైర్మన్, శ్రీకాకుళం పార్లమెంటరీ అభ్యర్థి పేరాడ తిలక్




మాధవధార, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త

రానున్న 2024 సార్వత్రిక ఎన్నికల్లో శ్రీకాకుళం జిల్లా నుండి పార్లమెంటు, అసెంబ్లీ స్థానాలకు కళింగ సామాజిక వర్గం నుండి ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రతి ఒక్కరికి కళింగ కుల సభ్యులు అందరూ పార్టీలకు అతీతంగా ప్రత్యక్షంగానో పరోక్షంగానో మద్దతు తెలియజేయాలని కళింగ కార్పొరేషన్ చైర్మన్, శ్రీకాకుళం పార్లమెంటరీ అభ్యర్థి పేరాడ తిలక్ పిలుపునిచ్చారు. ఖారవేల ఎడ్యుకేషనల్, కల్చరల్ అండ్ సోషల్ వెల్ఫేర్ అసోసియేషన్ (విశాఖ పట్నం జిల్లా కళింగ సంఘం) ఏర్పాటు చేసిన కళింగ కుటుంబ సభ్యుల ఆత్మీయ కలయిక సమావేశాన్ని గ్రేటర్ విశాఖ 51వ వార్డు మాధవధార ఉడా కాలనీలో నిర్వహించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన పేరాడ తిలక్ మాట్లాడుతూ రానున్న ఎన్నికలు మునుపటి కంటే ప్రతిష్టాత్మకమైనవిగా ఈ ఎన్నికల్లో శ్రీకాకుళం జిల్లాలోని కళింగజాతి ఉనికిని కాపాడుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని అన్నారు. విశాఖపట్నంలో స్థిరపడ్డ ప్రతి ఒక్క కుటుంబ సభ్యుడు ఈ ఎన్నికల్లో ఓట్లు ఉన్నా లేకపోయినా కళింగ సమాజ వర్గానికి చెందిన అభ్యర్థులకు మద్దతు తెలపాలని కోరారు. కళింగ జాతి అభివృద్ధిని, జాతి పురోగతిని సాధించాలంటే తమ చేతిలో రాజ్యాధికారం ఉండాలని తెలిపారు. విశాఖపట్నం జిల్లా కళింగ సంఘం అధ్యక్షుడు పేడాడ నర్సింగరావు మాట్లాడుతూ గల్లి నుండి ఢిల్లీ వరకు ఢిల్లీ నుండి ప్రపంచ దేశాలలో ఎక్కడ చూసినా కళింగ వారసత్వం ఉంటుందని ఈ తరుణంలో మన జాతి ఉనుకుని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్క పౌరుడిపై ఉందని అన్నారు. ఉత్తరాంధ్ర జిల్లాల్లో విశాఖపట్నం సెంటర్ ఆఫ్ పాయింట్‌గా ఉందని వేరే వేరే ప్రాంతాల నుండి వచ్చిన యువత చదువుకునేందుకు, నిరుద్యోగులకు స్కిల్ డెవలప్మెంట్లో మెలకువలు నేర్చుకునేందుకు వసతి కల్పించాలనే ఉద్దేశంతో అడుగులు ముందుకు వేస్తున్నామని అన్నారు.మీ అందరి సహాయ సహకారాలతో రానున్న రోజుల్లో ఈ ప్రయత్నాలు సాధించేందుకు కృషి చేస్తామని ఎన్నికల సమీపిస్తున్న తరుణంలో ఎవరికి వారు స్వచ్ఛందంగా పార్టీలకు అతీతంగా కులానికి చెందిన సభ్యులకు మద్దతు తెలియజేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో 50వ వార్డ్ కార్పొరేటర్ వావిలపల్లి ప్రసాద్, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర నాయకుడు, సనపల చంద్రమౌళి,కళింగ కార్పొరేషన్ డైరెక్టర్లు పైడి శ్రీనివాసరావు, బెందాళం పద్మావతి, గౌరవనీయ ప్రెసిడెంట్ మొదలవలస వెంకట రమణ, ప్రధాన కార్యదర్శి పొందూరు సూర్యనారాయణ, కార్యనిర్వాహక కార్యదర్శులు పప్పల రామ్మోహన్ రావు, వైస్ ప్రెసిడెంట్ డా.బొడ్డేపల్లి రఘు, సనపల నరసింహ స్వామి, తమ్మినేని నర్సింగ్ రావు,బొడ్డేపల్లి చిరంజీవి, ముద్దపు దామోదర్, జాయింట్ సెక్రటరీస్ కొండాల చలమయ్య, పొన్నాడ అప్పారావు, సిహెచ్ భాస్కరరావు, బగాది మల్లేశ్వరరావు, ఆర్గనైజింగ్ సెక్రటరీస్ పైల వెంకటరమణ, సనపల బాబురావు, కింతలి నారాయణమూర్తి, కార్యనిర్వాహక సభ్యులు మూలా వెంకటరావు, కూన ఢిల్లీ రావు, మార్పు శేషు, బివిఆర్ మూర్తి, ఉపేంద్ర, సనపల సురేష్, సీపాన లక్ష్మీనారాయణ, ఎండ మహంకాళి ఎస్.సింహాద్రి బుడుమూరు శ్రీనివాస్ అచ్యుతరావు, కణితి భాస్కరరావు, సనపల కొండలరావు, కార్యవర్గం సభ్యులు, పోలీస్ అధికారులు, న్యాయమూర్తులు, ప్రముఖ వైద్యులు, రాజకీయ పార్టీ నాయకులు, రెవిన్యూ అధికారులు, ప్రముఖ న్యాయవాదులు, ప్రభుత్వ, కళింగ కుటుంబసభ్యుల అధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా వాసవి మాత ఆత్మర్పణ ర్యాలీ...

నక్కపల్లి, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త

మండల కేంద్రంలోని ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో వాసవీ మాత ఆత్మర్పణ సందర్భంగా ఆదివారం పురవీధుల్లో నగర సంకీర్తన కార్యక్రమం సంఘ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కక్కిరాల సురేష్ కొత్త, సందీప్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. నగర సంకీర్తనలు అమ్మవారి చిత్రపటం పట్టుకొని ఊరేగించారు. ఈ కార్యక్రమంలో సంఘ సబ్యులు కొత్త రాము, కొత్త శ్రీను, నున్న సుబ్రమణ్యం, మామిడి తాతాజీ, కొత్త సత్యంద్ర, విశ్వేశ్వరరావు, నున్న కాశి, పచ్చిపులు చంటి, కొత్త సత్తిరాజు, మన్యం, నున్న నాని, ఎస్. సతీష్ బాబ్జి, నున్న వాసు, తదితరులు పాల్గొన్నారు.



## షర్మిలది అవగాహన లేని తనం

### అల్లూరి జిల్లా గురించి ఆమెకేమీ తెలియనట్టుంది -ఆమెతో తప్పుడు మాటలు మాట్లాడించిన స్థానిక కాంగ్రెస్ నేతలు -జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ జల్లిపల్లి సుభద్ర



ముంచంగిపుట్టు, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త

వైయస్ షర్మిల రెడ్డి మాటల్లో అవగాహన లేని తనం స్పష్టంగా కనిపిస్తుందని ఉమ్మడి విశాఖ జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ జల్లిపల్లి సుభద్ర అన్నారు. అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు నియోజకవర్గం చింతపల్లిలో జరిగిన రచ్చబండ కార్యక్రమంలో షర్మిల వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వంపై చేసిన వ్యాఖ్యలను సుభద్ర తీవ్రంగా ఖండించారు. ఆ మీటింగ్ సారాంశం మొత్తం చూస్తే షర్మిలకి అల్లూరి సీతారామరాజు జిల్లాలో జరిగిన అభివృద్ధి, అమలు చేసిన సంక్షేమ పథకాలు ఆమె కళ్ళ ఎదురుగా కనిపిస్తున్న సచివాలయాలు, పాఠశాలలు రహదారుల నిర్మాణం వంటివన్నీ కాంగ్రెస్ నేతలు ఆమెకు తెలియకుండా చేసి తప్పుడు మాటలు ఆడించారని చెప్పారు. షర్మిల చేసిన వ్యాఖ్యల నేపథ్యంలో ఆదివారం ఆమె ముంచంగిపుట్టులో ఆమె స్వగృహం వద్ద విలేకరుల సమావేశంలో సుభద్ర మాట్లాడారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత జగన్మోహన్ రెడ్డి గిరిజనుల పక్షాన నిలబడడం కోసం ఇచ్చిన మాటకే కట్టుబడి బాక్సైట్ తవ్వకాలకుగత ప్రభుత్వాలు తీసుకొచ్చిన జీవో నెంబర్ 97 రద్దు చేసిన విషయాన్ని ఎందుకు సభలో ప్రస్తావించలేకపోయారని నిలదీశారు. నర్సీపట్నం నుంచి చింతపల్లి వరకు రోడ్డు మార్గంలో ప్రయాణించిన షర్మిలకి రోడ్ల అభివృద్ధి, రోడ్డుకి ఇరువైపులా నూతన పాఠశాల నిర్మాణం, గ్రామ సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు, వెల్‌నెస్ సెంటర్లు... ఇవన్నీ రోడ్డు పక్కన చూసుకుంటూ వెళ్లిన వ్యక్తి వాటి గురించి మాట్లాడకుండా స్థానిక కాంగ్రెస్ నేతలు ఆమెతో తప్పుడు ప్రకటనలు చేయించారని సుభద్ర మండిపడ్డారు. ఇదివరకు ఎప్పుడైనా కార్పొరేట్ స్థాయిల హంగులతో రూపుదిద్దున పరిస్థితులను ప్రభుత్వ స్కూళ్లలో ఏనాడైనా చూసామా? అని ఆమె అన్నారు. రైతుల కోసం ప్రత్యేకంగా నాడు వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఉచిత విద్యుత్ తీసుకువస్తే ఈనాడు ఆయన బిడ్డ జగన్మోహన్ రెడ్డి వైఎస్సార్ రైతు భరోసా, రైతు భరోసా కేంద్రాలను నిర్మించి వాళ్ళని ఆదుకునేటువంటి పరిస్థితి మనం చూస్తున్నామన్నారు. షర్మిలకి మాకవరపాలెంలో నిర్మిస్తున్న మెడికల్ కాలేజీ కనిపించలేదా? అని ఆమె నిలదీశారు. గిరిజన ప్రాంత చరిత్రలోనే ఎన్నడూ లేని విధంగా ఆదివాసి బిడ్డలు ఎదుర్కొంటున్న వైద్య సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతూ పాడేరులో రూ.500 కోట్లతో మెడికల్ కళాశాల నిర్మాణం గురించి ఆమెకు స్థానిక కాంగ్రెస్ నేతలు ఎందుకు చెప్పలేకపోయారన్నారు. కాఫీ రైతులను ఆదుకోవడం కోసం వైఎస్ఆర్ కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన పని షర్మిల నిర్వహించిన రచ్చబండకి ఎదురుగానే కాఫీ ఎకో పల్పింగ్ యూనిట్ ఏర్పాటు విషయం అక్కడ జరిగిన అభివృద్ధి విషయం ఈరోజు కాఫీ రైతులు పొందుతున్న లబ్ధి విషయం కాంగ్రెస్ నేతలు షర్మిలకి ఎందుకు చెప్పలేకపోయారన్నారు. రేపు భవిష్యత్తులో జీకే వీధి, కొయ్యూరు, జి.మాడుగుల, డౌనూరులో ఏర్పాటు చేయనున్న కాఫీ ఎకో పల్పింగ్ యూనిట్ల గురించి ఆమెకు ఎందుకు వివరించలేకపోయారన్నారు. వాస్తవానికి షర్మిలకి ఈ విషయాలు ఏమీ అవగాహన లేకే ఇక్కడ స్థానిక కాంగ్రెస్ నేతలు ఇచ్చినటువంటి స్క్రిప్ట్ ను చదివారని అది క్లియర్ గానే మీటింగ్లోనే పక్కన ప్రాంప్టింగ్ మైక్‌లో వినిపిస్తున్న విషయాన్ని గుర్తు చేశారు. రఘువీరా రెడ్డి ఒకసారి, స్థానిక కాంగ్రెస్ నాయకులు మరోసారి ప్రాంప్టింగ్ ఇస్తూ ఏం చెప్పాలో ఆమెకి అప్పటికప్పుడే తప్పుడు సమాచారం ఇచ్చారన్నారు. జీవో నెం.3 విషయంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నిబద్ధత, సుప్రీంకోర్టులో పోరాటం చేస్తున్న విషయాన్ని గుర్తు చేశారు. విద్యా వ్యవస్థలో సమూల మార్పులను తీసుకొచ్చిన విషయాన్ని ఈ నేతలు గుర్తు చేసి ఉంటే షర్మిల ఆ విధంగా మాట్లాడి ఉండకపోవచ్చునని సుభద్ర అభిప్రాయపడ్డారు. ఇన్నాళ్లు రక్తహీనతతో బాధపడుతూ చనిపోవడం తప్ప పరిష్కారం లేని సికిల్ సెల్ అనేమియా బాధితులకు ఇప్పటివరకు ఏలిన ప్రభుత్వాలు రూపాయి కూడా సాయంచేయని పరిస్థితుల్లో నేటి జగన్మోహన్ రెడ్డి వారికి పదివేల రూపాయలు పెన్షన్ ఇస్తున్న విషయాన్ని ఎందుకు గుర్తు చేయలేదన్నారు. రాజశేఖర్ రెడ్డి పోడు వ్యవసాయ భూములకు ఆర్‌వైఎఫ్ఆర్ పట్టాలి ఇచ్చిన పరిస్థితిని గుర్తు చేస్తూ దాని కొనసాగింపుగా ఈరోజు మూడున్నర లక్షల ఎకరాల్లో పోడు వ్యవసాయం చేసుకుంటున్న గిరిజన రైతులకు ఆర్ఓఎఫ్ఆర్ పట్టాలు అందించిన ప్రభుత్వం వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం అని ఆమె చెప్పారు. అంతేగాకుండా ఆర్ఓఎఫ్ఆర్ పట్టాలు ఇచ్చిన రైతులకు కూడా రైతు భరోసా అందించిన ప్రభుత్వం తమదన్నారు. ఈ విషయాన్ని ఎందుకు షర్మిలకి స్థానిక నేతలు చెప్పలేదని సుభద్ర ప్రశ్నించారు. పోరాట యోధులు అల్లూరి సీతారామరాజు పోరాట స్ఫూర్తితోనే ఆయన పేరుతో ప్రత్యేకంగా జిల్లా ఏర్పాటు చేసిన విషయాన్ని ఎందుకు విస్మరించారన్నారు. అల్లూరి పేరుతో జిల్లాను ఏర్పాటు చేయడమే కాకుండా ప్రత్యేక వసతులు కల్పించడం, గ్రామాలను రహదారులు ఏర్పాటు చేసే అనుసంధానం చేసే కార్యక్రమం ఇంత వేగవంతంగా జరుగుతున్న విషయాన్ని ఆమెకు ఎందుకు వివరించలేకపోయారన్నారు. పిసిసి అధ్యక్షుల స్థాయిలో ఉండి ఇంత అవగాహన లేమితో హాస్యాస్పదమైన వ్యాఖ్యలు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. తెలిసే తెలియని రాజకీయాలు చేసే కంటే ఇప్పటివరకు ఎంతో గౌరవంగా బతికిన షర్మిల ఈరోజు తప్పుడు వ్యాఖ్యలు, అవగాహన లేని విషయాలపై మాట్లాడడం వల్ల తన గౌరవాన్ని తానే కోల్పోతున్నారన్నారు.

## ఆకుకూరల ద్వారా పౌష్టికాహారం



రంపచోడవరం, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త

పౌష్టికాహారం, ఆకుకూరలు తీసుకోవడం ద్వారా రక్తహీనత లేకుండా ఉండవచ్చునని వేద స్పైన్ సెంటర్ స్త్రీ వైద్య నిపుణులు డా.పి.లక్ష్మి మృదుల. అన్నారు. రంపచోడవరం గ్రామ పంచాయితీ కార్యాలయం వద్ద వేద స్పైన్ సెంటర్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్య శిబిరం ప్రారంభోత్సవ సమావేశంలో డా.లక్ష్మి మృదుల మాట్లాడుతూ గర్భిణులు, పౌష్టికాహారం తీసుకోకపోవడం వలన ప్రసవ సమయంలో ప్రాణాలు కోల్పోవలసి వస్తోందన్నారు. గర్భిణులు రక్తహీనత లేకుండా చూసుకోవాలని సూచించారు. ప్రసవ సమయంలో ప్రభుత్వం వారు ఇచ్చే ఐరన్ పోలిక్ యాసిడ్ టాబ్లెట్లను విధిగా వాడాలన్నారు. వెన్నుముక నిపుణులు డా.తేజోఫణీంద్ర మాట్లాడుతూ భారత దేశంలో ఊపిరితిత్తులు తర్వాత వెన్నుముక టీబీఎక్కువగా వస్తుందన్నారు. పోషకాహారం లోపం వల్ల ఇమ్యూనైజేషన్ తగ్గి ట్రైబల్ ఏరియాలో ఎక్కువగా వెన్నుముక టీబి బారిన పడుతున్నారని తెలిపారు. వెన్నుముక టీబీ వస్తే అశ్రద్ధ చేయవద్దని సూచించారు. అశ్రద్ధ చేయడం వల్ల కాళ్లలో బలహీనత వచ్చి పెరాలసిస్ వచ్చే అవకాశం ఉందన్నారు. నడుము నొప్పితో పాటు జ్వరం ఆకలి తగ్గటం బరువు తగ్గడం ఉంటే స్పైన్ సర్జన్ కలవాలని సూచించారు. ఎముకలలో వచ్చే వ్యాధులు నివారణ వివరించారు. శిబిరాన్ని గ్రామ సర్పంచ్ మంగా బొజ్జయ్య సందర్శించి రోగులకు మందులు పంపిణీ చేశారు. ఉచిత మోగా వైద్యశిబిరాన్ని చుట్టూ పక్కల గ్రామాల ప్రజలు సద్వినియోగం చేసుకున్నారు. పరీక్షించిన రోగులకు ఉచితంగా మందులు పంపిణీ చేశారు.

## వైసీపీ గెలుపునకు శ్రేణులంతా సమిష్టి కృషి చేయాలి

### అసెంబ్లీ ఇంచార్జ్, రాజాం ఎమ్మెల్యే జోగులు -నామవరంలో ఘనంగా కంబాల పరిచయ వేదిక

పాయకరావుపేట, ఫిబ్రవరి 11,ప్రభాతవార్త



పాయకరావుపేట అసెంబ్లీ నియోజకవర్గంలో వైసీపీ గెలుపునకు పార్టీ శ్రేణులంతా సమిష్టి కృషి చేయాలని అసెంబ్లీ ఇంచార్జ్, రాజాం ఎమ్మెల్యే జోగులు పిలుపునిచ్చారు. మండలం లోని నామవరంలో పాయకరావుపేట అసెంబ్లీ నియోజకవర్గం ఇన్‌చార్జ్ రాజాం ఎమ్మెల్యే కంబాల జోగులు పరిచయ వేదిక కార్యక్రమం జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్, ఉత్తరాంధ్ర రైతు విభాగం ఇన్‌చార్జ్ మండల వైసిపి అధ్యక్షులు చిక్కాల రామరావు సారధ్యంలో ఆదివారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీపీ ఇసరపు పార్వతి తాతారావు, రామాల శ్రీను, పిఎల్ పురం సర్పంచ్ పడాల సోమన్న దొర తదితర స్థానిక నాయకుల ఆధ్వర్యంలో అసెంబ్లీ ఇంచార్జ్, రాజాం ఎమ్మెల్యే జోగులను గ్రామ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానలకు పరిచయం చేశారు. ఈ సందర్భంగా రాజాం ఎమ్మెల్యే కంబాల జోగులు మాట్లాడుతూ పార్టీ పటిష్టతతో పాటు పార్టీ అభ్యర్థి విజయానికి ప్రతి ఒక్క కార్యకర్త విధిగా కృషి చేయాలని కోరారు.పార్టీకి కార్యకర్తలే కీలకమన్నారు. పార్టీని వెన్నంటి ఉన్న కార్యకర్తలకు ఎప్పుడూ అండగా ఉంటుందని అసెంబ్లీ ఇన్‌చార్జ్ ఎమ్మెల్యే జోగులు వైసీపీ శ్రేణులకు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రచార పబ్లిక్ వింగ్ దగ్గుపల్లి సాయిబాబా, జెడ్పీటీసీ లంక సూర్యనారాయణ,వైస్ ప్రెసిడెంట్ జగత భవాని, సర్పంచ్‌లు చేపల నాగమణి, తాతాజీ, పందిరి స్వరాజ్యం దర్మాజీ, గదుల లోవరాజు, యజ్జల అన్నవరం, పల్లెల వెంకట్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## చిరును కలిసిన లంక, తూము...

నక్కపల్లి, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త



మెగాస్టార్, మాజీ కేంద్రమంత్రి కొణిదల చిరంజీవిని హైదరాబాద్లో జరిగిన ఒక అభినందన కార్యక్రమంలో ఉత్తరాంధ్ర మెగా ఫ్యామిలీ సభ్యులు, ఉమ్మడి జిల్లా మెగా యూత్ ప్రధాన కార్యదర్శి లంక శ్రీనివాసరావు పాయకరావుపేట నియోజకవర్గం చిరంజీవి ఫ్యాన్స్ నాయకులు తూము కామేశ్వరరావులు కలిశారు. చిరంజీవికి పద్మభూషణ్ వచ్చిన సందర్భంగా చిరంజీవి అభిమానులు శుభాకాంక్షలు తెలిపే కార్యక్రమంలో భాగంగా శ్రీనివాసరావు కామేశ్వరరావు ఇరువురు కలసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ అవార్డు రావడం ఎంతో సంతోషంగా ఉందని ఫాన్స్‌కి మరొకసారి చిరు అంటే ఏంటో నిరూపించారు అంటూ వారన్నారు.



12-2pg7exHMNWJQE.qxdo/p:12-2pg7exHMNWJQE.qxd 1/1/02 7:55 AM Page 1



# రాష్ట్రంలో కొత్తగా టెంపుల్ టూరిజం అభివృద్ధి

## పర్యాటక స్థలాలుగా అటవీప్రాంతాలు

## అధిక ఆదాయం లక్ష్యంగా ప్రభుత్వం కార్యాచరణ

**హైదరాబాద్, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త :** తెలంగాణ ప్రభుత్వం గతంలో ఎన్నడూ లేని విధంగా టెంపుల్ టూరిజంను అభివృద్ధి చేయనుంది. ఇప్పటి వరకూ దేవాలయాలు, పర్యాటక రంగం వేర్వేరుగా ఉండేవి. అయితే, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం తొలిసారిగా రాష్ట్రంలో టెంపుల్ టూరిజంను అభివృద్ధి చేయనున్నట్లు శనివారం అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో పేర్కొంది. దీంతో పాటు పర్యాటక రంగం అభివృద్ధికి సైతం నూతన విధానాన్ని రూపొందించనుంది.

మరోవైపు, రాష్ట్రంలోని ప్రముఖ అటవీ ప్రాంతాలను సైతం పర్యాటక కేంద్రాలుగా తీర్చిదిద్దనుంది. ఇందులో భాగంగా రాష్ట్రంలోని ప్రముఖ దేవాలయాలైన యాదాద్రి, భద్రాచలం, కాళేశ్వరం, కొండగట్టు, ఐనవోలు, బాసర, వేములవాడకు ప్రతీ ఏటా భక్తులు, యాత్రికులు వేల సంఖ్యలో తరలి వస్తుంటారు. ఈ పుణ్యక్షేత్రాలలో సౌకర్యాలను పెంచడం ద్వారా అధిక సంఖ్యలో పర్యాటకులను ఆకర్శించవచ్చని ప్రభుత్వం భావిస్తోంది. ఈ పుణ్యక్షేత్రాల పరిసర ప్రాంతాలను పర్యాటక ప్రాంతాలుగా తీర్చిదిద్దడం ద్వారా ఆదాయం సైతం భారీ మొత్తంలో వచ్చే అవకాశం ఉందని ప్రభుత్వం భావిస్తోంది. అలాగే, ప్రస్తుతం రాష్ట్రంతో పాటు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పర్యాటకులను ఆకర్శిస్తున్న నాగార్జునసాగర్, కొలనుపాక దేవాలయం, నేలకొండపల్లి బౌద్ధ స్థూపం వంటి ప్రదేశాలను తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం ప్రణాళిక రూపొందించనుంది. అలాగే, ప్రపంచ వారసత్వ సంపదగా గుర్తింపు పొందిన ములుగు జిల్లాలోని రామప్ప దేవాలయాన్ని అభివృద్ధి చేసి ఆలయ విశిష్టతను మరింత పెంచేలా ప్రభుత్వం చర్యలు చేపట్టనుంది. ఈ ఆలయం పరిసరాల్లో ఉన్న శిథిల ఆలయాలను పునరుద్ధరించేందుకు త్వరలోనే కార్యాచరణ రూపొందించనుంది. మరోవైపు, రాష్ట్రంలో పర్యాటక శాఖకు చెందిన విలువైన ఆస్తులు వృధాగా పడి ఉన్నాయి. వీటిని సైతం ఆదాయమార్గంగా మలచుకోవడంపై ప్రభుత్వం దృష్టి సారించింది. ఈమేరకు రాష్ట్రంలోని అనువైన అటవీ ప్రాంతాలతో పాటు పర్యావరణహిత పర్యాటక ప్రాంతాలుగా తీర్చిదిద్దుతారు. వాటిని ఐటీ పరిశ్రమతో సైతం అనుసంధానించనున్నారు.

# రైతుల ఆందోళనను అడ్డుకొంటున్న కేంద్రం

## మాజీ పిసిసి అధ్యక్షుడు విహెచ్

**హైదరాబాద్, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త:** రైతులు న్యాయమైన కోర్కెలపై మాట్లాడే హక్కు కూడా లేకుండా ఢిల్లీలోని నరేంద్రమోడి ప్రభుత్వం అణిచివేతకు గురి చేస్తున్నదని ఈనెల 13న రైతుల ఆందోళన జరగకుండా అడ్డుకుంటున్నదని మాజీ పిసిసి అధ్యక్షుడు, మాజీ ఎంపి వి.హనుమంతరావు అన్నారు. ఆదివారం ఢిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడుతూ ఈ నెల 14న ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి దామోదర సంజీవయ్య జయంతి కార్యక్రమాన్ని నిర్వహిస్తామని తెలిపారు. దామోదర సంజీవయ్య ట్రస్ట్ చైర్మన్‌గా పలు కార్యక్రమాలు చేపడుతామని ఆయన తెలిపారు. రైతులకు కనీసం మాట్లాడే హక్కులేకుండా చేయవద్దని రైతులు బిజెపికి వ్యతిరేకంగా ఓటు వేయడం ఖాయమని ఆయన అన్నారు.

# యాదాద్రిపైకి ఆటోలకు అనుమతి



**యాదగిరిగుట్ట, ప్రభాతవార్త:** యాదాద్రి శ్రీలక్ష్మీనరసింహా స్వామివారి కొండపైకి ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య జెండా ఊపి ఆటోలను అనుమతించారు. నియమించిన కండిషన్స్‌తో ఆటోలను సజావుగా నడుపుకోవాలని ఆటో కార్మికులకు సూచన చేశారు. ఆటోలను కొండపైకి అనుమతించే కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్, డిసిసి దేవస్థాన అధికారులు, ఇతర అధికారులు పాల్గొన్నారు. ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ఆటోలో జిల్లా అధికారులకు ఎక్కించుకొని ఆటో నడిపారు. గత రెండు సంవత్సరాల తర్వాత ఆటోల అనుమతితో ఆటో కార్మికులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

# కామారెడ్డి జిల్లా ఆస్పత్రి ఘటనలపై విచారణ

## అటువంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు

## మంత్రి దామోదర రాజనర్సింహా ఆదేశం

**హైదరాబాద్, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని కామారెడ్డి జిల్లా ఆసుపత్రిలోని ఐసీయూలో రోగిని కరచిన ఎలుక పేరుతో వివిధ పత్రికల్లో వచ్చిన వార్త కథనాల నేపథ్యంలో వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ స్పందించారు.

ఈ ఘటనపై రాష్ట్ర వైద్య విధాన పరిషత్ కమిషనర్‌ను విచారణ జరిపి నివేదికను అందించాలని మంత్రి ఆదేశించారు. ఇలాంటి ఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాలని వైద్య, ఆరోగ్య శాఖ అధికా రులను మంత్రి ఆదేశించారు. ప్రగతినగర్‌లో కొత్తగా 150 పడకల సామర్థ్యంతో ఏర్పాటు చేసిన ప్రసాద్ ఆసుపత్రి ప్రారంభోత్సవంలో మంత్రి దామోదర రాజనర్సింహా ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో ఉత్తమ ప్రమాణాలతో కూడిన విద్య, వైద్య, ఆరోగ్య భద్రతను ప్రజలకు అందిస్తున్నామని మంత్రి తెలిపారు. త్వరలో డిజిటల్ హెల్త్‌కార్డులను ప్రజలకు అందిస్తున్నామని తెలిపారు.

# అధికారంలోకి రాగానే హామీలను మరిచిన సర్కారు

## 2 నెలల నుంచి అందని ఆసరా పెన్షన్లు

## తులం బంగారంపై బడ్జెట్‌లో నిధులు కేటాయింపు నిల్

## మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** అధికారంలోకి రాగానే కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను పూర్తిగా విస్మరిస్తుందని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు అన్నారు. సిద్దిపేట జిల్లా కేంద్రంలోని తన క్యాంపు కార్యాలయంలో ఆదివారం కళ్యాణ లక్ష్మీ, షాదిముబారక్ చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేసి మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే కళ్యాణ లక్ష్మీ, షాదిముబారక్ పథకం కింద లబ్దిదారులకు తులం బంగారం ఇస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి రాగానే మాట మార్చిందన్నారు. బిఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు పేదింటి ఆడపిల్లకు అండగా ఉండేందుకు షాదిముబారక్, కళ్యాణ లక్ష్మీ పథకాన్ని మాజీ సీఎం కెసిఆర్ ప్రారంభించారని తెలిపారు.

**మైనార్టీలకు మొండి చెయ్యి చూపిన కాంగ్రెస్ ప్రభుత్వం**

ఎన్నికల్లో మైనార్టీలకు పెద్ద పీట వేస్తామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం మొదటి బడ్జెట్‌లోనే మొండి చెయ్యి చూపిందని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్‌రావు అన్నారు. సిద్దిపేట జిల్లా కేంద్రంలోని హాజ్ హౌస్‌లో ఉమ్రా యాత్రకు వెళ్ళు 10 మంది ముస్లిం యువకులకు అభినందనలు తెలిపి మాట్లాడారు. అల్లా దయతో ఉ మ్రా యాత్రను సంతోషంగా ముగించుకొని రావాలన్నారు. హైదారాబాద్ తర్వాత సిద్దిపేటలోనే హాజ్ హౌస్ నిర్మాణం చేశామన్నారు. ప్రభుత్వం మైనార్టీల సంక్షేమానికి బడ్జెట్‌లో రూ. 4 వేల కోట్లు కేటాయిస్తామని చెప్పి రూ.2.200 కోట్లు కేటాయించి మోసం చేసిందన్నారు.



కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను అందిస్తున్న మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు

# మిర్చికి ముడత తెగులు

**హైదరాబాద్, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త:** తెలంగాణలో మిర్చి పంటపై తెగుళ్లు విజృంభిస్తుండటంతో రైతాంగం ఆందోళన చెందుతోంది. ప్రధానంగా మిర్చి తోటలకు ముడత తెగులు వ్యాపిస్తోంది. మొక్కలు నాటిన నెల రోజుల వరకూ పంట బాగానే ఉన్నా తెగులు సోకడంతో చెట్టు పెరుగుదల నిలిచిపోయినట్లు పలువురు చెబుతున్నారు. ఈ ఏడాది ఫిబ్రవరిలో చేతికి రావాల్సిన మిర్చి పంటకు ముడత తెగులు సోకడంతో ఇప్పటికీ పూత కూడా రాలేదని పలువురు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చెట్టు పెరుగుదల లేక పూత, పిందె, కాయ రావడం లేదని అంటున్నారు. కొన్ని చోట్ల ఒక్కో చెట్టుకు 5 కాయలకు మించి దిగుబడి రావడం లేదని వాపోతున్నారు. దీంతో జగిత్యాల, మెదక్, ఖమ్మం, నిజామాబాద్, ఆదిలాబాద్, నల్లగొండ తదితర జిల్లాలో తెగుళ్లతో చివరికు మిర్చి తోటలను పశువులకు మేతగా వదలివేస్తున్నారు. గడ్డి దొరక్క అల్లాడుతున్న జీవాలకు కనీసం ఆకులైనా ఉండాలని వదలివేస్తున్నారు. ఒక్కో మొక్క 2 రూపాయల చొప్పున ఒక్క ఎకరానికి గాను నారు కొనుగోలుకు 16 వేల రూపాయలకు పైగా ఖర్చవుతోంది, అంతేకాకుండా పాటు పొలాన్ని సాగుకు సిద్ధం చేసుకునేందుకు ఖర్చులు, ఎరువులు, కూలీల తదతర వాటికి ఎకరానికి 50 వేల రూపాయల వరకూ పెట్టుబడి పెట్టినట్లు పలువురు రైతులు చెబుతున్నారు. ఒక్క జగిత్యాల జిల్లాలోనే దాదాపు 900 ఎకరాలకు పైగా తెగుళ్లతో పంట పూర్తిగా నష్టపోగా, మరో వెయ్యి ఎకరాల్లో దిగుబడి సగానికి పైగా తగ్గిపోయిందని రైతులు కన్నీటి పర్యాంతమవుతున్నారు.

# మహిళా కుటుంబాలకు చేదోడుగా ఆర్థిక కార్యక్రమాలు

## మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి



మీడియాతో మాట్లాడుతున్న మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

**ప్రభాతవార్త, నల్లగొండ:** మహిళలు కుటుంబాలకు చేదోడు వాదోడుగా ఆర్థిక కార్యక్రమాలు ఉండేందుకు ఉపాధి నిచ్చే ఆర్థిక కార్యక్రమాలు చేపట్టాల్సిన అవసరం ఉందని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. ఆదివారం ఆయన నల్గొండ జిల్లా కేంద్రంలోని టీటీడీసీలో మహిళలకు ఉద్దేశించి ఏర్పాటు చేసిన వివిధ వ్యర్థాలతో రూపొందించిన చేతి ఉత్పత్తుల శిక్షణ ప్రదర్శనను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ.. ప్రస్తుత పరిస్థితుల్లో పురుషుల సంపాదన ఒక్కటే కుటుంబానికి సరిపోదని, అందువల్ల మహిళలు ఆదాయం ఇచ్చే ఉపాధి కార్యక్రమాలలో పాల్గొనాల్సిన అవసరం ఉందని అన్నారు. పేదలకు చేదోడుగా నిలిచి వారిని ఆర్థికంగా అభివృద్ధి చేయడమే తమ లక్ష్యం అని తెలిపారు. ఉమ్మడి నల్గొండ జిల్లాలో వివిధ వ్యర్థాలతో ఉత్పత్తుల తయారీలో వారి నైపుణ్యాలను అభివృద్ధి చేయడం ద్వారా ఆర్థికంగా అభివృద్ధి చేసే కార్యక్రమాలను చేపడతామని తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి వ్యవసాయ వ్యర్థాలతో టీ కప్పులు తయారుచేసే మిషన్‌కు అవసరమైన రూ.15లక్షలను తన సొంత నిధుల నుండి మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. టిటిడిసిలో ఏర్పాటు చేసిన ప్రదర్శనలో వివిధ వ్యర్థాలతో మహిళలు తయారుచేసిన సుమారు 20 రకాల వస్తువులు ప్రదర్శనలో ఉంచడం జరిగిందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళల కోసం ప్రవేశపెట్టిన మహాలక్ష్మి పథకం ఉచిత బస్సు ప్రయాణం ఇప్పటివరకు 17 కోట్ల మంది ప్రయాణించడం జరిగిందని తెలిపారు. రెండు నెలల్లో గృహలక్ష్మి పథకాన్ని అమలులోకి రానుందన్నారు. మహిళా డిగ్రీ కళాశాలలో ఎస్సీ, ఎస్టీ విద్యార్థినీలకు కొత్త కోర్సులను నేర్పించే విధంగా చర్యలు తీసుకోవడం జరిగిందని అన్నారు. కలెక్టర్ దాసరి హరిచందన మాట్లా డుతూ.. మహిళలందరూ స్వయంగా ఆర్థిక కార్యక్రమాలు చేసుకున్నప్పుడే స్వయం సమృద్ధి సాధిస్తారని అన్నారు. మహిళలు చేపట్టే ఉత్పత్తులకు మార్కెటింగ్ సౌకర్యంతోపాటు, బైబ్యాక్ విధానంలో అమ్మకం చేసేందుకు అనేక కార్యక్రమాలు ఉన్నాయన్నారు.

# కెసిఆర్ దిష్టిబొమ్మను దగ్ధం చేయండి

## కాంగ్రెస్ కిసాన్ సెల్ పిలుపు

**హైదరాబాద్, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త:** భారత రాష్ట్ర సమితి అధినేత కృష్ణా జలాలపై పెట్టిన నల్లగొండ బహిరంగసభను నిరసిస్తూ సోమవారం రాష్ట్ర వ్యాప్తంగా కె.చంద్రశేఖర్‌రావు దిష్టిబొమ్మను దగ్ధం చేయాలని తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ సెల్ చైర్మన్ సుంకెట అన్వేషన్ రెడ్డి పిలుపునిచ్చారు. గాంధీభవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ పదేళ్లలో పాలమూరు ప్రాజెక్టులపై వివక్ష చూపిన కెసిఆర్‌కు ఇపుడు మాట్లాడే అర్హత లేదని ఆరోపించారు. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు 2015 జూన్11న శంకుస్థాపన చేస్తే కేవలం 40శాతం పనులు పూర్తిచేశారని ఇది పూర్తి అయితే నల్లగొండ, రంగారెడ్డి మహబూబ్‌నగర్ జిల్లాలో 3లక్షల 30వేల ఎకరాలకు సాగు నీరు అందేదని ఆయన అన్నారు. రేవంత్‌రెడ్డి కొడంగలన నారాయణ పూర్ లిఫ్ట్ ఇరిగేసన్ కోసం రూ 245 కోట్లు విడుదల చేశారని మూడు లక్షల ఎకరాలకు కొత్త ఆయకట్టు వస్తుందని ధీమా వ్యక్తంచేశారు.



నాయకులతో కలిసి అభివాదం చేస్తున్న రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య

# బిసిల బడ్జెట్ రూ.20 వేల కోట్లకు పెంచాలి

## రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య డిమాండ్

**హైదరాబాద్, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త:** ప్రభుత్వం ప్రవేశపెట్టిన బీసీల బడ్జెట్ రూ. 8వేల కోట్లు సరిపోదని దానిని రూ. 20వేల కోట్లకు పెంచాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, ఎంపీ.ఆర్. కృష్ణయ్య డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆదివారం కాచిగూడలోని బీసీ సంక్షేమ సంఘం జాతీయ కన్వీనర్ గుజ్జకృష్ణ ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆర్.కృష్ణయ్య మాట్లాడుతూ రాష్ట్ర బడ్జెట్ రూ.2లక్షల 75 వేల కోట్ల బడ్జెట్‌లో బీసీలకు రూ.8వేల కోట్లు కేటాయిస్తే ఏ మూలకు సరిపోదని ప్రశ్నించారు. బడ్జెట్‌లో కొత్త స్కీములు ఏమిలేవన్నారు. స్కాలర్ షిప్‌లు, మెస్ చార్జీలను పెంచే ప్రస్తావనే లేదన్నారు. ఫీజు రియంబర్స్‌మెంట్ చేస్తామని సీఎం ఇచ్చిన హామి బడ్జెట్‌లో కేటాయించలేదన్నారు. కొత్తగా 119 బీసీ రెసిడెన్సియల్ స్కూల్స్ ఇస్తామని చెప్పి బడ్జెట్‌లో నిదులు కెటాయించలేదన్నారు. బిసి, ఇబిసి విద్యార్థులకు కూడా ఫీజులు మంజూరు చేయాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో గుజ్జ కృష్ణ, గవ్వల భరత్ కుమార్‌తోపాటు పలువురు పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఓపెన్ వర్సిటీలో

## డిగ్రీ, పిజి ప్రవేశాలకు

## గడువు 29కి పెంపు

హైదరాబాద్, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త: డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయంలో డిగ్రీ, పీజీ కోర్సుల్లో నేరుగా ప్రవేశాలు తీసుకునే వారికి గడువును పెంచారు. ఈ నెలాఖరు(ఫిబ్రవరి 29) వరకు అవకాశం కల్పించినట్టు యూనివర్సిటీ అధికారులు తెలిపారు. డిగ్రీలో బీఏ, బీకాం, బీఎస్సీ కోర్సులతోపాటు పీజీలో ఎంఏ, ఎంకా, ఎంఎస్సీ కోర్సుల్లో, బీఎల్ఐఎస్‌సీ, ఎంఎల్ఐసీ, పీజీ డిప్లమాతోపాటు పలు సర్టిఫికెట్ కోర్సుల్లో 2023-24 విద్యా సంవత్సరం ప్రవేశానికి అడ్మిషనన నోటిఫికేషన్ విడుదల అయినట్టు అధికారులు ప్రకటించారు. ఆయా కోర్సుల్లో చేరడానికి విద్యార్హతలు, ఫీజు కోర్సులు తదితర వివరాలను యూనివర్సిటీ అధికారిక వెబ్‌సైటోలన పొందుపరచినట్టు అధికారులు తెలిపారు. పూర్తి వివరాలను వెబ్‌సైట్‌లో చూసుకోవాలని అధికారులు సూచించారు. ఫిబ్రవరి 29 వరకు రిజిస్ట్రేషన్ చేసుకోవడానికి అవకాశం కల్పించగా అపరాధ రుసుం రూ. 200తో మార్చి 31 వరకు అవకాశం కల్పించారు.

# ముఖ్యమంత్రి రేవంత్ నేతృత్వంలో

# అన్ని కులాలు, మతాలకు సమప్రాధాన్యం



గజమాలతో మంత్రి పొన్నం ప్రభాకర్, సిద్ధరామేశ్వరస్వామిజీ, వేముల వెంకటేష్, దైవజ్ఞశర్మ, శివరాజ్‌లను సన్మానిస్తున్న దృశ్యం

## శాసన సభాపతి గడ్డం ప్రసాద్‌కుమార్

## విద్యతోనే వడ్డెరలు అన్ని రంగాల్లో ఎదుగుతారు : మంత్రి పొన్నం ప్రభాకర్

**హైదారాబాద్ (రవీంద్రభారతి), ఫిబ్రవరి 11, ప్రభాతవార్త :** ముఖ్యమంత్రి నవయువ నాయకుడు రేవంత్‌రెడ్డి రాష్ట్రంలోని అన్ని కులాలు, మతాలను సమానం దృక్పథంతో ముందుకు తీసుకువెళుతున్నారని శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ తెలిపారు. వడ్డెరలు వడ్డెరలను ఎస్టీ జాబితా చేర్చాలన్న మీ ప్రధాన డిమాండ్‌తోపాటు సమర్పించి మిగతా వాటిని కూడా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానని భరోసానిచ్చారు. ముఖ్యంగా వడ్డెర్లకు రాష్ట్ర రాజ కీయంలో ప్రమేయముండాలి, ఎదగాలని కోరుకుంటున్నాని అన్నారు. జాతీయ వడ్డెర సంఘం, తెలంగాణ ఆధ్వర్యంలో ఆదివారం రవీంద్రభారతిలో సంఘం జాతీయాధ్యక్షుడు వేముల వెంకటేష్ సభాధ్యక్షతన వడ్డెర్లను ఎస్టీ జాబితాలో చేర్చాలి అన్న డిమాండ్‌తో ఏర్పాటు చేసిన వడ్డెర ఆత్మగౌరవ సభకు ముఖ్యఅతిథిగా స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్, విశిష్ట అతిథి మంత్రి పొన్నం ప్రభాకర్, గౌరవ అతిథులు కర్ణాటక బిసి సంక్షేమశాఖ మంత్రి శివరాజ్ సంగిడె, సిద్ధరామేశ్వరస్వామిజీ తదితరులతో జ్యోతి వెలిగించి ప్రసంగించారు. వేముల వెంకటేష్ అధ్యక్షోపన్యాసంలో వడ్డెర్లను ఎస్టీ జాబితాలో చేరాలన్న ప్రధాన డిమాండ్‌తోపాటు ఏడు డిమాండ్లను సభాపతి, మంత్రి ద్వారా ముఖ్యమంత్రికి, ప్రభుత్వానికి అందజేస్తున్నామన్నారు. పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ వడ్డెరలు సామాజిక, ఆర్థిక, రాజకీయరంగాల్లో ఎదగాలంటే తల్లిదండ్రులు పిల్లలను అత్యున్నత విద్యావంతుల్ని చేయాలన్నారు. ఈ సందర్భంగా పొన్నం ప్రభాకర్, శ్రీసిద్ధరామేశ్వరస్వామిజీ, దైవజ్ఞశర్మ, వేముల వెంకటేష్‌లు పాల్గొన్నారు.

# సిఎం రేవంత్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్‌కు నోటీసులు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఫిబ్రవరి 11:** ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన బిఆర్ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్‌కు మంచిర్యాల జిల్లా పోలీసులు ఆదివారం నోటీసులు అందించారు. గత వారం రోజుల క్రితం మంచిర్యాల జిల్లా కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో బాల్కసుమన్ సిఎం రేవంత్‌రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేశారు. దీనిపై స్థానిక కాంగ్రెస్ నాయకుల ఫిఇర్యాదు మేరకు మంచిర్యాల పోలీసులు 294బి,504,506 సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు.

# డేట్ ఆఫ్ అపాయింట్‌మెంట్ ప్రకటించండి

## ప్రభుత్వానికి ఆర్టీసి కార్మిక సంఘాల విజ్ఞప్తి

**హైదరాబాద్, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త :** టీఎస్ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసే డేట్ ఆఫ్ అపాయింట్‌మెంట్‌ను ప్రకటించాలని ఆర్టీసీ కార్మిక సంఘాలు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశాయి. దీనికి సంబంధించి గత ప్రభుత్వ హయాంలో ప్రారంభమైన ప్రక్రియను వెంటనే పూర్తి చేయాలని కోరుతున్నాయి. ప్రభుత్వం అసెంబ్లీలో ప్రవేశపెట్టిన ఓటాన్ అకౌంట్ బడ్జెట్ సందర్భంగా గత బీఆర్ఎస్ ప్రభుత్వం పెండింగ్‌లో పెట్టిన 2013కు సంబంధించిన వేతన సవరణ బకాయిలు 50 శాతం బాండు డబ్బులు రూ.280 కోట్లు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించింది. అయితే, గత ప్రభుత్వం పది సవంత్సరాలుగా ఆర్టీసీ కార్మికులకు వేతన సవరణ చేయలేదనీ, ఈ కారణంగా వేతన సవరణ గురించి స్పష్టమైన ప్రకటన చేయాలని కోరతున్నారు. అలాగే, గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో వేతన సవరణ కోరుతూ ఆర్టీసీ కార్మికులు దాదాపు 43 రోజుల పాటు సమ్మె నిర్వహించారు. దీంతో అప్పటి ప్రభుత్వం ఆర్టీసీ కార్మిక సంఘాలను ఏకపక్షంగా రద్దు చేసి వాటి స్థానంలో వెల్ఫేర్ కమిటీలను ఏర్పాటు చేసింది. ఆ తరువాత వెల్ఫేర్ కమిటీలు కూడా నామమాత్రంగా తయారయ్యాయి. ఈ నేపథ్యంలో గత ఎన్నికల సమయంలో టీఎస్ఆర్టీసీని ప్రభుత్వం విలీనం చేయనున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. ఇందుకు సంబంధించి అసెంబ్లీలో బిల్లును కూడా ఆమోదించి గవర్నర్ ఆమోదానికి పంపింది. అయితే, గవర్నర్ అనూహ్యంగా బిల్లుపై న్యాయ సలహాలు కోరుతూ ఫైలును పంపడంతో విలీనం ప్రక్రియకు తాత్కాలికంగా బ్రేక్ పడింది. తదనంతరం ఆర్టీసీ కార్మికులు సంఘాలకు అతీతంగా గవర్నర్ కార్యాలయమైన రాజ్‌భవన్ ఎదుట ధర్నా చేయడం తదితర పరిణామాల నేపథ్యంలో బిల్లుకు గవర్నర్ ఆమోద ముద్ర వేశారు. ఆ తరువాత అసెంబ్లీకి జరిగిన ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించి రాష్ట్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడంతో టీఎస్ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసే అంశం మరోమారు తెరపైకి వచ్చింది. తాజాగా శనివారం సీఎం రేవంత్ రెడ్డి, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కొత్త టీఎస్ఆర్టీసీ బస్సుల ప్రారంభం సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో గత ప్రభుత్వం పెండింగ్‌లో పెట్టిన వేతన సవరణ బకాయిలు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించింది.

# తెలంగాణలో 55 లక్షల ఎకరాల్లో యాసంగి

## ఇందులో వరి 40.50 లక్షల ఎకరాల్లో..

## రాష్ట్ర ప్రభుత్వానికి వ్యవసాయ శాఖ నివేదిక

**హైదరాబాద్, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త:** ప్రస్తుత యాసంగి సీజనులో తెలం గాణలో ఇప్పటి వరకూ 101 శాతం మేర సాగైంది. మొత్తంగా అన్ని పంటలూ కలిపి 55 లక్షల ఎకరాల్లో సాగు చేశారు. ఈ మేరకు వ్యవసాయ శాఖ తాజాగా నివేదికను రాష్ట్ర ప్రభుత్వానికి సమర్పించింది. ఇందులో వరి సాధా రణ సాగు 40.50 లక్షల ఎకరాలు కాగా, గత ఏడాదే సమయానికి 48.05 లక్షల ఎకరాల్లో వరి నాట్లు పడ్డాయి.

అయితే ఈ యాసంగిలో గత ఏడాది కంటే తక్కువగా 42 లక్షల ఎకరాల్లో వరి సాగు చేశారు. అలాగే మొక్కజొన్న 5.64 లక్షల ఎకరాల్లో, జొన్నలు 1.89 లక్షల ఎకరాలు, పప్పుశనగ 2.53 లక్షల ఎకరాలు, వేరుశెనగ 2.04 లక్షల ఎకరాల్లో సాగు చేసినట్లు వ్యవసాయ శాఖ లెక్కన తేల్చింది. ఇక రాష్ట్రంలోనే యాసంగి లో సాగులో అత్యధికంగా నిజామాబాద్ జిల్లా అగ్రస్థానంలో ఉంది. ఈ జిల్లాలో 4.83 లక్షల ఎకరాల్లో వివిధ పంటలు వేశారు. తర్వాత నల్లగొండ జిల్లాలో 4.33 లలక్షల ఎకరాలు, కామారెడ్డిలో 2.06 లక్షల ఎకరాలు.

## శ్రీ వెంకటేశ్వర స్వామి, శ్రీ కోదండ రామస్వామి వార్షికోత్సవం



గరుగుబిల్లి, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త

శ్రీ వెంకటేశ్వరస్వామి, శ్రీ కోదండ రామ స్వామి వారి దేవస్థానాల కల్యాణ వార్షికోత్సవ గోడ పత్రికలు,ఆహ్వాన పత్రికలు ఆదివారం ఉదయం ఎమ్మెల్యే పాముల పుష్పశ్రీవాణి చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఆలయ దర్మకర్తల మండలి చైర్మన్ మర్రాపు సత్యనారాయణ, ఆలయ కార్యనిరవహణాధికారి వి.వి. సూర్యనారాయణ, అర్చకులు వి.వి అప్పలచార్యులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రకృతి వ్యవసాయంలో దేశీ ఆవు ప్రాముఖ్యత చాలా ఎక్కువ

గరుగుబిల్లి, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త



జట్టు ట్రస్టు కార్యాలయంలో ఆదివారం బడి నుంచి పొలంబడి కార్యక్రమంలో భాగంగా రచయిత వర్క్‌షాప్ డాక్టర్ డి.పారినాయుడు అధ్యక్షతన సమావేశం జరిగింది. నేషనల్ కౌన్సిల్ ఆఫ్ ఎడ్యుకేషనల్ రీసెర్చ్ అండ్ ట్రైనింగ్ మార్గదర్శకాల ప్రకారం 2వ తరగతి విద్యార్థులకు అనుగుణంగా ప్రకృతి వ్యవసాయ పాఠ్యాంశాల రూపకల్పన జరుగుతోందని అందులో భాగంగా ఆదివారం ప్రకృతి వ్యవసాయంలో దేశీ ఆవు ప్రాముఖ్యతపై ప్రముఖ రచయిత, దర్శకులు, నటులు రౌతు వాసుదేవరావు రాసని గేయాలను, కథలను ముందుగా సమీక్ష చేస్తున్నామన్నారు. అన్ని ప్రాంతాల వారికి అర్థమయ్యే విధంగా అవసరం మేరకు ఇతర రచయితల అభిప్రాయాలను తీసుకుని సవరణలు చేశామన్నారు. అనంతరం కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీ బెలగాం బీమేశ్వరరావు మట్టి రకాలు, నీటి వనరులు దేశీ విత్తనాలనై అంశాలపై రాసిన గేయాలను కథలను సమీక్షించామన్నారు. రచయితల సమోంలో సమీక్షించడం వల్ల కంటెంట్‌లో ఎటువంటి లోపాలు లేకుండా చూడగలుతున్నామని డాక్టర్ పారినాయుడు తెలిపారు. బడి నుంచి పొలం బడికి సిలబస్ డెవలప్‌మెంటు కన్సల్టెంట్ తుంబలి శివాజీ గేయాలకు, కథలకు అనుమైన చిత్రాలను గీసి ఆకర్షణ కల్పించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ పారినాయుడుతో పాటు రౌతు వాసుదేవరావు, నారంశెట్టి ఉమామహేశ్వరరావు, బెలగాం బీమేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

## వాసవి ఆలయంలో వైభవంగా చండీసప్త శతి యోగం



గరివిడి, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త

స్థానిక శ్రీ వాసవీ కన్యకాపరమేశ్వరి ఆలయం లో ఆదివారం చండీ సప్త శతియాగం వైభోపే తంగా జరిగింది. రుత్విక్‌లు మంత్రోచ్చరణ, భక్తుల దైవ నామస్మరణతో యాగం అత్యంత వేడుకగా జరిగింది. వాసవి మాత ఆత్మార్పణ రోజు సందర్భంగా వాసవి ఆలయంలో జరిగిన క్రతువులో ఆర్యవైశ్య సంఘ జిల్లా ఉపాధ్యక్షుడు వి.వి.ఎస్.ఎస్.సి గుప్తా, స్థానిక సంఘ నాయకులు ఎస.వెంకటరాజు, జె.సత్యారావు, అమరా సతీష్, బొర్రా కోటి తదితర ఆర్యవైశ కుటుంబీకులు పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయంలో ఉదయం నగర సంకీర్తన సుప్రబాత సేవ, రాత్రి పవళింపు సేవ కార్యక్రమాలు అత్యంత భక్తి శ్రద్దలతో నిర్వహించి అమ్మవారి అనుగ్రహానికి ప్రాప్తులయ్యారు. వాసవీ మాత నామస్మరణతో ఆలయ ప్రాంగణం మార్మోగింది.

## సహాయ్ ఆధ్వర్యంలో ఘనంగా ఘంటసాల వర్ధంతి వేడుకలు

గరివిడి, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త




స్థానిక సహాయ్ పార్క్‌లో ఆదివారం గాన గంధర్వులు ఘంటసాల వెంకటేశ్వరరావు 50 వర్ధంతి వేడుకలు సహాయ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. గరివిడి మండల జడ్పీటీసీ సభ్యుడు వాకాడ శ్రీనివాసరావు, సహాయ్ అధ్యక్షుడు ఉప్పు శ్రీనివాసరావు ప్రతినిధులు ఎ.సత్యశ్రీనివాష్, శివుకు కాంతారావు, బమ్మిడి కార్తీక్, పి.కుమార్ తదితరులు ఘంటసాల విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఘంటసాల ప్రతిభకు ఆయన నేటి తరానికి అందించిన సంగీత స్వరాలను వక్తలు మననం చేసుకున్నారు. ఈ సందర్భంగా సంగీత కళాకారులు విష్ణుభట్ల వెంకట రామయ్య, కల్యాణరాము, తదితరులకు సహాయ్ తరపున వాకాడ, ఉప్పలు సత్కరించారు. ఈ కార్యక్రమంలో స్థానికులు, సహాయ్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## గ్రంథాలయానికి పుస్తకాలు వితరణ

విజయనగరం అర్బన్, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త



మదర్ థెరిసా సేవా సంఘం అండ్ బ్లడ్ డోనర్స్‌క్లబ్ వ్యవస్థాపకులు త్యాడ ప్రసాద్ పట్నాయక్ సుమారు ఐదు వేల రూపాయలు విలువ చేసే కాంపిటేటస్ పుస్తకాలను ఆదివారం బాలాజీ జంక్షన్ ఉన్న నవ్యాంధ్ర ప్రజా గ్రంథాలయానికి అందజేశారు. ఈ సందర్భంగా జనవిజ్ఞాన వేదిక జిలా అద్యక్షుడు ఏరుకొండ ఆనంద్ మాట్లాడుతూ పేద విద్యార్థులకు ఎంతో ఉపయోగపడే నవ్యాంధ్ర ప్రజా గ్రంథాలయానికి ప్రసాద్ పట్నాయక్ పుస్తకాలు వితరణ చేయడం ఎంతో అభినందనీయమని పేర్కొన్నారు. పేదలకు ఉపయోగపడే ఇటువంటి గ్రంథాలయానికి దాతలు సహకరిస్తే, ఉద్యోగ అవకాశాల కోసం పోటీపడే విద్యార్థులకు ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో నవ్యాంధ్ర ప్రజా గ్రంథాలయ వ్యవస్థాపకులు పి.షణ్ముఖరావు, నాయీ బ్రాహ్మణ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు టీ.వి దుర్గారావు, నవ్యాంధ్ర ప్రజా గ్రంథాలయం కార్యదర్శి ఇఎస్ఎస్‌రాజు, మదర్‌థెరిసా సేవా సంఘం సభ్యుడు ఝాన్సీ, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## వైస్ కౌన్సిల్ ఆఫ్ ఆండియా పుస్తకావిష్కరణ

విజయనగరం అర్బన్, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త



భారతీయ భాషల పునరుద్దరణకు పరిశోధనలు విస్తృత స్థాయిలో జరగాలని, ఈ దిశలో పత్రికల పాత్ర ఎంతో ముఖ్యమని కేంద్రీయ గిరిజన విశ్వవిద్యాలయం వైస్ చాన్సలర్ ఆచార్య టి.వి కట్టమని అన్నారు. ప్రస్తుత కాలంలో ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా అవశ్యకతపై డాక్టర్ బొండా రామకృష్ణ, డాక్టర్ చల్లా కృష్ణవీర్, అబిషేక్ రాసిన ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా, ఇట్స్ రిలవన్సన్ అనే పరిశోధన పుస్తకాన్ని ఆయన ఆదివారం ఆవిష్కరించారు. ఆంధ్ర విశ్వవిద్యాలయం జర్నలిజం అచార్యులు చల్లా రామకృష్ణ పర్యవేఓణలో ఈ పరిశోధన జరిగింది. అంతరించిపోతున్న గిరిజన బాషల పునర్జీవనానికి సెంటర్ ఫర్ ఏమోషనల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ డాక్టర్ కృష్ణ వీర్, అబిషేక్ చేస్తోన్న కృషిని వైస్ చాన్సలర్ ఆచార్య కటట్టమని అభినందించారు.

## భయం వీడి పరీక్షలకు సిద్ధం కావాలి

విజయనగరం అర్బన్, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త



అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఎఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా పదోతరగతి విద్యార్థులకు నమూనా పరీక్ష ఏర్పాటు చేశారు. జిల్లా కేంద్రంలో శ్రీ చైతన్యస్కూల్లో నమూనా పరీక్ష పేపరు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్టీయు ర్ష్ణ నాయకులు డి.శ్యామ్ మాస్టారు మాట్లాడుతూ విద్యార్థులందరూ భయం వీడి పరీక్షలకు సిద్ధం కావాలని ఎఐఎస్ఎఫ్ఐ భారతదేశ స్వతంత్ర సంగ్రామంలో పుట్టిన మొట్టమొదటి విద్యార్థి సంఘం మనదే అని అప్పటి నుంచి ఇప్పటి వరకు కూడా విద్యా వ్యతిరేక విధానాల పైన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను నిలదీసూ పోరాటాలు కొనసాగిస్తుందని పోరాటంలోనే కాకుండా విద్యార్థులకు అవగాహన చైతన్య పరచడంలో కూడా ముందుందని కొనియాడారు. విద్యార్థుల కోసం అను నిత్యం పోరాటాలు చేస్తున్న ఎఐఎస్ఎఫ్‌ను ముందుండి విద్యార్థుల నడపించాలనిక ఓరారు. పాఠశాల ప్రిన్సిపాల్ ఎం.శ్రీధర్ మాట్లాడుతూ విద్యార్థులు భవిష్యత్ కోసం ఎఐఎస్ఎఫ్ నిరంతరం పోరాటాలు కొనసాగిస్తుందని నేటి బాలలే రేపటి పౌరులుగా దేశాన్ని తీర్చిదిద్దాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎఐఎస్ఎఫ్ జిలా అద్యక్ష కార్యదర్శులు ఎస్.సనీల్, ఎస్.నాగభూషణం, ఎఐఎస్ఎఫ్ జిల్లా ఆఫీసర్ బేరర్స్, ఏసుమన్ పి.గౌరీశంకర్ భాను పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలు కొనసాగాలంటే సీఎం జగన్మోహన్‌రెడ్డిని గెలిపించండి



దత్తిరాజేరు, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త

సంక్షేమ పథకాలు కొనసాగాలంటే సీఎం జగన్మోహన్‌రెడ్డిని గెలిపించాలని ఎంపి బెల్లాన చంద్రశేఖర్, ఎమ్మెల్యే అప్పలనర్సయ్య అన్నారు. మండలంలోని కోమటిపల్లి రైల్వే గేటు పక్కన ఖాళీ స్థలంలో వైఎస్సార్ ఆసరా నాలుగో విడత పంపిణీ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంపి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ మండలానికి 975 సంఘాకలు 11,379 సభ్యులకు ఐదు కోట్ల 56 లక్షల 13 వేల 203 రూపాయల చెక్కును ఎమ్మెల్యే చేతుల మీదుగా ఆదివారం డ్వాక్రా మహిళలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపి మాట్లాడుతూ సీఎం జగన్మోహన్‌రెడ్డి మహిళలను అన్ని విధాలుగా ఆదుకుంటూ మహిళా సాధికారత ద్వారా మహిళలకు లోన్లు ఇచ్చారన్నారు. గత టీడీపీ ప్రభుత్వంలో చంద్రబాబునాయుడు జగన్ కన్నా ఎక్కువ అప్పులు చేసి ప్రజలకు మోసం చేసి నెంబర్ వన్ నాయకుడయ్యారన్నారు. జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో ఏదైతే ఎన్నికల ముందు నవరతానలు తీసుకొచ్చి పేదల ప్రజల కళ్లల్లో ఆనందం చూడాలనివిధంగా పరిపాలన చేశారన్నారు. ఎమ్మెల్యే అప్పలనర్సయ్య మాట్లాడుతూ 3674 కిలోమీటర్ల పాదయాత్రలో మన ప్రాంతంలో నడిచేటప్పుడు ఏదైతే ప్రజలకు మాటిచ్చారో మాట తప్పకుండా మడమ తిప్పకుండా ప్రథకాలన్నీ ప్రజల వద్దకే చేర్చారు. గత టీడీపీ ప్రభుత్వంలో రైతు రుణమాఫీ మహిళలకు రుణమాఫీ బాబు వస్తే జాబ్ ఇస్తానని ఇంటికో ఉద్యోగం ఇస్తామని డ్వాక్రా గ్రూపులకు రుణమాఫీ చేస్తారని చెప్పిన పెద్దమనషి ఒక్క పని కూడా నెరవేర్చలేదన్నారు. ఈ ఐదు సంవత్సరాలు ప్రతి గ్రామానికి తారు రోడ్డు వేయించానని మన పిల్లల పిజి చేస్తే యూనివర్సిటీలో ఉద్యోగాలు ఇప్పిస్తామన్నారు. కులం మతం పార్టీ చూడకుండ అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథాకాలు అందించిన ముఖ్యమంత్రి ఏ రాష్ట్రంలో ఇటువంటి పరిపాలన చూడలేదన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి సింహాద్రప్పలనాయుడు, జడ్పీటీసీ రౌతు రాజేశ్వరి, మార్కెట్ కమిటీ చైర్మన్ వేమలి ముత్యాలనాయుడు, వైస్ ఎంపిపిలు అప్పలనాయుడు, మిత్తిరెడ్డి రమేష్‌నాయుడు, జిల్లా బీసీ సెల్ అధ్యక్షుడు మంత్రి అప్పలనాయుడు, పిఎసిఎస్ చైర్మన్ సుమల శ్రీనివాసరావు, వైసిపి జిల్లా కార్యవర్గ సభ్యుడు రమేష్‌నాయుడు, మండల పార్టీ కన్వీనర్ రాపాక కృష్ణార్జున, మండల యూత్ యువత అద్యఓఉడు ద్ది చిరంజీవి వెలుగు ఏపీఎం అచ్యుతరావు సర్పంచ్‌లు మహిళలు పాల్గొన్నారు.

## ఆర్ఎంపి గౌరునాయుడు సేవలు ఎనలేనివి

విజయనగరం అర్బన్, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త



డెంకాడ మండల స్థానిక రాజాపులోవ జంక్షన్‌లో ఉత్తరా ంద్ర సామాజిక గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో స్థానిక ఆర్ఎంపి గౌరునాయుడుకు సంతాప సభ ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథులుగా రాష్ట్ర ఫెడరేషన్ ప్రదాన కార్యదర్శి అమలాపురం చెందిన కంబాల బాబురావు మాట్లాడుతూ చుట్టుపక్కల ప్రాంతాలలో గౌరునాయుడు మంచి పేరు తెచ్చుకున్నారని పేదల వైద్యులుగా పేరు పొందారని ఆయన రణించి నెల రోజులైనా ఆయనను గుర్తిస్తున్నారంటే వారు చేసిన సేవలు నిదర్శనమన్నారు. రాష్టస్థాయిలో సంఘానికి మంచి సేవలు అందించారు. వారు పేరు మీద ట్రస్టుఏర్పాటు చేసి సమాజ సేవలు చేయాలని యువతకు సూచించారు. ఈ కార్యక్రమంలో లోక్‌సత్తా రాష్ట్ర అధ్యక్షుడు బీశెట్టి బాబ్జి, సంఘ జోనల్ అధ్యక్షుడు జంగం జోషి, జిల్లా అధ్యఓఉడు చిరంజీవి, కార్యదర్శి కోట్ల పైడిరాజు, గౌరవ అధ్యక్షుడు మమ్ముల తిరుపతిరావు, స్థానిక నాయకులు కె.రమణ, కిట్టు పరమేష్, నాయకుడు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## మిమ్స్ ఉద్యోగుల శిబిరాన్ని సందర్శించిన మాధవి

నెల్లిమర్ల, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త



నెల్లిమర్లలో గత 10 రోజులుగా కొనసాగుతున్న నిరసన దీక్ష శిబిరాన్ని జనసేన నియోజక వర్గ నాయకురాలు లోకం మాధవి ఆదివారం సందర్శిం చారు. వారి ఉద్యమానికి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఉద్యోగుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. శిబిరాన్ని ఉద్దేశించి ఆమె మాట్లాడారు. ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించేందుకు ప్రభుత్వం ముందుకు రావాలని ఆమె సూచించారు. ఈ సందర ్భంగా ఉద్యోగుల సంక్షేమ నిధికి లక్ష రూపాయిల విరాళం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకుడు టి.వి.రమణతో పాటు ఉద్యోగుల సంఘం ప్రతినిధి మిరప నారాయణరావు, ఉద్యోగులు పాల్గొన్నారు

## ప్రమాదకర విద్యుత్ లైన్ ఎట్టకేలకు మార్పు

### కౌన్సిలర్ నల్లి కృష్ణవేణి, శ్రీను వెల్లడి



నెల్లిమర్ల, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త

నెల్లిమర్ల నగర పంచాయితీ పరిధిలోని జరజాపుపేట 18వ వార్డు ప్రాంతంలో కొన్ని సంవత్సరాల కాలంగా ఇళ్ల మీద నుంచి ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ లైన్‌ను ఎట్టకేలకు తొలగించి మార్గాన్ని మార్పు చేసినట్లు ఆ వార్డు కౌన్సిలర్ నల్లి కృష్ణవేణి, వైసిపి నాయకుడు నల్లి శ్రీను, నల్లి శివకుమార్ వెల్లడించారు.వారు ఆదివారం జరజాపుపేటలో విలేకర్లతో మాట్లాడారు. విద్యుత్ లైన్ ఇళ్ల మీద నుంచి వెళ్లడం వల్ల ప్రాణాపాయ పరిస్థితులను స్థానికులు ఎదుర్కొనడం జరిగిందని ఈ విషయాన్ని నగర పంచాయితీ వైస్ చైర్మన్ సము ద్రపు రామారావు ద్వారా ఎంఎల్ఎ బడ్డుకొండ అప్పలనాయుడు దృష్టికి తీసుకువెళ్లడంతో ఆయన ఎంపీ ల్యాడ్ గ్రాంటు నుంచి సుమారు మూడున్నర లక్షల రూపాయిలు మంజూరుచేయించారని, మరో నాలుగు లక్షల రూపాయిల వరకు స్థానికులు విరాళాలుగా అందజేశారని ఈ మొత్తంతో విద్యుత్ లైన్ మార్పు చేయడం జరిగిందని కృష్ణవేణి,శ్రీను, శివకుమార్ వివరించారు.నిధులు మంజూరుకు కృషి చేసిన ఎంఎల్ఎ బడ్డుకొండ అప్పలనాయుడుకు, నగర పంచాయితీ వైస్ చైర్మన్ సముద్రపు రామారావుకు, నాగవంశం కార్పొరేషన్ డైరెక్టర్ మద్దిల వాసుకు కౌన్సిలర్లుకు, వైసిపి నాయకులకు కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు చెప్పారు.

## పివిఆర్ పాదయాత్రకు టిడిపి నేత బంగార్రాజు సంఘీభావం

నెల్లిమర్ల, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త



తెలగ కులస్థులను బిసి జాబితాలో చేర్చాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ ఇచ్ఛాపురం నుంచి పాయకరావుపేట వరకు జాతీయ రహదారి మీదుగా పాదయాత్ర చేస్తున్న భోగాపురం మండలానికి చెందిన పల్లంట్ల వెంకటరావు (పివిఆర్)కు టిడిపి నెల్లిమర్ల నియోజక వర్గ ఇన్‌చార్జ్ కర్రోతు బంగార్రాజు నియోజక వర్గ ముఖద్వారం పూసపాటిరేగ మండలం కందివలస వంతెన వద్ద ఘనస్వాగతం పలికారు. పూలదండలు, పుష్పగుచ్ఛాలతో ఆయన ఉద్యమానికి బంగార్రాజు సంఘీభావం తెలిపారు. ఆయనతో పాటు కొద్ది దూరం పాదయాత్రలో ఆదివారం పాల్గొన్నారు.ఈ సందర్భంగా బంగార్రాజు మాట్లాడుతూ వెంకటరావు వ్యక్తిగత సమస్యలపై కాకుండా సామాజిక సమస్యలు, డిమాండ్లతో పాదయాత్ర చేయడం హర్షణీయమని అన్నారు.ఈ కార్యక్రమంలో బంగార్రాజుతో పాటు డెంకాడ మాజీ ఎంపీపీ కంది చంద్రశేఖరరావు, పసుపులేటి గోపి,ఆకిరి ప్రసాదరావు తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఉచిత మోగా డయోబిటిక్ క్యాంప్



గజపతినగరం, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త

ప్రముఖ వైద్యులు స్వర్గీయ డాక్టర్ బిఎస్ఆర్ మూర్తి జయంతి పురస్కరించుకుని సోమవారం స్థానిక శ్రీనివాస నర్సింగ్‌హోం ఆవరణలో ఉచిత మెగా దయాబెటిక్ క్యాంపు నిర్వహిస్తున్నట్లు ఆసుపత్రి నిర్వాహకులు, లయన్ బెల్లాన లక్ష్మి నరేష్ ఆదివారం తెలిపారు. ఉదయం ఎనిమిది గంటలకు నుంచి ఉచిత క్యాంపు మొదలవుతుందన్నారు. గజపతినగరం, దత్తిరాజేరు, బొండపల్లి, మెంటాడ తదితర మండలాల మధుమేహ వ్యాధి గ్రస్తులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## వైభవంగా శ్రీరాం పురం ఆంజనేయస్వామి ఆలయ ప్రతిష్ట



లక్కవరపుకోట, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త

మండలంలోని శ్రీరాంపురం గ్రామంలో ఆదివారం నూతనంగా నిర్మించిన శ్రీ అభయాంజనేయ ఆలయ ప్రతిష్ట వైభవంగా జరిగింది. వేద పండితుల మంత్రోచ్చరణతో ప్రత్యేక పూజలతో స్వామి వారి విగ్రహ ప్రతిష్ట జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు గ్రామ పెద్దలు పాల్గొని ఆంజనేయ స్వామికి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో పండగ వాతావరణం నెలకొంది.

పార్వతీపురం మన్యం
విజయనగరం
25 Glorious years
వార్త

## ఘనంగా హనుమాన్ విగ్రహ ప్రతిష్ట వేడుకలు



గుమ్మలక్ష్మీపురం, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త

మండలంలోని ఎల్విన్‌పేట లేవిడి ప్రదాన రహదారి పక్కన నిర్మించిన హనుమాన్ విగ్రహ ప్రతిష్ట వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి. ఈ హనుమాన్ విగ్రహానిన ఎల్విన్‌పేట గ్రామానికి చెందిన స్వర్గీయ దత్తి లక్ష్మయ్య జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు సుమారు ఎనిమిది లక్షల రూపాయల వ్యయంఓ స్వచ్ఛందంగా నిర్మించారు. ఈ కార్యక్రమాన్ని పురోహితులు రంప రవికుమార్‌శర్మ ఆధ్వర్యంలో హోమాలు ప్రత్యేక పూజలు నిర్వహించి విగ్రహ ప్రతిష్టను వైభోపేతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలు గ్రామాలకు చెందిన భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ ప్రతిష్ట సందర్భంగా లక్ష్మయ్య కుటుంబ సభ్యుడు సుమారు వెయ్యి మంది భక్తులకు అన్న సమారాధనను నిర్వహించారు.

## ఎస్.కోట సెకెండ్ క్లాస్ మేజిస్ట్రేట్‌గా గండి అప్పలనాయుడు



శృంగవరపుకోట, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త

ఎస.కోట సెకెండ్‌క్లాస్ మేజిస్ట్రేట్‌గా గండి అప్పలనాయుడు సోమవారం బాధ్యతలు స్వీకరించనునానరు. ఈ సందర్భంగా ఆయన స్థానిక విలేకర్లతో మాట్లాడుతూ సంవత్సరం కిందట వరకు ఇదే కోర్టులో సెకెండు క్లాస్ మేజిస్ట్రేట్‌గా పని చేసే అనుభవం ఉందన్నారు. మరో రెండేళ్ళ పాటు తనను నియమిస్తూ హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసిందని అప్పలనాయుడు వివరించారు .

## బీటీ రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేసిన ఎంపిపి



పాచిపెంట, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త

పాచిపెంట పాతబస్టాండ్ వద్ద పాచిపెంట మాతుమూరు బిటి రోడ్డు పనులు నిర్మాణానికి ఎంపిపి బి.ప్రమీల భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం జగన్మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన తరువాత డిప్యూటీ సీఎం రాజన్నదొర కృషితో నియో జకవర్గంలో పాచిపెంట మండలానిఇక రహదారుల నిర్మాణాల్లో అధిక ప్రాధాన్యనితనిచ్చన ఘనత రాజన్నదొరకే దక్కిందనానరు. గత 20 రోజుల్లో అనేక గిరిజన గ్రామాల్లో కోట్లాది రూపాయలు వ్యయంతో నిర్మాణం చేపట్టిన రహదారులను ప్రారంభించారని ఆమె అన్నారు. అలాగే పాచిపెంట నుంచి మాతుమూరు వరకు సుమారు ఎనిమిది కిలోమీటర్లు బిటీ రోడ్డు నిర్మాణం కోసం రాష్ట్ర ప్రభుత్వం నిధులో కోట్లు నాలుగు కోట్ల నిర్మాణం పనులు శ్రీకాకుం చేపట్టినట్లు ఆమె తెలిపారు. జిల్లా వైఎస్సార్‌పార్టీ కార్యదర్శి డోల బాబ్జి మాట్లాడుతూ పాచి పెంట మండటానికి డిప్యూటీ సీఎం రాజన్నదొర రాజకీయ ఆరంగేట్రం చేసినప్పటి నుంచి పాచిఎంట ప్రజల ఆదరాభిమానాలు పొంది ఎమ్మెల్యే అయినప్పటి నుంచి మండలంపై ఆయనకు ఉన్న అభిమానాన్ని అభివృద్ధి రూపంలో చూపించి రుణం తీర్చుకుంటున్నారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పాచిపెంట ఎంపిటిసి సభ్యుడు ఏడుకొండలు, ఏఈ విజయకమార్ కాంట్రాక్టర్ పాల్గొన్నారు.

## 16 లక్షలతో పురాతన ఆలయ నిర్మాణం

రామభద్రపురం, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త



రామభద్రపురం మేజర్ పంచాయతీలో పురాతన శివాలయాన్ని బాగు చేయడానికి భక్తులు పెద్దలు అందరూ లక్షలాది రూపాయలు పోగేసి శివాలయాన్ని బాగుకు శ్రీకారం చుట్టారు. ప్రతిరోజు పెద్దలంతా ఆలయ నిర్మాణాల్లో బాగస్వాములు అవుతున్నారు. ఆలయం రూపు రేఖలు మారుస్తున్నారు. దీంతో మేజర్ పంచాయతీ ప్రజలంతా ఆనందం వ్యక్తం చేస్తునానరని అందరినీ సమాయత్తంచ ఏసి, భక్తులందరికీ నూతన పూజలు చేసుకుని బాగ్యం అందరికీ కలిగిస్తున్నారు.

## వైభవంగా ముగిసిన శ్రీ పరదేశిమాంబ జాతర



వేపాడ, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త

మండలంలోని చినగుడిపాల గ్రామంలో శ్రీ పరదేశిమాంబ తీర్థ మహోత్సవం రెండు రోజుల పాటు రాత్రింభవళ్లు పలు సాంస్కృతిక కార్యక్రమాలతో అత్యంత వైభవంగా జరిగింది. ఆదివారం నిర్వహించిన జిల్లాస్థాయి ఎడ్ల పరుగు పోటీలు పరిసర గ్రామాల ప్రజలను బాగా ఆకట్టుకున్నాయి. ఈ పోటీలలో పాల్గొన్న ఎడ్ల జతల యజమానులకు మొదటి బహుమతిగా 12 వేలు, ద్వితీయ బహుమతి పది వేలు, 8 వేలు తృతీయ బహుమతి, ఏడు వేలు నాలుగో బహుమతి, ఆరు వేలు ఐదో బహుమతి, ఆరో బహుమతిగా ఐదు వేలు, ఏడో బహమతిగా నాలుగు వేల రూపాయలు ఎనిమిదో బహుమతిగా మూడువేలు, 9వ బహుమతిగా రెండు, పదో బహుమతిగా 15వందలు చొప్పున నగదు బహుమతులు డిసిసిబి చైర్మన్ వేచలపు వెంకట చిరాముడు, స్థానిక సర్పంచ్ బోజంకి రామునాయుడు, వైఎస్సార్ సిపి నాయకులు చేతులు మీదుగా అందజేశ్యారు. ముఖ్యంగా ఈ తీర్థ మహోత్సవ శని, ఆదివారలోల రెండు రోజులు విజయవంతంగా నిర్వహించడానికి సహకరించిన ప్రజలు, భక్తులు గ్రామ పెద్దలకు ఈ సందర్భంగా నిర్వాహకులు కృతజ్ఞతలు తెలియజేశారు.

## 95 మందికి ఉచిత కంటి వైద్యపరీక్షలు

దత్తిరాజేరు, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త



మానవసేవయే మాదవసేవ అని అమ్మ సేవా పౌండేషన్ వారు ఆధ్వర్యంలో జనగన్న ఆరోగ్య సురోఆ పథకం ద్వారా 95 మంది అవ్వతాతలకు శంకర్‌పౌండేషన్ కంటి ఆసుపత్రి విశాఖపట్నం వైఉ్యలు అస్తమాలిక్ జాక్సన్ బాడంగి ప్రభుత్వ స్కూల్‌వద్ద నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరానికి వివేష స్పందన లబించింది. ఈ శిబిరంలో 95 మంది కంటి రోగులకు వైద్య పరీక్షలు చేయగా 48 మందికి ఆపరేషన పడతాయని వారిని శంకర్ పౌండేషన్ ఆసుపత్రికి బస్సు ద్వారా తరలించారు. ఈ కార్యక్రమంలో పౌండేషన్ అధ్యక్షుడు సురేష్, దేవరపు సురేష్, కార్యదర్శి పి.సతీష్, డి.చిన్నారావు, వెంకి, క్యాంపు కోఆర్డినేటర్ వెంకటరమణ పౌండేషన్ సభ్యుడు పాల్గొన్నారు.

## విభేదాలు పక్కన పెట్టి కలిసి పోరాడుదాం రండి

గజపతినగరం, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త



పార్టీ నాయకులు విబేదాలు పక్కన పెట్టి కలిసి పోరాడాల్సిన సమయం అసన్నమైందని నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ కె.నాయుడు పిలుపునిచ్చారు. ఆదివారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మండల పార్టీ సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ప్రతి గ్రామంలోనూ నాయకుల మధ్య ఉన్న కొద్దిపాటి మనస్పర్థలు, విబేదాలను పక్కన పెట్టి పార్టీ బలోపేతానికి కృషి చేయాలనానరు. నియోజకవర్గంలో పార్టీ గెలుపునుక సానుకూల అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని, ఈ అవకాశాన్ని జారవిడచుకోవద్దన్నారు. అంతిమంగా పార్టీ ప్రతి ఒక్కరికీ ముఖ్యమని, వ్యక్తిగత ప్రతిష్టలకు పోవద్దన్నారు. అవసరమైతే ఇతర పార్టీ నాయకులను కూడా మన పార్టీలోకి ఆహ్వానించే ప్రక్రియ కూడా మొదలవుతుందన్నారు. కొత్తగా వచిచన వారితో కలిసి పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండలపార్టీ అధ్యక్షుడు లక్ష్మునాయుడు, రాష్ట్ర కార్యదర్శి పి.వి.వి. గోపాలరాజు, వైకుంఠం ప్రదీప్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ‘మిస్టర్ బచ్చన్’తో హ్యాట్రిక్ కొడుతున్నాం: రవితేజ




రవితేజ ‘ఈగల్’ మూవీ ఈనెల 9న విడుదలై అన్నివర్గాల ప్రేక్షకులను అలరించి బ్లాక్‌బస్టర్ సక్సెస్ అందుకుంది. ఈనేపత్యంలో యూనిట్ బ్లాక్‌బస్టర్ సక్సెస్‌మీట్ నిర్వహించింది.. ఈసందర్భంగా రవితేజ మాట్లాడుతూ, ప్రేక్షకుల నుంచి వస్తున్న స్పందన చాలా సంతోషంగా ఉందన్నారు. నా పాత్ర మేకోవర్‌కి చాలా మంచి ప్రశంసలు వస్తున్నాయని తెలిపారు. కార్తీక్ ఈ కథ చెప్పినపుడే ఆ క్యారెక్టర్‌కు చాలా ఎక్స్ యిట్ అయ్యానని అన్నారు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీకి అభినందనలు అని తెలిపారు. హరీశ్‌శంకర్‌తో వచ్చే మిస్టర్ బచ్చన్‌తో హ్యాట్రిక్ కొడుతున్నామని అన్నారు. ఈసినిమాకు పని చేసినవారందరికీ ధన్యవాదాలు అని తెలిపారు. కార్యక్రమంలో చిత్ర దర్శకుడు కార్తీక్ ఘట్టమనేని, నిర్మాత టీజీ విశ్వప్రసాద , దర్శకుడు హరీశ్‌శంకర్, హీరోయిన్ కావ్యా థాపర్ తదితరులు తమ అనుభవాలను వివరించారు.

# ‘మస్తు షేడ్స్ ఉన్నాయిరా’ ట్రైలర్

‘ఈ నగరానికి ఏమైంది?’, మీకు మాత్రమే చెబుతా, సేవ్ టైగర్ చిత్రాల్లో కమెడియన్‌గా పాపులారిటీ సంపాదించుకుని, తనకంటూ ఓ మార్క్‌ను క్రియేట్ చేసుకున్న నటుడు అభినవ్ గోమఠం.. తాజాగా ‘మస్తు షేడ్స్ ఉన్నాయ్ రా’ టైటిల్‌తో ఆయన హీరోగా ఓ చిత్రం రూపొందుతోంది.. వైశాలి రాజ్ హీరోయిన్. కాసుల క్రియేటివ్ వర్క్స్ పతాకంపై తిరుపతిరావు ఇండ్ల దర్శకత్వంలో భవాని కాసుల, ఆరెమ్‌రెడ్డి, ప్రశాంత్.వి ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు.. ఫిబ్రవరి 23న



ఈచిత్రం ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుంది. తాజాగా ట్రైలర్‌ను హీరో నిఖిల్ చేతులమీదుగా విడుదల చేశారు.. హీరో నిఖిల్ మాట్లాడుతూ, అభినవ్ సెట్‌లో అందరినీ నవ్విస్తూ ఉంటారన్నారు. ఆయనలో చాలా షేడ్స్ ఉన్నాయని తెలిపార. స్నేహితుడిగా అతనంటే చాలా ఇష్టం అన్నారు. విడుదలకు ముందే ఈసినిమాను కొంత మందికి చూపించారని, వాళ్లు చాలా పాజిటివ్‌గా స్పందించారని తెలిసిందన్నారు. తప్పకుండా ఈచిత్రం ప్రేక్షకుల నుంచి మంచి స్పందన రాబట్టుకుంటుందన్నారు. అభివన్‌కు ఈచిత్రం హీరోగా మంచి బిగినింగ్‌ను అందించాలని, పెద్దహిట్ కావాలని కోరకుంటున్నానని తెలిపారు. అభినవ్ మాట్లాడుతూ, నా లైఫ్‌లో ఇది స్పెషల్ మూమెంట్ అన్నారు. ఈచిత్ర దర్శకుడు తిరుపతిరావు నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు థాంక్స్ అన్నారు. ఈచిత్రంలో పాత్రలు చాలాసహజంగా ఉంటాయన్నారు. నాకు తగ్గ కథ కోసం ఎదురుచూసి ఈసినిమాను ఎంచుకున్నానని తెలిపారు. కార్యక్రమంలో దర్శకుడు తిరుపతిరావు, నిర్మాత కాసుల భవానీ తదితరులు మాట్లాడారు.. అందరూ తప్పకుండా ఫ్యామిలీతో చూడదగ్గ చిత్రమన్నారు.. అన్నివర్గాల ప్రేక్షకుల ఆదరణ పొందుతుందనే నమ్మకం ఉందన్నారు..



న్యూ ఫొటో షూట్ పూజాహెగ్డే



# రావు బాల సరస్వతికి ఘంటసాల పురస్కారం

మా శోభనాచల స్టూడి యోస్ బ్యానర్ లో తీసిన లక్ష్మయ్య, కీలుగుర్రం సినిమాలకు ఘంటసాలను సంగీత దర్శకుడిగా తొలి పరిచయం చేయటం మా అదృష్టమని ప్రముఖ సినీ నిర్మాత ఎస ఆర్ అనూరాధ దేవి (సీనియర్ నటి కృష్ణవేణి కూతురు) అన్నారు. ఆదివార ఉదయం ఘంటసాల స్వర్ణో త్సవ వర్ధంతి సందర్భంగా ప్రముఖ సంస్థ ఆకృతి ఆధ్వర్యంలో ఘంటసాల సంస్మరణలో భాగంగా ఆయన సమకాలీన, తొలి తెలుగు సీని నేపథ్యగాయని రావు బాల సరస్వతిదేవిని ఘనంగా సత్కరించి జ్ఞాపిక, ప్రశంసాపత్రం అందజేశారు.. 95 సంవత్సరాల వయస్సు రీత్యా మణికొండలోని ఆమె నివాసంలో సన్మాన కార్యక్రమం జరిపారు.. ముఖ్యఅతిథిగా అనూరాధా దేవి మాట్లాడుతూ, అమ్మ, రావు బాల సరస్వతి ఎంతో అన్యోన్యమైన స్నేహితులు అన్నారు. ఇద్దరూ గాయకులే కాబట్టి ఎపుడు కలిసినా సంగీత చర్చలే జరిగేవని ఇద్దరూ పోటాపోటీగా పాడుతూ అందరినీ అలరించేవారని అనానరు. గాయకుడుగా రాణిస్తున్న ఘంటసాలలో గొప్ప సంగీత దర్శకుడిని గుర్తించి సహకారం అందించామన్నారు. వరుసగా మా చిత్రాలకు ఆయనే బాణీలు అందించారని అన్నారు. ఆ తర్వాత ఆయన ఎన్నో గొప్ప చిత్రాలకు సంగీత దర్శకుడిగా పనిచేశారన్నారు.. గొప్పఖ్యాతి నార్జించారన్నారు.. ఘంటసాల స్వర్ణమయం అని ప్రస్తుతించారు.. కార్యక్రమంలో దర్శకుడు చంద్రమహేష్ మాట్లాడుతూ, గొప్పగాయనీమణిని సత్కరించే అవకాశం రావటం పూర్వజన్మసుకృతమన్నారు. సినీ చరిత్రకారిణి లక్ష్మీప్రియ మాట్లాడారు. ఆకృతి సుధాకర్ అధ్యక్షత వహించారు. వాసవీ క్లబ్ అధ్యక్షుడు కొత్త వెంకటేశ్వరరావు, ఎన్‌విఎస్ సూరా ్యరావు, సూర్య బుచ్చిబాబు, సంగీతాభిమానులు పాల్గొన్నారు.

# ఘనంగా మురళీమోహన్ గోల్డెన్ జూబ్లీ సెలబ్రేషన్స్



డాక్టర్ మురళీమోహన్ 50 ఇయర్స్ ఆఫ్ ఫిల్మ్ ఎక్స్‌లెన్స్ కమిటీ ఆధ్వర్యంలో ప్రఖ్యాత నటుడు, నిర్మాత మురళీమోహన్ నటుడిగా 50 సంవత్సరాలు పూర్తిచేసుకున్న సందర్భంగా శిల్పకళా వేదికలో గోల్డెన్ జూబ్లీ సెలబ్రేషన్స్‌ను ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా మాజీ రాష్ట్రపతి వెంకయ్యానాయుడు, మాజీ సిఎం చంద్రబాబు నాయుడు, తెలంగాణ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, కృష్ణంరాజు సతీమణి, గురవారెడ్డి, నర్సాపురం పార్లమెంట్ సభ్యుడు రఘురామ కృష్ణరాజు, సుజనా చౌదరి, కోటా శ్రీనివాసరావు, కీరవాణి, అశ్వనీ దత్, రాజమౌళి, వంశీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.. ఈసం దర్భంగా 50 మురళిలతో కూడిన దండతో మురళీమోహన్‌ను సత్కరించారు. 50 ఏళ్ల క్రితం తనకు తొలి అవకాశం ఇచ్చిన అట్లూరి పూర్ణచంద్రరావుకు మురళీమోహన్ ఈసందర్భంగా కారును బహుమతిగా అందించారు.. అనంతరం మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యానాయుడు మాట్లాడుతూ, తనకు ఆరోగ్యం సహకరించకపోయిన మురళీమోహన్‌గారిపై ఉన్న ప్రేమ నన్ను ఇక్కడకు వచ్చేలా చేసిందన్నారు. 80 ఏళ్ల వయస్సుల కూడ ఆయన చాలా ఉత్సాహంగా నటిస్తున్నారని అన్నారు.. ఆయనలో నాకు నచ్చింది క్రమశిక్షణ,నిజాయితీ, జయాపజయాలను ఒక్కటిగా తీసుకోవటం ఆయనకున్న గొప్ప వరాలు అని అన్నారు. ఆయన్ని ఉన్నత శిఖరాలకు చేర్చింది కూడ ఈ నిజాయితీనే అన్నారు. యువత ఆయన్నుంచి ఇవన్నీ నేర్చుకోఆవలన్నారు. సహజమైన నటుడు అని అన్నారు. మన పక్కింటి వ్యక్తిలా అందరి గుండెల్లో నిలిచి పోతారన్నారు. సకుటుంబం, సపరివారసమేతంగా చూసే లా సినిమాలు రాయండి అని, తీయండి అని కోరారు. కుటుంబాలను, సంస్కృతి, సంప్రదాయాలను దృష్టిలోపెట్టుకుని సినిమాలు తీయాలన్నారు. పివి నరసింహారావుగారి ముందు చూపువల్లనే నేడు దేశం ఇంత ముందుకు సాగిందన్నారు. ఆయనకు భారతరత్న రావటం చాలా ఆనందకరమైన విషయమని తెలిపారు. చంద్రబాబు నాయుడు సంస్కరణవల్ల నేడు హైదరాబాద్ టెక్నాలజీ, ఫైనాన్షియల్, ఇండస్ట్రీ హబ్‌గా మారిందనానరు. ప్రతిభను ప్రోత్సహించటం సమాజ కర్తవ్యం అని అన్నారు. సభలో చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ, మురళీమోహన్ ఇప్పటికే 40 ఏళ్ల కుర్రాడిలా ఉంటారన్నారు. ఇక్కడ చూస్తుంటే పాతరోజులు గుర్తుకొస్తున్నాయని అన్నారు. మురళీమోహన్‌గారి 50ఏళ్ల వేడుకలో తాను పాల్గొనటం అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. ఆయన చాలా అరుదైన వ్యక్తి అని అన్నారు. తెలుగు ప్రజలందరి తరపున ఆయనకు ధన్యవాదాలు తెలుపుతున్నానని చంద్రబాబు చెప్పారు. మురళీమోహన్ మాట్లాడుతూ, ఈ కార్యక్రమం ఇంత ఘనంగా జరిపించటం సంతోషంగా అన్పిస్తోందన్నారు. నేను ఇవాళ ఈస్థాయిలో మీ ముందు ఉన్నానంటే అట్లూరి పూర్ణచంద్రరావు గారు పెట్టిన భిక్ష అన్నారు. 1973లో ఆయన నాకు హీరోగా అవకాశం ఇచ్చారని గుర్తుచేసుకున్నారు.. ఇండస్ట్రీలో నన్ను నిలబెట్టింది దాసరి నారాయణరావుగారే అని అన్నారు. వీరిద్దరినీ నా జీవితంలో మర్చిపోలేనని చెప్పారు.. ప్రదీప్ కుటుంబం ఈకార్యక్రమం కోసం కష్టపడ్డాం న్నారు. ప్రభ, జయచిత్ర, కవిత, ముప్పా వెంకటేశ్వర చౌదరి, అట్లూరి పూర్ణచంద్రరావు, కృష్ణప్రసాద , మాజీ మంత్రి కామినేని శ్రీనివాస్, సీనియర్ నటుడు ప్రదీప్, శివకుమార్, నిహారిక, ఆదిత్యరవి, జర్నలిస్టు ప్రభు, పొట్లూరి శ్రీనివాస్, కొల్లి రాము, పలువురు సినీ, రాజకీయ ప్రముఖులు పాల్గొన్నారు.

# ‘షరతులు వర్తిస్తాయి’ నుంచి సాంగ్

చైతన్యరావు, భూమిశెట్టి జంటగా నటించిన చిత్రం ‘షరతులు వర్తిస్తాయి’. కుమారస్వామి (అక్షర) దర్శకత్వం వహించిన ఈచిత్రానిన స్టార్ లైట్ స్టూడియోస్ బ్యానర్‌పై నాగార్జున సామల , శ్రీష్‌కుమార్ గుండా, డాక్టర్ కృష్ణకాంత్ చిత్తజల్లు నిర్మించారు.. ఈ సినిమా త్వరలో రిలీజ్ కానుంది.. తాజాగా ఈమూవీ నుంచి ‘పాల పిట్టల్లె ప్రేమే వాలె’ అనే లిరికల్ సాంగ్‌ను ప్రముఖ దర్శ కుడు దేవా కట్టా రిలీజ్ చేశారు.. అనంతరం ఆయన మాట్లాడుతూ, ఈసాంగ్‌ను రిలీజ్ చేయటం హ్యాపీగా ఉందన్నారు. చైతన్య నాకు ఇష్టమైన యాక్టర్ అని అన్నారు. ఈసినిమా నంచి



ఇప్పటి దాకా రిలీజ్ చేసిన టీజర్, మ్యారేజీ సాంగ్‌కు మంచి స్పందన వచ్చిందన్నారు. ఈ కంటెంట్ చూస్తుంటే ఇదొక మంచి రూటెడ్ మూవీగా అర్ధమవుతోందని అన్నారు. ఈచిత్రం సైలెంట్‌గా రిలీజ్‌కు వచ్చి పెద్ద సక్సెస్ అయ్యే సినిమాగా అన్పిస్తోందన్నారు. టీంకు ఆల్‌దిబెస్ విషెస్ అని తెలిపారు. హీరో చైతన్యరావు మాట్లాడుతూ, నాకు బాగా ఇష్టమైన మూవీ అన్నారు. సైలెంట్‌గా థియేటర్లలో కి వచ్చి సక్సెస్‌ను అందుకోబోతున్నామని చెప్పారు. పాలపిట్టల్లె సాంగ్ చాలా గమ్మత్తుగా ఉంటుందని తెలిపారు. వింటూ ఉంటే ఈ పాట అందరికీ నచ్చుతుందన్నారు. దర్శకుడు కుమారస్వామి, లిరిసిస్ట్ మల్లెగోడ గంగా ప్రసాద్ తదితరులు మాట్లాడారు.

# ‘మిస్టర్ బచ్చన్’ కీలక షెడ్యూల్ కంప్లీట్

మాస్ మహారాజా రవితేజ, స్టార్ డైరెక్టర్ హరీశ్‌శంకర్, టాప్ ప్రొడక్షన్ హౌస్ పీపుల్ మీడియా ఫ్యాక్టరీ మ్యాజికల్ కాంబినేషన్‌లో రూపొందుతున్న క్రేజీ ప్రాజెక్టు ‘మిస్టర్ బచ్చన్’.. షూటింగ్ శరవేగంగా జరుగుతోంది.. తాజాగా టీం ఒక కీలక షెడ్యూల్‌ను కంప్లీట్ చేసింది.. రవితేజతో పాటు ఇతర తారాగణంతో ఈసినిమాలోని చాలా ముఖ్యమైన సన్ని వేశాలను



ఈ షెడ్యూల్‌లో అద్భు తంగా చిత్రీకరిం చారు. అనంతరం టీం మాస్ మహారాజ రవితేజ తో కలిసి పబ్లిక్ బ్లాక్ బస్టర్ ఈగిల్ సక్సెస్‌ను సెలబ్రేట్ చేసుకున్నారు. రవితేజ పూర్తిగా డిఫరెంట్ లుక్‌లో కన్పించనున్న ఈసినిమాలో భాగ్యశ్రీ బోర్సే హీరోయినగా నటిస్తోంది.. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ పతాకంపై టీజీ విశ్వప్రసాద్ నిర్మిస్తున్నారు. వివేక్ కూచిభొట్ల సహనిర్మాత.. పనోరమా స్టూడియోస్, టి-సిరీస్ సంయుక్తంగా ఈచిత్రాన్ని సమరి ్పస్తున్నాయి.. మిక్కీజె.మేయర్ సంగీతం అందిస్తున్నారు..

# ‘స్వయంభూ’ కోసం హార్స్‌రైడింగ్ స్టార్ట్ చేశా: సంయుక్త

హీరో నిఖిల్ తన 20వ చిత్రం స్వయంభూలో లెజండరీ యోధుడి పాత్రను పోషించటానికి ఆయుధాలు, మార్షల్ ఆర్ట్స్, గుర్రపుస్వారీలో ఇంటెన్స ట్రైనింగ్ తీసుకున్నారు.. అతనితో పాటు నటి సంయుక్త కూడ కొన్ని స్టంట్స్ చేయనుంది.. అందుకోసం గుర్రపు స్వారీ నేర్చుకునే ప్రయాణాన్ని ప్రారంభించారు.. నా తదుపరి చిత్రం స్వయంభూ కోసం నేను గుర్రపు స్వారీ నేర్చుకుంటున్నాను.. ఇది అద్భుతమైన ప్రయాణం.. మేమంతా ఒక టీంగా కలిసి పనిచేస్తున్నా మంటూ ఆమె పేర్కొంది.. భరత్ కృష్ణమాచారి దర్శకత్వంలో ఠాగూర్ మధు సమర్పణలో పిక్సెల్ స్టూడియోస్‌పై భువన్, శ్రీకర్ ఈ పాన్ ఇండియా ప్రాజెక్టును నిర్మిస్తున్నారు. స్వయంభూ అత్యుత్తమ సాంకేతిక, ప్రొడక్షన్ వాల్యూస్‌తో రూపొందుతోంది.. రవి బస్రూర్ సంగీతం అందిస్తున్నారు. ప్రస్తుతం హైదరాబాద్‌లో వేసిన భారీ సెట్‌ల షూటింగ్ జరుపుకుంటోది.. నిఖిల్‌తోపాటు ఇతర తారాగణం షూటింగ్‌లో పాల్గొంటున్నారు.



# ‘ఊరు పేరు భైరవకోన’ ఫాంటసీ అడ్వెంచర్

సందీప్ కిషన్ మ్యాజికల్ ఫాంటసీ అడ్వెంచర్ ‘ఊరు పేరు భైరవకోన’.. విఐ ఆనంద్ దర్శకత్వం వహిస్తున్నారు.. కావ్యథాపర్, వర్ష బొల్లమ్మ హీరోయిన్లు.. హాస్య మూవీస్ బ్యానర్‌పై రాజేష్ దండా నిర్మించారు. ఏకె ఎంటర్‌టైన్‌మెంట్స్ పై అనిళ్ సుంకర సమర్పిస్తున్నారు. బాలాజీ గుప్తా ఈచిత్రానికి సహనిర్మాత.. ఈచిత్రం ఫిబ్రవరి 16న విడుదల కానుంది.



ఈనేపథ్యంలో యూనిట్ మీడియాతో మాట్లాడింది.. హీరో సందీప్ కిషన్ మాట్లాడుతూ, ఇలాంటి అద్భుతమైన చిత్రాన్ని నాకు ఇచ్చిన దర్శకుడు విఐఆనంద్‌గారికి థాంక్స్ అన్నారు. దాదాపు రెండున్నరేళ్ల పాటు ఈసినిమా కోసం కష్టపడ్డారన్నారు. ఆయన మొదటి సినిమాకూడ నాతోనే చేయటం గర్వంగా భావిస్తానని అన్నారు. ఇది చాలా సె ్పషల్ మూవీ అని, ఫాంటసీ, సూపర్ నాచరల్ ఎలిమెంట్స్ ఉన్న మంచి కమర్షియల్ తెలుగు సినిమా అన్నారు. ఈసినిమాపై చాలా నమ్మకంతో ఉన్నామన్నారు.. కార్యక్రమంలో నిర్మాత అనిల్ సుంకర, దర్శకుడు విఐ ఆనంద్, సంగీత దర్శకుడు శేఖర్ చంద్ర తదితరులు మాట్లాడారు.

# ‘ప్రవీణ్ ఐపిఎస్’ ట్రైలర్ రిలీజ్

ప్రవీణ్ ఐపిఎస్ (ఇక ప్రజాసేవలో) మూవీ ప్రీరిలీజ్ ఈవెంట్‌ను రామానాయుడు స్టూడియోస్‌లో జరిపారు. పలువురు సినీ, రాజకీయ ప్రముఖులు హాజరయ్యారు. ప్రవీణ్ ఐపిఎస్ ట్రైలర్‌ను సీనియర్ దర్శకుడు సి.ఉమామహేశ్వరరావు , ప్రొడ్యూసర్ వివేక్ కూచిభొట్ల విడుదల చేశారు. సంక్షేమ గురుకులాల కార్యదర్శిగా డాక్టర్ ఆర్‌ఎస్ ప్రవీణ్‌కుమార్ విద్యారంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చారని పలువురు వక్తలు పేర్కొనా ్నరు.. కాగా ఐరా ఇన్ఫోఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై మామిడాల నీల ప్రొడ్యూసర్‌గా నిర్మితమైన ఈచిత్రం ఈనెల 16న రిలీజ్ కానుంది.. ఈసందర్భంగా ఉమామహేశ ్వరరావు మాట్లాడుతూ, ఈచిత్రం హృదయాలను కదిలిస్తుందన్నారు.. చాలా మంది ఆదర్శాల కోసం సినిమాలు తీస్తే వాటిని జనం ఆదరించరని ఒక తప్పుడు అభిప్రాయం ఉందని మాలపిల్ల ,రైతుబిడ్డ వంటి సినిమాల్లో ఆదర్శమే చూపించారని అన్నారు. ఆదర్శం అనేది జన హృదయాలను తాకుతుందని తెలిపారు. కార్యక్రమంలో నిర్మాత వివేక్ కూచిభొట్ల, డాక్టర్ అరుణ, హీరో నంది కిశోర్, దర్శకుడు దుర్గాదేవ్ నాయుడు, హీరోయిన్ రోజా, ఎఎస్‌కెఐఎస్ ఫౌండేషన్ చైర్మన్ కొల్లూరి సత్తెయ ్య తదితరులు ఈ సినిమా మంచి హిట్ కావాలని కోరుకున్నారు.



# ఇరుపార్టీల కేడర్ అప్రమత్తంగా ఉండి వారి కుట్రలను తిప్పికొట్టాలి









**శ్రీకాకుళం, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త**

టీడీపీ జనసేన మధ్య చిచ్చు పెట్టేందుకు వైకాపా పేటిఎం బ్యాచ్ ప్రయత్నిస్తారని, ఇరుపార్టీల కేడర్ అప్రమత్తంగా ఉండి వారి కుట్రలను తిప్పి కొట్టాలని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ అన్నారు. చంద్రబాబును అరెస్ట్ చేస్తే పరామర్శకు వస్తున్న పవన్‌కళ్యాణ్‌ను రాష్ట్రానికి రాకుండా అడ్డుకున్నారని అన్నారు. కష్టకాలంలో నాకు అండగా నిలబడిన వ్యక్తి పవన్ కళ్యాణ్ అని అన్నారు. జగన్‌రెడ్డి విధ్వంస పాలనకు చరమగీతం పాడేందుకు పవనన్న కలసి రావడం అభినందనీయమని అన్నారు.

## ఇచ్ఛాపురంలో నారా లోకేష్‌కు వినతుల వెల్లువ...

ఇచ్ఛాపురంలో జరిగిన శంఖారావం కార్యక్రమంలో పాల్గొనేందుకు వచ్చిన యువనేత లోకేష్‌ను పలువురు స్థానికులు కలుసుకుని తాము ఎదుర్కొంటున్న సమస్యలపై వినతిపత్రం సమర్పించారు. శ్రీకాకుళం, విజయనగరం, విశాఖ జిల్లాల్లో ఉన్న సాంప్రదాయ మత్స్యకార కండ్ర కులస్తులను ఎస్టీలుగా గుర్తించడంతో పాటు చట్ట సభల్లో అవకాశం కల్పించాలని ఆ సామాజిక వర్గీయులు విన్నవించారు. శ్రీకాకుళం జిల్లాలో 1998 డీఎస్సీ క్వాలిఫై అయిన 350మందిని రెగ్యులరైజ్ చేయాలనిన నిరుద్యోగ టీచర్లు విజ్ఞప్తి చేశారు. ఇచ్ఛాపురం నియోజకవర్గంలో బెంతు ఒరియా కులం వారికి ఎస్టీ కుల ధృవీకరణపత్రాలు ఇప్పించాలని ఆ సామాజిక వర్గీయులు కోరారు. రాష్ట్రంలో 40వేల మందికి పైగా ఉన్న ఆర్ఎంపీ, పీఎంపీలకు గుర్తింపు సర్టిఫికేట్లు జారీ చేయాలని ఆర్ఎంపి డాక్టర్లు విన్నవించారు. పలాస శంఖారావం సభలో నియోజకవర్గ ఇన్‌చార్జ్ గౌతు శిరీష మాట్లాడుతూ యువగళంతో అడుగు ముందుకేసి అన్ని వర్గాలకు యువనేత లోకేష్ ఆత్మ బంధువయ్యారన్నారు. అందరినీ కలవాలన్న ఉద్దేశ్యంతో బిజీ షెడ్యూల్‌లో కూడా రోజుకు 3 నియోజకవర్గాల్లో శంఖారావం పూరిస్తున్నారు. అయిదేళ్లలో పలాసలో మీరు చేసిన అభివృద్ధి ఏమిటని, చంద్రబాబు తెచ్చిన డయాలసిస్ సెంటర్‌ను కిడ్నీ హాస్పిటల్ వారదిగా చెప్పుకున్నారు. కనీసం అక్కడ నెఫ్రాలజిస్ట్ లేరని అన్నారు. కేటీ రోడ్డు పూర్తి కాలేదు కాని ఆయన ఇంటి ముందు ప్రగతి భవన్ పూర్తయ్యిందని అన్నారు. మందస మండలంలో సాగునీటికి ఇబ్బంది లేదంటే గౌతుశివాజీ చేసిన కృషి వల్ల వరహాల గెడ్డను పూర్తిచేసింది టీడీపినే అని అన్నారు. అర్ధరాత్రి జెసిబిలతో ఇళ్ల కూలగొట్టిస్తున్నారు, ఐదేళ్లలో వేధింపులే వారు చేసిన అభివృద్ధి. పలాసలో స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్‌ను పెట్టి విదేశాలకు వెళ్లేవారికి పూర్తిస్థాయి శిక్షణ ఇవ్వాలి. యువతకు ఉద్యోగాలు కల్పించే పరిశ్రమలను పలాసకు రప్పించాలని అన్నారు. చంద్రబాబునాయుడు ఈరాష్ట్ర యువతకు ఆశాకిరణం, రెండు నెలల్లో రాబోయే మన ప్రభుత్వంలో యువతకు భరోసా కల్పించాలని అన్నారు. తిత్లీ సమయంలో మందస వచ్చిన నారా లోకేష్ 12 రోజులు ఇక్కడే ఉండి అందించిన సేవలు అనిర్వచనీయమని అన్నారు. మత్స్యకారులకు వలలు ఇవ్వలేని చేతగాని మంత్రి ఇక్కడ ఉన్నారని, అబద్దాల పత్రికలు, చానళ్లను పెట్టుకుని శునకానందం పొందుతున్నాడని అన్నారు. టెక్కలి శంఖారావం సభలో టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు, ఎమ్మెల్యే కింజరాపు అచ్చెన్నాయుడు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీకి రాబోయే ఏళ్లు నాయకత్వం వహించగల దమ్మున్న నేత నారా లోకేష్ అని అన్నారు. నా చివరి శ్వాస వరకు టెక్కలి ప్రజలకు, ప్రజా సేవకే అంకితమవుతా అన్నారు. అన్న ఎన్టీఆర్ ప్రాతినిద్యం వహించిన టెక్కలికి నేను ఎమ్మెల్యే కావడం, రాష్ట్ర పార్టీ అధ్యక్షుడిని కావడం నా అదృష్టం అన్నారు. ఎంతో మంది ముఖ్యమంత్రులను, మంత్రులను చూశాను, 2019లో ఏపీ ప్రజలు దగ్గాపడ్డారనిఅన్నారు. ఒక్క అవకాశం పేరుతో ఒక దుర్మార్గుడికి రాష్ట్ర ప్రజలు ముఖ్యమంత్రిని చేశారని, ఇది ముమ్మాటికీ ప్రజలు చేసిన ఈ రోజు చెబుతున్నా రాష్ట్రంలో 175 స్థానాలను రాబోయే ఎన్నికల్లో టీడీపీ గెలుస్తుందని తెలిపారు. జగన్మోహన్‌రెడ్డి... పులివెందులలో కూడా టీడీపీ జెండా ఎగురవేస్తాం కాసుకో అన్నారు. బటన్ నొక్కి 2.5 లక్షల కోట్లు పేదలకు ఇచ్చానంటున్న జగన్ అప్పు తెచ్చిన 12 లక్షల కోట్లు ఏమి చేశాడు?సాక్షి పేపర్, టీవీ, బెంగుళూరు, హైదరాబాద్, తాడేపల్లి ప్యాలెస్‌లు ఎవరివి? 500 కోట్లతో రుషికొండలో కట్టిన ప్యాలెస్ ఎవరిది? జిల్లాకు వంశధార జీవనాడి, టీడీపీ హయాంలో 72 శాతం పూర్తి చేశాం, వైసీపీ వచ్చాక తట్ట మట్టి తీయలేదు, వంశధార కాల్వలన్నీ పూడిపోయాయని అన్నారు. ఐదేళ్లుగా ప్రతి రైతు తీవ్రంగా ఇబ్బందులు ఎదురొ ్కంటున్నారు. హిరమండలం నుంచి వజ్రపుకొత్తూరు, మర్రిపాలెం వరకు కాలువలు తవ్వించాల్సి ఉంది. వెయ్యి కోట్లు అయినా ఈ పనులు పూర్తి చేయాలి. మన ప్రభుత్వం వచ్చాక కాలువల లైనింగ్ చేసి నీరు అందించేందుకు సహకరించాలని అన్నారు. తప్పిదమే అన్నారు.

# అధికారంలోకి వస్తే నదులు అనుంధానం

## తెలుగుదేశం ప్రధాన కార్యదర్శి నారా లోకేష్







**ఇచ్ఛాపురం, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త**

తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే వంశధార, బహుదా నదుల అనుసంధానం చేపడతామని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ అన్నారు. ఆయన ఇచ్ఛాపురంలో శంఖారావం సభలో పాల్గొన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రతిపక్ష నాయకుడిగా ఉన్నప్పుడు జిల్లాకు 60 హామీలు ఇచ్చారని ఒక్కటైనా చేపట్టారా అంటూ ప్రశ్నించారు. 2014-19 మధ్య కాలంలో 1500 కోట్ల రూపాయలతో నియోజకవర్గంలో అభివృద్ధిపనులు చేపడితే వైఎస్సార్ సీపీ ప్రభుత్వం ఐదేళ్లలో ఏం పీకిందని ప్రశ్నించారు. కోకోనట్ పార్కు, బీలబట్టి ప్రాజెక్టు హామీ ఏమైందని అన్నారు. మహేంద్రతనయ, బాహుదా ఛానెళ్ల మరమ్మతులు చేపట్టారా అని ప్రశ్నించారు. రెండు నెలలు ఓపిక పడితే పెండింగ్ ఇరిగేషన్ పనులు పూర్తి చేస్తామని అన్నారు. వంశధార, తోటపల్లి కుడిఎడమ కెనాళ్ల పనులు ఏమయ్యాయని నిలదీశారు. నాగావళి కరకట్ట పనులు చేశారా అంటూ ప్రశ్నించారు. చేనేత బకాయిలు తీర్చారా అని నిలదీశారు. ఎన్‌టిఆర్ సుజలధార పేరుతో మినరల్ వాటర్ అందిస్తే దాన్ని కూడా నిలిపి వేశారని అన్నారు. తాము అధికారంలోకి వస్తే జీడి రైతులను ఆదుకుంటామని, గిట్టుబాటు ధర కల్పిస్తామని జీడి ఫ్యాక్టరీల సంక్షోభాన్ని గట్టెక్కిస్తామని అన్నారు. కొబ్బరి రైతులను, మత్స్యకారులను ఆదుకుంటామని అన్నారు. గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో మత్స్యకార బోట్లుకు సబ్సిడీ డీజిల్, ఐస్‌బాక్స్‌లు అందించామని అన్నారు. దివంగత ఎన్‌టి.రామారావు పెట్టిన పార్టీ పసుపుజెండా ఊపు కార్యకర్తల్లో కనిపిస్తుందని అన్నారు. ఎంతో మంది బీసీలను మంత్రులను, ఉపముఖ్యమంత్రులను చేశారని అన్నారు. ఉత్తరాంధ్ర అమ్మ ప్రేమ లాంటిదని అన్నారు. గరిమెళ్ల సత్యన్నారాయణ, సర్దార్ గౌతు లచ్చన్న, ఎర్రన్నాయుడు వంటి నేతలు పుట్టిన గడ్డ అని చిక్కోలును కొనియాడారు. ఇచ్ఛాపురం తెలుగుదేశంపార్టీకి అడ్డా అని అన్నారు. గత ప్రభుత్వహయాంలో బ్రిడ్జిలు, ఆసుపత్రుల నిర్మాణం చేపట్టామని అన్నారు. తిత్లీ తుపాన్ సమయంలో ధైర్యంగా మనోధైర్యంతో ఎదురొడ్డి నిలిచారని, అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అండగా నిలిచారని అన్నారు. అంతకు ముందు ఎన్‌టిఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. రెడ్ బుక్ చూపించి కార్యకర్తల్లో ఉత్సాహం నింపారు. బాబు సూపర్ సిక్స్ పథకం ప్రజల్లోకి తీసుకెళ్లే కార్యకర్తలకు రికమండేషన్ లేకుండా నామినేటెడ్ పదవులు భర్తీ చేస్తామని అన్నారు. అనంతరం క్రేన్ సాయంతో గజమాలతో సత్కరించారు. ఎంపి కింజరాపు రామ్మోహన్‌నాయుడు, ఎమ్మెల్యే బెందాళం అశోక్, ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎంఎల్‌సి వేపాడ చిరంజీవి, జిల్లా పార్టీ అధ్యక్షులు కూన రవికుమార్, జనసేన జిల్లా అధ్యక్షులుచంద్రమోహన్, జనసేన నియోజకవర్గ నాయకులు దాసరి రాజు పాల్గొన్నారు.

## సిరుసువాడ రోడ్డు పనులు ప్రారంభించిన జిల్లా కోశాధికారి 'లోతుగెడ్డ'

**కొత్తూరు, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త**

స్థానిక మండల పరిషత్ నిధుల నుంచి ఇటీవల కొత్త కొత్తూరు నుంచి సిరుసువాడ కొరకు రోడ్డు మరమ్మతు పనులు జరిగిన విషయం పాఠకులకు విధితమే. అలాగే మండల పరిషత్ నిధులతో కొత్త కొత్తూరు నుంచి నివగాం ప్రధాన రహదారి మార్గం వరకు మండల వైస్ ఎంపీపీ మరియు వైఎస్సార్ సీపీ జిల్లా కోశాధికారి లోతుగెడ్డ తులసీవరప్రసాదరావు ఆధ్వర్యంలో నూతనంగా ఆదివారం రోడ్డు పనులు ప్రారంభమయ్యాయి. ఇదిలా ఉండగా ఎన్నో ఏళ్లుగా ఎవరూ పట్టించుకోని ఈ రహదారి మార్గ దుస్థితిని స్థానిక నాయకుడు లోతుగెడ్డ తులసీవరప్రసాదరావు దృష్టికి తీసుకెళ్లగా వెంటనే స్పందించి మండల పరిషత్ నుంచి నిధులు కేటాయించి కొత్త కొత్తూరు నుంచి సిరుసువాడ వరకు అలాగే కొత్త కొత్తూరు నుంచి నివగాం ప్రధాన రహదారి మార్గం వరకు నిధులు కేటాయించిన ఆయనకు గ్రామస్తులంతా ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. కార్యక్రమంలో కొత్తూరు మేజర్ పంచాయతీ మాజీ సర్పంచ్ లోతుగెడ్డ తాతబాబు, పడాల వెంకటకృష్ణ, లోతుగెడ్డ సాగర్, లోతుగెడ్డ కృష్ణ, వడమ శ్రీనివాసరావు, ఇసై ప్రశాంత్‌కుమార్‌లతో పాటు పంచాయతీ రాజ్ అధికారులు బూర్లె దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## గోతులమయమైన రహదారు(ణా)లు

### -పట్టించుకోని ఆర్అండ్‌బి అధికారులు

**సంతబొమ్మాళి, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త**

సంతబొమ్మాళి-కోటబొమ్మాళి రహదారి గోతులమయమై పాదచారులకుసైతం దడ పుట్టిస్తుంది. సంతబొమ్మాళి పోలీస్‌స్టేషన్ నుంచి కోటబొమ్మాళి వెళ్లే వరకూ అడుగు కో గొయ్యి దర్శనం ఇస్తుంది. వాహన చోదకులు ఈ గోతులు తప్పించబోయి తరచూ ప్రమాదాలు బారిన పడుతున్నారు. కాగా మూలపేట పోర్టుకు గ్రావెల్‌ను తరలిస్తున్న భారీవాహనాలు వల్ల ఈ రోడ్లు మరింత దారుణంగా మారాయి. ఇటీవల నామమాత్రంగా కొన్ని చోట్ల గోతులు కప్పి అధికారులు చేతులు దులుపేసుకున్నారని సర్వత్రా విమర్శలు వినిపిస్తున్నాయి. నిత్యం పోర్టు వాహనాలు, బస్సులు, ఆటోలు, లారీలతో రద్దీగా ఉండే ఈ రహదారిపై పెద్ద గోతులు ఏర్పడినా తమకేమి పట్టనట్లు రహదారులు భవనాలు శాఖ అధికారులు మొద్దు నిద్ర వహిస్తున్నారని పలువురు విమర్శలు గుప్పిస్తున్నారు. ఇప్పటికైనా ఆర్అండ్‌బి అధికారులు చొరవ చూపి గోతులమయమైన ఈ రహదారిని మరమ్మతులు చేయించాలని ఆటో డ్రైవర్లు, ప్రజలు కోరుతున్నారు.

శ్రీకాకుళం వార్త 25 Glorious years

## ప్రైవేటు స్కూల్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా కృష్ణమూర్తిరెడ్డి

**ఇచ్ఛాపురం, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త**



రాష్ట్ర ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షునిగా దక్కత కృష్ణమూర్తిరెడ్డి ఎన్నికయ్యారు. ఈ మేరకు తిరుపతిలో రాష్ట్రపార్టీ సమావేశం జరిగింది. సంఘ చైర్మన్ వి.సుందరం, కౌన్సిల్ ప్రెసిడెంట్ కె.చంద్రశేఖరరావు, రాష్ట్ర అధ్యక్షులు సుబ్రహ్మణ్యం రాజు, గౌరవ అధ్యక్షులు జనార్ధనరావు, విశాఖపట్నం జోన్ అధ్యక్షులు గణపతిరావు, ప్రధాన కార్యదర్శి సింహాచలం, జిల్లా అధ్యక్షులు అప్పలాచారి, విజయనగరం అధ్యక్షులు జి.పాపారావు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఘంటశాల 50వ వర్ధంతి వేడుకలు



**ఇచ్ఛాపురం, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త**

దివంగత సినీ గాయకులు ఘంటశాల 50వ వర్ధంతి వేడుకలు ఘనంగా జరిగాయి. స్వేచ్ఛావతి అమ్మవారి ఆలయ ఆవరణలో ఘంటశాల చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంకె.రావు, ఆలిండియా కళారంగం ప్రతినిధులు తిప్పన ధనుంజయరెడ్డి, నర్తు గంగయ్య, జయరాంపట్నాయక్, నింజన్ బిసాయి, కరణం గోవిందు, మూర్తి, తులసీరాం, హేమంత్, నితిన్, దుర్గా గురుస్వామి, తదితరులు పాల్గొన్నారు.

## జగన్‌ను చూసి సొంత పార్టీ ఎంపీలే పారిపోతున్నారు

### శంఖారావం సభలో ఎంపీ రామ్మోహన్‌నాయుడు







**ఇచ్ఛాపురం, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త**

ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డిని ఢిల్లీ పర్యటనలో ఆయనను కలిసేందుకు సొంత పార్టీ ఎంపీలే ముఖం చాటేసి దాక్కుంటున్నారని శ్రీకాకుళం ఎంపి కింజరాపు రామ్మోహన్‌నాయుడు అన్నారు. ఇచ్ఛాపురంలో జరిగిన తెలుగుదేశం పార్టీ శంఖారావం సభలో మాట్లాడుతూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి 31 మంది ఎంపీలు ఉండి కలిసేందుకు కూడా ఇష్టపడడం లేదని ఆ పార్టీ ఎమ్మెల్యేలది అదే పరిస్థితి అని ఎద్దేవా చేశారు. ప్రస్తుతం జరుగుతున్న కురుక్షేత్ర యుద్ధంలో శ్రీకృష్ణుడు పాత్రలో శంఖారావం పూరిస్తున్నారని అన్నారు. ఐదేళ్లుగా తాడేపల్లి ప్యాలెస్‌లో జగన్ తల దాచుకున్నారని అన్నారు. తిత్లీ లాంటి తుఫాన్‌లే ఎదుర్కొని నియోజకవర్గం నిలబడిందని అన్నారు. ఐదేళ్లలో తట్టెడె ఇసుక కూడా వేయలేదని అన్నారు. లోకేష్ ఓడిన చోటే మంగళగిరి నుంచి పోటీ చేసి నిలబడాలనే ధైర్యంతో పాదయాత్ర చేశారని అన్నారు.

### ఇచ్ఛాపురం కంచుకోట : ఎమ్మెల్యే అశోక్

తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి ఇచ్ఛాపురం కంచుకోటగా ఏర్పడిందని ఎమ్మెల్యే డాక్టర్ బెందాళం అశోక్ అన్నారు. చంద్రబాబును 53 రోజులు అరెస్ట్ చేస్తే 130 దేశాల్లో ధర్నాలు చేశారని అన్నారు. వైఎస్సార్ చంద్రబాబు ప్రతిపక్ష నాయకులుగా హుందాగా వ్యవహరిస్తే జగన్ రాజకీయాలను భ్రష్టు పట్టించారని అన్నారు. రాక్షసుడితో పోరాటం చేస్తున్నామని అన్నారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ బడ్జెట్ సమావేశంలో ఎమ్మెల్యే కోరం లేక వాయిదా పడిన సంఘటనలు గతంలో చోటు చేసుకున్నాయని అన్నారు. పేటిఎం బ్యాచ్ పోస్టింగులకు గురి కావద్దని అన్నారు.

### బెంతు ఒరియాల సమస్యలు పరిష్కరించండి -జనసేన నాయకులు దాసరి రాజు

నియోజకవర్గంలో ఉన్న బెంతు ఒరియా సమస్యలను తెలుగుదేశం, జనసేన ఉమ్మడి సంకీర్ణ ప్రభుత్వం అధికారంలోకి వస్తే పరిష్కరించాలని జనసేన నాయకులు దాసరి రాజు నారా లోకేష్‌ను కోరారు. 200 కోట్లతో కిడ్నీ ఆసుపత్రి నిర్మించి నెఫ్రాలజిస్ట్‌ను కూడా ఏర్పాటు చేయలేదని అన్నారు. సురంగిరాజా మైదానంలో మినీ స్టేడియం నిర్మాణం చేపట్టాలని కోరారు. పలు సమస్యలపై వినతిపత్రాలను లోకేష్‌కు అందజేశారు.

## జిల్లా శ్రీశయన సంఘం నూతన కార్యవర్గం ప్రమాణస్వీకారం

**శ్రీకాకుళం, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త**

జిల్లా శ్రీశయన సంఘం నూతన కార్యవర్గం ప్రమాణస్వీకారం స్థానిక శ్రీశయన భవన్ బలగలో జరిగింది. ఈ కార్యక్రమానికి శ్రీశయన కార్పొరేషన్ చైర్మన్ లోడ అప్పారావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఏకగ్రీవంగా ఎన్నికైన నూతన కార్యవర్గ సభ్యులతో రాష్ట్ర అధ్యక్షులు లోడ అప్పారావు ప్రమాణస్వీకారం చేయించారు. రాష్ట్ర శ్రీశయన కార్పోరేషన్ చైర్మన్ డిపి దేవ్ మాట్లాడుతూ గత 50 సంవత్సరాల క్రితం సర్దార్ గౌతు లచ్చన్న సూచనలతో వంగా చిట్టెమ్మ, దండి సూర్యనారాయణ దేవ్‌ల అధ్యక్ష, కార్యదర్శులుగా సంఘం స్థాపించారని, నాటి నుంచి నేటి వరకు జాతి అభివృద్ధి కొరకు అనేక కార్యక్రమాలు చేస్తూ ముందుకు వెళ్తున్నందుకు అభినందిస్తూ నూతన కార్యవర్గంపై గురుతర బాధ్యతలు ఉన్నాయని జాతి ప్రతిష్ట ఇనుమడించేలా కార్యక్రమాలుచేసి సంఘానికి మంచి గుర్తింపు తేవడానికి కృషి చేయాలని కోరారు. ఇంకా వంగా మహేష్‌దేవ్, గుజ్జల శాంతమూర్తి, ఇర్రి ఆదినారాయణ, కర్రి రంగాజిదేవ్, జాక శ్యామ్, పోలాకి చిన్నారావు, ముంగి సాంబమూర్తి, బానాల కృష్ణారావు, బోగాది అప్పలనాయుడు, సిందిరి బాబూరావు, శ్రీనివాసరావు టీచర్, ఇర్రి అచ్చెన్న, దొంకాన అసిరినాయుడు, దండాసి జ్యోతి భాస్కర్, కోల శ్రీలక్ష్మి, గొండు నీలాద్రి, పుట్ట ఆదిలక్ష్మి తదితర వక్తలు మాట్లాడారు.

### కార్యవర్గ సభ్యులుగా...

జిల్లా అధ్యక్షుడిగా మెండ లాల్ బహదూర్ శాస్త్రి, కార్యదర్శిగా గూరు జగదీష్ (అబ్బు), ట్రజరర్‌గా బి.కోటేశ్వరరావు, యూత్ అధ్యక్షుడుగా గొండు నీలాద్రి, యూత్‌కార్యదర్శిగా గుజ్జల అప్పలరాజు, మహిళా అధ్యక్షురాలుగా మంగి జగదాంబ, కార్యదర్శిగా గుజ్జల పద్మ, ఇంకా మరో 30 మంది కార్యవర్గ సభ్యులుగా ప్రమాణస్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి మండల మన్మధరావు అధ్యక్షత వహించారు.

## పక్కా భవనం ఉన్నా...పరాయి పంచన చెట్ల కింద వైద్యసేవలు

### బమ్మిడి ఆరోగ్య ఉపకేంద్రం చుట్టూ అనారోగ్య పరిస్థితులు -రోగుల అవస్థలు

### అధికారులకు పట్టడం లేదంటూ విమర్శల వెల్లువ

**కొత్తూరు, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త**

కొత్తూరు మండలం బమ్మిడి గ్రామ పంచాయతీ కేంద్రంలో ఉన ్న ఆరోగ్య ఉపకేంద్రం మరమ్మతులకు గురి కావడంతో పాటు ఉపకేంద్రం చుట్టూ మురుగునీరు చేరి అనారోగ్యానికి కేరాఫ్ అడ్రస్‌గా మారిందనడంలో ఎటువంటి సందేహమే లేదని మండల తెలుగు యువత అధ్యక్షులు చింతాడ కోటేశ్వరరావు స్థానిక విలేకర్లకు తెలిపారు.ఈ ఆరోగ్య ఉపకేంద్రం పరిధిలో మహర్తాపురం, బమ్మిడి, కుంటిభద్ర తదితర గ్రామాల ప్రజలకు సేవలు అందుతున్నాయని తెలిపారు. అనారోగ్యం బారిన పడిన రోగులు ఆరోగ్య ఉపకేంద్రానికి వైద్య సేవలు కోసం వస్తే ఇక్కడి పరిస్థితులు దారుణంగా ఉండడంతో సిబ్బంది పరాయి పంచన, చెట్ల కింద రోగులకు సేవలు అందించే పరిస్థితులు నెలకొన్నాయన్నారు. ఇంత జరుగున్నా వైద్యాధికారులకు, ప్రజాప్రతినిధులకు ప్రజల ఆరోగ్య పరిస్థితులు పట్టకపోవడం పట్ల మండలంలో ఆరోగ్య ఉపకేంద్రం పరిధిలో పెద్దఎత్తున విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అయ్యా! అధికారులు, ప్రజాప్రతినిధులు ఇప్పటికైనా బమ్మిడి ఆరోగ్య ఉపకేంద్రం మరమ్మతు పనులు చేపట్టంతో పాటు ఉపకేంద్రం చుట్టూ ఉన్న మురికి కూపాన్ని తొలగించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

12-2pg10fV.qxd:12-2pg10fV.qxd 1/1/02 6:57 AM Page 1




सत्यमेव जयते
Goverment Of India

# భారత ప్రభుత్వం వికసిత్ భారత్ యొక్క దృఢసంకల్పాన్ని యువ సాధికారత పటిష్టపరుస్తోంది



# రోజ్‌గార్ మేళా ద్వారా ప్రభుత్వంలో యువతకు ఉద్యోగాల నియామకాలు

**దేశవ్యాప్తంగా 1 లక్ష కంటే ఎక్కువ ప్రభుత్వ ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థులకు, ఉద్యోగ నియామక పత్రాల పంపిణీ**

భారత ప్రధాని

## గౌ॥ శ్రీ నరేంద్రమోడీ గారి చే

**12 ఫిబ్రవరి, 2024న ఉ.10.30గం.లకు**

(వీడియో కాన్ఫరెన్సింగ్ ద్వారా)

CBC19101/13/0020/2324

- భారత ప్రభుత్వం, భాగస్వామ్య రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో కొత్త ఉద్యోగ అవకాశాలు సృష్టిస్తోంది
- మహిళలకు, ప్రత్యేక సమర్థత గల వ్యక్తులకు మరియు ఆకాంక్షా జిల్లాల అభ్యర్థులకు ప్రత్యేక ప్రయోజనాలు
- ఎంపిక విధానం అతితేలిక, న్యాయబద్ధమైనది మరియు పారదర్శకం
- UPSC, SSC, రైల్వే రిక్రూట్‌మెంట్ బోర్డు మరియు IBPS వంటి ఏజన్సీల ద్వారా ఉద్యోగాలు అన్నీ
- ప్రత్యేక ఆన్‌లైన్ పద్ధతి ద్వారా ఉద్యోగ ఖాళీలు మరియు నియామక విధానం యొక్క నిరంతర పర్యవేక్షణ
- కర్మయోగి ప్రారంభ్ మాడ్యూల్ ద్వారా వివిధ ప్రభుత్వ విభాగాలలోని కొత్తగా నియమింపబడిన వారందరికీ ఆన్‌లైన్ శిక్షణా కోర్సులు

DD NEWS డిడి న్యూస్‌పై మేళా యొక్క లైవ్ టెలికాస్ట్ వీక్షించండి

శిక్షణకు సంబంధించిన మరింత సమాచారం కోసం https://igotkarmayogi.gov.in/ వద్ద కర్మయోగి మాడ్యూల్ వెబ్‌సైట్‌ను సందర్శించండి లేదా QR కోడ్‌ని స్కాన్ చేయండి


Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.